


చెన్నపట్టణము, జూన్ ౧౯౨౪

సంపుటము ౧.   రక్తాక్షి సంవత్సరము జ్యేష్ఠమాసము   సంఖ్య ౬.

పుష్పాంజలి

మల్లినాథుఁడు

ఇతనిగుఱించి బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రులవారు ఆంధ్రపత్రిక యుగాది సంచికలో విస్తరించి వ్రాసియుండుట యెల్లరకు విదితము. ఇతని కాలనిర్ణయము సమర్థించుట కనుకూలముగ నితనిగ్రంథ మొకటి యిటీవల లభించె. 'వైశ్యవంశసుధార్ణవ'మను నొకనిబంధన మితఁడు రచించియుండెఁ. గోమటులకు వైశ్యత్వప్రామాణికత్వమును తెలిపి వైశ్యవృత్తి వారలధర్మ మగునో కాదో యనుసంశయము శాస్త్రరీతిగాఁ బరిష్కరించియున్నాఁడు. కర్ణాటరాజగు వీరప్రతాప ప్రౌఢదేవమహారాయలు మల్లినాథుని పిలువనంపి కాంచీపురమునుండి తత్రస్థవైశ్యమహాజనశాసనమును తెప్పించి వైశ్యాంతరములను పరిష్కరింపు మని ప్రార్థింపఁగా మల్లినాథుఁ డాగ్రంథమును సవిస్తారముగా రచించె నట. ఈప్రౌఢదేవరాయఁడు విరూపాక్షుఁ డను నామాంతరము గలమహాపండితుఁడు. హరిహరరాయలపుత్త్రుఁడు. మల్లినాథుఁడు రసార్ణవసుధాకరమును దనవ్యాఖ్యలలో నుదాహరించి

యున్నందున దర్కొ-ర్తయగు సింగభూపతి 1400 క్రీ. శకమునకుఁ బూర్వుఁ డని తెలియఁ గవలయును. మల్లినాథుఁ డా గ్రంథములో—

"ప్రాగల్భ్యాధిక్య [illegible] ......"

అని తనశ్లోకములకే తాను వ్యాఖ్య వ్రాయుచుఁ బ్రారంభమున నవతారికఁ గూర్చి యున్నందున నితనికాలనిర్ణయము కొంతవ ఱకు స్పష్టమగును. గద్యములో—

(ఇతి [illegible])

అని గడపటఁ గలదు. దీనిలో ధర్మపురాణ మనునాంధ్ర ద్విపదకావ్యము నుండియుఁ గొన్ని ప్రయోగములఁ గావ్యాదరములను నిరూపించుటకుఁ గొన్నిసంస్కృత ముదాహరింపఁ బడినవి.

సర్వజ్ఞ సింగభూపతి

రేచెర్ల వంశస్థులలో నితఁ డెన్నవపురు షుఁడో యితఁ డేకాలమునందుండెనో యున్న వివరము మింకను స్పష్టముగాఁ దెలియ...

బ్రహ్మశ్రీ చిలుకూరి వీరభద్రరావుగారును, బ్ర. వేటూరి ప్రభాకరశాస్త్రులవారును గొంత యభిప్రాయభేదములను జూపిరి. కవులచరిత్ర కారులయభిప్రాయము లన్నియు నిరాధారములై పూర్వపక్షితము లైనందున నిటీవలివారి యూహారములఁ బరీక్షించువారల కుపయోగ్యములుగా నీ క్రిందియంశముల నుదాహరించెదను. రసార్ణవసుధాకరమును భారద్వాజగోత్రజుఁ డగు విశ్వేశ్వరకవి యనునతఁడు రచించి దానికి సింగభూపతి కర్తృత్వ మారోపించె నని చమత్కార చంద్రికలోను రసార్ణవ సుధాకరములోను "మన్మథ కందర్పసంభవే" యను వాక్యరత్న మువలనఁ దెలియుచున్నది. "సింగభూపాలరచితే రసార్ణవసుధాకరే" యని చమత్కారచంద్రి కలో విశ్వేశ్వరకవి దానిఁ జేర్కొనుటచే నాఁటికిలో రసార్ణవసుధాకరము పూర్వగ్రంథ మని విశద మగుచున్నది. విశ్వేశ్వరకవి యీ రెంటినిగాక కందర్పసంభవము, వీరభద్రవిజ యము, అనపోతనాయకీయము, మొదలగు బహుగ్రంథములు రచించినవాఁడు. ఇతని చమ త్కారచంద్రికలోని చక్రబంధోదాహరణప ద్యమును సాయణాచార్యుఁడు తా రచించిన యలంకారసుధానిధిలో నుదాహరించుటచే నాఁ చక్రబంధమందున్న సంకేతనామము లగు "చమత్కారచంద్రికే, విశ్వేశ్వరకవి, సింగప్రభు యశః" అనునవియును, 8, 7, 9, వలయము లలో నుండునట్లు వివరణము చేసి యెత్తిచూ పియున్నాము. (సాయణునివంశములో నాగ విశ్వేశ్వరుఁ డున్నట్లు తోఁచుచున్నది. అది

ద్యమునుండి యాంధ్ర దేశమునకు వచ్చి వెలమ రాజులసభలోఁ బ్రవేశించి సన్మానింపఁబడెను.) సాయణుఁడు తన యలంకారసుధానిధిలోఁ దన తమ్ముఁడగు భోగనాథుని యుదాహరణమాల, శృంగారమంజరి, గౌరీనాథాష్టకము, త్రిపురవిజయము మొదలగు వానిలోని పద్యములను, బహుప్రాచీనపద్యముల నుదాహరించెను. ఇతఁడు గద్యమున "ఇతి శ్రీమత్పూర్వపశ్చిమోత్తరసముద్రాధిపతి బుక్కరాజ ప్రథమదేశికమాధవాచార్యానుజన్మన: శ్రీమత్సంగమరాజ సకలరాజ్యధురంధరస్య సకలవిద్యానిధానభూతస్య భోగనాథాగ్రజన్మన: సాయణామాత్యస్య కృతావలంకారసుధానిధౌ" అని చెప్పుటచే సంగమరాజుకాలమునకే యలంకారసుధానిధిలో నుదాహరింపఁబడిన చమత్కారచంద్రిక యంతకంటెను ప్రాచీనమై యుండవలయును. దానికంటెను రసార్ణవసుధాకర మెంతయో పూర్వగ్రంథము. ఈయాధారముల నాలోచింప రసార్ణవసుధాకరకర్తృత్వఖ్యాతి వహించినసింగభూపతి 1330 ప్రాంతమున నుండియుండును. ఇతఁడు శ్రీనాథుఁడు జన్మించెననుట పొసఁగదని తోఁచెడు. శ్రీనాథుని యవసానకాలము క్రీ. శ. 1480 వఱకును జరుగుచున్నది. రసార్ణవసుధాకరకారుఁడగుసింగభూపతికి సర్వజ్ఞబిరుదము లేదని కొందఱు వాదించుచున్నారు. రసార్ణవసుధాకరనామమువలెనే సంగీతరత్నాకరవ్యాఖ్యాయగు సంగీతసుధాకర మను గ్రంథము సింగభూపాలవిరచితము. అందు;

"అరిగండభైరవబిరుదో
కలితయా జేర్యతిక్ష్మా గ్రంథే,
సద్విగాఘ్రశ్నాభ్యధికః
సర్వజ్ఞ సింహభూపాలో ఏకైకః (?)"

అనియుండుటచే సింగభూపతికి సర్వజ్ఞబిరుద ముండియుండు ననుట విశదము.

జగతిమహాపదచరిత్రములలోఁ జాతక్రమము

ఆంధ్రభాషలో దినదినము ననేకప్రాచీన గ్రంథములు ముద్రింపఁబడుచున్నవి. భారత భాగవతాది సుప్రసిద్ధ గ్రంథములు తక్కఁ దక్కిన యుద్గ్రంథములు ప్రాయశః మితమాతృకా సహాయమునచే ప్రచురింపఁబడుచున్నవి. అనేకములకు రెండవమాతృకయు లభించుట యరుదు. లబ్ధమాతృకల ననుసారము ననుసరించునపుడు గ్రంథకర్తృకృతములును లేఖకకృతములును అగుదోషములు నివేదించుట కష్టము. పరిశోధకులు తమ యజ్ఞానమువలన నపూర్వపదప్రయోగములు బట్టి తమతమబోధజ్ఞానమానముల ననుకూలముగాఁ బాఠముల సిద్ధాంతము చేసి ప్రచురించుటయుఁ గొన్నియెడలఁ జూచుచున్నాము. ఏకమాతృకామాత్రములగు ప్రాచీనగ్రంథములు ముద్రితప్రకారముగా నమ్మికొని యపూర్వపదములను విమర్శనమునకుఁ బూనుట ప్రశంసనీయము కానేరదు. బహుమాతృకాలంబితములగు భారత భాగవతాదులు సహితము లక్ష్యవిశేషములకు గతులు గాఁజేసి పరిష్కరించుచు మాతృకాంతరములు బరికించి చూడఁగా సుందరములగు ప్రయోగములు సర్వజనప్రసిద్ధములుగా లభిం

చున్నది. ఇట్టియవస్థ నాలోచింపఁగా సమస్త గ్రంథములకును తాళపత్రాదిలిఖితమాతృకలను సంపాదించుట యావశ్యక మని తోఁచును. సంస్కృతమునను నిగిలి నిశ్చయమే.

శాకుంతలోత్తర రామచరితాదులలోఁ గూడ ముద్రితగ్రంథపాఠములకంటె మిక్కిలి సరసతరమైన పాఠములు తాళపత్రమాతృకలలో లభించుచున్నవి. లక్షణగ్రంథములలో నుదాహరింపఁబడియుండు పాఠములు సామాన్యముగా ముద్రితపాఠములకంటె రమణీయములుగా నుండుట పెక్కుసందర్భములలోఁ జూచియున్నారము.

ప్రాచీనగ్రంథములలో నొక్కటి రెండు మాతృకలతో ముద్రింపఁబడియుండు సమస్తగ్రంథములును శుద్ధములు కావని మాయభిప్రాయము. మేము ముద్రించిన గ్రంథములకును నీదోషము సామాన్యమే. పరిశోధనాభ్యాసపాటవమున నింతింతనరాని దోషబాహుళ్యమునఁ దారతమ్యము తోఁచవచ్చును. ఎఱ్ఱప్రెగడ నృసింహపురాణము, కేయూరబాహుచరిత్రము, ఉత్తరహరివంశము, దశకుమారచరిత్రము, క్రీడాభిరామము, శివఖండము, మొదలగునవి యబద్ధపాఠపూరితము లనుటకు సంశయము లేదు.

ఇట్టియసందర్భముల నమ్ముకొని దేశచరిత్రకారులు యథేచ్ఛముగా గంధర్వనగరములఁ గట్టి పైపైకెక్కవనా సామ్రాజ్యములు స్థాపించుచుఁ గల్పనాశిల్పనైశితిఁ బాఠకుల నూఁచుచుఁ బరివాదభాజనమదిరాపరవశులై యసత్యములు ప్రకటించుట విశ్రాంతిచింతావి సోదములకు తీణాకాలహాస్యాస్పదము కలిగించుచున్నది.

కేవలదశకుమారచరిత్రము తిక్కనసోమయాజికృతిసారథమునకు నిదాన మనుట యుత్ప్రేక్షింపఁగా భావలో స్వచ్ఛంద పౌరుషార్థమనోహరము లగు కావ్యములలో మిన్న యని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. అదియుఁ దంజాపురములో నుండు నేకమాతృక ననుసరించియే ప్రచురింపఁబడినది. దానిలో నైదవయాశ్వాసమునుండియుఁ గడపటికిఁ జన్న ప్రాపకులకు యథాశక్తి మేము మాతృకను ముద్రణమునకు సవరించి యిచ్చియుంటిమి. ప్రథమాశ్వాసమున, ముఖ్యముగా దేశచరిత్రకారుల కుపయోగించు ప్రదేశముల ననేకపాఠములు ముద్రాపకుల చిత్తభ్రాంతమువలనఁ బ్రమాదపతితములై తిక్కనాదులచరిత్రసరణిలోఁ గంటకములుగాఁ దగులుచున్నవి. కొన్నిటి నిక్రింద నుదాహరించెదము.

నెల్లూరిమనుమసిద్ధితంత్రి యగుతిక్కన్నపాలునివర్ణించు పద్యము—

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible] మద్రాసు[illegible]లో:

1. [illegible]

అని యున్నది. [illegible] [illegible] "[illegible]చరిత్రము"లో [illegible] [illegible] దేవగిరి. [illegible] రాజధాని యను [illegible] "[illegible]" శబ్దమును [illegible] సాధారణముగా [illegible] 1162 క్రీ.శ. [illegible]

[illegible] "[illegible]" [illegible] లేదు. [illegible] "[illegible]"యని [illegible] "[illegible]" అని [illegible] కలదు. [illegible] "[illegible]"గా [illegible] "[illegible]" [illegible] కదా!

23 వ పద్యమున [illegible] "[illegible]" [illegible] "[illegible]" [illegible] ముద్రింపబడెను.

58 పద్యమున;— "[illegible]", [illegible] "[illegible]" అని ముద్రింపబడెను.

58-పద్యమున, "సరసిజముఖీకూచము కుణా" అని యుండవలయు. "మోచను" యని దిద్దుట దోషము.

60-పద్యమున:—

"వనితాజనులచూపు లను కోపులకుఁ దనప్రసన్నపు తేను లప్పంబు గాఁగ" అని మాతృకలో నుండఁగా "లేపంబు" అని ముద్రింపఁబడెను.

75 పద్యమునకుఁ దరువాత, "అతనియనుజుండు" అనువచనభాగము లేకపోయెను.

79-పద్యమున:-

"ఉరవడి నుగ్రసేవణాకరుణానిధి" యని యుండఁగా సేవణశబ్దము కర్థముగాక పంతులుగారు దాని "భార్గవ" యని దిద్దిరి.

అందే— "బాదని పన్నగగంధవారణుఁ", అని పద్యము ముగియఁగా "సద్భటగంధవారణుఁ" అని సవరింపఁబడుట వికారము. 'పన్నగగంధవారణుఁ' డనుబిరుదము పెక్కండ్రు ప్రభువులకుఁ గలదు.

79 పద్యమునకు వెంబడిగా

క. "ఇమ్మడిఖచరాధీశ్వరుఁ
డిమ్మడిదిశనాగరిపయుఁ డిమ్మడిసత్త్రం (?)
డిమ్మడిబలీంద్రుఁ డనఁగాఁ
దిమ్మఁడు విభవంబునందు దెంపు వహించెన్"

అన్న పద్యము పంతులవారికి దృష్టిగోచరము గాక పాఠకులు దమపుభాగ్యముఁ బొందరయ్యె.

96 పద్యమునకుఁ బిదప షష్ఠ్యంతములలో:

క. భాగ్యస్థుఁడు...
భాగ్యశ్రీసదయునకు వినయపరునకుఁ గణికా
గ్రాహ్యాంకునకు సత్కవి
సాహిత్యవ్యాకరణాది సుకృతపరిపాకునకున్.

అను పద్యమును పంతులవారు ముద్రణములో వదలిపెట్టిరి. ఇందుఁ దిక్కనకు విశేషణముగా "సాహిత్యవ్యాకరణాది సుకృతపరిపాకము" ముద్రాకర్తయునకుఁ బ్రతిరూపగా నగు నేమా!

(సశేషము)

చైత్రలక్ష్మి

శ్రీ కేసా త్రిపురనారావులు

వనకుబట్టిన లేత పల్లవంబుల మేసి కూయుచున్నవి గండు కోకిలములు
నవపుష్పముల తేనె త్రావి పొంగుచు మ్రోయుచున్నవి మధుమక్షికములు
తలిరుపల్లవములఁ దవిలి క్రొత్త ఫలరసంబులఁ గ్రోలుచున్నది చిలుకగుంపు
పచ్చికబయలుపైఁ బన్నరాగంబులఁ బ్రదర్శించుచుండె రాజీవహితుఁడు
విచ్చువిచ్చుని తమ్మిపై విందొనర్పఁ, దేటిజవరాలు ప్రేయునితోఁ దిరుగుచుండె
సృష్టియంతయు వెలుఁగుచుండె వసంతకళల, సరసమైనటి సిరిపూనిందె చైత్రలక్ష్మి.

కవి - కవిత్వము

II

భోగరాజు నారాయణమూర్తి గారు

కవియందుగల హృదయ మెట్లు ప్రతిబింబించునో మనము కొంత చర్చించితిమి కాని యట్టిహృదయ ప్రతిబింబము మాత్రమే కవిత్వమని చెప్పుటకు వీలు లేదు. ఒకానొక వస్తు విశేషమునుగాని యవస్థా విశేషమును గాని (situation) వర్ణించునప్పుడు పైని వివరించినట్లు కవి యొకప్పుడు తనమనస్తత్త్వమును భావనాశక్తిచేఁ బ్రతిబింబింపఁ జేయవచ్చును. ఒకప్పుడు స్వభావము ననుకరించి వర్ణ్యమును పదరచనా చాతుర్యముచేఁ జిత్రకారునివలెఁ జిత్రించి మనకన్నులకు వ్రేలాడఁగట్టవచ్చును.

కల్పనాశక్తి

ఒకప్పుడు గనకల్పనాశక్తి ప్రకటింపవచ్చును. కవి తనకవిత్వపటుత్వ మిన్నివిధములుగాఁ జూపుట కవకాశమున్నది. వీనిలోఁ గల్పనాశక్తిని మాత్రము కవి రసవిశిష్టములైన భాగములయం దుపయోగింపఁడు. రసపోషణమునకు భావనాశక్తివలెఁ గల్పనాశక్తి తోడుపడలేదు. అందుచే నయ్యది కవి కావ్యమునందుఁ బ్రాయికముగా రసాసంగతమునందే కాని రసాంతరమునందుఁ గానరాదు. కావ్యరసార్ద్రమనస్కుఁడై కవి పాత్రలయం దైక్యము నొంది తన్నుఁ దా మఱచిపోవును. కావ్యసృష్టియందలి సుఖదుఃఖాద్యవస్థలన్నియు ననుభవమునకుఁ దెచ్చుకొని తాను నవ్వి నవ్వించుచుండును. ఏడ్చి యేడ్పించుచుండును.

అంత స్సరితాపితానుభవుఁడు, భావనాశక్తి

ప్రవరుఁడు శుద్ధశ్రోత్రియుఁడు వరూధినిమహాప్రౌఢ. పెద్దన యియ్యిద్దర నొక్కచోటఁ జేర్చెను. ఇది కేవలశృంగారరసప్రకరణము గాదు. భక్తిశృంగారములను బోతనవలె శాంతశృంగారములను పెద్దన కడు నేర్పుతో జోడించెను. హిమాకాహార్యప్రాంతము నభోవాహినీలహరీ శీతల గంధవాహ పరిశీలన మంచి పౌరభ గ్రహణోందిందిరతుందిలంబగు నొక్క కాంతారాంతరమునందుఁ బువ్వుఁదీవెలును బ్రాఁకుతీవెలును వల్లుకొనిన నెలరాళ్ళ యిండ్లు గల గరుడపచ్చలసుందరమందిరము మునరి తీయమావిడిగున్న క్రింద నెప్పు తిన్నెపైఁ గూర్చుండి యింపు దళుకొత్త వీణవాయించుచుండిన వరూథిని, పరకాంత శకాంత మనోజ్ఞమూర్తియు సలక్షణమావిలాసుండు నగు ప్రవరుని జూచినది. చూచి పూచినసంపెంగపోలుపు మధుకరాంగనలకుం బలె, వానిచక్కఁదనం బన్యకామినులకు భోగభాగ్యంబని యెంచుకొని యనురాగం గాంచినది. కామించి యింతలు కన్నులుండఁ దెరువెవ్వరి వేఁడెద వనియు, కైతవకునుమనో రాసన యని సంబోధించియు, తా నేకాంతముగా నున్న జవరాలనియు, లోనికి రమ్మనియు, నాతిథ్యము గొమ్మనియు, ననేకవిధముల వర్ణ

గర్వముగాఁ బలుకుచుఁ దనమనోవికారమును వానిమీఁద వెల్లడించినది.

ఇంక, ప్రవరుఁడో వేదవిద్యయు సురార్చనయు విప్రసపర్యయుఁ జిక్కుటయుఁ, దనకుభుక్తి వేళ యతిక్రమించుటయు, వృద్ధులైనజననిజనకు లాకట సొలయుచుఁ దనరాకకై యెదురుచూచుచుండుటయుఁ దలంచుకొనుచుఁ, దానిటు చేరియున్న నను స్వధర్మంబులుఁ దూలు నను చింతతోఁ దద్గంధర్వాంగన యసహ్యసాధార్థ్యలావణ్యాతిశయమునకుఁ గాని, తదీయశృంగారచేష్టలకుఁ గాని, దర్పగర్భముగాఁ బలికిన పలుకులకుఁ గాని లేశము కలఁగఁ డయ్యె.

పాత్రోన్నతి

ఈ ప్రకరణమునందు నాయికానాయకుల వాగ్వ్యాపారముల యందు నత్యుక్తులు లేవు. అత్యాశమునంటు కల్పనలు లేవు. ఇందలికవితాశక్తియంతయు రసోత్కర్షకు ముఖ్యోపకరణమగు భావనాశక్తియందే యిమిడియున్నది. ఆభావనాశక్తి క్రమక్రమముగాఁ బరిణామావస్థకు వచ్చినంతనే కవి నాయికానాయకులయందు సంపూర్ణతన్మయత్వము నొందుచున్నాఁడు. కవి తానే వరూధినియగుటచే సముచితవాచాభినయాంగాభినయాదులతోడను, దర్పగర్భోక్తులతోడను, నిష్ఠురోక్తులతోడను, మదిగరఁగించునను యాలాపములతోడను, ప్రవరుని మీఁద మోహాతిశయాకర్షణము సంత స్వభావసిద్ధముగాఁ గావింపఁ గలిగెను! మఱియుఁ కవి తానే ప్రవరుండగుటచే, శుద్ధశ్రోత్రియత్వము ఏకపత్నీవ్రతపరత్వము, ఇంద్రియపటుత్వము, నిత్యకర్మానుష్ఠానాసక్తి, వైరాగ్యము, విప్రసపర్యానురక్తి, మాతాపితృభక్తి, నిష్కళంకవైరాగ్యదీక్ష, మొదలగు సుత్తమలక్షణముల నౌచిత్యము చెడకుండ నింతగాఁ బ్రకటింపఁ గలిగెను!

రసము పరిణతి చెందుపట్లను కవి యిట్లు పాత్రలయందే తన్మయత్వము చెందియుండును. రసమునకుఁ బరిణామావస్థ తటస్థించిన పిమ్మట నా రసము మఱి పోషింపఁబడదు. పోషించుటకుఁ గవియును బ్రయత్నింపఁడు.

ప్రవరసాంగత్యమునకై వరూధిని తన చాకచక్యమంతయుఁ బ్రకటించినది. కాని కార్యము లేకపోయినది. అందుచే నింకఁ గేవలశృంగారచేష్టలును వర్ణనలును కొఱగావని నిశ్చయించినది. నిశ్చయించి కుయుక్తులలోనికి దిగినది. యజ్ఞకోటులం జేసినకొలఁది ఫలము మాకప్పగిల్ల సుఖించుకొనేదా యని బోధించినది. వెన్నవలెం గరంగునటి దేవులఁ గౌఁగిటఁ జేర్చు భాగ్యము లెన్నిభవంబులం గలుగునని హెచ్చరించినది. పరోక్షస్వర్గసుఖము మనుభవింపుమని ప్రోత్సహించినది. "ఆనందో బ్రహ్మ" యను శ్రుతివాక్యమును బ్రమాణము చూపినది.

ఇంకఁ బ్రవరుండు నిసన్నయుక్తిం జెల్లఁ గామునకుఁ మాత్రమే నిజముగాని యిహముఁ దీని గణింపఁడని తృణీకరించెను. ఇంద్రియజనగతిచే బ్రహ్మానందము బ్రహ్మానందాధిరాజ్యపదవిచ్యుతుఁడై చెడునని వ్యక్తీకరించెను. మోహములకున్ ప్రత్యాగమసూత్రపంక్తికి విసాసం ప్రదాయాగము లిట్టివి యేనా యని "యోనం

దో బ్రహ్మ" యనుసూత్రమున కాను యర్థము నుభవించెను. ఇట్టితుచ్ఛసుఖములు మిగా లపై(దేనియొసగుటచే వరములు దర్శ్యలు గన్నులును నాకస్త్రీయంబు లగుట స్లుస్యంబులు గావని వ్యక్తపరచెను.

రసపరిణామము

వరూథిని చేయ(దగిన దింకేమున్నది.? ప్రవరుడు నిరాకరించుకొలది నామె మోహా ముద్రేకింపసాగెను. ఆమె మోహా ము ద్రేకించుకొలది వానివైరాగ్యము బలపడ(జొచ్చెను. శృంగార శాంతరసముల కివ్విధ పరిణామావస్థ ఘటిల్లించినది. రతిసంరంభ మతిక్రమించి వంతనే వరూథిని బలాత్కృతిని వానిపై(బడి, ప్రాంచద్భూషణబాహులతాలరుచిత(బాలింప్ల ప్రాంగారు(జైయుంచుల్ మోహదగ(గౌగిలించి యధరం బాసించినది. శృంగారరసమున కింతకంటె మాఱిరిగాతి యుండదు. అబ్రాహ్మణుడును హా(శ్రీ)హరీ! యంచు నొరమోమిడి, తన యొంటదృత్తం బంటి పొమ్మంచు(ద్రోసెను. శాంతరసమునకుగూడ నింతకంటె బరిణతి యుండదు. ఇట్టి టిరెండురసములును బరిపక్వదశకు వచ్చినంతనే కవి పాత్రలనుండి వేరగుచున్నాడు. వేరయి, 'కలంచునే సతులమాయల్ ధీరచిత్తంబులన్' అని వచ్చకొనుచున్నాడు!!

పిమ్మట(బ్రవరుండు సంపూర్ణవిజయముతో నగ్నిభగవానుం బ్రసన్నుం గావించుకొని తన్మహోదయమున నిలు సేరగలిగెను. ఆదియసమయము [illegible] వానిశాంతరసపరిణతి మునకు ఫలసిద్ధి! కవిభావపరిధియందు దీని దోకర్ వరూథినిమాత్రమే యున్నది. మరియది శృం ర్వాతిప్రాంతకాంతారములలో(బ్రవరాన్వేషణార్థ మున్మాదినివలె(దిరుగుచున్నది. కవి కామెయందు దివ్య సత్యంపకరుణారసము జనించినది. వరూథినిహృదయవేదన కవి తనయనుభవమునకు దెచ్చుకొనుటచేతనే వరూథిని విలాపమునందు(గరుణారసవృష్టి యుట్టిపడుచున్నది. ప్రవరునికై యతికరుణముగా విలపించి విలపించి, తుద కగ్న్యంతామణి కను మిలలాంతనికాంతశశికాంత వేదికాంతరమున మేను వాల్చినది. ఇంతతో(గరుణారసమును ముగించినది.

కల్పనాశిల్పము

ఇంక(గవి భావనాప్రపంచమునం దెవ్వరును లేరు. శాంతశృంగారములయందు(గొంతసేపును గరుణారసమునందు(గొంతసేపును మునిఁగిమునిఁగి కవి యిప్పుడు రసార్ణవమునుండి పారమును జేరుకొనెను. వాని కిప్పుడు సంపూర్ణవిశ్రాంతి కలిగినది. అందుచే(దన యనల్పకల్పనా శిల్పమును (Meta-physical Poetry) బ్రదర్శించుటకు(బ్రారంభించెను. తత్ప్రదర్శనమునకు నాందిపద్య మిది.

ఉ. తరుణి యనన్యకాంత నతి
దారుణపుష్పశిలీముఖవ్యథా
భరవివశాంగి నంగభవు
బారికి నగ్గము సేసి, పాయ(ద్రో
[illegible]
[illegible]
[illegible]
[illegible]

కరుణారసస్పృష్టి యస్య్యచే మూఁగినందున నవ్యావచినుకు లిందులోఁ గొంచెము. తొణకి నవిగాని యాతేరువాటి పద్యములు కట్టి సంపర్కా మే యుండెను.

క. తనలో యిది ప్రణతమువాఁ
ఘటిలెన్నది వర్ద్రంబు విల్వ పరిగానువజని
తరులీకుల తూలిక లవ
పరిగం దూర్పుపడి నీడ లతిదీర్ఘ ముగెన్.

క. అంతటఁ బ్రాచి విశాలపు
యంతికగదఁ జెలు విని ముక్తాలంకృతము
కుంకుమములు దీర్చఁగ గొను
సంతస ముక్త్వాత యనంగ భవకము తోఁచెన్.

చ. మరున గంగఁ గాలము ర
మస్పటకాంతిగా సరోజము
స్ఫురదరుణ ప్రభాపతిక
శోభకలి కొసితోడు ధ క్కముస్
వాటపాయవిన్నవి స్థలము
సం బళి పల్లి పటాంత ముస్ మను
బ్రహ్మరథికిరణంబులై వెలుఁగ
గాంచి ముఖావిధ కాన్తె వ కైతెన్.

ఇట్టి కల్పనాశిల్పమునకును కథాకథనమునకును పరస్పర సంబంధముండవలయు నను నియమము లేదు. ఒకప్పు డీ రెండును గలయవచ్చును. కలయకపోవచ్చును, ఈకల్పనాశిల్పమునందుఁ గవి, తననిరంకుశత్వమును వెల్లడించుచుండును. నూతన సృష్టికౌశలమును బ్రకాశింపఁ జేయుచుండును. ధూర్జటి రచించిన తామరకొలను చిత్రముగ వర్ణించెనో చూ చిత్తగింపుఁడు.

ఉ. పద్మములలోఁ రథాంగనివ
హము పరాగము రాజహంసం
దలము కిరీముఖ్యభవము
పరాగము వనక బంధము లదు
క్షయిలాదఖండికీయముల
బాలుఁగఁ గల్గి మహాహృష్టరత
పోలుచు సహించు సర్వ్వుకుని
గాంచిరు కోర్కవై కెరి యుప్పుడన్

కవి నిరంకుశుఁడు

పరోక్షపరమునకును సమరరంగమునకును జతుర్దశభువనములయం దెచ్చటను సామ్యము లేదు. ఏవిధమైనసంబంధముగాని, యాకృతియం దైనను పోలికగాని, స్పష్టియందుఁ గానరాదు. అట్టిచోట పరోక్షకాకారమును సంగరరంగాకారముగా సమన్వయింపఁట రచిక వింతసృష్టికదా! ఈసృష్టి కావ్యప్రపంచమునందుఁ గవితో గావింపఁగలఁడు. తదితరులకీయధికారము లేదు. అట్టినిర్మాణశక్తియుఁ గలుగదు. ఒకప్పు డవఁ డున సర్వ్యాలసంగని యిది యుద్ధరంగమని పలికినయెడ, చిన్నవారు వానిని మతిభ్రాంతి కలిగినదని యున్మాదవైద్యశాలకుఁ బంపివేసెదరు. సకలవిషయములయందుఁ గవిరాజకఁచే నిరంకుశుఁడు. అతనిదృష్టి గగనమధ్యమార్గమై నాట్యమాడుచుండును.

'The poet's eye in a fine frenzy rolling doth glance from earth to heaven and heaven to earth' (Shakspeare)

కవి బ్రహ్మ

ఈశ్వరసృష్టియందలి నిర్జీవపదార్థములను దనకవితాప్రపంచమునఁ జేర్చి కవి వానికిఁ బ్రాణప్రతిష్ఠ గావించుచుండు నపరబ్రహ్మ. తత్ప్రపంచమున వానికిని జ్ఞానకరులు కైరవకేతకరులు - పద్మినీ పుష్పకాదులు - కాముకీ

కాముకులై పింకపింకసాధనములు వహించు చుందురు. లోహకారుఁడు కనకద్రావకంబు నందు వైచి లోహపదార్థములకు మాత్రమే మెఱుఁగు పెట్టఁగలఁడు. కావ్యకారుఁడు కవితారూపకమగు నపూర్వకనకద్రావకమున లోకములో నితర సకలపదార్థములకును పన్ను పెట్టుచుండును. మఱియు లోహకారుని మెఱుఁగు కృత్రిమము, నస్థిరము; కావ్యకారుని మెఱుఁగు నకలంకము, నాచంద్రార్కము!

కవితాప్రతిబింబితసామాన్యవిషయములు.

కేవలసృష్టిని సామాన్యముగాఁ దోఁచు విషయములును వస్తువులును గవితాదర్పణమున నెంతయు మనోహరములై నూతనతరములై తోఁచుచుండును. నిగమశర్మకు వాని యక్క గావించిన శ్రీశైపూర్వకోపచారములు రామకృష్ణునిచేతియం దెంత మనోజ్ఞములై యున్నవో చూడుఁడు!

క. ఇంటిలో నంతట [illegible]
పంచారము [illegible]
ప్రాంతమున [illegible]
[illegible]

సీ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

క. [illegible]
[illegible]
[illegible]
[illegible]

విననలసిననియుఁ గనవలసిననియుఁ గాని యూహనలు కవితాప్రపంచమునఁ గాకింపఁ [illegible]

కవిత ఛాయాగ్రాహకి

వలనఁ జిత్రలు మనకంటియెదుట మెలఁగుచున్నట్టులే మనకుఁ దోఁచుచుండును. ఇది యట్లుండ హనుమంతుఁడు సముద్రమును దాఁటినప్పుడు మొల్ల కానాప్రాంతమునఁ నే యుంచి చూచినది కాఁబోలు! తత్సముద్రోల్లంఘనము నెంతయు యథార్థస్వరూపమునఁ జిత్రించినది.

క. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

ఇందలి ఛాయాగ్రాహకకౌశల్యము (Photographic art) ప్రకటింపఁబడినది. కవిత్వము సకలకళావిజ్ఞానసర్వస్వము గదా? రంగులకు మారుగాఁ బదముల నుపయోగించుచుఁ జిత్రకారునివలె హనుమంతుని మొల్ల యతుల జ్ఞానజనకముగఁ జిత్రించినది. కవిత్వమన్న నిట్టులే యుండవలెనని మెకాలే దొరగారి సంకల్పము.

" We mean the art of employing words in such a manner as to produce an illusion on the imagination, the art of doing by means of words what the painter does by means of colours"

ఆంగ్లకవుల భిన్నమతములు

సౌందర్యమును చిత్రించుటయే కవిత్వమని ఎడ్గార్-ఎలన్-పో. అనునాతఁడు [illegible] It is 'The rhythmic

Creation of beauty' అనఁగా లయతో మేళవించిన శ్రావ్యమగు సంగీతము వినునప్పుడు హృదయమునకుఁ గలుగునానందమువంటి యానందము ఔచిత్యము చెవినిశబ్దములతో సౌందర్యమును ప్రతిబింబించుకవిత్వమువలనఁ గలు

జాన్సను

గవలయునని వానియభిప్రాయము. కవిత్వము ఛందోబద్ధమైనరచన యనియు, భావనాశక్తిచే సహేతుక మునర్చి సత్యమును నానంద దాయకముగాఁ జెప్పఁ గావించునదనియు నూతన సృష్టికే తత్ప్రయోజన మనియు, జాన్సను కవి నిర్వచనము.

"Poetry,"says Johnson "is metrical composition' It is 'the art of uniting pleasure with truth by calling imagination to the help of reason' and its 'essence' is 'invention."

కోలరిడ్జి

కోలరిడ్జి కవితాభిమతము దీని కింటెయు భిన్నమైనది. సత్యము శాస్త్రలక్ష్యమే కాని కవిత్వలక్ష్యము కాదనియుఁ గేవలహృదయానందము మాత్రమే కవితాప్రయోజనమనియు వారితలంపు.

"In Coleridge's view, poetry is the anti-thesis of science, having for its immediate object pleasure not truth."

కాని సత్యరహితమైన యానంద మస్థాయిత్వము. మఱియుఁ గ్షణికము. గారడీవాఁ డినుకయందు మామిడిటెంకబెట్టి జొనిపి, గంటలో మాటుపఱచి కొన్ని నిముసములకుఁ జిన్నమామిడి మొక్కలెంచ జేసెంచును. ప్రేక్షకు లయర్థి సత్యరహితమైన కృతి మనస్సి యని చెప్పెంగి వారిహాస్యలాఘవమున కాపండించెదరు. ఆయానందము తాత్కాలికము.

మనము ప్రత్యక్షముగ నాటి పెంచిన ఫలోద్యానమునకుఁ జెప్పిన రసాలములవలనఁ గలుగునానందము యథార్థమైనది. శాశ్వతమైనది. సత్యసమ్మిళనము లేనియానందము సుఖప్రదము కాదని చెప్పెంగినే 'షేహాంబు' తనకవిత్వనిర్వచనమునందుఁ గవితారచనకు సత్యమును ముఖ్యవస్తువుగా (subject) నిర్దేశించెను.

'The utterance of a passion for truth, beauty and power, embodying and illustrating its conceptions by imagination and fancy, and modulating its language on the principle of variety in unity'

సత్యమునందును సౌందర్యమునందును ప్రతిభయందును గల యుత్సాహము కవిత్వమునకు వస్తువట! భావములను భావనాశక్తిచే వ్యక్తపరచుటకుఁ బ్రయత్నించుట కవితామార్గమట! భావసమన్వయముగల కమనీయమైనశైలి (style) సమన్వయము కవితాభాషయట!

కావ్యరచనయం దౌత్కాన్త్యకరసము నుద్రేకింపఁజేయుటకు భావములును, తద్భావములను బ్రకటించుటకుఁ బదగుంఫనమును సాధనము లగుచున్నవి. ఉదాత్తభావశబ్దములు మాత్రము గాఢమైనసరస్వతానుగ్రహమును పొందినప్పుడే వాస్తవమైనకవితావ్యవహారము ర్పడఁ గలదు. అందుచే 'షేహాం' భావము సమానమైనప్రాధాన్యము కలదు.

స్థితము నొసంగి, కవితారచన కుచితమైన భాషయును నిర్వచించెను. రసములును భావ

హేజలెటు

నాశ్రితము నేశబ్దములయందుఁ బ్రకటింపఁబడునో యాశబ్దజాలమే కవిత్వమని చెప్పుచు స్వమతమును 'హేజలెట్' మహాశయుఁడు వ్యక్తపఱచెను.

'The language of imagination and passions'

మేథ్యూ ఆర్నాల్డు

మనుష్యులు మాటాడుభాషలోఁ బవిత్రతయు, హృదయరంజకత్వమును గుణములుగాఁ గల భాషయే కవిత్వమని మేథ్యూ ఆర్నాల్డు సంకల్పము.

It is simply the most delightful and perfect form of utterance that, human words can reach.'

* రమణీయార్థ ప్రతిపాదకశబ్దము కావ్యమగునో ఆ శ్లేషరమణీయార్థ ప్రతిపాదకరూపము చిత్రమగును. రమణీయార్థ ప్రతిపాదకత్వము కొంచెంచుకని సామాన్యమే. అయినను రమణీయార్థమువలెనే ముఖ్యము కావ్యమగును. తత్ప్రధానమైన శబ్దము కావ్యమునకు కర్తరేదని చెప్పుటకు వీలు లేదు. కావుననే దండి మొదలైనవారలు శబ్దార్థములు రెండును కావ్యమందురు. వానినే పండితరాజజగన్నాథులు రమణీయార్థ ప్రతిపాదకమైనశబ్దము కావ్యమన్నారు. కావ్యము వలయునన్న శబ్దమునెన్నుదు. శ్లేష చిత్రము కావలయునన్న రమణీయార్థ ప్రతిపాదకరూపము తప్పదు. చిత్రమందు రూపసామ్య మక్కరలేదు. రమార్థమే కావలె ననియు నెప్పుడు యనుసంధానమైనట్లు కోరుట. నాదాదిత్యమును విడిచి సంగీతానందము లేదు. రూపాదిత్యమును విడిచి చిత్రవిద్య లేదు. శబ్దాదిత్యమును విడిచి కావ్యము లేదు.

గీర్వాణ లాక్షణికులు

కావ్యలక్షణములను గూర్చి ప్రసంగించిన సంస్కృతాలంకారికులలో ననేకు లర్థముకంటెఁ బాటుశబ్దమునకు నెక్కువగా విలువనిచ్చుచున్నారు.

'అదోషౌ సగుణౌ సాలంకారౌ శబ్దార్థౌ కావ్యమ్' — హేమచంద్రుఁడు.

'అదోషౌ సగుణౌ సాలంకారౌ శబ్దార్థౌ కావ్యమితి కావ్యసామాన్యలక్షణమ్' — ప్రతాపరుద్రీయము.

"సాధుశబ్దార్థసందర్భం గుణాలంకారభూషితం, స్ఫుటరీతిరసోపేతం కావ్యం కుర్వీత కీర్తయే" — వాగ్భటుఁడు.

'కావ్యశబ్దోఽయం గుణాలంకార సంస్కృతయోః శబ్దార్థయోర్వర్తతే' — వామనుఁడు.

'సగుణాలంకృతి కావ్యం పదార్థౌ శబ్దవిగ్రహౌ' — సాహిత్యరత్నాకరము.

'రమణీయార్థ ప్రతిపాదకః శబ్దః కావ్యం' — జగన్నాథపండితుఁడు.

అలంకారములు

అర్థమునకుఁ బాటు శబ్దమును బాటించుటయే గాక యలంకారికులు కావ్యలక్షణములయందు నలంకారమును విధిగాఁ జేర్చినను వచ్చెను. అలంకారములు రసోత్కర్షవిస్తారణమునకు సాధనములనియు, శరీరమునకు సంగదాద్యలంకారములవలెఁ గావ్యమునకు నుపమాద్యలంకారములును శోభాతిశయమును సమకూర్చునవి యనియు లాక్షణికులు

* కీ. శే. శ్రీ. [illegible] సంపుటము [illegible], సం. [illegible], నం. [illegible] [illegible].

చెప్పుచున్నారు. కావ్యలక్షణములలో నలంకారము ముఖ్యలక్షణముగా లాక్షణికులు విధించుచుండ, ఒకానొక కావ్యమునందు శ్రీకారము మొదలు సంపూర్ణమగునంతవరకు ప్రతిపద్యమునందుఁ గాని ప్రతిశ్లోకమునందుఁ గాని యలంకారము నుండితీరవలె ననునిర్బంధము లేక, అనలంకృతమైనచోటను గావ్యత్వమునకు హాని కలుగదని 'తదదోషౌ శబ్దార్థౌ సగుణావనలంకృతీ పునః క్వాపి' అను వాక్యమువలనఁ గావ్యప్రకాశకారుని మతము స్ఫురించుచున్నది. అలంకారములను గూర్చి మతభేదము లనేకము లున్నవి. నేటికవితాతత్త్వజ్ఞులలోఁ గొందఱ యభిప్రాయము లిక్రిందఁ బొందుపఱచుటకంటె నీవిషయమును గూర్చి వేఱొకవిధమైనచర్చ యనవసరము లేదు.

* "మొదటినుండి తుదవఱకు మధురాన్నభోజనము చేసినవానికి రుచి యెట్లు కలుగదో యట్లే యలంకారపూర్ణమగు కావ్యమును జదివిన నరుచి కలుగుననుట సాహసము కాదు. మఱియు నలంకారాంగీకరణ మప్రయత్నసాధ్యముగాదు. విశేషప్రయత్నసాధ్యము లగునియమములతో రచింపఁబడిన కావ్యము హృద్యముగా నుండదు.

'రసాక్షిప్తతయా యస్య
బంధః శక్యక్రియో భవేత్,
అపృథగ్యత్ననిర్వర్త్యః
సోఽలంకారో ధ్వనౌ మతః' ధ్వన్యాలోకము.

'కవితా వనితా చైవ
స్వయమేవాగతా వరా,
బలాదాకృష్యమాణా చేత్
సరసా విరసా భవేత్.'

ఉత్తమకావ్యము తోఁటలో నుండుపుష్పమువలె సహజసౌందర్యము గలది. కాని శిల్పి చేసినకృత్రిమకుసుమమువలె నిర్గంధము గాదు. సహజకవు లలంకారములకై తక్కువ ప్రయత్నించి యున్నట్లయిన వారిప్రబంధములు హృద్యముగ సంతోషము నిచ్చునని తెలుపుటకు అప్రయత్నసంచితాలంకారములు గల తిక్కనాదుల కవిత్వము లెంతబాగుగ నున్నవో నేను జెప్ప నవసరము లేదు."

• "నిజముగా నలంకారములు ధర్మము రసోత్కర్షకారకమే యైనచో, వాని నెట్లెంతవఱకు నుపయోగింపవచ్చునో కూడదో కవియే నియమింపవలయును గాని మనము నియమింపఁ జాలము. మఱియుఁ గవికి రసమే యుపాస్యదేవత యగుచో నతఁ డలంకారశాస్త్రము నెంతమాత్ర మెఱుఁగని నంత మేలు. అలంకారములు రసాధీనములుగాని రస మలంకారాధీనము గాదు. కావునఁ గవి కలంకారశాస్త్రపరిచయము యోగికి సంసారవాసనవంటిది.

† "కావ్యరచన మందు సాగినది. కవి 'యిష్టార్థవ్యవచ్ఛిన్నమైన' పదావళిని గానము చేసెను. ప్రకృతివిలాసానుభవముచేఁ గవికి మహత్తరమైన రసానందభోగము గలిగినది. అందు లీనుఁడై ప్రసన్నహృదయమునందుఁ గందళించిన భావములను బైకిఁ జల్లెను. ఈభావప్రకంపనము మానవలోకము నావహించిన

* శ్రీ కిడాంబి రామానుజాచార్యులు గారు. ఎం. ఏ.
• శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు. No. I. Vol. II. P. 15-16.
† గ్రంథాలయసర్వస్వము. I. Vol. No. III. P. 258.

కొలఁది యభిరుచికిఁ బ్రచారము కలిగినది. ఆకర్షింపఁబడినకొలఁది జనులు పరవశులైరి. తరువాత స్థాయి కుదుర్చుకొనిరి. అనంతరము కావ్యప్రపంచము నార్ద్రదృష్టితోఁ బరిశోధింపసాగిరి. మొట్టమొదట తమ్మాకర్షించినది సౌందర్యమని నిలిపిట్టిరి. రసోపలబ్ధి తత్ప్రసాదమని తెలిసిరి. ఎచ్చెచ్చటఁ జమత్కారానంద మున్నదయినదో అచ్చటచ్చట నెల్ల సొగసు లున్నవని గుర్తించిరి. ఈసొగసులే పిదప నలంకారము లైనవి. అంతేకాని ముందు అలంకారములు సిద్ధము చేసి, అవి ధరించుటకు యుక్తమయిన కావ్యకన్యను సృజింపలేదు. కావ్యము లనలంకృతములైనను ఉత్తమస్థానము నవరోహించుట కాటంకము లేదనుట కీనిదర్శన మొక్కటియే చాలును. కావ్యమున కలంకారము లవశ్యకర్తవ్యములనుట ఔదాత్తవిమర్శనాలక్షణము గాదు. ఏలయన? మమ్మటాదులు తనివితీఱ పొగడి యుదాహరించిన యుత్తమశ్లోకము లన్నియును ననలంకృతములుగానే యున్నవి. ఇంత యేల, ఔదాత్తమును వ్యంగ్యప్రధానము విలసిల్లిన స్థలములయందు నియమప్రయుక్తములగు అలంకారములు నిలుచుటకైన నవకాశము గానవచ్చుట లేదు."

పర్యవసాన మహత్త్వము.

అనేక కాలములయందు నందలకొలఁదిఁ గవులు నందలకొలఁది విధములఁ గవిత్వతత్త్వమును నిర్వచింపుచు వచ్చిరి. ఆయా నిర్వచనము లన్నియు నాయాకవుల యొక్క రుచివిశేషముల ననుసరించియే కావింపఁబడినవని చెప్పవచ్చును. ప్రకృతిని ప్రేమించుకవి ప్రకృతిసౌందర్యమే కవిత్వమనుచున్నాఁడు. రసమునుపాసించుకవి 'వాక్యం రసాత్మకం కావ్య'మనుచు అందు వీరశృంగారరసములనుమాత్రమే మన్నించుకవి 'వీరశృంగారయో రేకః ప్రధానసంయుక్త సర్గగే' అనుచున్నాఁడు. శృంగారరసమునుమాత్రమే కరుణించుకవి 'ఏకో రసః కరుణ ఏవ' అనుచున్నాఁడు. ఈ మతభేదము లన్నియుఁ గవులకే కాని కవిత్వమునకు లేవు. ఏలయన నాయామతములు కనుబామములగు గుణవిశేషము లన్నియుఁ గవిత్వమునం దున్నవి. ఆగుణవిశేషములలోఁ గొన్నికొన్ని కొందఱకుఁ గొందఱకు స్ఫురించినవి. రుచించినవి. సగుణమని కొందఱచేతను నిర్గుణమని కొందఱచేతను, శైవమని కొందఱచేతను, వైష్ణవమని కొందఱచేతను, పెక్కుమతముల సచ్చిదానందమయమగు పరబ్రహ్మమారాధింపఁబడుచున్నదికదా? నిశ్చలమహానందస్వరూపము కవిత్వము గూడ నట్టిదియే!!



వేసంగి

కం. క. ద. బీ. షీ. తు. లు

వేఁగలకుఁ బగలెల్లను, వేగలేక,
దోమలకు, నల్లులకు, గాలి లేమి, నేను
తెల్లవారెడునడకును దిండియుద్య,
మండువేసంగి తాపంబు మాన్పు మరుగ!
సంధ్య లూటలరీతి నిప్పులును, జిమ్మ
గిల్లు చున్నవి, తెనుత్రలు గుల్లబారె,
మేను లేఁకలదొర్య జలమయమ్ముల్యాదుములు
మండువేసంగి తాపంబు మాన్పు మరుగ!
తానికైన మారిసిలయసమాన ద్వైన
స్థాలకాయంపుబాధకు ప్రజకు నైన
వలదు, వలదని, జనులు ప్రార్థ్యలిడుచుండ
మండువేసంగి తాపంబు మాన్పు మరుగ!
ఉసుకుచే, నున్న లేకున్న నుగ్గులై, యుని
ఇంట్ల నింటివాండ్రను జూచి కెల్లరకును,
రాత్రులందు సంసార వైరాగ్య మబ్బ,
మండువేసంగి తాపంబు మాన్పుమరుగ!
ఉడుకు కాపు నుపాయంబు లున్న నేమి,
కాకఁ జాలక నేఁడ్గ దలఁచి, తలఁచి
తనుకు లాడుచు నున్నాఁడు, ధనికు లింట్ల
మండువేసంగి తాపంబు మాన్పు మరుగ!
పొట్టకూటికి కూలికై పోయి, రొంప
మలమలని మాడుచున్న పేదలను జూడు!
విధివశాన, నీకు వారిపై వెగటదేల?
మండువేసంగి తాపంబు మాన్పు మరుగ!
పేదలైనను, ధనికులు, పెద్దవారు,
లెట్టివారైన, నేమి, నీసృష్టి కారులే!
మండువేసంగి తాపంబు మాన్పు మరుగ!
ఎండలు నిక్కించి, పై నేగుమేఘములకు
దవ్వు నెల్ల, నీటికి సమస్యల్లాలు లోనర్చ
దుష్టుఁడవె కాకపోయిన దోసమదవె?
మండువేసంగి తాపంబు మాన్పు మరుగ?
వర్ష వినాయనిమిత్తులనైను, క్షుల్లఁ
జూనమ్ము బ్రజలను మోసగించుటదె కాదె?
శేమజల లేకమును, నీవు కేఁదోనుట;
మండువేసవి తాపంబుమాన్పు మరుగ!
దుష్టుఁడ వటంచు నిన్నంత దూరమందు,
ప్రకృతి యుంచిన నేమి, స్వభావదార్ఢ్య
మింతగాఁ జూపు చిన్న గర్వింప రవదు?
మండువేసగి తాపంబు మాన్పు మరుగ?
స్వేచ్ఛ విహరింపు గాడుకే, సిగ్గు లేక,
దాసుఁడై నీకుఁ, దోష్మఁ దలఁచు నపుడు
ప్రజల కింకేల సుఖము, జీవములు నిలుచు,
మండువేసంగి తాపంబు మాన్పు మరుగ!
విసుఁగు లేక ప్రాగ్యుసీరు పెనలఁ గుర్యా-
పట్టిమము జూచి రైతు నీపొట్టనింపఁ
బిల్చి యున్న నీటిని దిగవిడచి వేగ,
మండువేసంగితాపంబు మాన్పు మరుగ!
నో కోటంగనిపనులు లాభార నీరుఁ
దింపియును లేక, ఉల్లాడుచుండ, జీవ
పధ! నీవు చేటెదు సన్నిధముందు

వ్యావహారిక భాషా బహిష్కార నిరసనము

శ్రీ [illegible] వేంకటరామమూర్తి పంతులు గారు

(గత సంచిక తరువాయి)

18. కథలు ప్రతిదేశమందున్నూ [illegible] అందరికీ ప్రియమైన వాఙ్మయముగా ఉన్నవి. పాటలు వలెనే ఇవిన్నీ జనులు నిరక్షరులై ఉన్నకాలమందే పుట్టినవి. [illegible] జనులు కథలు వ్రాసుకొని, లేదా చదువుకొంటూ, ఇతరులకు చదివి వినిపించేవారు. సర్వజనసామాన్యముగా ఉన్న భాషలోనే ప్రాచీనులుకూడా కథలు [illegible]. మనదేశమందుకూడా ఇట్లు రచించిన కథలపుస్తకాల ప్రాతప్రతులు అనేకమున్నవి. [illegible] ప్రతులలో ఉన్నట్లే గ్రంథ [illegible]; లేదా, [illegible] భాషలో ఉన్నట్లు సవరించి [illegible] కాని, [illegible] కథలు [illegible] సర్వజనసామాన్యభాషలోనే [illegible] కథలు 1819 వ సం.న, పంచతంత్రకథలు 1884 వ సం.న, [illegible] ఉండిన రావిపాటి గురుమూర్తిశాస్త్రి గారు వ్యావహారికభాషలో రచించి అచ్చువేయించినారు. ఆయన తెలుగు వ్యాకరణము, [illegible]

గ్రంథములుకూడా ఇట్టిభాషలోనే రచితమై ఉన్నందున ఆకాలమందు [illegible] కథలు (1866), [illegible] తెలుగుకథలు (1869), [illegible] (1861) మొదలైనవి ఇట్టి [illegible] భాషలోనే అచ్చుపడ్డవి. [illegible] వ్యావహారికభాషలో [illegible] కథలు [illegible] రామాయణము, భారతము [illegible] "రామాయణార్థం [illegible]" [illegible] ప్రాతప్రతులలో ఉన్నట్లే అచ్చుపడ్డవి. [illegible] శ్రీ [illegible] ప్రకాశకశాస్త్రి గారు [illegible] అచ్చు వేయించినారు. [illegible]

ఏయులర్, శ్రీ వెంకటరమణారావు సంపాదించిన పుష్పలుపుష్పలుగా గద్దె వెంకటరావు ప్రాక్ భాండాగారమందు "లోకల్ రికార్డ్సు" అనే పేరితో ఉన్నవి. ఆంధ్రపత్రిక 149 వ సంచికలో 25.1.24 వ తేదీన "[illegible]" అనే శీర్షికతో శ్రీ. [illegible] గారు ప్రకటించిన వ్యాసము చూస్తే, ఇది ఎంతటి[illegible] తెలుస్తుంది.

19. [illegible] ప్రాచ్య [illegible] గ్రంథాలయ [illegible] విమర్శించి [illegible] చెప్పిన [illegible] గాని [illegible] పండితులకుగాని [illegible] తెలుగుభాష [illegible] విద్యార్థులకుగాని 1914 సం. రమునకు పూర్వము తెలియదు. ఇట్టివనగ్రంథములు [illegible] కొలదిగా ప్రాతప్రతులలో ఉన్నవని [illegible] ఎరుగరు; [illegible] తెలిసినవా రరుదు. అయితే, ఇట్టి వనగ్రంథములతో పాటు, [illegible] ఆంధ్రసాహిత్యపరిషత్తు [illegible] "గ్రాంథికాంధ్రము" [illegible] రచించి [illegible], శ్రీరంగమాహాత్మ్యము, భారతము మొదలయిన [illegible] గ్రంథముల ప్రాతప్రతులు [illegible] ఆంధ్రభారతము [illegible] భాషలో [illegible] చేసి, అచ్చువేయించినారు. [illegible] "[illegible]", "[illegible]", "[illegible]", "[illegible]", "[illegible]", '[illegible]', '[illegible]', '[illegible]' మొదలయిన [illegible] అనేకముగా ఉన్నవి. ఇట్టివి [illegible] రచించినవారు ప్రాచీనాంధ్రభాష [illegible] అభ్యసించి, అభాషలో [illegible] ప్రకటించి [illegible]. [illegible] భాషలో తాము రచించిన వనగ్రంథములలో ఇది [illegible] తెలియదు.

20. [illegible] ఉపయోగించకుండు రచించిన [illegible] భాషలోనే ఉన్నవని [illegible]

[illegible] గారములందే ఉన్నవిగదా! [illegible], [illegible]ములు, [illegible], [illegible]ములు, [illegible]ములు, [illegible], పురా[illegible]ములు, చరిత్రలు [illegible] భాషలో [illegible] రచించినదే [illegible] మున్నదని [illegible] గదా! [illegible], శాస్త్రములు, [illegible] తెలుగువిద్యార్థులకు [illegible] భాషలో గ్రంథములు రచించేవారికి [illegible] చేస్తాను. అన్నివిద్యలలోనూ "అధ్యాత్మవిద్యా విద్యానాం వాదః ప్రవదతామహమ్" అని శ్రీకృష్ణభగవానులు చెప్పినట్లు, ఆధ్యాత్మవిద్య శ్రేష్ఠమయినది గదా. [illegible] తెలుగువారికి [illegible] పండితులు, [illegible] మొదలయినవారు [illegible] రచించిన వనగ్రంథములు [illegible]. [illegible] శాస్త్రము, భగవద్గీతా[illegible], [illegible], [illegible], [illegible], [illegible], [illegible]సంగ్రహము, [illegible] విద్యా[illegible]. గద్దె వెంకటరావు ప్రాక్ భాండాగారమందు [illegible], [illegible]సంగ్రహము, [illegible], [illegible], [illegible] మొదలయినవి [illegible] ఉన్నవి. సంస్కృతమందున్న [illegible] తెలుగువారి [illegible] రచించినారు. భగవద్గీతకు [illegible], [illegible] రచించినవి [illegible], [illegible] రచించినవి [illegible], [illegible] మొదలయినవి, గద్దె వెంకటరావు [illegible] ఉన్నవి. [illegible] శ్రీ [illegible] భాష్యము, [illegible] మొదలయిన [illegible] గ్రంథములు ("[illegible]" భాషలోనే [illegible]) రచించి ప్రకటించినారు. [illegible] జగద్విఖ్యాతము. [illegible]

తెలుగుదేశమందు బాగా వ్యాపించి ఉన్నవి జ్యోతిషమున్ను, వైద్యమున్ను. ఈ రెంటిని తెలుగువారు అభ్యసించుటకు గాను సంస్కృతగ్రంథములకు వాడుక మాటలలోనే టీకలు రచించి గురువులు శిష్యులకు చెప్పినారు. జ్యోతిషమందు గవర్నమెంటువారి ప్రాచ్యలిఖిత పుస్తకములలో వ్యవహారార్కదీపిక, [illegible] తోన్యము, ప్రతిభాగవివరణము, ప్రశ్నశాస్త్రము, గోపాలరత్నాకరము మొదలయినవిన్ని గణితశాస్త్రము కొన్నిన్ని ఉన్నవి. సూర్యసిద్ధాంతము, గ్రహచక్రము, అష్టవర్గ త్రిపతి [illegible] పద్ధతి [illegible] కూడినాయి. వైద్యమందు వైద్యశాస్త్రము, యోగసంగ్రహము [illegible] టీక, వైద్యచింతామణి, గజశాస్త్రము గవర్నమెంటు పుస్తకాలలో ఉన్నవి. [illegible] కొన్ని ప్రతులున్నవి. [illegible] కాలలో ఈ టీకాగ్రంథము [illegible] ఉన్నవి. ఇప్పుడు జ్యోతిషమును, వైద్యమును వాడుక భాషలోనే [illegible]. [illegible] సిద్ధాంతి గారు రచించిన "జ్యోతిశ్శాస్త్ర [illegible]" గ్రంథాలయ సర్వస్వము (౯లో) ప్రకటితమయి ఉన్నది. [illegible] భాషనున్నది. వైద్యమంత్ర [illegible] మొదలయిన [illegible] లలోని వ్యాధులందు వాడుక మాటలు [illegible] ఉంటవి. గణితశాస్త్రము, [illegible]శాస్త్రము, వాస్తుశాస్త్రము, శిల్పశాస్త్రము, [illegible], పాకశాస్త్రము, [illegible], (కోట) [illegible]శాస్త్రము, మొదలుయినవాటియందు కూడా తెలుగు టీకలతోనే తెలుగువారు పూర్వము చదువుకొనే గ్రంథాలు కొన్ని ఉన్నవి.

21. సంస్కృతమున, ప్రాచీనాంధ్ర భాషను, ప్రాచీనులు రచించిన ఉత్తమగ్రంథములు తెలుగువారు తెలుసుకోలేకుండుట గాటికి వాడుక భాషలోనే టీకలున్ను, అనువాదములు మొదలయినవి సంస్కృతనిఘంటువులకున్ను, వాడుకమాటలతోనే అర్థాలున్ను, [illegible] పూర్వమే వ్రాసి ఇచ్చినారు. ఈ ప్రాచీన సంప్రదాయము [illegible] కాలము [illegible] ప్రబంధనిఘంటువులయిన [illegible] వ్రాసినారు. [illegible] ప్రఖ్యాతి పొందినారు [illegible] భట్టోపాధ్యాయుడు తెలుగు వాడుకమాటలతో రచించినటీక గవర్నమెంటు పుస్తక భాండాగారమందు ఉన్నది. శాస్త్రులవారు కూడా అట్టిటీక రచించినారు. [illegible] వరవస్తు శ్రీనివాసాచార్యులుగారు రచించిన సర్వశబ్దసంబోధిని అనే సంస్కృతాంధ్ర నిఘంటువులో సంస్కృతశబ్దములకు తెలుగువాడుక మాటలతో అర్థము వ్రాసినారు. వాల్మీకిరామాయణములోని కొంతభాగమునకు, సంస్కృతభాగవతములోని కొంతభాగమునకు, శ్రీశైలమాహాత్మ్యమునకు, [illegible], [illegible]కును, భర్తృహరిసుభాషిత రత్నావళికి, [illegible] వాడుక భాషలో రచించినటీకలు [illegible] ఉన్నవి. [illegible] తెలుగు [illegible] ఉన్నవి. [illegible], తెలుగు ప్రబంధములకు [illegible] తెలుగు టీకలు వాడుక భాషలో రచించినవి ఉన్నవి గాని, గ్రాంథిక భాషలో ఉన్నవి [illegible] ఇదివరకు కనబడలేదు. [illegible] ప్రఖ్యాతిపొందినవారు [illegible] [illegible]వ్యాఖ్యానమునకు [illegible] అనం[illegible]; [illegible] పొందినవారు, [illegible] [illegible] వ్యాఖ్య [illegible]; [illegible] భారతము [illegible] ప్రఖ్యాతి పొందినారు, [illegible] [illegible] పొందినారు; [illegible] [illegible] [illegible]; [illegible] (?), [illegible] [illegible] గ్రంథ [illegible] [illegible], [illegible] వ్యాఖ్యానమునకు [illegible] వాడుక భాషలోనే (ఆం[illegible] గవర్నమెంటు పుస్తక భాండాగార [illegible]) [illegible] [illegible]. [illegible] [illegible], పూర్వము, [illegible] [illegible] [illegible], వాటిలో [illegible] ప్రాచ్యలిఖితములలో ఉన్నట్లే వాడుక భాషలోనే ఉన్నవి. వరవస్తు [illegible] [illegible] కలిసి [illegible] 1817 వ సం. [illegible] [illegible]

[illegible]

౨౩. వ్యాకరణములు :— [illegible]

[illegible] 1859 [illegible]

[illegible]

౨౪. [illegible]

భాషాప్రయోజనములు 1914 సం.మున నేను ప్రకటించిన "నిజమైన సంప్రదాయము" అనే వ్యాసమందు చిన్నయసూరి వాక్యములు కొన్ని చూపించినాను. పరిష్కరముగా, లోకాచారముగా, ఉపన్యసించి, ఈప్రయోజనములు మరల ప్రకటించవలసి ఉన్నాను. ఆంగ్ల ప్రభుత్వమువారు మాతృభాషలు వాడేవ్యావహారిక భాష ప్రకటించిన మద్రాసుయూనివర్సిటీవారు బాలవికాసమనే గ్రంథము రచించ నారంభించి "నా"కొంత పత్రికలో గ్రంథము అచ్చువేయించినారు. అది పూర్తికాగా రచించి కొంత కాలములోనే అచ్చువేయిస్తాము. వ్యావహారిక భాషను వాడవలసిన ప్రాముఖ్యమందుగలవారికన్నా లోకోక్తి దాని స్థానము ఆక్రమించి, భాషాప్రపంచములో జాతిని విలవ నీయకుండా చేయిస్తూ, నిరంకుశాధికారము చెలాయిస్తూ ఉన్న గ్రాంథిక భాషయొక్క ప్రవృత్తి ఎంత అస్వాభావికమైనదో దానివల్లనైనట్టి కొన్ని ఉదాహరణలు చెప్పి పెద్దలందరికీ తెలిసేటట్లు చూపిస్తే, దానిని తొలగించి వ్యావహారిక భాషను దానిపూర్వస్థానమందు మరల ప్రతిష్ఠాపించవలసినది "ఆంధ్ర గ్రాంథికావస్థ" అనే పేరు పెట్టి ఒక చిన్న గ్రంథముగా రచించుటకు సంకల్పించి ఉన్నాను.

24. కట్టకడపటిమాట ఒకటి చెప్పి, వ్యాసము ముగిస్తాను. తెలుగుదేశమందు కొంత్రివారమునుండిన్నీ ఆశేశకలసంవత్సరములు పదాక్షరసవ్యవహారమునకు నా అఖిలాంధ్రమహాసభవారికిని, బాలవ్యాకరణ పరిష్కరణముగా నిఖిలాంధ్రపండితావళిం వసై, ఆర్యావర్త కావ్యమాన్య భక్తులు ప్రయసార్థమాధ్యమై, తెలుగువారి దేశభాషగా వ్యవహారులవాడుకవున్న ప్రత్యక్షమైన మనమాతృభాష వడకోటునూ మనపండితులకోటునూ అపరిహార్యమై, సంహరించబడుతూ ఉన్నా, మనకాలమందు అక్కట! పరమపవిత్రమై, నిరవద్యమై, పాయమైన పండితులకే కాక వారిమనుమలకున్నూ, పెద్దలకేకాక పిల్లలకున్నూ, వాడుకలో ఉండేవారికి అప్పుడప్పుడుగా ఉండి, ఆయ అస్పృశ్యమైన తోలకించుకోవలసిన ప్రయత్నిస్తూ ఉన్న పండితులకున్నూ కూడా అస్పృశ్యమై, బహిష్కార్యమై, అతి గర్హణీయమైన యీలోకాలువిషయము! ఆంధ్రవాఙ్మయ చరిత్ర మొదటికాలము 1700 = సం. పరమఖ్యాతి

ఊరుప్రాచీనసంప్రదాయసిద్ధముగా తను వాసించిన మార్గమున, అందరుప్రాచీనమందున్నూ, ఆకాలమందున్నూ, సర్వసామాన్యముగా అందరికీ బాగా తెలిసి ఉండేటట్టుగా ఏర్పరచినవాటిలో, ఉపాధ్యాయులు "లోక వ్యవహారానుసారముగానే" విద్యార్థులచేత, మాతృ భాషారచనాభ్యాసము చేయిస్తూ, భారతాదిగ్రంథము లలోని పద్యములు కొన్ని వారికి నోటిలో అర్థముచెప్పి చదివించవలసిన ఆచారమై ఉండగా, ప్రాచీనప్రబంధలక్షణమై, కేవలప్రయోగకళంకమై, పండితుల కైనా బహుప్రయాసమాధ్యమై, సర్వప్రబంధనిర్మాణమునందే ఉపయోగించవలసి, పండితులు మాత్రమే అర్థ మిస్తూఉండిన "గ్రాంథిక భాష" లో, అధికారం సధికార కారకత్వము ఆలోచించకుండా, ఆబాలగోపాలం అందరికీ బలవంతముగా, రచనాభ్యాసము చేయించ నుద్దేశించి, అందుకు సాధనముగా, అనుగ్రహము, అనిష్టమునకూ, ప్రయత్నించవలసినవున్నూ అయిన చిన్నవ్యాకరణము లున్నన్ని అర్థరహితముగాని చిన్న పదగ్రంథములున్నన్ని రచయించి ఇచ్చి, అటువంటివి కీర్తి తెచ్చుకొంటారు. "గ్రంథముకలిగినవారిని మాటలలోనుంచి పిల్లలతోచేసి తెచ్చు కొని పంపించవచ్చును భోజనముచేయండి" అని బాదరు చేసేశారు, కొత్తపల్లి చిన్న పల్లెటూరు ఆశతోనున్న చిన్నపిల్లల చేతులలో పెట్టి, తల్లిదండ్రులు ప్రాణ్ణాలయా గ్రంథ జాతి కట్టుదురవి.

25. ప్రాచీనకాలము మనదేశమందున్నట్టే, పశ్చిమదేశ ముల్లోనూ గ్రంథములలోని వారందరికీ అర్థమైన పదములున్నవ్యావహారిక భాష, గ్రాంథిక భాషగా అర్థించని మను ఏదేశములో వ్యవహారముగా ఉన్నదో ఆదేశము లలోని ప్రజలందరూ, నిరక్షరులు ఒక్కరైనా లేకుండా విద్యావంతులై ఉపకరించే వృత్తులు నానా విధములుగా చేస్తున్నారు, తెలివితేటలు కలవారయి, స్వతంత్రులయి రాజ్యవ్యవహారములందు స్వయం నిర్వహించుకొంటూ వృద్ధిపొందినమట్టుకే, మనదేశభాషకు మన అనాచారము చేసిన సందర్భమున దౌర్భాగ్యమునుబట్టే మనవిద్య నిర్భాగ్యులమై ఉన్నామని తోచి, దేశాభిమానులకు దుఃఖము కలుగకమానదు. నేను ప్రకటించబోయే వ్యావహారికభాషా ఏకరూపతను నిర్వహించేవారు విద్యాభివృద్ధి చిన్నప్పటినుం

మిన్ని కాయకష్టము వల్లనే పొట్టపోషించుకొనే శ్రామికులెందరో రాజకార్యధురంధరులై మహోన్నతస్థితి మంత్రులుగా ఇప్పుడు ఉన్నారు. వీ రందరూ ప్రాచీన ప్రాంతీయాంగ్ల భాషాపాండిత్యము గలవారు కారు. బాల్యమునుండియు నాగళ్లు, సుత్తెలు, గొడ్డళ్లు, సమ్మెట్లు, సారెలు, సోదెలు మొదలయిన పనిముట్లు పట్టుకొని, చేతులు కాయలు కాచేటట్లు పాటుపడుచుండి జీవించినవారు. అయితే, శిల్పకార్మికులు చదువురానివాళ్లు కారు, చదువురానివాళ్లు ఆదేశమందు లేరు; ప్రతిమనిషీ తప్పనిసరి చదువుచేర్చుకోవలసినదే. అందరికీ సామాన్యముగా ఉన్నది ఒకే భాష. ఆ భాషలోనే వాళ్లు అక్షరమిచ్చి, ఎవరికివారు వారి భాగములో ఉంటూ, తమకు ఇష్టమైన విద్య శాస్త్రీయ స్వరూపమును అర్థమైనది, అవిచ్ఛిన్నముగా ఆదేశాంతర్గత విషయములు తెలుసుకొంటూ, కార్మిక లోకవిజ్ఞానమును, వ్యాపారములూ చదువుతూ, తెలుగు గొప్ప విషయములు ఆచరణలో పెట్టే ధ్యాసతో, తెలుగు గొప్తగా తెలిసికొనుటయందు తెలిసినంత తెలియజేస్తూ ప్రాణిస్తూ, ఆదేశమందు కార్మికులు కూడా లోకవిజ్ఞాన వివిధ ప్రవర్తమానముగా చేస్తున్నారు. ప్రాచీనాంగ్ల భాషాపాండిత్యము; దేశాంతర భాషాపాండిత్యము వారికి ఆవశ్యకమని కార్మికులు కూడా అంగీకరిస్తారు గాని, అది అందరికీ ఆవశ్యకమని తలంచరు. అభిరుచి తీరికలు ఉన్నవారు అభ్యసించవచ్చును తీరిక, ఓపిక, ఆసక్తి గలవారు అవి నేర్చుకొని, వాటిలో గల విశేషమైన గ్రంథములందలి విషయములు దేశభాషలో సాధ్యమైనంతవరకు స్పష్టముగా వ్రాసిపెడుతూ ఉంటారు. మీరాదులోనున్నా, గ్రంథములో తెలుసుకోవలసిన విషయములన్నీ, దేశభాషలోనే లభిస్తాయి. మన దేశమందువలె ఆదేశమందు పరీక్షలలో ప్రాచీనశిష్టసాహిత్యపరిచయము లేకుండా, చేయని చేసే పనులు లేవు. చేస్తే పుణ్యమని చేయకుంటే పాపమని చెప్పే పండితులు లేరు.

26. గడచిన ఇరవై ముప్ఫై సంవత్సరములలో ఇతర దేశములందు జరిగినట్లే మన దేశమందున్నూ పరిస్థితులు మారినవి. పరిస్థితులలో అనివార్యమైన

ప్రజలందరి శ్రేయోభివృద్ధికి అనుకూలమైనట్లు మార్పులను సాధకముగా విద్యావిధానము ఏర్పడినది. అపూర్వకాలమందు ఇతర దేశములందు పరిణమించి ఉన్నట్లే, మన దేశమందున్నూ, విద్యాభ్యాసమునకు అనుకూలసాధనమై పరిణమించి ఉన్న మనవ్యాకరణోక్త భాష, ఇతరదేశములలో చేసినట్లు, మన దేశమందున్నూ ప్రజలలో విద్యాబోధన సాధనముగా చేసినట్లైతే, ఆదేశములలో వ్యాపించినట్లే, మన దేశమందున్నూ ప్రజలలో విద్య వ్యాపించింది, మనదేశభాష మెరుగుపడి ప్రకాశిస్తూ ఉండునుగదా! సర్వజనసామాన్యమైన సారస్వతము విస్తరించి ఉండునుగదా! ఇంగ్లీషువారొక్కరికే ఇప్పుడు మన ప్రదేశము విజ్ఞానమున్నూ, మన తెలుగు వారందరికీ మన తెలుగు లోకజ్ఞానము, కులభేదము అయి, వారివారికే మనకున్నూ విజ్ఞానసంపన్నత ఉండును గదా! ఇతర జాతుల వారివలె మన తెలుగువారున్నూ ఘనముగా వెలుగొందుతూ ఉండునుగదా. ఇప్పుడు ఇంగ్లాండుదేశములో మందుండేటి విద్యార్థులందరూ, గనులలో పనిచేసే శ్రామికులూ, ఫ్యాక్టరీలలో పనిచేసేవాండ్లూ, ప్రజాస్వామ్యవ్యవహార విధానములో వారూ, గ్రామీణులూ ఇంగ్లీషుభాషద్వారా ప్రచురించిన వన్నీ, మన దేశములోని కార్మికులుకూడా ఉత్తమపరిజ్ఞానము పొంది ఉండ్రు. మనదేశవ్యవహార గ్రంథములలోనుండు జ్ఞానయోగ్యత సంపాదించి ఉందురుగదా! ఇంతవరకు ప్రాచ్యదేశ స్వరాజ్యము మనకు సిద్ధించిన దనుకుందుముగదా! అయితే మనదురదృష్టమువల్ల భిన్నముగా ప్రాచీన శిష్టభాషాజ్ఞానము, విద్యాధికారుల అభిమానము వల్ల, మన సాహిత్య ప్రత్యేకమైన దేశభాష మార్చవలెనని, మనకిష్టమైనది ఆంగ్లభాష. ప్రభుత్వము గుర్తింపవలసినదని, భాషను పొందు తెలుగు పరిపాలనపద్ధతి, ప్రభుత్వమువారు వ్యవహారి కభాషను తిరిగి ఉద్ధరించవలెను పూనుకొంటే, వారియందు విశ్వాసము చేసే మనదేశ నాయకులు, శిష్టాచారప్రభావము వల, వారు ఆలోచించినట్లు అది తెలుగుదేశమునకు ఉపయోగపడునని, ప్రభుత్వమువారికి ప్రతిఘటించి, వారి

[illegible] ఈ ప్రణాళికలతో సుశిక్షితులు చేసినారు. ఇంగ్లాండు [illegible] కల్పనావిషయమై సార్థకమై, పుస్తకములద్వారానూ, పత్రికలద్వారానూ, [illegible] ద్వారానూ, [illegible] ఉపన్యాసములద్వారానూ, [illegible] క్రమములచేత, ప్రపంచమంతా వ్యాపించిన మాతృభాషా పత్రికలలోను పుస్తకములలోను ప్రకటించుచున్న దౌర్భాగ్యమైయుండగా, మనవారి మత పండితులు మాట్లాడే భాష అవాచ్యమా? నింద్యమా? నీచమా? "గ్రామ్య" భాషా? ఎంత అవివేకము! పండితులున్ను, [illegible] మాధుర్యమై ఉన్న వారి [illegible], [illegible] తెలుసుకోలేక, [illegible] "గ్రాంథికాంధ్రము" [illegible] ఎవరి [illegible]! [illegible] ? [illegible] ? [illegible] "[illegible]" అని [illegible] [illegible] ప్రయోజనము [illegible] ఆంధ్రరాష్ట్రి

[illegible] కేవల గ్రామ్యము [illegible] ప్రథమస్థాయి [illegible]. అయితే, ఈ కాలములో మనవాఙ్మయములు నిరక్షరకుక్షులయి ఉంటే, దేశమునకు ఎంత ఉపద్రవము కలుగునో మన దేశాభిమానులు, దేశభక్తులు, దేశబంధువులు [illegible] ఆలోచించవలసి ఉన్నది. మన తెలుగువారిలో నూటికి 90 మందికి ఇంకా ఓనమాలైనా రావుసుమండీ!

27. దేశమున్న విద్యయూ అభివృద్ధిగాంచవలెనని [illegible], [illegible] వ్యావహారిక భాష [illegible] గ్రాంథిక భాషగా అంగీకరించక తప్పదు. [illegible]. ప్రాచీనాంధ్ర [illegible] వ్యావహారిక భాష [illegible] వ్యావహారిక భాషా బహిష్కారము [illegible] బహిష్కారము [illegible] గ్రామ్య భాషా [illegible] (28.2.1919) [illegible]

వలపుపూవ

సాయం సమయము

అడివి బాపిరాజుగారు

౧

ప్రమిదలో నామొదము ప్రత్తి వత్తుంచి
దీపంబు వెలిగించి తీసికొనిగూటు
పెట్టి లక్ష్మిమాత చెలిది మొక్కితిని
కంకణాల్ పోచీలు గాజులున్ గదల,
కరకీరకుట్యులాధర కాంతు లాడ
వల్లకీస్వనములన్ పాట పాడితిని.

౨

నిద్రబొచ్చిన బాబు నేత్రముల తెరచి
హృదయంబు దివ్యవ వెలుగె ప్రోతేంచ్చి,
మాగుయుద్యాలకొయ్య దుప్పట్లమధ్య
సిక్తకసువర్ణమా చిన్నదేహంబు
విరిచికొని కూర్చుంచె వెట్టినామనుడు.
ఒక్కగంతునబోయి యుయ్యాల నెత్తి
బుగ్గలు కనులు పెదవులు ముద్దులంటితి
పక్కనే మంచంబు పైనకూర్చుండి
అద్దాల పేసికొని ఆహారమీయ
కదలించిని నాబాబు కుడుకంగపాలు

3

దిష్టిగంధనుపెట్టి తెల్పుపోవంగ
తొంగి చూచుచునుండె దోబూచులాడి
పెళ్లినై సంధె మా యింటిగోడలను
కెంగురు పూసింది బలుగుముగ్గులతో

౪

సుమధుర శ్లోకంబుగా జోకొట్టి నిద్ర
వంటి టిల్లం బోయి వంటింగణమున
దినయుంకకు భోజనము ధర్మభోజనము.

౫

దొడ్డిలో మాయమ్మ మావుకై యరచె.

౬

సాంధ్యకోమల కాళిబులకుచిమధ్య
నుండి, సుమ్మలకేశం, సన్న కొంకార
సుందరాంగుండు హృదయేశ్వరాధి
పతి, నా ప్రియుడురా క్రివచ్చి, లోపలికి
దిగెను సవ్వడిలేక చప్పుడుల్ చేసి
నా ప్రక్కనిక్కుచు పర్యంత నవము
కూర్చుండి నామోవి గ్రోలగమకిరిప;
వచ్చితో కుడిచేయి నయనవ్యంజనము
వ గొలిపెను, చిరగు సుభీసిపుత్ర
ప్రేమ యుదికిపోవ ప్రియమారగాంచె
నాకనుల పాల నానుదుకట్టి
తూర్పునుండి దసరపూవు వలసుంధకుని
కాంచి ముద్దియగా నైవల్యమయ్యె
సిద్ధంబ్యుతమునాకు నింక కావల్లయు
నాభాగ్యసదనుంగు నాకన్నతెలుసల.

ప్రాచీనార్యస్త్రీలు: భారతీయనాగరికతయందు వారి స్థానము

దిగవల్లి వేంకట శివరావు గారు, బి. ఏ., బి. ఎల్.

(గత సంచికా శేషము)

హనుమంతుఁడు లంకఁ జొచ్చినాఁడు. అచ్చటి స్త్రీలను జూచినాఁడు. వారిలో 'సువర్ణవర్ణ' లున్నారు. ముగ్ధ మొగములవా రున్నారు. చంద్రబింబసోదర వదనములను బోలు వారిని ముచ్చటలాడువారిని ఇంక ననేక కన్యం గా భావసంయుతయై యున్నవారిని మన యాంజనేయుఁడు చూచినాఁడు. రాక్షసకేళీగృహములసీమను నిద్రాగతలను జూచినాఁడు. అందు పతివిధురము లగు బాలికలుగూడ కనఁబడినారు. రావణుని నగరమున రాజకామినులు అనేకు లుండిరి. రత్నకిరీటములను ధరించినవారు, ముక్తాహారము వివిధాలంకారములను ధరించినవారు అనేకు లుండిరి. అచ్చటివారెల్లరు సుందరస్త్రీలే. రావణునిపట్టమహిషి మండోదరి చాలదక్షణిస్త్రీ. హనుమంతుఁడు రావణాసురుని యంతఃపురమునఁ గలకాంతల నెల్లఁ జూచినాఁడు. సీతాదేవికొఱకు వచ్చుట నుండిన నాగకన్యకలను యాతకన్యకలను గంధర్వకన్యకలందును చూచినాఁడు! తరువాత ఆంజనేయుఁడు రాక్షసభాషలను జూచినాఁడు. అచ్చట నొక్కపై బట్ట కట్టుకొనిగల వివిధావస్థలందు పైమనుండి పడియున్న స్త్రీలను జూచినాఁడు. అచ్చటి రాక్షసమదవతులు సందర్భమున వారికి. నిజముగ ఖీరే రాక్షసులని తెలుసుకొన్నాను. అట్టి రాక్షసస్త్రీ, లేవేళమందు నేకాలమందు లేరు.

యుద్ధకాండలో హతపతులను హతసుతులను హతబాంధవులను గూర్చి దుఃఖించు రాక్షసాంగనలు కనఁబడుచున్నారు. "దిక్కుమాలి మనము దేవ్రించుచుండఁగ రావణుఁ డింకను రాముతలన రాఁగలముప్పు తెలియలేకున్నాఁడు. ఇంకను పరము లున్నవిగా యని గర్వించుచున్నాఁడు. యుద్ధములందు త్సాహము తెలిపెను కనఁబడుచున్నవి. సీత యను రక్తలమును బ్రతుకుటకేవచ్చినది. విభీషణుని మాటలు రావణుఁ డేల వినఁ" డని విలపించుచున్నారు. విశ్వకార్యములు అజ్ఞలు దుర్వర్తనలు మధుపానమత్తలు నగు అనాగరిక రాక్షసు లిట్లు విలపించుచుండిరి చూడుము! మ రాక్షసాంగనలు దుఃఖముల పాలయిరి. రావణుఁడు గర్వించినాఁడు. అతనిభార్యలును "సిద్ధకాముకుఁడవు కావు. సర్వకార్యములందును స్వతంత్రుఁడవు కావు. మహావీరుఁడవు. అట్టినీకు వివాహము లగుట దైవవిధి కాక వేఱేమి కారణ"మని తలంచుకొనుచు దుఃఖించిరి. రాక్షసస్త్రీలయందు యుక్తాయుక్తవివేచన, సద్గుణములును, తెలివితేటలును గలవు. వీరిలో రాక్షసపురుషుల కున్న యహంకారము కానరాదు.

వారిదుష్టస్వభావము అసహిష్ణుత మొదలగు గుణములు నున్నట్లు తోఁచదు. ప్రత్యేకముగ క్రూరస్వభావులుగ ఘోరాకారులుగ వర్ణింపఁబడిన కొందఱు లంకిణి మున్నగువారు రావణుని దాసీజనులు తప్ప, తక్కిన స్త్రీలు సాధారణమానవస్వభావములనే కనఁబఱచుచున్నారు. మంచినాగరకతను కలిగియున్నారు.

రావణుని పట్టమహిషి మందోదరి. మహారాజపుత్రి కుందనమువంటి సౌందర్యము, సద్గుణము లీమెకున్నవి. రావణునికి ప్రియురాలు. అతనితో మేరుపర్వతము మున్నగు నగాగ్రములను జైత్రరథోద్యానమును విహరించినది. అసురమయునకును మహాశిల్పికోమరిత. ఘనుఁడగు ఇంద్రజిత్తునకు తల్లి. ఎంతో తెలివికలయట్టిది. రాక్షసవనితయైనను, దైవభక్తి, ఆచారమాహాత్మ్యము నెఱిఁగినది. శ్రీరామునిగూర్చి మహావిష్ణువునుగూర్చి వేదాంతమునుగూర్చి యెఱిఁగినది. మంచివిద్యావంతురాలు. రావణున కెన్నియో బుద్ధులు గఱపినది కాని లాభము లేకపోయినది. ఆమె విలాపమున నెన్నో విశేషసంగతులు తెలియుచున్నవి. తనభర్త ఉత్తమశాస్త్రశ్రుతినయవేత్త, సురనరవనితాపహర్త, సద్ధర్మమార్గవిధిమర్యాదాభేత్త, పుణ్యజనాభిచ్ఛేత్త, యని చెప్పుచు దుఃఖించుచున్నది. పాపము! "పరమపాతివ్రత్యభవ్యశీలలగు ధర్మపరుల భర్తృవృద్ధసుబ్రాహ్మణావిరతచిత్తల నెందఱినో, పతిసేవను దూరస్థఁ జేయుటవలన వారిశాపమే తనభర్తకు తగిలిన" దనుచున్నది. తానైనను తనభర్త చేసినకార్యము నీచమని పలుకుచున్నది. ఆమె "నీవు మంచిదానా చెడుకో రిక చేసి నీతో నీవు పోయితివి. నే నన్నను, నీ వియోగముచేత నిట్లు దుఃఖించుచు బ్రదికియున్నా"నని భర్తనుగూర్చి విలపించుచున్నది. ఆమె భర్తవియోగము సహింపనేరక మూర్ఛ పోయినది. ఇట్టి మందోదరి మనకలంపులో నొక ఘోరరాక్షసి.

రావణుఁడు తన్నుఁ బరిగ్రహింపనిసీతాదేవిపై నాగ్రహముఁ జెందినప్పుడు ధాన్యమాలిని యతని వారించి కౌఁగిలించుకొని "ఈమానవస్త్రీతో నేల యాలసించెదవు? కామములేని కామినులను గామించుటవలన దుఃఖము కలుగును గాఢమైన నామెను విడిచి నన్నుఁ జూడు" మని ధైర్యముగఁ బలుకఁగ నతఁడు నవ్వుకొనుచు నా ప్రయత్నము మానెను! ధాన్యమాలినిపలుకులు కొంచెము నీచముగనే కనఁబడును గాని స్వైరిణి, సాహసవతియు నగు కాంత యట్టి యుక్తితో నట్లాచరించుటకు వెనుదీయునా?

సీతాదేవిని రావణుఁ డెన్నోహింసలు పెట్టినాఁడు. ఆమెచుట్టును క్రూరాకారలను కామరూపిణులను కావలియుంచినాఁడు. అయినను రావణాదిష్టులై రక్షించు కాంతలలో సరమ యుత్తమురాలు; దృఢవ్రత; సదయశీల. మాయారామశిరమును జూచి, వంచితయై దుఃఖించు సీతాదేవిని ఈ కరుణామయి నిజ మెఱిఁగించి రాముని యుద్ధసన్నాహము దెలిపి యూఱడించెను. త్రిజట మహాసాధ్వియు నుత్తమ స్త్రీ. ఇట్టి రాక్షసస్త్రీ లింక నెందఱో కలరు. రాక్షసకృత్యములు మానవులు చేసినను

రాక్షసకృత్యములే. సీతను జూచి వచ్చుటకుఁ బోయినహనుమంతుఁడు లంకను గాల్చి వచ్చినాఁడు. అతఁడు చేసినకార్యములను జూచి రాక్షసులు వెఱఁగంది ఏమిటి యని సీతాదేవి నడుగ నది వారిమాయగనే తలంచి "మీమాటుమాయలంపుఁ బనులు మీకే యెఱుంగుఁ జెల్లు" ననినది ! రామరావణయుద్ధ మైనపిదప వారి సీతాదేవిని బాధించినరాక్షసస్త్రీలఁ జంపెదనని హనుమంతుఁ డన రాజాశ్రయమున నుండి అతినియోగానువర్తులగు దాసీజనులను జంపఁగూడదని సీతాదేవి యే వారించినది.

రామాయణపుస్త్రీలు ఆర్యులనాగరికత యొక్క ఆదర్శములను వెల్లడించుచున్నారు. వాల్మీకిఋషి చిత్రించినస్త్రీలు సాత్త్వికస్వభావలు ఆచారవ్యవహారములను జక్కఁగ నిర్వహించువారు. విధ్యుక్తకర్మములను బాటించువారు. సాత్త్వికులు. భారతజాతియొక్క సేవభావలు వీరియందుఁ గానవచ్చును. ఆర్యస్త్రీల ముగ్ధభావము సుగుణపరంపరలు వీరియందుఁ జూడనగును. హైందవస్త్రీలలోపములను వీరియందుఁ గనఁబడుచునే యున్నవి. వీరివేద కాలమునాఁటి యాదర్శములను నిష్కళంకమగు పూర్వాచారములను వీరియాదర్శము లగు సావిత్రి రోహిణీ మున్నగు మహాపతివ్రతలచరిత్రములఁ గనఁబడుచున్నవి. ఏకపత్నీవ్రతములగు వివాహములు ద్వాదశవిధపుత్రులు నేఁటికాలమునఁ గానరావు.

వాల్మీకి స్త్రీలను వర్ణించునప్పుడు చక్కని భావ నుపయోగించినాఁడు. మృదుపదములు అలంకారములు నాటకీసంగీతమును సీతాదేవి దుఃఖమున కనఁబడుచున్నవి. రామాయణపుస్త్రీలసౌందర్యము సద్గుణములు సచ్చారిత్రములు మనకు వాల్మీకిదయవలన లభించినవి. మహాభారతమున స్త్రీలనుగూర్చిన ప్రశంస యింతవిపులముగ లేకపోవుట యొకచిత్రము. వాల్మీకి మానుషేతరస్త్రీలను వర్ణించినపట్లను చక్కఁగాఁ జిత్రించినాఁడు. తారయు మందోదరియు వాల్మీకి చిత్రలేఖనమునఁ గొలందిలేనిసుందరపాత్రములుగఁ గనఁబడుచున్నారు. రామాయణకాలపుసంఘమున నున్నతస్థానమునే యలంకరించుచున్నారు. కామక్రోధములు శూర్పణఖయం దంతసహజముగఁ జిత్రించినాఁడో మాత్సర్యము మంథరయందు నంతసహజముగ వర్ణించినాఁడు. భిన్నములగు నాచారవ్యవహారములఁ జూచి యేవగించుకొని దిగ్భ్రమఁ జెంది దస్యులను దూషించిన ఆర్యులయునే వాల్మీకిమహాముని. రాక్షసులదుర్గుణములు ఘోరరూపములు నార్యులవ్రాఁతలందు భూతఅద్దమునందువలెఁ బ్రకాశించి స్థూలరూపము నందినవి. మనకు వివిధములగు నభిప్రాయములు కలుగుటకును గారణ మైనవి. అయినను మొత్తముమీఁద మనలనుగూర్చి వ్రాసినపాశ్చాత్యులవ్రాఁతలకన్న నివి బాగుగ నున్నవని యే చెప్పవచ్చును. మహాభారతకాలమునాఁటి రామాయణకాలమునాఁటి ఆర్యుల స్రుతిస్మృతి సదాచారములు కలఁతఁ జెందినవి. కొంతమార్పుకూడఁ జెందినవి. రామాయణమే పురాణ మైనది. సావిత్రిచరిత్ర నలచరిత్ర శకుంతలచరిత్ర మున్నగు నుపా

ఖ్యానములనుబట్టి యిప్పటి కవియు సత్యకా
లపుగాథలై పోయినట్లు భావింపవచ్చును.
ధర్మరాజపరిపాలనకాలమునందే కలియుగపు
చిహ్నములు కనఁబడినవి. మహాభారత
ముతో భారతీయుల క్షీణదశ ప్రారంభమైనదని
చెప్పవచ్చును.

భారతమునాఁటి స్త్రీలును ఆర్యులప్రాచీ
నాచారముల నుత్తమాదర్శములుగనే తలం
చిరి. కాని కాలమునుబట్టి కొన్నిమార్పులు
కలుగక తప్పినవికావు. వివాహములందు గొప్ప
మార్పు గలిగినది. శుక్రునికొమరిత దేవయాని
రాజగుయయాతిని పెండ్లాడినది. అందపుశ్ర
మములు తెలుపక శుక్రుఁడు వరమిచ్చినాఁడు!
శకుంతల అప్సరసకును మునికిని గలిగినకన్య.
కణ్వునిపెంపుడుకొమరిత. రాజగుదుష్యంతుఁ
డామెను పెండ్లాడినాఁడు. సత్యవతి పడవనడుపు
వానికూతురు. మహారాజగు శంతనుఁ డామెను
వివాహముచేసికొనెను. భీముఁడు రాక్షసస్త్రీ
యగు హిడింబను చేపట్టినాఁడు. అర్జునుఁడు
నాగకన్యను పెండ్లాడినాఁడు. ద్రౌపదియును
పాండవులను వివాహమాడినది. వైదర్భరాజ
పుత్రి లోపాముద్రను అగస్త్యుఁడు వివాహ
ము చేసికొనినాఁడు రోమపాదుని కొమరితను
ఋష్యశృంగుఁడు పరిణయమైనాఁడు!

ఒకకులమువా రింకొకకులమువారిఁ బెండ్లాడు
టయేకాక వివిధములగు వివాహములను
జరుపునాచారము వచ్చెను. గాంధర్వము
మున్నగు యెనిమిదివిధములగు వివాహములు
సంఘమునఁ గనఁబడుచున్నవి. అనుశాసనిక
పర్వమునందు భీష్ముఁడు [illegible]

తెలెంగించినాఁడు. మఱియు నిట్టివివాహములు
చేసికొనుట మొదలగువానికి యుక్తముగనో తెలి
పినాఁడు. ఒకవర్ణమువా రింకొకవర్ణమువారిని
పెండ్లియాడిన 'యుక్తమేమి దూష్యంబు
గాక చెల్లు'నని చెప్పి బ్రాహ్మణునకు నాలుగు
జాతులవారిలను బ్రసూతులైన సుతులకు దా
యభాగనిర్ణయమును జేసి చెప్పినాఁడు.
ఇట్టిసందర్భమున హవ్యకవ్యములు, మజ్జన
భోజనములు బ్రాహ్మణితో చేయవలయునని
చెప్పినాఁడు. అటుతరువాత బహువిధములగు
కొమరుల తెలుఁగు చెప్పి అన్నికర్మలకును భార
నుచే ముఖ్యయనియు బ్రాహ్మణుఁడుచితవిధిగోలు
ననియు చెప్పినాఁడు. భారతయుద్ధము ముగిసి
నది. ఆయుద్ధముతరువాత పరోపకారము
గ్రామాంతరమునలనే విగతభర్తృకలు పున
ర్వివాహము చేసికొనఁగ, తండ్రి చనిపోయిన
తరువాత బుట్టినవారు వారసులుగ నిర్ణయింపఁ
బడినట్లు మనదేశమును నూతనవిషయములు
ఎన్ని వచ్చినవో చెప్పలను గ్రథము.
రామాయణమున భార్యలు భర్తలకొఱకు
అగ్నిప్రవేశముచేసినట్లుకానరాదు. కాని పతి
శుద్ధురాలని తెల్పుటకు సీతాదేవి అగ్నిప్ర
వేశముచేసినది. మహాభారతమునందు శ్రీకృ
ష్ణునిభార్యలు అతనినిర్యాణానంతరము సహ
గమనము చేసినట్లు మౌసలపర్వమునఁ జెప్పఁ
బడుట చూడ నీకాలమున నీయాచారము
ఏర్పడినట్లు స్పష్టమగుచున్నది.

అనుశాసనికపర్వమున ఉమామహేశ్వర
సంవాదమునఁ బార్వతీదేవి శివునకు బోధించి
నట్లు [illegible]

ఇవి విధ్యుక్తధర్మములే. పతివ్రతా ధర్మ్యమగు మగాదియోగ్యరీతిం బడగిన దేవతాపిత్రసమర్చనములు, అతిథిపూజలు, పతివ్రతల కర్తవ్యములగు భార్యల యుద్ధర్మములు, అధర్మాంగనలగు గల యాసురి, పైశాచి, రాక్షసియనుపేరులు మొదలగు విషయములు చెప్పఁబడినవి.

కలియుగపువర్తనములు వచ్చినవి. ద్వారకానగరమున మహోత్పాతములు పుట్టినట్లు మౌసలపర్వమున "......తిరుగులజ్జ, విడిచి యభిలాషములవెంట విభులకంపు, సేయ కన్నాగ్రములఁ దమచిత్తములకు నచ్చినట్లు వర్తింతురు వనిత లధిప!" యనియు చదువుచున్నాము.

సవతులవిషయము పట్టుదలయు కద్రువవినత లకథయందు అనుశాసనికపర్వమునఁ జూచుచున్నాము. కద్రువ వినతను వంచించి దాస్యము చేయుచుండుటయు గరుత్మంతుఁ డామెకు దాస్యవిముక్తి చేయుటయుఁ జెప్పఁబడినది. ఈయసూయ సహజముగఁ బుట్టిన సవతియోర్వలేమి.

ఆకాలమునాఁటి స్త్రీలకు ననేకవిద్యలందును కళలందును బాండిత్యముండినది. ఉత్తరకు కళలయందు నేర్పుగానికి, జయముఁబొంద నర్తనములు కల్పింపుమని విరాటుఁడు బృహన్నలను గురువుగ నియమించినాఁడు. ఉత్తర నాట్యశాలయందు నభ్యాసశాలకుఁ బోయెను. సభ్యభాషను గనుక్కొనము వచ్చునని యామెచారిత్రమువలననే తెలియఁగలము. భారతములోని స్త్రీలెల్లరు విద్యావతులనియే గ్రహించుచున్నారు. దమయంతి, సావిత్రి, దేవయానలు నాగరకస్త్రీలు; విద్యావతులు. శకుంతల తనభర్తతో నడిపిన సంభాషణమువలన నామె ధర్మశాస్త్రము తెలిసినవిద్వాంసురాలని స్పష్టపడుచున్నది. ద్రౌపదీవివాహము దమయంతిస్వయంవరమును స్త్రీలకుగల స్వాతంత్ర్యమును దెలుపుచున్నవి. సావిత్రి తన జనకునితో వాదించి చిత్రాశ్వుని పెండ్లాడుటయు దీనికి దార్కాణము.

ఆకాలమున స్త్రీలకు శాస్త్రములందు విద్యలందుఁ గళలందు మాత్రమే కాక మంత్రములందుఁగూడఁ బ్రావీణ్యముండెను. ఉపాసన మంత్రసిద్ధియు వీరి కుండినట్లు సావిత్రి కుంతి మున్నగువారి చరిత్రములవలన గ్రహింపఁగలము.

భారతపుస్త్రీలు తమభర్తలతోఁ బడిన కష్టములు వర్ణనాతీతములు. కుంతి పాండురాజుతో, ద్రౌపది పాండవులతో, దమయంతి నలునితో అడవులందుఁ గాలముఁ గడపిరి. సైరంధ్రులుగఁ బనిచేసిరి. పతిభక్తి, అతిథిసత్కారము పతివ్రతామానములు. వీరు సాధారణస్త్రీలవలె గృహచ్ఛిద్రము లనుభవించి సంసారములు నడిపినారు. సావిత్రిభక్తి, దమయంతి యోర్పు, శకుంతల తెలివి యాదర్శప్రాయములు. భరతఖండమున జరిగిన ఘోరసంగ్రామమునఁ బతులను సుతులను బోఁగొట్టుకొని స్త్రీలు దుఃఖభాజన లైరి. యాదవస్త్రీలను దొంగలు బోయలుకూడఁ బరాభవించిరి.

ముద్దుకృష్ణుడు

మంగిపూడి వెంకటశర్మ గారు

పిలిచితేను పలుకవేమె గొల్లభామా—నాతో
నిలిచి మాటలాడ వేమె గొల్లభామా.

నిలుచుటకు వల్లగాదు కృష్ణమూర్తి—నన్ను
పలుకరించకోయి యిపుడు కృష్ణమూర్తి.

మంచిమాటచెప్పుతాను గొల్లభామా—స్నేహ
మెంచి యాలకించి పోవె గొల్లభామా.

మంచినాలు వేళగాదు కృష్ణమూర్తి—మాట
మంచికిప్పుడు వీలు లేదు కృష్ణమూర్తి.

నిత్తరపింతేలనీకు గొల్లభామా—మాట
కుత్తర మియ్యవైనాను గొల్లభామా.

అత్తవారి యింటికాన కృష్ణమూర్తి—నేను
క్రొత్తకోడ లైతినోయి కృష్ణమూర్తి.

క్రొత్తకోడ లైతె నేమి గొల్లభామా—నన్ను
కొత్తగాను చూడవలెనె గొల్లభామా.

అత్త నిప్పుగత్తిసుమ్మి కృష్ణమూర్తి—నన్ను
కత్తిపెట్టును సుమ్మి కృష్ణమూర్తి.

అత్తయేమి చేయగలదె గొల్లభామా—మన
చిత్తములు చిక్కనైతె గొల్లభామా.

మామ మంచివాడుగాడు కృష్ణమూర్తి—గదిమి
హాములు చేసినాడు కృష్ణమూర్తి.

మామ యేమిచేయగలడె గొల్లభామా—మన
మనసులు కొంచెకమైతే గొల్లభామా.

అడబిడ్డ చాడికోరు కృష్ణమూర్తి—మన
జాడకట్టితే చెప్పబోరు కృష్ణమూర్తి.

ఆడబిడ్డ యేమిచేయు గొల్లభామా—మన
ఆత్మలందు ప్రేమలుంటె గొల్లభామా.

మగడు మానవంతుడోయి కృష్ణమూర్తి—కంటి
కగపడితే మన్నించడోయి కృష్ణమూర్తి.

మగడు యేమిచేయగలడె గొల్లభామా—మన
మక్కువలు చిక్కనైతే గొల్లభామా.

కత్తెలలో పోకనైతి కృష్ణమూర్తి—మనసు
కత్తెరించు వేడుకతి కృష్ణమూర్తి.

అన్యులెవరు చూడకుండ గొల్లభామా—ఒక్క
చిన్నముద్దు పెట్టిపోవె గొల్లభామా.

ఇట్టిపట్టు చెల్లదోయి కృష్ణమూర్తి—ముద్దు
పెట్టినాను పోగదోయి కృష్ణమూర్తి.

బాటిపోయినావె గడుసు గొల్లభామా—వచ్చి
తోటిపచ్చు కొసరు ముద్దు గొల్లభామా.

రామ రామ!

పానుగంటి లక్ష్మీ నరసింహారావు గారు

'ఏమి! ఒక్కముద్దే కాదా! ఉఁ' యనుచు నెడమ చేతిని బుగ్గపైనాని కుడిచేతిని భార్యపైవైచి నడుముచుట్టును వేచి తన మోమును భార్యమోమునఁ జేర్చఁబోయి మూతి ముద్దు గొనఁజేసిన రంగరావు నట్టెయదలించి మోము ను ద్రిప్పుకొని చిరుక్కున నెడమవంకకుఁ ద్రిగిల్లి "అబ్బ! నాకు నిద్ర వచ్చుచున్నది. ఎన్నడు నొక్కటే ముద్దులా! చాలు" నని కృష్ణవేణమ్మ రంగరావును బలుచఁ బలుచఁగ మందలించెను. పదునైదు దినముల క్రిందటనే కాపురమునకు వచ్చిన పడుచుపిల్ల. పుట్టిల్లు నింటిలో నేఁడో చిన్న పెద్ద, బరువు తెలియఁ బని తప్పదయ్యెను. పంద్రెండు గంటలు దాటిన తరువాత నైన నాపిల్లకు నిద్ర రాఁగూడదా? అది తప్పా! "అబ్బ! ఇటు తిరుగు; ఒక్కటే నిద్రయా?" యని రంగరావు భార్యను దనవంకకుఁ ద్రిప్పుకొనఁబోవఁగ నం చేతఁ బట్టును గుడిచేత నామె కౌఁగిలించుకొని బిట్టుబిగించెను 'ఒక్కటే ముద్దులా' యని భార్య విసుఁగుకొనల యయ్యెను. 'ఒక్కటే నిద్రయా' యని భర్త సాధింపఁ దొడఁగెను. ఇఁక సంధియెట్లు? తనకేమి రెండవపెండ్లివాఁడు; నలువది యేండ్లు దాటినవాఁడు; ప్రపంచకష్టముల నెఱిఁగిన వాఁడు. తన కెంతసేపైన నిద్ర రాకపోవచ్చును. అయ్యో! కుఱ్ఱది. పదుమూఁడేండ్లది. దానియా యీ వయస్సురాని వారెందఱో యున్నారు కదా! అది నిద్ర రాఁగలేకపోవుట తప్పనియా? అసలే రిత్త యౌనా! ఈమాత్రపు చాపల్యము తనకేల యుండవలయునదు? ఇంటిలో స్థిరముగాఁ బడి యుండుటకు వచ్చిన పెండ్లాముకదా! నాఁటెండ్ల కాపురమునకుదా! తిరుగఁ బిల్లవారదా? ఇంతలో నేమి పుట్టిమునిఁగినది. 'అద్దిర్ద' యని తన కొంటెగంటవేళ సుఖము దెందుకు? భార్య తేంత పిల్లకావున నూరకున్నదికాని యాటలేదనఁగ మనుచే స్త్రైణమొకల భర్తను మూఁతిబిగించుటఁ జూచుచునేనా! అది యట్టిదే స్త్రైణమొకల దాని చిత్తము ననుసరించినఁ దూరముగు ప్రవర్తించునేమో?..............................

కుడిచేతితట్టి వల్లలాడించుచు "ఇంతే కాదా! ఇంతేకాదా! పదే." యని భర్త రెండవవైపున కొఱిగిల్లి పండుకొనెను. ఇంతేకాదా ఇంతేకాదా యనఁగా నర్థమేమో! ఇంతసేపు బతిమాలినదానికల మింతేకాదా యనినా? ఇంతధనము నగలుఁ బెట్టుకొని పెండ్లి చేసికొని సందులకుఁ బర్యవసాన మింతేకాదా యనియా? ఇఁక నీకు నాకు నింతేకాదా యనియా? ఎట్లు తెలియవచ్చును? కాని 'పదే' యనఁగ నర్థమేమో? తెల్లవాఱినదిమ్మట నిన్ను బారిగ్నులను గట్టించి కొట్టించెదననియా? కాక, యింక నీదారి నీది నాదారి నాది యనియా? పాపము! అయ్యో! ఆపిల్ల కెంతమనోబాధము జరిగినదో! ఎంతసంసారకష్టము సహించినదో? కాని, యామాత్రమైన సహించుకొనలేని భర్తకు రెండ

వనితస్త్రీకూడ కొందఱకో?......................

....

ఏమి చేయవచ్చును? రంగరావు చిక్కులో జొచ్చిపోవుటకు స్వభావముకలవాఁడు; క[illegible]దను నైజముకలవాఁడు; అందుచే మాఱుమనుష్య వాఁడు; మనుజుల వయస్సువాఁడు; భార్య యందుఁ బరిపూర్ణప్రాణములు పెట్టుకొన్నవాఁడు; భార్యకూడఁ దనయం దట్టి ప్రేమముతోనే యుండవలసిన దన్నవాఁడు; అట్లు తన తల్పునని సిద్ధాంత పఱచినవాఁడు; భార్యనుగూర్చి పొంగి చెప్పువాఁడు; భార్యకూడఁ దన్నుగూర్చి తన లాగునే పొంగిపోయిన మొదల పీటలేక న్నవాఁడు; భార్యాభర్తలనుకూలముగ నుండుఁ దలఁచిన మొదల నుతించుకొని కౌఁగిలించుకొని కూరుచుండవలసిన దన్నవాఁడు; కాని మొదల, భర్త యుత్పత్తిము లేనిచో కాని, భార్య తల గొరిగించుకొని రామేశ్వరములో నుండవలసిన దన్న మతములోవాఁడు; అంతే కాని, మధ్యమ మార్గ మొక్కటి యుండవచ్చునను కొన్నవాఁడు మాత్రము కాఁడు......

....

అట్టి ప్రకృతిగల రంగరావునకు భార్య చెన్నిచ్చిన మొదలఁ దలవంచుకొని పోవదా! భార్య ముంగను చిట్లించుకొనఁగ గుండెలలోఁ బొడిచినట్లుండదా? భార్య మంచముపై బట్టను కౌఁగిలించుకొని పండుకొనినదనఁగ దన్ను గొంతుపట్టుకొఁ బట్టినట్లుండదా?..........

....

తన ప్రకృతిలాగునే తన యిల్లాలి ప్రకృతి యుండవలసినదని చెప్పుటకేమి నున్న దా? లేకపోవుఁగాక! తన ప్రకృతికి సరిపోయినట్లు తన యిల్లాలు తన ప్రకృతికేల మార్చుకొనఁగూడదను పట్టుదలగలవాఁడు. ప్రకృతి మారుటకు సాధ్యమగునో కాదో యాసంగతి యటుండనీయుఁడు. కాని తన ప్రకృతిని భార్యా ప్రకృత్యనుగుణముగ నేల మార్చుకొనఁగూడ దో? చూడుఁడు! అది పనికిరాదు. ఎవరెవరి ప్రకృతి ప్రకారము వారున్నచో; మొదటియుద్దేశము ప్రకారము చెల్లునని యుండఁగూడదు. దాన్ 'గి' యనఁగ 'గి' యనవలెననియు, తనకొన్ని పద్ధతులకు లోఁబడ మెలఁగవలసినదనియు ప్రతి పరప్రకృతిలో నున్నదికాని లేకపోలేదు. కొందఱకు గొణుగుకొనుటయుఁ గొందఱకు సంతోషముగ నుండుటయు నుండఁగ, రంగరావు వలెఁ గోపి గ్రహింపఁడాయున్నది..................

....

భార్య ముక్కంటకుండుఁ బడుకొన్నదని తహతహలాడిపోవుచున్నాఁడు; అలుకకొన్న పుణ్యకాంతలకు లోలోపలనే కుమిలికుమిలి కాలుచున్నాఁడు; పెక్కు నవలగ్రంథములలో వ్రాసిన ప్రణయకలహములు యుండునా యని దనుక సందేహించినాఁడు; పంచుకొనుచో వెంటనే విడిపోవలసినదే కాని యింత కాలము తెగ వలెనా ప్రణయకలహముండదని సిద్ధాంతపఱచుకొన్నాఁడు; గమ్యూలి [illegible] నూరిని బూ రించి పెండ్లిండ్ల మూర్ఖులు మూర్ఖులు మున్నాఁ డు; భార్యకుఁ దనయం దిష్టత లేదని సిద్ధాంత పఱచుకొన్నాఁడు, ఎందుచేత— పెండ్లికొడుకు వాఁడగుటచేత; పెండ్లి దినములు దాఁటిన వాఁడగుటచేత. పెండ్లి చేసికొనుటవలన [illegible]

స్నేహితులనుదిట్టినాఁడు. పెండ్లికుదిర్చినబంధువులనుదిట్టినాఁడు. పెండ్లి చేయించినపురోహితునిదిట్టినాఁడు; ఇట్టి పనికిమాలినదౌర్భాగ్యశాలి నేలకనవలయుననియు తమవారలనుదిట్టినాఁడు; తన్నుఁ దిట్టుకొన్నాఁడు; 'ప్రక్కలో ముండ్లకంపవు; నీ వెక్కడ దాఁపురించితివే' యని పెండ్లామును దిట్టినాఁడు; కాని యిల్లాలి ప్రక్కలోఁ దా నెలఁగుబంటివలె నుండినను సందేహమాత్రమైనఁ దోఁచిన ట్లింతవఱకగపడలేదు....

....

పెండ్లాము చెప్పవచ్చినప్పుడు మొదటి పెండ్లామే పెండ్లామని తనపూర్వకళత్రమును గొంత ప్రశంసించినాఁడు; ఆమెకుఁ గ్రోధమెక్కువయని కొంత మనసులోఁ దిగఁబీఁకుకొనినాఁడు; ఆమెయెడల నవ్వసెవ్వం దనాదరణ చూపినందులకు లెంపలు వైచికొన్నాఁడు; ఆమెతోఁ బ్రదికియుండునపుడు జన కిక్కవ శిఖరి పట్టకయేమి యుండునని పరితపించినాఁడు......

....

ఈ నూత్నభార్యకుఁ దనయం దిష్టము గలుగుటకేమి చేయవలయునా యని గుబ్బటిలుచున్నాఁడు; అనేకవిగ్రహమాంత్రికులను బిలిపించివేసి యని మదరాసునకు తిరిగినాఁడు; స్త్రీవశ్యప్రయోగము లనేకములని గోదావరిజిల్లావంకఁ దిరిగినాఁడు; బాలెంతచావు చచ్చినపెద్దభార్య దీని నావేశించి యుప్పుడు తనకు ముద్దియకుండఁ జేసిన దేమో యని సందేహించి మంత్రశాస్త్రవేత్తలైన కృష్ణశాస్త్రులుగారు మరణించినందులకు రమణ విచారించినాఁడు; గ్రహబలము !! సంగాన్నానము

దూరాకొట్టని నిరపాయించినాఁడు;..................

....

ప్రక్కవాటునఁ దలగడకుఁ జేరఁబెట్టి నచ్చల రవంతజాఱుటచే మంచముపైనుండి క్రిందికిఁ బడిపోవుచున్నానేమో యని యులికిపడి లేచి వెంటనే సంభాళించుకొని పిఱ్ఱపైఁ బండుకొని కన్నులు తిరుగ మూసికొనినాఁడు... ...గుండెలపై రెండుచేతు లున్నవి. పెదవియొద్ద దోమ గుయ్యిమనుచున్నది. తాను గుఱ్ఱుటియుచు నడుమనడుమఁ గుర్క్-కొర్క్ మనుచున్నాఁడు.

స్వప్నము

చెదరిన ముంగురులతో మేలిముసుఁగుతో రవంత నొక్కిన దాఁపలతోఁ బంగ్లకన్నెలతోఁ జేలపోవుచున్న కన్నులతోఁ దాంబూలరక్తిగల పెదవులతోఁ జెవుల దూదిపింజలతో, నడుమునకుఁ గట్టుతో, నిండైన వయముతోఁ బ్రత్యక్షమైన పెద్దభార్య సుబ్బమ్మయు, రంగరావు నిట్లు మాటలాడుకొనుచుండిరి.

సుబ్బు:—నేను పోయినపిమ్మటఁ దిరుగఁ బెండ్లి చేసికొనవని నీవనలేదా? ఆమాట మఱచిపోఁదగునా? అది నీప్రక్కలో నుండుట నేను సహింతునా?

రంగ:—బుద్ధిలేక చేసికొంటిని. క్షమింపుము.

సుబ్బు:—చేసికోఁబోయి చేసికోఁబోయి యిట్టి కొంగవక్కను జేసికొంటివేల?

రంగ:—అయ్యో! అది యనాకారదియా?

సుబ్బ:—బాలసౌందర్యమును జూచి మురి సిపోవుచున్నావా? ఛీ! ముద్దిమ్మని నీ వెంటబడి యాచించినను నోళ్ళుకొన్నదా? నీవనంగ దాని కిష్టమనియే యనుకొంటివా?

రంగ:—ఆ—నాయందు దిష్టత లేనేలేదా?

సుబ్బ:—నీపైఁ గావలసినంత రోఁత కూడను.

"అటులైనఁ జెప్పుదీకి కొట్టుదనని బిగ్గరగ నఱచుచుఁబోయి మాట పైకిరాక 'చే' యని యఱచి యులికిపడి రంగరావు నిద్రనుండి లేచెను.......................................

....

గడగడ వడఁకుచున్నాఁడు; ఒడలినిండ ముచ్చెమటలు పట్టినవి; అటునిటు కొంతసేపు గుర్తు లేకుండఁ జూచినాఁడు. కనులు రవంత మూసికొని తెఱచునప్పటికి దీపము గంట లాగున వెలుఁగుచున్నది. దోమ తెరయొద్ద గాన మొనర్చుచునే యున్నది. చిన్నగుఱుకఁ దీయుచుఁ గృష్ణవేణమ్మ త్రిక్కపాటునసే పండుకొని యున్నది. తహతహలాడుచున్న మనస్సును రవంత కుదుటఁబఱచుకొని నిదానించుకొని స్వప్నమంతయుఁ దిరుగఁదోఁచికొనినాఁడు. "నాపై రోఁతయే! నాపై రోఁతయే!" యని గుప్పిళ్ళు గట్టిగఁ బట్టుకొని పండ్లు బిగఁబట్టి కొంతసేపు గింజుకొనినాఁడు. "అనిష్టత యుండవచ్చునుగాని యసహ్యతకూడ నేల యుండవలయును? పెద్దభార్య స్వప్నమునఁ జెప్పినమాటలసత్యములు కావు. ప్రస్తుతభార్య మిష్టశీల యయి యుండుట నిశ్చయము. దానికి మాకెమొకనియం దిష్టముండుటచేతనే నాయందు చింత రోఁతకలిగినది. ఆహా! ఆహావసర పర్యంతము వంచుకొనబోవుచున్నదే? ఏమి చేయుదును? వివాహబంధము నా కెట్లు తెలియఁగలదు? అయ్యయ్యో! పూర్వపుణ్యవి? స్త్రరాకునాఁటితి నే? ఎంతదుర్గతి సంభవించినది? ఓసి విద్యాగర్వరాలా! ఓసి తుచ్ఛురాలా! నన్నుఁ దగులఁబెట్టితివే! పాంసులా! నీ ముక్తలమగని! ముద్దిచ్చు దప్పుకొని నాకిచ్చెదవా? ముద్దిమ్మని నిన్నడిగి నాకో రజవిత్రముగఁ జేసికొంటినే? ఛీ! ఛీ! నిగ్గొందుకొనినదానఁ బాపమున్నదా!......

...."

గోడమీఁది గడియారము టంగుటంగున రెండుగంటలు కొట్టినది. రంగరావు మంచముమీఁదఁ గూర్చుండి భార్యనంగఁ జూచుచున్నాఁడు. ఆమె త్రిక్కపాటుగఁ బండుకొనుట చాలించి వెల్లకిలఁబడి పండుకొని నిద్రించుచున్నది. మడఁచిపట్టినచేయి మెడను ఱొక్కపైనున్నది. త్రిక్కపాటున నిలువుగఁ జాఁపఁబడిన యెడమచేతి వ్రేళ్ళు పఱుపును రవంత దాఁటియున్నవి. ఒత్తిగిలి పండినప్పుడు కుచ్చిల్లిన బట్టఁ బడిన మంగళసూత్రపునానంకె నచ్చటనే యున్నది. కోలవాటుగు మోమగుటచేతను నత్తైన తలగడపైఁ దల యుంచుటచేతను గద్దముక్రిందనుండి యున్న పైఁట చెఱఁగుటంచు బ్రోఁచరసపుఁ బూలు చిన్నారి శ్వాసముచే రవంతకదలుచు బ్లగసడుచున్నవి. ఒద్దగానుండుటచే నున్న ముక్కు ముంగఱపడు రవంత దాఁటి తను స్పర్శనాభిలాషచే వట్టి కడుపు పంటి పట్టుకొని పొమ్ముకొల్లిన ట్లున్నది. కు చి పి క్క — దొ ద మ పి క్క పై నై చి

యుంటచే నుడిచెమట బొట్లు బొట్లుగ లేచుచు లేకదాని నోకటి ముక్కుపట్టుకొనుచున్నవి. ఓ తెగిల్లి సంపుకొనుచున్నది చెదరుటచే నుదిటి చెంపముంగురులలో రంగురంగుల పూవులు గల కస్తూరి తిలకమును నమిలించి దాని లోని కస్తూరి నాఘ్రాణించుచున్న దేమో? విడిన విడిన పెదవులనడుమనుండి పలువరుస యంచు కాంతి కానఁబడుచున్నది. మొగ ముంతో ప్రసన్నమునైన నున్నది. బంగరు బొమ్మవలె నున్న యాబాలికను గాంచి భర్త. పసిపోయిన భర్త. గుబ్బుమను చున్నాఁడు; స్రష్ట ప్రశ్నించుచున్నాఁడు; తిలకించుచు న్నాఁడు...

ఆహాహా! అది యేమి? గుల్ వుబుప్రా నాసించిన ట్లాము నిద్రలోనే పండుకొని మొ నర్చుచున్నదే! దీపకిరణములగిలిగింతచే నది దినములనిద్రించు సన్నగ నిట్లుండునో యేమో ఘన స్వర్గ ప్రకాశించుచున్నదే! స్వర్గమునుండి దిగి వచ్చిన ట్లున్న యీసత్యను గాంచి యింత నా స్వప్నరూపుఁడైన రంగరావుగారు చెల్ల పోయినాఁడు. అట్లు తలపోసినాఁడు. అంతలో శాంతించినాఁడు...........................

ఆమె మొందులకు నశ్వేన! "ఏ పొంత నెల్లమునకొకదుకి ప్రరా" యని యామె ప్రశ్న తీవ్రము చున్నదేమో? అట్లుకాదు. అవస్థలో హీరోస కలిగిన మాటను గానఁబడలేదు. కాని పాపము ఇంకేల బాలికలగన్ననే దోషిపిల్లలతో గచ్చుకాదు లాడుకొనవల్లె దాగుడుమూతల లాడుకొనవల్లె నలంగని యామె సందర్భమును గలిగిన సమయములకు సమిలినదేమో? అదియుఁ గూడఁ గాదేమో? ఎట్లయినేమి? పాలమీఁగడవంటి యీబాలిక నొంటిగ నోయుటకు భర్త యింతకును మంచే కాదా సంకల్పించుకొనినాఁడు. ఎందువలన అట్లు సంకల్పించుకొనినాఁడు? ఆమె దుష్టచారిత్ర యగుటవలన — నిదర్శన మేమున్నది? — ముద్దియాకుంటకు బం దున్నది — సాక్షియెవరు? చెప్పినకట్టుభార్య — ఎవ్వరు చెప్పినది? — స్వప్నములో. అహాహా! ఇల్లునింపినమగఁడు! కథాలంకార మైన నాయకుఁడు!..............................

కాని రంగరావు వేఁడిదిక్కులో వసచేయు చున్న ట్లున్నాఁడు. ప్రస్తుతభార్యయందు క్రోధమున్న పెద్దభార్యమాటలకంటెఁ ప్రబల తరమైన నిదర్శన మేదైన లభించువఱకు నీ మెను చంపఁగూడదు. ఎట్టిదైన నింతలో పరిస్థితి చెప్పుటకు విడిచిపెట్టుటమంచి దేమో! ఎందువలన? ఈమెను బంపిన యెడలఁ దిరుగఁ బెండ్లి కాదు — నహా వ్వా! లోకోత్తరమైన కారణ మిక్కడకు చెల్లదిగానది. ఈమె పరిశుద్ధ స్పష్టముగు నాతని యేమను దగులకుండ దూర ముగాఁ బంపుకొనవలయును. ఈరాత్రి కిటనే పండుకొనదను...........తెల్లవఱఁగనే పంపు కొనినాఁడు......................................

౨వ స్వప్నము

తిరుగ స్వప్నమున సుబ్బమ్మ సాక్షాత్కరించినది. రంగరావు నామెయు నిట్లు మాట లాడుకొనుచుండిరి.

రంగ:— దానికి నాపై కోప ముండినది కదా? ఏంవలన కోపకారణము కలదును?

సుబ్బ:—అందఱు మర్యాదయు నొక్క-టే. ఆకారణమున నీవు నన్నడుగఁ దగదు. నేను చెప్పఁదగదు.

రంగ:—అట్లనే నమ్మకొన్నమాటయే నీవు చెప్పక చెప్పుచున్నావు. సరేకాని దాని దోషమును గూర్చి నాకుఁ దగినిదర్శనము గలుగుటెట్లు?

సుబ్బ:—నిదర్శనము కలిగినయెడల నేమి చేయుదువు?

రంగ:—దానిని విడిచిపెట్టెదను.

సుబ్బ:—విడువలేకపోయినావు. అట్లు చేసినయెడల నీయింటియెదుటనే గుడిసె వైచి యుండి సంత పాగించును.

రంగ:—నామనస్సులోని సందేహమే నీవు చెప్పినావే. అటులైన నేమి చేయవలసినది?

సుబ్బ:—ఏమి చేయవలసినదని నన్నడుగుట యెందులకు? నీవు దానిని జంపుటకు సంకల్పించుకొనియే యున్నావుకదా. దానికి నీ చేతిలోఁ జావున్నది.

రంగ:—ఆమాట నిజమేలే. దాని తప్పును చూపున్నది?

సుబ్బ:—ఎప్పుడో యన నేల? ఇప్పుడే.

రంగ:—చంపుటకుఁ బ్రబలమైననిదర్శనమేది? అది లభించునంతవఱకుఁ జంపను.

సుబ్బ:—మొత్తుకొనినట్లే యున్నది. పదిమంది యెదుటఁ బెట్టుకొని నీభార్య తప్పు చేసియుండునా?

రంగ:—ఆమాటయు నిజమే. మఱి అటులైన?

సుబ్బ:—నీ వెంగవు. నీవెఱ్ఱివాఁడ. నీకు నిదర్శనము కావలయు నేమి? న్యాయస్థానములలో నిదివఱకు జరిగిన వ్యవహారములలోఁ బ్రబలనిదర్శన మొకటి దానిలో నైనఁ గలిగినట్లు నీవు వినియుంటివా? ప్రబలనిదర్శనములు లేవని న్యాయస్థానములు లాఁగినవా? గుణికి శిక్ష హెచ్చుతగ్గయిన కారణములకేఁ గాలక్షేపము జరుగుట లేదా?

రంగ:—పోనీ! అట్టిస్వల్పకారణములైన నా కేమి లభించినవి?

సుబ్బ:—నేను చెప్పితిని గాదా? నే నసత్యమాడితినా?

రంగ:—నీకు దానికి శత్రుత్వము. నీ మాట నేను నమ్మను.

సుబ్బ:—అటులైన నీవు దానిని జంపవు?

రంగ:—ఊహుఁ.

సుబ్బ:—చేతఁగాని చచ్చుపెద్దమ్మవు. నీవలన నేమగును? దానిని గొంతుకోసి నేనే చంపెదను. (సుబ్బమ్మ 'ఆ'యని నోరు తెఱచి సమీపించును.)

రంగ:— దానిని ముట్టుకొనినయెడల నీ గొంతు నులిమెదను. (గొంతుపట్టుకొని నులుముచున్నాఁడు). నాభార్యను నేను జంపవలయును గాని నీ వేల చంపవలయును? నావుము నావుము. తన్నెదవా? నిలను బడఁగొట్టి త్రొక్కెదను. (కావు కేకలు వైచుచు మంచముమీఁది క్రిందఁబడెను.)

రంగరావట్లు క్రిందఁబడి తన్నుచు నార్చి కనులు తెఱచి చూచునప్పటికి తన కాళ్లు ముసుగు కృష్ణవేణమ్మ పట్టి పట్టియుండెను. ఎంతదారుణస్వప్నమైనదో! రామరామా!

ముండకోపనిషత్తు

మలకపల్లి శేషగిరిరావుగారు, శతావధాని

ప్రథమముండకము - ప్రథమఖండము

శ్రీశుఁ డెవ్వఁడు దేవతలందు సృష్టికర్త
విశ్వపరిపాలన క్రియా విదుఁడు దేవ
తాగ్రగణ్యుండు దనసృష్టి యందు జ్యేష్ఠుఁ
డౌ నధర్వున కాత్మవిద్యను వచించె.

అట్టి బ్రహ్మవిద్య నధర్వుఁ డంగిరునకు
నంగిరుఁడు సత్యవాహున కాతఁ డాంగి
రసున కెఱిఁగించి రిట్టుల క్రమముగాను.

శౌనకమహాగృహస్థుఁ డై యట్టి శౌనకుండు
ప్రకటశాస్త్రోక్తముగ నాంగిరసుని కేఁగి
"యనఘ! యేపదార్థముచేత జనుని కెల్లఁ
దెలివి గల్గెడి? నది యానతీయఁగదవె."

అనిన విని శౌనకుని కిట్టు లనియె నాంగి
రసుఁడు పరమార్థమును గన బ్రహ్మవిదులు
ద్వివిధవిద్యలు గలవని తెలిపియుండి
రవియె పరవిద్య యపరవిద్యయు నఁగ.

అలరు ర్వేదశాస్త్రములును గలుగు
విపులమైన ధర్మాధర్మ విధులఁ దెలుపు
నట్టి దపరంబు పర యెట్టి దనిన వినుము
తెలియఁ జేసెద నిపుడు సుధీవరేణ్య!

నేత్రహీనంబు దృష్టి గోచరంబు
వర్ణరహితంబు, నథవ మహాద్భుతంబు
సర్వప్రకాశ మనంతంబు శాశ్వతంబు
నగు పరబ్రహ్మమును దెల్పు నదియె పరము

అణువు స్థూలంబు నాత్మ ముఖ్యంబు లేక
నుపముఁ బోలి యటస్థభావమున వెలయు
నీశ్వరునిచేత నక్రాంతి విరాజగత్తు
సతతసంపూర్ణ మహిమసంగతి వహించె.

సాలెపురుగు వెల్లు దారంబు లోలిఁ గూర్చు
భూమి నెట్టుల నోషధుల్ పుట్టుచుండు
నట్టిరీతుల బరమాత్మ నధిగమించి
జనన మొందుచు నుండె నో మునివరేణ్య!

అక్షర బ్రహ్మమునను సవ్యాకృతంబు
ప్రాణము మనంబు సత్యంబు పంచభూత
ములును లోకములును గర్మములును జీవ
రాసులును సంభవించెను గ్రమముగాను.

సర్వవేత్త యెవండో శాశ్వతుఁ డెవండో
జ్ఞానమయుఁ డెవ్వఁడో తప స్సత్త్వ మెవఁడో
యట్టి పరమాత్మవలన బ్రహ్మమును మఱియు
నామమును రూపమును నదన్నమును గలిగె.

ప్రథమముండకము - ద్వితీయఖండము

సత్యమై శాశ్వతంబై ప్రశస్తమగుచు
మును వసిష్ఠాదిసకల సన్మునులచేతఁ
జేయఁబడినట్టి కర్మముల్ సేసినయెడ
మీకు శాశ్వతోన్నతులు గల్గు లోకమందు.

ప్రజ్వలింపఁ జేయఁబడిన వహ్నియందు
దక్షిణోత్తరదిశల మధ్యమున
హోమముల హోమంబు గావింపఁ గర్మవిదుఁడు

పరమపావనశాలి విస్తరత లోరయు.
పౌర్ణమాసియు దర్శయు వైశ్వదేవ
వర్జిత మతిథిసత్కారమాహాత్మ్యంబు వీని
యూర్ధ్వలోకంబు లేదింటి. నూడ్చివేయు.
ధూమకరాళి మనోజవ కాళి విశ్వ
రూపిణియును ధూమ్రవర్ణ సులోహిత స్ఫు
లింగినియు నన్నయట్టి సుశీలమైన
సప్తజిహ్వలు గల హుతాశనుని శ్రేష్ఠ
సమ్యగాహుతు లర్పించువాంఛలగుచు
రమ్య సమ్యగ్యథాదరణమ్ముతోడ
చేరి పూజించి స్వర్గంబుఁ జేర్చుచుండు.
వినతమైన యష్టాదశ స్మృతుల నధృఢ
మైన కర్మముల్ శ్రేష్ఠంబు లనుచు నెవరు
నలుప నెంచిరో వారలు నంతతంబు
దమము లేక జరామరణములఁ గాంత్రు.
కర్మముల మున్గియుండు రజ్జుసహరతిఁ
బండితమ్మన్యులు చేతుకు వరులమంచుఁ
దలఁచుచుండెద మూఢు లంధని వహించి
జననమరణాత్మకసంసార జలధి యందు.
ప్రవృత్తిసంబంధమగు నీ ప్రపంచమందు
గర్మములు చేసి బాలిశుల్ జ్ఞానఫలము
గాంచఁగా లేక మిగుల దుఃఖంబుచేత
సొమ్మసిలుచుండు రసలోక కోటియందు.
మూఢమతులు శ్రౌతస్మార్త ముఖవిశేష
కర్మములె మంగళములు మోక్షమున కంచుఁ
దత్పరత స్వర్గభోగసంస్థితి గాంచి
నరకలోకంబు గాంతు రనంతరంబు.
శాంతియుతులైన మహిత విజ్ఞానయుతులు
సాధు సన్యాసకులు భిక్ష గాంచి
యరణ్యముఖమున సర్వలోకాధికముల
తిరుగుచుందురు సంతోషాహ్లాదములను.
కర్మమున వృద్ధిఁ జెందు లోకములఁ జూచి
యపరముకన్న శాశ్వతమైనవస్తు
వెలుఁగ రాదని తద్జ్ఞానపరత గురుని
కడకుఁ జనవలె ద్విజుఁడు యోగ్యత వహించి.
శ్రవణలాభ్యంబు వేదపారంగతుండు
బ్రహ్మనిష్ఠాప్తంబు నగు జితేంద్రియుండు
నై బ్రహ్మతత్త్వవిజ్ఞానమహిమ
నెఱుఁగఁ జేసెడివాఁడె గురువరుండు.

ద్వితీయముండకము - ప్రథమఖండము

క. ఓ శౌనకుఁడా! వినుము ప్ర
కాశించుచున్న యగ్నియందుఁ గణములుఁ గుఱులు
స్ఫుటముగ వెడలున్
మహేశ్వరుని ర్రవాన వఁలెం బలరెన్.

అక్షరబ్రహ్మ మనన మను మహా
మహిమపరిపూర్ణ మనము నకరంబు
నై ప్రకాశించుచుండు శాశ్వతరమణు
పరివికన్నను నిఁక నన్యంబుగలదె?
వినుము యామహాత్ములచే నా విర్భవించె
ప్రాణము మనంబు నింద్రియ వర్గములును
భూజలానలముఖపంచ భూతములును.
దివి స్వర్లోకంబు శిరము నేత్రముల్ సోమ
భానులు దిశలు కర్ణముల్ వాగ్వివృతులు
శ్రుతులు ప్రాణంబు వాయువు భూమి పాద
ములు జగంబు మనము సర్వభూతసంఘ
తాంతరాత్ముని దరికి సర్వంబు లరయ.
అగ్నివలనను సూర్యునివలనను
సోముని వలనను జనులు...

వలన నోషధు లన్నాని వలన రక్త
మందు చేతను బహుప్రాణ శైరి సుమ్మి.
సకల నాదబ్రహ్మాంబువలన నాగ
మములు క్రతువులు గన్నెలుదయించె మానిసులు కేడు
ములు మనోహ్లాదమహానలోకములు ధనము
సకలసురాంశ మసులు రంఘవరలు బుగులు
ప్రాణము నపానము వ్రీహి యవలు తపము
శ్రద్ధయును సత్యమును బ్రహ్మచర్యము విధి.
హృదయకుహరాంతరంబున గొదలియున్న
యేడు ప్రాణంబులును మరి యేడులోక
ములును జ్వాలనుని యేడు జిహ్వలును నేడు
విషయసమిధలు నిందె యా విర్భవించె.
సకలగిరులును నదులును సంద్రములును
సస్యసముదాయములు వస్త్రసములు జీవ
తతులు సంతతానందభాగతమయమైన
విశ్వమంతయు గల్గె నా విభునివలన.
సర్వపరిపూర్ణకుండు జగత్సాక్షి సూత్ర
రూపము లమృతంబు బ్రతిమ సలిందె వాని,
హృదయగుహయందు నలరు పరేశ్వరు నమృ
తస్వరూపంబు గాంచెడి తత్త్వవిదులు
ప్రకృతిసంబంధ మంటరు ప్రవిమలాత్మ!

ద్వితీయముండకము - ద్వితీయఖండము

సర్వపరిపూర్ణమై మహోజ్జ్వలమై ప్ర
సిద్ధమై పూజనీయమై వెలుగునట్టి
సదమలాకారమహిత తేజంబు మదిని
దెలిసికొనుమయ్య! ప్రియతమా! ధ్రువతివహించి.
శుద్ధతేజంబు గలదేది సూక్ష్మసూక్ష్మ
మేదొ లోకంబులున్ లోకు లెందునుండు
రదియె యక్షరమున్ బ్రహ్మ మదియె యమృత
మాత్మ సత్యము వేద్య మదియెయగును.
ఓ మునీశ్వర! ఉపనిషత్ప్రోక్తమైన
మహదిరోంకార మను ధనుస్సునగొని ధ్యాన
మాననాన నుపాసనాభ్యాసశరము
సంధించి శరంబు లక్ష్యంబు దర్శించుము.
ఇట్లు వచింపు నోంకారమే ధనుస్సు
శరము జీవుండు లక్ష్యమే పరుడు గాన
స్థిరతరాత్మను జప్రమాదరము కరయు
తన్మయుండగు బ్రహ్మంబు దాని యగును.
ఏమహాత్ముని యందు సంవ్యాప్తము లన్యో
న్యహిత భావ్యంతరిక్షాది భువనజగము
లట్టి సర్వేశు నాత్మను సకలకురువిగ
దెలియుసకె మున్ము సంసారజలధి తరణి.
బండిచక్రముకు దాకు లుండునట్లు
లుండు నాడులు మనమున నుండు చేగ్ర
ప్రణవమునిమెంచి ధ్యానించి బరమసుధము
లోదవ్రచుండెడి యీశు మహానుభావుతము.
ఎవని మహిమను భాసిల్లె నీజగంబు
విపులకీర్తి నిర్మలుండు సర్వవిదు డారండు
లట్టి సర్వజ్ఞ దీశ్వరు డంతరాత్మ
డై ప్రకాశించు హృదయకవ్యాంతరమున.
ప్రాణదేహా మనోమయుం డై సదాని
నమృతమయుడై పదానంద నాత్మదృష్టి
హృత్సరోజంబునను జేర్చి యెలవి గాంతు
రనయమును బ్రహ్మవిదు లైన యట్టిమునులు.
కార్యకారణరూప విఖ్యాతమైన
యాపరబ్రహ్మ మారయ నలఘుమతిని
సకలబంధంబు తెగిపోని సంగరహితు
డై ప్రకాశించి జ్ఞాని విజ్ఞానమూర్తి.

విమలమై యమృతమయి హృత్కమలమందు
ఘనత జ్యోతిర్మయాకారమునఁ జరించు
నట్టియవ్యయ బ్రహ్మతేజోంశకుని ని
రంతరము గాంతు రెలమి బ్రహ్మైక్యవిదులు.

రవిశశాంకాగ్ని విద్యుత్పరంపరాళి
తతి వెలుంగఁగ నేర దెంతయును నెవని
యతులతేజంబు మున్నట వరనిచేత
సర్వము వెలుంగు నతఁడె తేజఃప్రభుండు.

ప్రాక్ప్రతీచియామ్యోత్తర భాగములను
మఱియు నూర్ధ్వాధరాది సమస్తగతుల
విపులతేజస్వియగుచు వ్యాపించియుండె.

తృతీయమండలము - ప్రథమఖండము

తురము గలయట్టి దేహావృతంబునందు
వరలు జీవేశ్వరులలోనఁ గరము జీవుఁ
డింధన వహించి కర్మఫలాదికములఁ
గాంచు నీశుఁ డయ్యును నంటకయె వెలుంగు.

అజ్ఞత శరీరమే యాత్మ యనుచు జీవుఁ
డందు దుఃఖించుచుండు మోహమున నెవ్వ
డవ్యయబ్రహ్మసామర్థ్య మాత్మఁ దాన
యని నెఱుంగునో యప్పుడే కను సుఖంబు.

శుద్ధమై బ్రహ్మమై శుక్రప్రకాశమైన
పరము నెవ్వాఁడు విజ్ఞాని యరయఁగలుగు
నప్పుడే కాంచుఁ బాపపుణ్యములు లేని
పరమసామ్యంబు దుఃఖసంకరుఁడు గాక.

ఎవఁడు ప్రాణస్వరూపకుం డెవఁడు సర్వ
భూతమయుఁ డట్టిపరమాత్మ బుద్ధియందు
నాత్మరూపునిఁగా నెంచు నట్టిజ్ఞాని
యాత్మరతిఁ గల్గి శ్రేష్ఠుఁడై యలరుచుండు.

పితధర్మ్యుఁడైన ధీరు లేకమున తేజ
మాత్మరూపంబుగా నెంచి యలరుచుండ్రొ
యట్టిజ్యోతిర్మయాకారమైన బ్రహ్మ
మెఱుఁగఁబడు జ్ఞానదీప్తిని హృద్గుహమున.

సత్యము జయించు ననృతంబు జక్కఁగాదు
సత్యమున దేవయానంబు సవిరళమగు
జ్ఞానమే బ్రహ్మమున నాప్తకాములైన
మునులు గాంతు రవ్వదె సత్యమునకు నెలవు.

దివ్యమై స్వాత్మసాత్మ్యమై భవ్యమై య
చింత్యమై స్వప్రకాశమై శ్రేష్ఠమైన
యక్షరం బజ్ఞులకు దూరమై సుధీశు
లకు సమీపమై హృత్కమలమున మెఱయు.

అలసి నిజచక్షురాదికములను గాని
తతవచోవ్యాప్తిచేఁ గాని తపముఖాది
విధులచేఁ గాని యామహావిభుని జనుఁడు
గాంచఁగా లేఁడు జ్ఞానసంగతిని గాంచు.

ప్రాణవాయువు లైదుగాఁ బరిణమించె
యెవని దేహంబునను సూక్ష్మమునఁ జరించు
నట్టి బ్రహ్మంబు మహితశుద్ధాత్మచేతఁ
దెలియనగు సూక్ష్మహృదయమునం బ్రియగతంబు.

విమలవిజ్ఞాని తనమానసమున నెట్టి
వాంఛలను లోకములు సదా వలచునవియె
యట్టివన్నియు బ్రహ్మమం దలసిఁ గాన
భూతికాముని కాతని పూజ వలయు.

తృతీయమండలము - ద్వితీయఖండము

పరబ్రహ్మమును నెప్పు డిష్టపంచ
మట్టిబ్రహ్మంబు గాంచెడి నాత్మవిదులు
గడఁగి నిష్కాములై గుర్వుగా నుపాస
నములు సేతురో వారె బ్రహ్మమును గాంతు.

ఎవఁడు బహుకామ్యములు గోరు హృదయు
డతఁడు పుట్టుచునుండు నందంద తెలుప [పుండు
నాత్మవిజ్ఞాని యగువాని నాప్తకామ్యు
మున శరీరంబు నశియించు మునివరేణ్య!

వినుము బ్రహ్మంబు వాక్కుచే వినుటచేత
వలను మేధను బొంద శక్యంబుగాదు
యాత్మవిదులకుఁ దత్తేజ మభిలషించు
నిచ్ఛచేతను విపులమై యొసఁగఁబడెడి.

అలవి గానిది దృష్టి కయ్యాత్మతేజ
మరయఁ గావున జ్ఞాని విజ్ఞానజనిత
నియమితాలింగుఁడై మహానిష్ఠతోడ
సాధనముసేయఁ దత్ప్రకాశమును గాంచు.

ఆత్మదర్శనలాభమున నాత్మవిదులు
జ్ఞానతృప్తిని బహుళకృతార్థు లగుచు
సర్వమయమైన యాత్మసంస్థితి వహించి
బ్రహ్మమునుగాంచుచుందురో ప్రవిమలాత్మ!

శౌనకమహాత్మ! ఉపనిషజ్జ్ఞానవిపుల
మహితరార్థాద్యుతి మహామహులు మునులు
విమలమతి యోగరూఢి బ్రహ్మమునఁ జేరి
బ్రహ్మతేజస్కులై ముక్తిఁ బడయుచుంద్రు

కళలు గర్భము లింద్రియంబులును స్థితులు
జ్ఞానరూపోపభుజవాది కములు [illegible]
నమృత మజ మప్రమేయ మవ్యయ మనంత
మైన బ్రహ్మంబునం దైక్యమై వెలుంగు.

నదులు లహరీనియుక్తి సంద్రములఁ జొచ్చి
నామరూపంబులను విడనాడునగిది
బ్రహ్మవిదుఁడును నామరూపములు వీడి
యద్వితీయపర బ్రహ్మ మందు మెలఁగు.

అపర బ్రహ్మమెవఁడు ప్రత్యక్షలీల
నాత్మఁ దెలియునో వాఁడె బ్రహ్మైకనిరతి
నమృతమయుఁడై భవాదుల నంటఁ జట్టి
వంశమున బ్రహ్మవేత్తలే వరలుచుంద్రు.

వతతశాస్త్రోక్తకర్మానుసారు లెవరు
విపులమోహార్హులై యగ్ని వ్రేల్తు రెవ్వ
రల యథర్వణవేద విద్యాప్రకాశు
లైనవారికి వచియింపు మాత్మవిద్య.
మున్ను వచియించె సత్యుఁడై వన్నెకెక్కు-
నట్టి బ్రహ్మవిద్యామహత్త్వ మాంగి
రసుఁడు శౌనకునకు నిట్లు బ్రహ్మవేత్త
లైన ఋషులకు వందన మాచరింతు.

ఇది ద్వితీయఖండము సమాప్తము.



వానప్రస్థులు

"సుశీలశ్రమణుడు"

హైందవ ధర్మశాస్త్రములన్నియు, వర్ణాశ్రమములను ధర్మమూలములుగ భావించుచున్నవి. శ్రుతియందును మూలవర్ణములు పేర్కొనబడినవి. ధర్మశాస్త్రములును పురాణములును సత్యాధికముగ వర్ణోత్పత్తిభేదములంగూర్చి తెల్పుచున్నవి. పాశ్చాత్యపండితులు సంస్కృతవాఙ్మయపరిచయముం గావించిననాటినుండియు వర్ణవిషయికములైన సిద్ధాంతము లెన్నియో వెలువడినవి. అందు నాశ్చర్యము లేదు. మఱే దేశమున జనులీరీతిగ విభజింపబడకుండుటంబట్టి భారతవర్షపరిచయముగలవి దేశీయులకు వర్ణవిభాగము వింతగ గన్పట్టకమానదు. కొంతవఱకు వృత్తులు జాతుల ననుసరించియుండుటంబట్టి యీవింత హెచ్చినది. యవనదేశమెగాస్తనీసు క్రీస్తుజననమునకు మూడుశతాబ్దములకు పూర్వము భారతవర్షమునం దానుండి చూచినవిషయములంగూర్చి వ్రాసినవ్రాతములలో హైందవసంఘమునందున్నవర్ణముల నేడింటిని పేర్కొనెను.

వృత్తులే కాక యాశ్రమములుగూడ వర్ణములంబట్టి నియమింపబడినట్లు ధర్మశాస్త్రములవలన దెలియవచ్చుచున్నది. మన్వాది ధర్మశాస్త్రములు ద్విజులకు చతురాశ్రమముల పేర్కొనుచున్నవి. శూద్రులంగూర్చిమాత్రమేమియు గాన్పింపదు. వారలకు ద్విజులసేవయే నియమింపబడినది. తపము నాచరించెడిపోవుట్లు లెట్టులు వధ్యులుగ భావింపబడిరో శంబూకునికథవలన దెలియవచ్చుచున్నది. కాని భవమందైన నియమముల సహింపనోపక సంసారవిముఖత్వం బొందిన శూద్రులు వనవాసమునకుం జనినవారలను ద్విజన్ములు బాధించియుండరని మానసమ్మకము. వైఖనసాది ధర్మశాస్త్రకారులు బ్రాహ్మణులకు బ్రహ్మచర్యగృహస్థవానప్రస్థయత్యాశ్రమముల నాల్గింటిని, క్షత్రియులకు నందు మొదటి మూడింటిని, వైశ్యులకు నందు మొదటి రెండింటినిమాత్రమే చెప్పిరి. రామాయణంబునను లక్ష్మణుడు శ్రీరామునితో ముచ్చటించుచు పుత్రులు యుక్తవయస్కులైనతరి రాజ్యభారంబు వారలపై నిడి వానప్రస్థాశ్రమమును స్వీకరించుట తమ కులాచారమని నుడివినట్లున్నది. శ్రీరాముడీరీతిగనే తన పూర్వులాచరించినట్లు చెప్పెను. ఇక్ష్వాకువంశస్థులం గూర్చి కాళిదాసు డిట్లు వ్రాసెను.

శ్లో. శైశవే ఽభ్యస్తవిద్యానాం
యౌవనే విషయైషిణామ్,
వార్ధకే మునివృత్తీనాం
యోగేనాన్తే తనుత్యజామ్.

ఏతన్మహాకావ్యంబునసే రఘుమహారాజు హీనభోగవిముఖుండయి తరుణవయస్కుండగు పుత్రునకు సామ్రాజ్యాభిషేకమును జేసి ధర్మంబు నెసంగి భార్యాయుక్తుండయి

యిక్ష్వాకుకులధర్మానుసారముగఁ దపోవనంబునకుం జనినట్లు చెప్పఁబడియున్నది. మహాభారతంబునను దుర్యోధనుండు మడుగున దాగి యుండి యుధిష్ఠిరమహారాజుం గూర్చి యాతనికిటులఁ బ్రత్యుత్తరమిచ్చెను.

క. ఏ నింక వనము కేఁగెద ము
 హీనాయుధ! నీవు రాజ్య మేలుము శాంతిం
 గానకుఁ జని వల్కలధరి
 నై మునివృత్తిని భుజించి మనియెద నింకన్.

పుత్రవినాశానంతరము, ధృతరాష్ట్రుండు భార్యాసమేతుండై వనవాసంబుఁ గావించుటకుం జని దావానలదగ్ధుండైనటులఁ జెప్పం బడియున్నది. దుష్యంతుండు పిన్ననిరాజ్యుండై బాల్యముననే తపోవనమునకుం జనినట్లు భాగవతము నుడువుచున్నది. యుధిష్ఠిరుఁడు కృష్ణవృత్తాంతమంతయు నర్జునునితో నిటుల విలపించెను.

క. "మన కేటిరాజ్య మింకిట,
 జనపతులను గెల్చి వైభవములను దెచ్చి
 వనమున నడచి పోవుదమిఁక,
 మనుజేశ! యిట్లయిన మాకు మనుట యిఁకేలా."

ఆచార్యప్రఫుల్ల— వానప్రస్థాశ్రమమును గూర్చి వ్రాయుచు నీయది బ్రాహ్మణవాఙ్మయమునఁ గొంత యసాధారణముగఁ గన్పట్టినను బ్రాహ్మణదేశంబుల రాజన్యవృద్ధుండైన రాజ్యభారము శ్రేష్ఠపుత్రునిపైఁ బడవేసి కాంతారవాసమునకుం జనుట కన్పట్టు నోలే నని వ్రాసెను. వానప్రస్థాశ్రమంబు బ్రాహ్మణునికేగాక క్షత్రియునకును బహుధర్మశాస్త్రములను వ్రాసిన యుగ్రహాసియాశ్రమమని యుల్లేఖింపఁబడుచుం డెఁ బురాణాదులయందుం జెప్పఁబడెను. వనప్ర సంబంధమయిన గాథలు గన్పించుచుండ ఫక్కా- దొరవారు రెండుల కేసుల వ్రాసిరో తెలియరాకున్నది.

వానప్రస్థుఁ డెటులు జీవింపవలయును? వానివ్యాపార మెట్టి? భార్యాయుక్తుండై కాని యొంటరియుండై కాని, వల్కలంబుల ధరియించి, గ్రామంబుఁ బరిత్యజించి వనంబుఁ జేరి, పర్ణశాల నిర్మించుకొని, గ్రామభోజనంబు విసర్జించి, ఫలాహారియై, కందమూలఫలనీవారాదుల భుజించుచు బ్రహ్మచర్యమునఁ దపము సల్పుచుఁ గాలముఁ గడుపవలయును. అహింస, శమదమాదిగుణములు, తపశ్చర్యము, బ్రహ్మచర్యము, బ్రహ్మజ్ఞానఁ గలిగి జీవించుటయే యీయాశ్రమిక ముఖ్యములు. వానప్రస్థులలో ననేకశాఖలవార లున్నారని వైఖానసధర్మప్రశ్నవలనఁ దెలియవచ్చుచున్నది. అట్టివారి వివరమిట:—

1. ఔదుంబరులు
2. వైరించులు
3. వాలఖిల్యులు
4. ఫేనపులు
5. కాలశిఖులు
6. ఉద్దండ సంవృత్తులు
7. అశ్మకుట్టులు
8. ఉదగ్రఫలినులు
9. దంతోలూఖలికులు
10. ఉంఛవృత్తులు
11. సందంశవృత్తులు
12. కపోతవృత్తులు
13. [illegible]

14. హస్తాదాయినులు
15. శైలఫలఖాదినులు
16. అర్కదుగ్ధాశనులు
17. శైవలాశనులు
18. కుసుమాశనులు
19. పాండుపత్రాశనులు
20. కాలాంతరభోజనులు
21. ఏకకాలికులు
22. చతుష్కాలికులు
23. కంటకశాయినులు
24. వీరాసనశాయినులు
25. మౌనులు
26. పంచాగ్నిమధ్యశాయినులు
27. ధూమపానులు
28. పాషాణశాయినులు
29. అభ్యవగాహినులు
30. ఉదకుంభవాసినులు
31. అవాక్శిరస్కులు
32. సూర్యప్రతిముఖులు
33. ఊర్ధ్వబాహుకులు
34. అధోబాహుకులు
35 ఏకపాదస్థితులు

ఈ పదములయర్థంబులఁ బట్టియే వివిధ శాఖలవారి వ్యాపారములం గుర్తెరుంగవచ్చును. ఇప్పటికిని మనము దేశమునందుఁ గంటకశాయినులను పంచాగ్నిమధ్యశాయినులను గనుంగొనగలముగాని యట్టివారలు క్షేమజముగ కీవ్యాపారముఁ గలవారలై, ధనము

బుద్ధుఁడు జాతిభేదము లేక యందఱును నియాశ్రమమును స్వీకరింపవచ్చునని బోధించెను. మనుజుం డేజాతివాఁడైనను జాతిని గోల్పోయి బౌద్ధసంఘమును జేరిన బౌద్ధశ్రమణుం డగును. మఱియు సంసారవిముఖతం జెందిన ముముక్షులే కాక రాజ్యవిభవాన్నతత్వముల ననుభవించురాజులు, అపారసామ్రాజ్యంబుల నేలలాడుచుండు తరుణవయస్కులగు నృపకుమారులు, అధికైశ్వర్యయుక్తులగు వైశ్యులు, దారాపుత్రాదులను సకలైశ్వర్యములను విడనాడి హిమవత్ప్రాంతకాంతార ప్రదేశములకుం జని, కందమూలఫలాశనులై, శాంతిమయంబగు జీవనమును సల్పుచుండిరని బౌద్ధవాఙ్మయమునందు దెలియవచ్చుచున్నది. బుద్ధుఁడు శాక్యులకు యువరాజై యుండియు యౌవనముననే ప్రియురాలిని బుత్త్రుని విడనాడి శాంతిం బొందుటకు విపినంబులకుం బోయిన సంగతి జగద్విఖ్యాతంబు. జాతకకథలలో నిసంబంధము గల విషయము లెన్నియో యున్నవి. "యువంజయజాతకము" అట్టిదొకకథ. ఒకదినమున యువరాజు ప్రాతఃకాలముననే రథముపైఁ బ్రభావశీలు రగు పనుచరులతో, గూడ నారామంబునకుం జని యందు నతి రమ్యంబగు ప్రదేశమును జేరెను. తుషారబిందువులు గ్రాసదళంబులపైని యూర్ణనాభితంతుజాలంబులపైని పరములయందున్న ముత్యముల మాడ్కి మెఱయుంజూచి సూతుని 'నవియేమి' యని ప్రశ్నించెను. అతఁడు 'హేమంతఋతువునం గనంబడు తుషారబిందువులని ప్రత్యుత్త

తిరిగి చూచుటకుఁ జని పిండువులను గాంచి 'యిది యేమయిన' దని యడిగెను.

సూతుఁడు:—'ఓ రాజా! సూర్యుం మృత ముయిన యవి భూమిపై సంచరించును.' కుమారుం డిది విని యధికదుఃఖంబున నిట్లు విలపించెను.

"ఈజీవనంబును గ్రాసదళంబున నీటిగ నుండు మంచుబొట్టువంటిది. రోగజరామరణంబులు నన్ను ధరించునవి పూర్వము, జననీజనకులయాజ్ఞ వడసి నే శ్రమణుండ నయ్యెదను"

పురమునకుం జని పేరోలగమున సైంహాసనమున నాసీనుండై యున్న జనకునిం గని భక్తిపురస్సరముగ నాతని నభివందించి నిర్గ్రంథస్థితి నవలంబించుటకు నాకనుజ్ఞ నిమ్ము నిట్లు లనియెను.

"మిత్రామాత్యపరివృతుం డై సరఘ జనపదప్రభువగువాని నమస్కరించుచున్నాఁడను. ఓమహారాజా! నేను ప్రత్యానుప్రవేశమును ప్రవేశింప నున్నాఁడ. కాన సందులకు భవదాజ్ఞను వేఁడుచున్నాఁడను." రా జాతని నాయుద్దేశమునుండి మరలింపం బూని యుక్తులఁ జెప్పెను.

"నీకు సంకోచము లేకున్న నేను నీ కిది యొసఁగ నేర్చెద. నీకు వ్యథఁ గలుగఁ జేయువాని నే నాశనం బొనర్చెద. కాంతారములకుం జనకుము, ఓయువరాజా! వనవాసము."

యువరాజు:— "నాకు సంకోచమవిరామంబు లేదు. నాకు దుఃఖంబుఁ గలుగఁ జేయువాని నే నెఱుంగను. కాని జరావినాశంబుఁ జేయునెరవని జ్యోతిని నేఁ బ్రజ్వలింపఁగ నెంచి ఖ్యాతిఁ గోరుచున్నాఁడను". ఇది విని రాజు ప్రియపుత్రుని యట్టికార్యంబునుండి మరలింపం బూనఁ బ్రయత్నించెను గాని కుమారుండు వనవాసమునకుం జనఁ గృతనిశ్చయుండై యుండెను. సంసారపరిత్యాగంబుఁ గావింపవలదని ప్రార్థించుజననితో నాతఁ డిట్టులనియె "ప్రభాతంబున గ్రాసదళంబుమాసంబగుతుషారబిందువను బోలియున్నది మనుష్యజీవనంబు. కాన నో ప్రియజననీ! నన్నిట్టి కార్యంబునుండి నివర్తింపఁ జేయకుము."

పై చెప్పంబడిన విధముం దట్లు కుమారుండు, సంసారవిముఖుఁడును, జీవితానిత్యవిషయికంబగు జ్ఞానమును గలుగఁ జేయునట్టు లనే యుండగనికిఁ బలితకేశంబు సంసారపరిత్యాగంబును, వనవాసంబును సమకూర్చెను. "కుల్లసుతసోమజాతకం"బున నాపితుఁడు సుతసోముని శిరమునుండి ధవళకేశంబుం దీసి యతనికిం గనుపఱచె. సుతసోముఁడు ప్రవ్రజ్యాశ్రమమునం బ్రవేశింపఁ గృతనిశ్చయుం డాయెను. జనకుం డెన్నిరీతుల బోధఁ గావించినను నాతఁడు నిరాకరించెను. తుదకు "వత్సా! సుతసోమా! నీజననీజనకులయందు నీకుఁ బ్రేమ లేకుండినను ద్వాదశసంవత్సరములవిరామంబుగ జీవింపలేని యీబాలుంపుత్రులను గనుము. వారును శైశవదశయందున్నవారై నవిడవ నీవు నిర్గతుండవగుము." కాని జనకుని బోధలు, గర్భవతియగు భార్యయొక్క ప్రార్థనలు నిరాకరింపబడినవిగ నతఁడు యుండె న పుత్రుని ...

దగు సానుభవమును నిష్క్రియకార్యమునుండి మర లింపఁ జాలకపోయెను.

తక్కిన దోరవారు రాజాశ్రితులగు బ్రాహ్మణులు వానప్రస్థాశ్రమంబునఁ బ్రవేశింపం బూనిన రాజున్నఁ గైకొని యిట్లుఁ జేయ వలసియుండెనే చెప్పాయని యూహించుచున్నారు. ఆందుల కనుగుణంబుగ దోరవారొక జాతక కథను గనుపఱచిరి. అందుఁ గన్నపుత్రుని రాజపురోహితపుత్రుం డిట్లుఁ జెప్పించుకొనెను "నామిత్రుఁడు రాజైనవాఁడు శిష్యయుముగ నా కాఁడు ప్రభువు సాహాయ్యం బొనర్పఁగలఁడు కాని నాకేఁడు ల కాలనిసాహాయ్యంబు? మాతాపితృలయు, నృపునియొక్కయు నరజ్ఞవడసి నిర్లేకతనసి తిని చెందెను." ఈకథ దోరవారి యూహ కంతే ప్రమాణమైనట్లుఁ గాన్పించదు

మిత్రాదులచేఁ గావింపఁబడిన ద్రోహమో, లేక దుఃఖపరంపరలచేఁ గలిగిన సంసారవిముఖతయో, లేక ప్రపంచంబునఁ బ్రతిదినము దృష్టంబులగు క్రౌర్యకర్మంబులో, ఇతరుల యన్యాయచర్యలో, లేక మనుజనివృత్తి యాశ్రమమునఁ బ్రవేశింపఁ జేయును. సవతితల్లి పెట్టినట్టిబాధలును, పితృప్రదత్తంబగు సిరిసంపదయు, లేఁబ్రాయంపుగ్రుప్పరి సకలసౌఖ్యసాధనంబులను రాజప్రసాదంబులనుండి కష్టభూయిష్ఠంబులగు కాంతారంబులకుం బంపివేసినవి. చిరకాలము మిదుకులఁ బడిన యనంతరసామ్రాజ్యముఁ బొందియు నజాతశత్రుండు శాంతిఁ గానక బంధునాశనంబున సంక్షుభిత మనస్కుఁడై యుద్ధపలం జేసెను.

ఇట్టులనే జాతకకథలలోఁ గొన్నికథలు పైఁ జెప్పంబడిన కారణములచే సంసారవిముఖతం జెంది తత్ప్రతియాశ్రమప్రవేశముం గావించిన వారిం గూర్చి యున్నవి. బ్రాహ్మణబ్రహ్మచారి యొక్కరుఁడు, ఆచార్యుని "ప్రపంచమున సంపదలఁ బొందుమార్గం బెద్ది?" అని ప్రశ్నింప, "లోకజ్ఞానము గలయాతఁడు దుష్టమార్గావలంబనను, కపట ప్రబంధంబునను, పొందనోపు"నని ప్రత్యుత్తరమిడ; "భిక్షాపాత్రహస్తంబునఁ బూని మనుజుండు నిర్నికేతనుండయి సంచరించిన నీపాపచరితంబుకంటె" మేలని నుడువుచు సన్న్యసి యయ్యెను. సుఖములుగాని, కష్టములుగాని ద్విజన్ముల స్వాధికారమున నే యుండెను, అన్యసాధారణంబులై ప్రతిమనుజుని జాతిభేదంబులేక యుల్లలాడించుచున్నవి. వ్యథావిరామంబును బ్రతిమనుజుండును గోరుచుండును. సంసారమం దైనదుఃఖములు మిక్కుటములై దుర్భరంబులైన యట్టివాఁడే జాతివాఁడైనను, సంసారవిముఖుం డగుచునుటలో వింత యేమియుఁ గన్పడదు. ప్రపంచమున నధికారస్థానముల నధిష్ఠించువారలు గావించు నన్యాయకార్యములు, బలవంతుల దుష్ప్రవర్తనలు, జనులలోఁ గన్పట్టు బీదఱికము మొదలగునవి భూతానుకంపఁ గలిగిన సువిచారునకు, ఖేదంబుఁ గలుగఁ జేయును. అట్టివానికిఁ గాంతారవాసంబె క్షేమకరంబని తోఁచిన నాశ్చర్యం బేమియును లేదు. కాని సంసారపరిత్యాగముఁ గావించునప్పుఁడు దుఃఖశాంతి బాంధవ్యము నిరోధముఁ గావింతురు. "బంధనగరళాశకం" వీడుటకుఁ గాఁగా

గలదు. పూర్వము బ్రహ్మదత్తుఁడు వారాణసిని పాలించుచుండినపుడు, బోధిసత్త్వుఁ డొకబీద గృహస్థునికుటుంబమున జన్మించెను. కుమారుఁడు పెద్దవాఁడగునప్పటికి జనకుఁడు మృతినొందెను. పుత్త్రుఁడును వేతనము కై కొలువు చేయుచు మాతృసంరక్షణ గావించుచుండెను. వాని జననియు వానికి యిష్టము గాని సుశీల యగు నొక కన్నియను వానికి వివాహము గావించెను. వివాహమైన కొలఁది కాలములో వాని నిజ జనని మృతినొందెను. అతని పత్నియు గర్భమును దాల్చెను. భార్యగర్భవతియని యెఱుంగక వాఁ డొకదినమున నామెతో నిట్లు పలికెను.

భర్త: "దేవీ! ఉద్యోగంబువలన నీ యంతట నీవు జీవించుటకుఁ బ్రయత్నముఁ గావింపవలయు; ఏలనన నేను సన్న్యసింప నున్నాఁడను."

భార్య: "నాథా! నేను గర్భవతిని. శిశు జననానంతరము వఱకును మీ రుండి వానిం జూచినపిదప సన్న్యసింపుఁడు".

అటులనే యాతఁడు భార్య సుఖప్రసవిని యగువఱకు నుండి శిశుజననానంతరమున నామెతో నిటులఁ జెప్పెను.

"నీవు సుఖప్రసవినివైతివి. కాన నేను సన్న్యసించెదను.

భార్య: "ఓ దేవా! శిశువు పాలుఁద్రాగుట విడుచువఱకును మాత్ర మిచట మీ రుండుఁడు"

కొలఁదికాలములోనె యామె రెండవసారి గర్భముఁ దాల్చెను. "నే నామె యంగీకారమునఁ బడయువఱకును వేచియుండిన యెన్నండును సన్న్యసింపనేరను. కాన నే నామెతో నేమియును జెప్పకుండఁగనే సంసారమును బరిత్యజించి సన్న్యసించెదను" అని చింతించుకొనుచు, గృహము విడిచి చనెను.

విప్రలబ్ధ

కొత్తపల్లి సుబ్బరాయాచార్యులు (సాహితీసమితి)

వాలమానిలములు చెలువుగ సోలఁగ
　పలుకుల నెఱజాణ్వులు చెలఁగ
భవనాగ్రోద్యత్ప్రదేశమునందున
　బ్రమితమనోన్మథ మెసఁగఁగ
పన్నులఁ జేసెను నిన్నాతోఁటకు
　ప్రసన్న రమ్మని కడకేటులకా
మోహన మొనర్చెను కోమలాంగ! నీ
　యాసలు వ్యర్థాలటు సేసెఁ
సదయసుధాబ్ధీ! యిఁక వ్యాకుల మేలా?
　ప్రియునిం దూఱుట సదయ మెందుకో?
రమణ్మా! ముగ్ధలగుమ్మా! యింటికి
　సమ్ముగ నుండుట నాకఁ పటుకా.

కాలరథము

కుందూరి ఈశ్వరదత్తు గారు, బి. ఏ,

[‘విశ్వభారతి’ మాఘమాసపు సంచికయందు ప్రకటింపబడిన రవీంద్రుని ‘కాలరథము’ అను ఏకాంక నాటకమునకు భాషాంతరీకరణము]

నాటకమునందలి పాత్రలు

[illegible]	[illegible]	శూద్ర నాయకుడు	[illegible]
పురోహితుడు	ధనపతి - వైశ్యశిఖామణి	శూద్రపక్షము	కవి
మంత్రి	ధనపతి పరివారము	స్త్రీలు	

(కాలరథము భక్తులకు దృష్టిగోచరము కాదు)

రంగము: రాజమార్గము

(ప్రవేశము - [illegible])

[illegible]:—(రథము వంక చూచుచు) [illegible]

[illegible]

[illegible]:—[illegible]

[illegible]

[illegible]

[illegible]

(ప్రవేశము: క్షత్రియయోధులు)

[illegible]

[illegible]

ప్రవేశము: ధనపతి పరివారము

[illegible]

కం. ధృ:—[illegible]

మం. పా:—[illegible]

మం. యూ:—[illegible]

మం. పా:—[illegible]

మం. ధృ:—[illegible]

కం. ధృ:—[illegible]

మా. ధృ:—[illegible]

కం. ధృ:—[illegible]

మం. ధృ:—[illegible]

కం. ధృ:—[illegible]

మా. ధృ:—[illegible]

మం. ధృ:—[illegible]

మా. పా:—[illegible]

కం. పా:—[illegible]

మం. ధృ:—[illegible]

ప్రవేశము.

మంత్రి - భూపతి.

భూప:—మంత్రివర్యా! [illegible]

మంత్రి:—[illegible]

భూప:—[illegible]

మంత్రి:—[illegible]

భూప:—[illegible]

మంత్రి:—[illegible]

భూప:—[illegible]

మంత్రి:—[illegible]

[illegible]

పరివారము:— జయసిద్ధి! జయసిద్ధి!

[illegible]

పరివారము:— జయసిద్ధి! [illegible]

[illegible]

ధన:— [illegible]

మంత్రి:— [illegible]

ధన:— [illegible]

([illegible])

ప్రవేశము: [illegible]

రాజు:— మంత్రి [illegible]

మంత్రి:— [illegible]

రాజు:— [illegible]

[illegible]:— [illegible]

రాజు:— [illegible]

[illegible]:— [illegible]

రాజు:— [illegible]

[illegible]

మంత్రి:— [illegible]

రాజు:— [illegible]

మంత్రి:— [illegible]

[illegible]:— [illegible]

మంత్రి:— [illegible] (Ground floor) [illegible] (Top floor) [illegible]

[illegible]:— [illegible]

మంత్రి:— [illegible]

రాజు:— [illegible]

మంత్రి:— [illegible]

[illegible]:— [illegible]

రాజు:— [illegible]

మంత్రి:—[illegible]

ప్రవేశము : కా ప్రపద్మ ము

మంత్రి:—(కాన్త్రపాలకునితో) [illegible]

కా. నా.:—[illegible]

మంత్రి:—[illegible]

కా. నా.:—[illegible]

మంత్రి:—[illegible]

కా. నా.:—[illegible]

పురోహితుడు:—[illegible]

కా. నా.:—[illegible]

విదూషకుడు:—[illegible]

కా. నా.:—[illegible]

పురో:—[illegible]

కా. నా.:—స్వామీ! [illegible]

పురో:—[illegible]

కా. నా.:—(మంత్రితో) [illegible]

మంత్రి:—ప్రపంచము [illegible]

కా. నా.:—[illegible]

మంత్రి:—అవునవును.

కా. నా.:—[illegible]

విదూషకుడు:—[illegible]

మంత్రి:—(రాజుతో) [illegible]

కా. నా.:—[illegible]

మంత్రి:—[illegible]

[illegible]

పురో:— [illegible]

[illegible]

ప్రవేశము - కవి.

[illegible]

కవి:— [illegible]

[illegible]

[illegible] —[illegible]

[illegible] —[illegible]

[illegible] —[illegible]

[illegible] —[illegible]

[illegible] —[illegible]

(సమాప్తము.)

అనురాగమా - విరాగమా?

జంధ్యాల వేంకట శివరావు ('పూఁదోట' నుండి)

కుసుమముం గాంచి సంతసింపఁగనమ్మ్మ
గానముం జేయఁ బూను నా మానసమ్ము
ఔర! యెంతటి సౌందర్యసార మిందు
నించితివి! దేవ! శిల్ప మెంత!
చిన్ని కుసుమమ్ము నీ విన్నివన్నెలొలుక
చిత్రముగ దీని నిర్మించినావా?
గొప్ప లాఘవ విస్మయోత్పత్తి దీనిఁ
గాంచుచున్ గాంచుచున్ మేను గగుర్పొత్త
దానిని నన్ను మఱచెదఁ గాన నింక
వేడుకొందును నినుఁ దయ్య విశ్వమందు
అటులే! నీవు నెంతటి యద్భుతములు
నిను గనఁగ సులభమ్ముగాఁ గనుట పొందు
ద్వారములు నన్ని తెఱచి తద్వ్యాజగ్రహను!

*   *   *   *

ఎవ్వ డీవంక నాగుండె చివ్వుమనఁగ
నన్ను సవరించిన నెట్టుచున్నవాఁడు?
"తొలఁగి పొమ్ము మాయాజాలకలిత మైన
యీ ప్రపంచరచనఁ జిక్కి నీవిఁక యుంట
పృథగ వసియించి పోవు తప్పించుకొనుము

ఈ ప్రశాంతి మొల్లెడ వెసఁగువాని
గానము సేయుచు నినుఁ గొని యేఁగుచుండు"
అనుచు వచియించుచున్న మహాత్ము లెవరు?

*   *   *   *

ఏటికినకీల మెయ్యది మొల్లెడలను
నీవ యుండిన నీవ్ బాసి పోవు టెట్లు?
అసలు జగము మాయాజాలమగును గాక
దీని విడిచి తెలియఁ బోవు తెరువు గలదె?
నాథ! యేయాప్ర సూనవనమున నీవు
తోఁటమాలివై వాత్సల్యపాటవమున
దీని సర్వాశుభముల నివారించి
కొనుచు దీనికై శంకరతను వహింతు
వట్టి కనిపై దుష్టభావనలు గనుట
పాపమును, నీచమును నశుభమును గాదె?

*   *   *   *

తత్త్వమింతయు నొకఁడవు తరచి చూడ
ఎవని ఠల్లెడలను గోచరించు మాయ
వానికె నిజముగ నా మాయపాశమందు
కట్టుబడె నేనుం యనుకొంట గలుగు నాకు.

ప్రాచీన హైందవ గణితములు

పర్వా యజ్ఞేశ్వర శాంబయ్యగారు, బి. ఏ., యల్. టి.

క. పలుసందియములఁ దొలఁచును, వెలయించు పరోక్షపదార్థ విజ్ఞానము లో
కుల కక్షి శాస్త్ర మయ్యది, యెఱుఁగని వెఱ్ఱివాఁడె యంధుఁడు జగతిన్. —చిన్నయసూరి.

ఆంధ్రపదసరదమను స్థాపించి, యీనాఁటి గోపాలము కీర్తి విద్యాపారంగతుల గుణస్తులు, నన్నయభట్టాదిని పసలంచించి, నీతి చంద్రికను వ్రాసి, సన్నుతికెక్కిన సూరిశేఖ రుఁడగు చిన్నయసూరి యీవాక్యమునే విష్ణు శర్మచే కథనింపజేసి వెల్లడింపజేసె నన్న సంగతి యెల్ల వెలిగినదియే. ఇందు శాస్త్రవిజ్ఞానావశ్యకతనుగూర్చి నేఁ యీనడు ప్రకటించియున్నాడు. అట్టి బాలకు నీతి శాస్త్రప్రాశస్త్యమునుగూర్చియే యిందు వచి యించెననుట యంత సమంజసము గాదు. అన్ని శాస్త్రములను సమదృష్టితో చూచి, వానివాని ప్రత్యేక ప్రాధాన్యములను సమగ్ర ముగ గ్రహించి విశేషార్థమును స్ఫురింప జేయు "శాస్త్ర" శబ్దమునే భావగర్భితముగ ప్రయోగించియున్నారు. ఈ లేఖవ్యమున నుడి విద విషయములన్నియు గణితశాస్త్రజ్ఞానము నకు గూడ వర్తించును.

౨. గణితశాస్త్ర మన నేమియో, దాని ప్రాశస్త్య మెట్టిదో, దానితో మన దేశస్థుల కెట్టి యనుబంధము గలిగెనో, దానుగా నాసంబంధ మ్యము మననాటి కెట్లుపరిణమించినదో, తిరిగి యిప్పుడు దానితో సాంగత్యపురస్సరముగ విద్యయందు నెంతటియావశ్యకతయో, యను సంగతులనుగూర్చి యీదిగువ నానేర్చినకొ లది నుడువఁదలంచితిని.

౩. గణితమన నేమి? గణితమనుపదము "గణ" అనుసంఖ్యావాచకక్రియనుండి పేరొందఁ బడినది. గణనమనఁగా లెక్కించుట. గణనమే ప్రధానముగాఁ గలవిజ్ఞానవిభాగమును గణిత మందురు. శుద్ధగణితమని ప్రయుక్తగణిత మని గణితము ద్వివిధము. శుద్ధగణితము అంకగణితము, బీజగణితము, జ్యామితి (రేఖా గణితము), త్రికోణమితి (Trigonometry), క్షేత్రగణితము (Mensuration), కలనము (Calculus), బీజజ్యామితి (Analytical Geometry), మున్నగువిభాగములుగ విభజించి వ్యవహరించుచున్నారు. ప్రయుక్తగణితము శుద్ధగణితఫలితముల నాశ్రయించి పంచ భూతములు ప్రపంచవిషయికవికారాదులతత్త్వ ముల నిక్కవరాశికి దెల్పుచున్నది. ప్రయుక్త గణితమును ఖగోళశాస్త్రము (Astronomy), గతివిద్య (Dynamics), స్థితివిద్య (Statics), జల స్థితివిద్య (Hydrostatics), తదితర భౌతికశా స్త్రగణితభాగములుగను విభజించియున్నారు. ఈగణితభాగములన్నియు గూడ మానవుల

కావశ్యకములే. గణితజ్ఞానంబున్నం జేసి మానవులు కొట్టిలాభములు గల్గుచున్నవో యరయుదము.

౪. మాతృభాష మానవుల కెంతయుపయోగకరమో గణితజ్ఞానముకూడ వారి కంత యుపయోగకరమనుట యతిశయోక్తి గాదు. వర్తక వ్యాపారముల కెల్ల నాయువు పట్టైనది యేది? రాజకీయవిషయములకు మూలాధారమైనది యేది? గ్రహసంచారముల నిర్ణయింప సామర్థ్యముగలది యేది? ప్రకృతిశాస్త్రమునకు జీవగఱ్ఱయైనది యేది? "రాల్గరగించు విమలగాంధర్వ"విద్య కట్టిసౌకుమార్యము నొసగినది యేది? శిల్పనిర్మాణములకు స్థైర్యము గూర్చి చిరస్థాయిగ నొనర్పగల్గు విజ్ఞానమేది? ఇట్టి ప్రజ్ఞాపాటవజటిలంబగు శాస్త్రము గణితమే.

౫. ఇక మనదేశమున గణితశాస్త్ర మెట్లు పెంపొందినదో యరయుదము. మన కీలునుబట్టి దీనిచరిత్రమును మూడుభాగములుగ విభజింపవచ్చును.

౧. శుల్బసూత్రముల కాలమునాటిగణితము. క్రీ. శ. 200కు పూర్వకాలమునాటిది.

౨. జ్యోతిశ్శాస్త్రముల కాలము క్రీ. శ. 400-600.

౩. హైందవగణితముల యుచ్ఛదశ. క్రీ. శ. 600-1200. విషయములను యథార్థముగ ప్రకటించకున్నను, యీవిభజన మనకు విషయవ్యక్తీకరణమునందు చాలవరకు దోడ్పడి, దానిని తగు వాస్తవముతో ప్రకటించుచున్నది.

౬. వేదములకాలము: మిక్కిలి ప్రాచీనమగు వేదములకాలమునే గణితములకు ప్రారంభకాలముగ జేయుదమన్న, వేదముల కాలమునాటి సారస్వతమునందు తాత్కాలికముగ చెప్పబడిన్న కొన్ని కొలతలు, సంఖ్యలు తక్క, గట్టిగ గణితభాగములుగ వ్యవహరింప దగిన విషయజాల మెందును గానరాదు. పైన చెప్పబడిన్న మూడుకాలభాగములలో శుల్బసూత్రముల కాలపు గణితభాగములకును, దక్కటి రెండుకాలములం దభివృద్ధినందిన గణితములకును, గట్టిసంబంధము లేదనుటంగతి కడుంగడు శోచనీయము. తరువాతకాలమునాటి వారలందఱును, శుల్బసూత్రగ్రంథగణితవిజ్ఞానము నెఱుగనట్లే తోచుచున్నది. ఈగణితభాగములనుగూర్చి వారెన్నడును ప్రశంసింపకుండుటయేకాక, వానియందున్న విజ్ఞానఫలితములను గూడ వాడుక చేసినట్లగపడదు. ౧౯ వ శతాబ్దమునకు పూర్వముననున్న హిందువు లెవ్వరునుగూడ శుల్బసూత్రములలో నట్టిప్రాశస్త్యమేది గల గణితభాగము లున్నట్లు చెప్పుటకూడ నెఱుగరు. మూడవవిభాగకాలమునాటి గణితము రెండవవిభాగకాలగణితమునుండియే పెంపొందినట్లు బోధపడుచున్నది.

౭. శుల్బసూత్రములు: బలిపీఠముల నిర్మాణములనుగూర్చి చెప్పు కల్పసూత్రములకు తోడై వానిని సంపూర్ణముగ నొనర్చుచున్నవి యీశుల్బసూత్రములే! ఈ "శుల్బసూత్రము" లను నామమునకు "త్రాళ్లకొలతలను గూర్చిన విధు"లని యర్థము. శుల్బసూత్రములను వ్రాసె

పశాలమునుగూర్చి పండితోత్తములు భిన్నాభిప్రాయములను వెల్లడించియున్నారు. శుల్వసూత్రములు యాగాదివైదికకర్మలందు నుపయోగముగ నుండుటకై ప్రయోగింపబడినవి. గణితవిధానప్రక్రియ వీనిముఖ్యోద్యమమూమాత్రము కాదు. వీనిలోని కొన్నియందు మతోద్యమ ప్రసక్తియే కాని గణితోద్యమప్రసక్తి యుండి నంతగ నున్నట్లగపడదు. వీనియందు గణితఫలములనుమాత్రమే చేర్చిరికాని వాని కేవిధమైన యుపపత్తులనుగాని యుక్తిప్రతిపాదనములను (Demonstrations) గాని ప్రకటించియుండలేదు. ఈఫలితములను గణితాచార విధినిరూపణ ప్రూపించియుండలేదు.

౮. శుల్వసూత్రములలోనిగణితము:జ్యామితిభాగము:—

౧. ఆయతములను వర్గములను గల్పించుట.

౨. కర్ణమునకును భుజములకును గలసంబంధము.

3. ఆయతములయు వర్గములయు తుల్యతలు.

౪. వృత్తములయు వర్గములయు తుల్యతలు.

ఈ నాలుగువిషయములగూర్చి గణితభాగమునకు సంబంధించిన సూత్రములు కొంతవరకు ప్రశంసించుచున్నవి. మొదటి రెండు భాగములసందర్భమున, పై భాగమును ప్రమేయముయొక్క సాధారణవిధిని ప్రకటించియున్నారు. బౌధాయన కాత్యాయనసూత్రములం దీ సూత్రమునందే.

"దీర్ఘచతురశ్రస్యాక్ష్ణయా రజ్జుః
పార్శ్వమానీ
తిర్యఙ్మానీ చ యత్ పృథగ్భూతే
కురుత స్తదుభయం కరోతి".

"దీర్ఘచతురశ్రముయొక్క కర్ణము పొడుగు నదిమిద్దాను కల్పించు వైశాల్యము, దానిదీర్ఘహ్రస్వభుజముల దీర్ఘచతురశ్రాల్లెరండును విడివిడిగా కల్పించు వైశాల్యములరెండిని గూడ ప్రకటించును. అనగా ఆయతపు కర్ణపరివర్గము దాని రెండుభుజములమీది వర్గముల మొత్తమునకు సమానము" అని యీసూత్రమునకర్థము. ఆపస్తంబము "చతురశ్ర" మనుపదమును వదలివేసి యీసూత్రమునే నిరూపించుచున్నది. ఈసూత్రము నీదిగు యుదాహరణములచే స్పష్టీకరించియున్నారు.

$$3^2+4^2=5^2$$

$$5^2+12^2=13^2$$

$$8^2+15^2=17^2$$

మున్నగునవి. ఆపస్తంబ బౌధాయనసూత్రములందట్లుకాక, కాత్యాయనసమునందు వర్గముయొక్క భుజకర్ణములతో మూల్యములగు భుజములుగల సమకోణ త్రిభుజముయొక్క కర్ణముల సహ్య బీజగణితవిధిని (algebraically) సంకేతముగ ప్రకటించిరి. అనగా సమకోణ త్రిభుజపు భుజపరిమాణములు క్రమముగా "భు, $\sqrt{2}$ భు, $\sqrt{3}$ భు" అని ప్రకటించిరి. వీనియందు మాత్రమే "$1^2+3^2=10$" అనియు, "$2^2+6^2=10$" అనునట్లియు సంబంధములను గూడ చేర్చియున్నారు. ఏదో యొకరు

త్వర్గము (Generalrule) నుండి పీనిబన్నిటిని గ్రహించినట్లు సాధించుటవ్యాము లేఖయు సైతుళ్ళ్వసూత్రములందు గానరావు.

౯. శుల్బసూత్రకారులు వర్గకర్ణ ప్రమాణమును ప్రకటించిరి.

$$V_2 = 1 + \frac{1}{3} + \frac{1}{3.4} - \frac{1}{3.4.34}$$

ఉత్తరోత్తరముగల భిన్నముల ప్రయోగము యీయనుబంధమునుండి మనము గ్రహింపవలసియున్నది. ఈ ఫలముగాని, యీపద్ధతిగాని, భిన్నములుగాని, కేవలము వారి హైందవ గ్రంథములందు గానరావు.

౧౦. శుల్బవర్గములను సాధించుటను గూర్చిన ప్రశ్నలు నియమములుగా యజ్ఞవేదికలకల్పనములందు సంభవించు విధమున శుల్బసూత్రములు పై భాగమును ప్రమేయసమూహములను సాధింపగల్గు నకొన్నిన్యాసములను ప్రకటించుచున్నవి.

౧. ఒకవర్గమును రెండువర్గముల యోగముకు సమానముగ జేయుట.

$$క^2 = ల^2 + భు^2$$

౨. ఒకవర్గమును రెండువర్గముల వ్యత్యాసముకు సమానముగ జేయుట.

$$భు^2 = క^2 - ల^2$$

3. నియమితవర్గమునకు సమానముగ నుండు సమచతురశ్రమును గల్పించుట.

$$భు^2 = V_2\ భు.\ \frac{V_{2భు}}{2}$$

౪. నియతదీర్ఘచతురశ్రమునకు సమానముగ నొకవర్గమును గల్పించుట.

$$క.చ = \left(\frac{క+చ}{2}\right)^2 - \left(\frac{క-చ}{2}\right)^2$$

౫. ఒకవర్గన్యూనమును (Decrease) మరియొకవర్గముగ జేయుట యిద్దియనసూత్రమందవిపులముగా లేదు.

౧౧. వృత్తము, బహిర్భుజముల నిర్మాణములందు కొన్ని వృత్తతుల్యములగు వర్గముల గల్పించుట ఆవశ్యకముగానుండెను. ఈసమస్యయొక్క వివరణము శుల్బసూత్రములందుగూడ గాన్పించుచున్నది. ఈవివరణము అసంపూర్ణస్థితి (crude form) నున్నను దీనిలో సంశయాంశము మాత్రమించుమించు దూషణముగానే యున్నది. వర్గముయొక్క భుజమును (భు) చేతను, వృత్తముయొక్క వ్యాసమును (వ్యా) చేతను, ఆవర్గవైశాల్యమును ($భు^2$) చేతను ప్రదర్శించినచో శుల్బసూత్రములందున్న యీసమన్యఫలముల నీదిగువరీతిగ వివరింపవచ్చును.

$$(1)\ వ్యా = భు + \frac{1}{3}(V_2\ భు - భు)$$

$$(2)\ భు = వ్యా - \frac{2}{15} వ్యా$$

$$(3)\ భు = వ్యా\left(\frac{7}{8} + \frac{1}{8.29} - \frac{1}{8.29.6} + \frac{1}{8.29.6.8}\right)$$

ఈఫలములలో మునుపటిరెండును బౌధాయనాపస్తంబములందున్నవి. మూడవది ప్రత్యేకముగా బౌధాయనమునందే గాన్పించుచున్నది. ఇది V_2 యొక్క విలువను (౫౭) నుయోగించి (1) నుండి గ్రహించినట్లు గనబడుచున్నది. అది యెట్లనిన

$$\frac{\text{భా}}{\text{వ్యా}} = \frac{3}{2\sqrt{2}-2} = \frac{3}{2+\frac{577}{408}} = \frac{1224}{1393} =$$

$$1-\frac{1}{8}+\frac{1}{8.29}-\frac{1}{8.29.6}+\frac{1}{8.29.6.8}-\frac{41}{8.29.6.8.1393}$$

ఇదియు (8) సంకలితఫలితము నొక్కటే. దీనినిబట్టిచూడఁగా శుల్వసూత్రముల కాలము నందే భిన్నముల నొకటి లవముగాఁగల పాక్షికభిన్నములుగ (Partial fractions) ప్రకటించువిధుల నెఱిఁగినట్లు గోచరించుచున్నది. కాని దీనిని ధ్రువపఱచుట కెట్టియాధారము లును గానరావు. ఇంతియ కాక తరువాత వారెవ్వరు నీపాక్షికభిన్నప్రక్రియ నవలంబించి యుండలేదు. తరువాతి కాలమునందలి హైందవగణితజ్ఞు లెవ్వరు నీవృత్తవర్గీకరణ (squaring the circle) సమస్య వివరణను గూర్చి చర్చించినట్లు కాని, శుల్వసూత్రములం దీవిషయవివరణ మున్నదనిగాని వారి వారి గ్రంథములలో వ్రాసియుండలే దనుసంగతిని జ్ఞప్తియందుంచుకొనుట యుక్తము.

II ఖగోళశాస్త్రములకాలము. క్రీ. శ. 400-600

౧౨. శుల్వసూత్రముల కాలమునాటి గణితమునకును తరువాతివారు పెంపొందిన హైందవగణితమునకును నేవిధమైన సంబంధ మునుగాని యున్నట్లగపడదు. గ్రీసునందు గణితప్రసక్తి (research) క్షీణించిన వెంటనే హిందువులు తమగణితవిజ్ఞాన కౌముదిని ప్రపంచమునంతటను వ్యాప్తముచేయ నారంభించిరి. అంకగణిత, బీజగణితములందు మాత్రమే వారు ప్రఖ్యాతిగాంచిరి. రేఖాగణిత విజ్ఞానమునందు వారు చాల వెనుకబడియు న్నారు. అన్యక్షేత్రమున మనగణితశాఖను జక్కఁగా బెంపొందించి యున్నదశకు దెచ్చిరి. 10 వ శతాబ్దమువరకు నీవిషయము పాశ్చాత్యులకు దెలియకుండిన కతమున నానాటి (క్రీ. శ. 400-600) పాశ్చాత్యగణితవేత్త లీవిషయమును గూర్చి యేమియు నెఱుఁగరు.

౧౩. హిందువులలో ప్రత్యేకగణితశాస్త్రజ్ఞులమని కంకణము గట్టుకొనినవా రెవ్వరును లేరు. మనము వ్రాయు సముకట్టిన గణితజ్ఞులందరును కేవలసిద్ధాంతుల మనియే వ్యవహరించికొనిరి. సిద్ధాంతవిద్యాభ్యాసమునందు వారు గణితమును కేలూఁతగా జేసికొనిరి. అప్రధానముగ గైకొనిన గణితవిజ్ఞానప్రకరణ యందే వారు ప్రఖ్యాతిగాంచి తమ కభిరుచి గల్గి యప్రమత్తులై ఖగోళశాస్త్రమున నవలోకనములు సల్పి, తటస్థాంశములను ప్రోవుచేసి, యనుగమపరిశోధనముల (inductive inferences) నొనర్చి విజ్ఞానసంస్కరణము నొనరింపఁజాలకపోయిరని పలుకుటయు నాశ్చర్యకరముగా నున్నది.

౧౪. హిందువుల గణితములో కొంత, గ్రీకుగణితజన్యమనుసంగతి నిశ్చయమైనవిషయమే. హిందువులయొక్కయు, గ్రీకులయొక్కయు నాలోచనవిధుల యనుబంధక్రమము విరుద్ధమని నిరూపించుట కష్టతరమైన దయ్యును హృద్యమైనవిషయమే.

౧౫. హైందవగణితముల యభివృద్ధిని గూర్చి ప్రస్తుతము మనకు తెలిసినది మిక్కిలి స్వల్పము. తరతరంబులనుండియు వచ్చుచున్న యాస్వల్పసంఖ్యగల గణితములన్నియు నూత

నీశాస్త్రముయొక్క సంపూర్ణస్థితినే ప్రకటించు చున్నవి. వీనిలో మొదటిగ్రంథపు కాలముతప్ప దక్కినవానిని వ్రాసినకాలములను శాస్త్రవేత్తలు నిర్ణయించియున్నారు. హిందూదేశము యొక్క వాయవ్యదిశయందున్న తక్షశిలానగరమున క్రీ. శ. ౧౮౮౧ సం. నందు భూస్థాపితమైన యొకప్రాచ్య లిఖితాంకగణితమొకటి దొరికినది. దానిని వ్రాసినవారిపేరందు లేదు. దానిలోని శ్లోకములవిశారవిశేషములనుబట్టి యది క్రీ. శ. మూడవశతాబ్దముననో లేక నాల్గవశతాబ్దమునసో వ్రాసినట్లు తోచుచున్నది. ఇది భూర్జపుపట్టమీద వ్రాసిన గ్రంథప్రతునక. ఇది యెనిమిదవశతాబ్దమున లిఖించిన మఱియొకప్రాత ప్రతికి ప్రతికగా దోచుచున్నది.

౧౬. మనకు దెలిసినగణితశాస్త్రజ్ఞులలో ప్రాచీను డార్యభట్టాచార్యుడు. గంగానదికుత్తరతీరముననున్న పాటలీపుత్రమున క్రీ.శ. ౪౭౬ సం. మున నీతడు జన్మించెను. ఈత డార్యభట్టీయమను గ్రంథమును వ్రాసెను. దీని తృతీయాధ్యాయము గణితమునుగూర్చి వ్రాసినదే. సుమారు నూఱేండ్లైనతరువాత, ననగా క్రీ. శ. ౫౯౮ సం. మున బ్రహ్మగుప్తుడు పుట్టెను. ఇతడు క్రీ. శ. ౬౨౮ సం. మున "బ్రహ్మస్ఫుట సిద్ధాంత" మనుగ్రంథమును వ్రాసి వాసికెక్కెను. ఈగ్రంథముయొక్క పండ్రెండవ యధ్యాయమును, పదునెనిమిదవ యధ్యాయమును, గణితమునకు జెందినభాగములు. తరువాత శతాబ్దములందు లెక్కకు వచ్చెడివారిరువురుమాత్రమే పుట్టిరి. వీరిలో శ్రీధరుడు గణితసారమును, పద్మనాభుడు బీజగణితమును వ్రాసిరి. బ్రహ్మగుప్తుని తరువాత నీగణితశాస్త్ర మంతగా వృద్ధిజెందినట్లు కాన్పింపదు. క్రీ. శ. 1150 ప్రాంతమున భాస్కరాచార్యుడు వ్రాసిన సిద్ధాంతశిరోమణిమాత్రము, దాని కైదువందల సంవత్సరములకు క్రిందటనే వ్రాసిన బ్రహ్మగుప్తుని సిద్ధాంతముకంటె కొంచము మిన్నయై వర్తించుచున్నది. భాస్కరుని గ్రంథమునందు, లీలావతి, (అంకగణితము) బీజగణితము, లనబడు రెండు ప్రకరణములుమాత్రమే మిక్కిలి ప్రశస్తములైన గణితభాగములు. రానురాను శోధనప్రసక్తి (Spirit of research) క్షీణించినది. తరువాతికాలమున పేరుగడ్త కెక్కిన గణితజ్ఞు డెవ్వడును లేడు.

౧౭ అంకెలకు స్థానికమూల్యము (Place value)ను గల్పించి, గణితవ్యాపారములందు సున్నయొక్క ప్రయోగము నాచరించి, యాచారములోనికి దెచ్చినది హిందువులే. గణితశాస్త్రమున కాయువుపట్టనదగు వీని నాచరింపక పూర్వ మీశాస్త్ర మంతబాగుగ నభివృద్ధిజెందలేదు. వీనిని బురస్కరించికొనుట చేతనే గణితము లత్యద్భుతముగ నలతికాలముననే పెంపొందినవి.

౧౮ 'తక్షశిల' ప్రాచ్యలిఖిత పుస్తకము: తక్షశిల ప్రతితునుక నుపయోగించువారు, లెక్కపెట్టుట తెలిసినవారుగా నుందురను నుద్దేశమును మనస్సున నుంచుకొని వ్రాసినట్లు, కాన్పించుచున్నది. దీనియందు మధ్యగీత లేకయే లవముక్రింద హారమును

వ్రాసి భిన్నములను బ్రకటించియున్నారు. పూర్ణాంకములను నొకటి హారముగాగల భిన్నములుగా రూపించిరి. మిశ్రసంఖ్యలలో పూర్ణాంకమును భిన్నముకు పైననే వ్రాసియున్నారు. ఉ. "$\frac{2}{3}=2\frac{1}{3}$". మన మిపు డుపయోగించుసమీకరణ చిహ్నమునకు (=) బదులు "ఫల"మనుపదమును "ఫ" యనునక్షరసంకేతముచే బ్రదర్శించి వాడియున్నారు. సంకలనమును "యు" అను "యుత" శబ్దసంకేతముచే సూచించిరి. సంకలనమును జేయవలసిన సంఖ్యల నొక యాయుతమునందే వ్రాసి ప్రకటించియున్నారు. ఉ. "ఫ. 12 [$\frac{7}{1}$ $\frac{5}{1}$ యు]" యున్నది "5 + 7=12"ను ప్రదర్శించుచున్నది. అవ్యక్త పరిమాణమును (Unknown quantity) శూన్యమని వ్యవహరించుచు దాని నొకస్ఫుటమగుచుక్కచే(.)సూచించిరి. శూన్యశబ్దమునకు వట్టిదని (ఏమియులేనిదని) యర్థము. ఇచ్చట పెద్దబొట్టుచే ప్రకటింపబడ్డ సున్నకుం గూడ నీపదమునే పర్యాయపదముగ వాడుచున్నారు. ఈపదముయొక్క ద్వ్యర్థిప్రయోగమును, చుక్కప్రకటనయును, నాస్థానము పూరింపబడక వట్టిదిగా నున్న దని తెలుపుచున్నట్లు గ్రహించుచున్నాము. ఇంతియకాక యాస్థానము నాక్రమించికొనవలసిన సంఖ్య నిర్ణీతము కానంతవఱకు నది వట్టిదిగనే యుండవలె ననుసంగతినిగూడ నిది సూచించుచున్నది.

౧౯ తక్షశిలయంకగణితమునందు నొకటిని భావనయందు సంకల్పించుకొని వాస్తవ ఫలితమును నిరయించుట యనుమిథ్యావిధి (False position) నుపయోగించి చేసెడిప్రశ్నలు గలవు. ఈమిథ్యావిధిప్రయోగమును ప్రత్యేకగణితకర్మముగ గ్రహించి భాస్కరుడు విశేషించి వాడియున్నాఁడు. తక్షశిలప్రతి యొకటినే యవ్యక్తపరిమాణముగ గ్రహించుచున్నను, భాస్కరు డొకటికి బదులుగా మూడు నుపయోగించి వ్యవహరించియున్నాడు.

ఆర్యభట్టు

౨౦ ఈతడు క్రీ. శ. 476. సం. మున జన్మించెను. దేశాచారమునుబట్టి యార్యభట్టు గణితశాస్త్రజ్ఞులలో మొట్టమొదటివాడుగ నెన్నబడుచున్నాడు. గణితశాస్త్రమునుగూర్చి ప్రత్యేకముగా వ్రాసినవారిలో దొల్తటివాడితడే. ఈతడు ప్రఖ్యాతసిద్ధాంతి యగుటచే సిద్ధాంతభాగములలోనికి గణితశాస్త్రసమ్మతములై యారూఢములైన మార్పులను జేయనుంకించెనుగాని ఛాందసులగునితరసిద్ధాంతులు దీనిని నిరోధించిరి. ఈత డార్యభటీయమను గ్రంథమును వ్రాసెను. దీనియందు సూత్రములయు, ప్రమేయములయు తత్త్వములను సాంకేతికశ్లోకములలో నీతడు వ్రాసెను. దీనిలో నుపపత్తులుగాని యభ్యాసములుగాని కానరావు. దీనియందలిభాష క్లిష్టముగను సంగ్రహముగను నుండి చాల దురవగాహముగా నున్నది. బీజగణిత విశ్లేషణమును(Algberaical analysis) గల్పించిన దీతడేయని పెక్కండ్ర యభిప్రాయము. ఈగ్రంథముయొక్క నాల్గధ్యాయములలో మూడుభాగములు ఖగోళశాస్త్రమునుగూర్చియు, గోళీయత్రికోణమితిక

ప్రాథమికాంశములను (Elementary portions of Spherical Trigonometry) గూర్చియు బ్రకటించుచున్నది. చతుర్థభాగమునందలి ముప్పది మూడుద్విపదలలో నంకగణిత బీజగణిత, సరళత్రికోణమితులందలిసూత్రములను వాక్రుచ్చియున్నాడు. కేవలసిద్ధాంతియగు నీతడు తన సిద్ధాంతమునకు వినియోగించుగణితభాగములనుమాత్రమే యభ్యసించెను.

౨౧ అంకగణితము సంఖ్యానీకముతో బ్రారంభించి సంఖ్యలవర్గములను వర్గమూలములను గనిపెట్టురీతులను గూర్చి చెప్పి, వైశాల్యములను గూర్చియు, ఘనఫలములనుగూర్చియు కూడ చర్చించుచున్నది. ఘనఫలములను గూర్చి చెప్పుసూత్రములు చాలవఱకు దోషభూయిష్ఠములుగ నున్నవి.

"సూచీఘనఫలము (Vol. of a pyramid) $= \frac{1}{2}$ భూమి $\times$ లంబము" అని యీగ్రంథమున నున్నది. దీనితరువాత ఖగోళశాస్త్రసాంప్రదాయము గల గణితభాగ (Semi-astronomical section) మున్నది. దీనియందు వృత్తమునుగుఱించియు, ఛాయలనుగూర్చిన ప్రశ్నలనుగూర్చియు, నిట్టి మఱికొన్నివిషయములను గూర్చియు ప్రకటించియున్నాడు.

౨౨ బీజగణితవిభాగమునందు మొదటి "న" సహజాంకములయొక్క ప్రథమ, ద్వితీయ, తృతీయ ఘాతముల మొత్తములను గనుగొనువిధులను దెల్పియున్నాడు. వర్గాత్మక సమీకరణపు సాధారణవివరణమును (The general solution of a quadratic equation) ప్రథమఘాతసమకాలిక సమీకరణముల (Simultaneons equations of the first degree) వివరణముల నొకకొన్నిటిని దెలిపియున్నాడు. సమకాలికసమీకరణముల సాధారణవివరణమును పరంపరాభిన్నముల (Continued fraction) విధి నుపయోగించి ఫలముల గనుగొనుటకు యత్నముచేసినవారిలో నీతడే ప్రథముడు. ఈతడు గ్రంథమున వ్రాసిన సూత్రమంతయధార్థమైనట్లగపడదు. కాని వీరి యాశయము మాత్రము శ్లాఘనీయము. ఈవిధినిగూర్చి మిక్కిలి విస్తరించి వ్రాసి, చదువరుల నాశ్చర్యమగ్నులుగ నొనర్చు సామర్థ్యమును బ్రకటించిన బ్రహ్మగుప్తభాస్కరులకల్పనలకు మార్గదర్శకముగ వర్తించిన దీయార్యభట్టీయవిభాగమే యని వేఱె చెప్పనక్కఱలేదు. దీనియందుగల యంకెలతో గూడిన సమీకరణవ్యాపారముల నరసి చూచిన దశాంకకలనవిధిని యీతడెఱిగియే యున్నట్లు ద్యోతకమగుచున్నది.



వానప్రస్థుని విభ్రమము

శ్రీ శివశంకర శాస్త్రిగారు, (సాహితీసమితి సభాపతి)

౫

దేవి, యీనేత్రములకు యాదృచ్ఛికముగఁ
ద్వన్మనోహర రూప సందర్శనాభి
సిద్ధికయి యెన్నిసార్లు నిల్చితినో తెలియ
దహహా! వాతాయనమ్ముల కభిముఖముగ.

విమలకమనీయ వదనారవిందదివ్య
వీక్షణానురక్తి దేవీ, త్వదీయ
సౌధసవిధమ్మునకు నెన్నిసార్లు తీర్థ
యాత్ర సల్పితినో తెల్ప నలవి కాదు!

అమలసంజీవనౌషధం బైన నీదు
శాంతరమ్యకృపాకటాక్షంబు కొఱకు
చెలగి హర్మ్యమునకుఁ బ్రదక్షిణము లెన్ని
చేసితినొ దేవి, లెక్కించి చెప్పలేను!

హృదయభారఘనధ్వాంతవిదళనాచ్ఛ
చంద్రికాకాంతిపూరయుష్మన్మనోజ్ఞ
దివ్యదరహాసమునకు మందిరములోని
కెన్నిసారులు వచ్చితి నెఱుక లేదు!

౬

వీతరాగులు సంత్యక్తవివిధసుఖులు

కలవు వారల కెల్ల సంఘమ్ము బుద్ధ
దేవుఁడును ధర్మ మనియెడి "త్రిశరణములు."

సతతహృదయాంతరాళజాజ్వల్యమాన
దివ్యవిమలానురాగసందీప్తిశాలి,
సఖులబుజమార్గకలితభోగాభిరతుఁడ:
దేవి, ఉన్నవి నాకును త్రిశరణములు!

నిన్ను వర్ణించి నీయెడ నిరుపమాను
రాగ ముదయింపఁ జేసిన రమ్యమూర్తి
ఆర్ద్రహృదయుఁడు మామకప్రాణసఖుని
యమృతనిష్యంది వాక్కుల నాశ్రయింతు!

అఖిలశృంగారనిధి జగదాశ్రయుండు
భక్తవాంఛితనిఖిలసంపత్ప్రదుండు
నన్ను నినుఁ గూర్చు రాధికానాథ దేవు
నంఘ్రిపంకేరుహంబుల నాశ్రయింతు!

నావిలోచనతారవు నాదుహృదయ
రాజ్యలక్ష్మివి శృంగారరససరసివి
నాతపఃఫలనిధివి ప్రాణమవు దేవి!
అట్టి నీదుకటాక్షంబు నాశ్రయింతు!

౧౦

మినుకు మినుకని రిక్కలు మెఱయుచుండె
నావరించెను జిలుగుమబ్బు లాకసమ్ము
నెదురుగాఁ దోఁచుచుండె మహీధరమ్ము
పార్శ్వములఁ బాదపశ్రేణి పరగుచుండె.

కలరవంబున బందరుకాల్వ మిగుల
నింపు లొల్కెడిగతిఁ బ్రవహించుచుండె
నీరరేఖను బ్రాకించి కూరుచుంటిఁ
బ్రాణసఖుతోడ నందలి పడవ మీఁద.

తన్మధురరాత్రి వేళఁ దత్ప్రాంత మెల్ల
నిర్జనమనోహరంబయి నెగడుచుండె
శ్రవణగోచరమగుచుండె శాంతరీతిఁ
గృష్ణవేణీస్రవంతికాగీతరవము.

మందపవనకుమారుఁడు మధురగతిని
కోమలము లైన మాదు ముంగురులతోడ
లలితమా నుత్తరీయాంచలములతోడ
నాడుచుండెను పయ్యాటలను పదమ్ము.

నిన్ను వర్ణించె నప్పుడు నిస్తులముగ
భావభరమున నాగిరాందేవి దివ్య
స్తన్యబిందుకదంబకాస్వాదవిమల
మంజులకవిత్వధోరణి మత్సఖుండు!

శ్రవణయుగళమార్గంబున సర్వగాత్ర
మాక్రమించితి వల్లన నపుడు దేవి!
అఖిలభువనమ్ము విస్మృతమయ్యె, నెదుట
నీమనోహరరూపంబు నిలుచు కతన!

హంసపల్కులచే నిషధాధిపతికి
భీమభూపాలపుత్త్రిపైఁ బ్రేమహెచ్చె
ఆప్తవాక్యము లాలించినంత నాకుఁ
బ్రణయ ముదయించి నీమెడఁ బరిఢవిల్లె.

విజయవాడ పురమ్మును విడిచి యవలఁ
గృష్ణవేణీమహాతరంగిణిఁ దరించి
తూర్పు కనుమల దాటుచుఁ దుదకు నాదు
మానసము చేరె గుంటూరు మండలమ్ము!

౧౧

విరహసంతాపభరమున వేగివేగి
త్వన్ముఖసుధాంశుబింబసందర్శనాభి
రతిని నిల్చితి మీహార్మ్యరమ్యపట్ట
భంగపాళీలసత్పురోభాగమందు.

అంగణవిరాజమాననవ్యామ్రవిటపి
లలితకుసుమపరీమళలహరిఁ దెచ్చి
గంధవాహకుమారుఁడు కరుణతోడ
నాకు నామోద మొసగూర్చినాఁడు దేవి!

దీపికల్ సదనాంతర దేశమందు
వెల్గుచున్నవి తారకావిలసనమున;
మురుపు గుల్కెడి భవదీయముఖసుధాంశు
బింబ ముదయింపలేదు సంప్రీతి నెఱప!

నిష్ఫలం బింక నిచ్చట నిలుచు టనుచు
మది నిరాశను వ్యథ చెంది మరల నుండ
అంబువాహతిరస్కరిణ్యంతరోది
తేందుమండల మట్లు కాన్పించినావు!

దుస్సహవిరహభారఖేదాయమాన
మానసము చల్లబడియె నమందలీల
భవ్యమందారకల్పకపారిజాత
పల్లవరసాభిషేకంబు భంగి నపుడు.

ధవళకౌశేయపరిధానధారిణివయి
దేహలత హేమదీధితిఁ దేజరిల్ల
వల్గుగమనంబుతో నీవు వచ్చునపుడు
కేవలము లక్ష్మివనియెడి భావ మొదవె!

అమృతబిందుకదంబకస్యందిహృదయ
హారివిస్ఫారితవిలోచనాబ్జయుగళి
నిండుగా నీవు నామీఁద నిల్పినపుడు
లయము నొందితి మాధుర్యలహరిలోన
ద్వారదేశమునుండి తత్పార్శ్వసీమ
కతిమృదుమనోజ్ఞగతిని నీ వరిగి దేవి
ఇంతలో రత్నపుత్రిక హేలతోడఁ
గ్రమ్మరిలినావు ద్వారోపకంఠమునకె!

అలసవలితములై యీషదార్ద్రములయి
ముగ్ధహారిణీవిలోకనస్నిగ్ధము లయి
యలరునీనేత్రకోణనిర్యత్కటాక్ష
పంక్తులకు నైతిఁ బాత్రము ప్రణయమూర్తి!

మధురభావావళీలసన్మతిని నేను
మధురిమముకన్న మధురమౌ మధురమూర్తి
మధురయామిని వేళ నీమధురిమమునఁ
బూర్ణముగ ముగ్ధభావము పొందినాఁడ!

౧౩

బాధ్యులకు నాకు బుద్ధిలోఁ బ్రణయమూర్తి!
అరయ నెంతటి తారతమ్యంబు కలదు!
ఉభయులకుఁగూడ సాదృశ్య మున్న దొకట:
నాకు వారలకును "త్రిరత్నములు" కలవు!

నిర్మలం బయి సంస్తవనీయ మగుచు
నుత్సుకోత్క్షిప్తమత్కర్ణయుగ్మమునకు
దివ్యభూషాయమానమై తేజరిల్లు
త్వద్గుణగణంబు ప్రథమరత్నంబు దేవి!

చతురవాణీ లసద్గ్రంథజాత పఠన
సక్తదృఢమత్యనాదృతసమయ మగుచు
నక్కజము గొల్పు నీదు విద్యాభినిరతి
తరళరూపద్వితీయరత్నంబు దేవి!

ధీరగంభీరశాంతమదీయహృదయ
చలన మొనరించి మరల సంసారవాంఛ
పొడమఁ జేసి నీ కమృతంపుఁబూత మైన
రమ్యలావణ్యము తృతీయరత్న మప్సర!

అమలినము లైన యీ త్రిరత్నముల దేవి!
స్తవము చేయుచునుండు నక్తందినంబు
స్వాంతసంస్థితమౌ వ్యథాధ్వాంతపటలి
తెరలుచుండును నీనిదీధితుల చేత!

తరుణమార్తండరుచిబోలె నరుణమగుచు
జృంభితాంభోరుహముభాతి స్మేరమగుచు
మృదుశిరీషసంవర్తికాపేశలము లయి
యలరు నీపాదయుగళి ధ్యేయంబు నాకు!

వికసితసరోజనిర్నిద్రవిభ్రమంబు
పూర్ణిమాచంద్రబింబసంస్ఫూర్తిశాలి
ఇందిరామందిరము సుధాహేమకలశ
మగు భవద్వదనంబు ధ్యేయంబు నాకు!

ఫుల్లనీలోత్పలప్రభాపుంజ మగుచు
నమలబాదామఫలరూపహారియగుచు
మంజులాకర్ణవిశ్రాంతిమహితమగుచు
నలరు నీనేత్రయుగళి ధ్యేయంబు నాకు!

వాసవమణిద్యుతిచ్ఛటాభాసురంబు
చిక్కణతమాలదీధితిస్నిగ్ధముగ్ధ
మాకళిందసుతాతరంగాభిరామ
మగు భవత్కైశికంబు ధ్యేయంబు నాకు!

౧౪

అప్సర! నాకంటె నెంతటియధికవిశద
పుణ్య మొనరించె మీయింటి పొగడ తరువు!
వివిధరీతుల నిన్ను సేవించుచుండు
యోగ్యమైన ఫలముల నొందుచుండు!

ఆయతగవాక్షపార్శ్వవేత్రాసనమ్మ
నధివసించి పికాంగనామధురఫణితి
సరసకావ్యముఁ బఠియించు సమయమందుఁ
జల్లదన మిచ్చు వకుళవృక్షంబు నీకు.

క్లాంతిఁ గని నీవు మధ్యాహ్నకాలమందు
మృదులపర్యంకతలమున మేను చేర్ప
సలుపు శీతలమారుతచాలనంబుఁ
దాళవృంతాయమానమై తరువు నీకు.

చారువిమలసాయంతనసమయములను
మధురవిలసనమున నీవు మండనమ్ము
చేసికొనుచుండునపుడు విచిత్రపత్ర
విభ్రమము గొల్పు నీకుఁ బృథ్వీరుహమ్ము.

జాలమార్గమునందు నిషణ్ణవైన
నీకు రజనిని వకుళావసిజ మమల
సౌరభవ్యాప్తిఁ గొల్పు విహారలీల
మధురభావోపవనదివ్యమార్గములను.

నీవు తల్పశయానవై నిదుర వోవఁ
గన్నుగవ మూయ వకుళవృక్షంబు నీకు
మందపవనచలత్పర్ణమర్మరంపు
మృదులగానముతో స్వాప మొదవఁజేయు.

నీవు కరుణాతరంగితనేత్రయుగళి
వేడ్క సారించు వేళల వృక్షరాజ
సమ్మదోదితసంచలనమ్ముఁ గ్రమ్ముఁ
గంపమానపత్రావళీకైతవమున.

కుసుమములు సంగ్రహించెడి కోర్కె నీదు
మృదులహస్తసంస్పర్శచే నుదితమైన
వేపథువు మాటుకొనుచుండు వృక్షరాజు
భూరిసంభ్రమపతయాళుపుష్పమిషను.

అప్సర! నాకంటె నెంతటి యధికవిశద
పుణ్య మొనరించె మీయింటి పొగడతరువు!
వివిధరీతుల నిన్ను సేవించుచుండు
యోగ్యమైన ఫలమ్ముల నొందుచుండు!



ధర్మశాస్త్రము - మహామహేంద్రజాలము

వాసా సూర్యనారాయణ శాస్త్రి గారు

శ్యామావధాని నరసింహశాస్త్రి ప్రవేశింతురు.

రంగము: శ్రీకృష్ణవిలాస గ్రంథాలయము.

శ్యామావధాని:—నరసింహశాస్త్రీ! ధర్మశాస్త్ర మహామహేంద్రజాలమును ఉగాదిసంచికలో చదివినావా? చాలతమాషాగా నున్నది కాదూ!

నరసింహశాస్త్రి:-ధర్మశాస్త్రసంగతి తెలియనివాళ్లకు బాగానే యుంటుంది.

శ్యామా:-మొదటియాక్షేపములన్నీ పొరంబోకులే కాని ప్రాయశ్చిత్తం తమాషాలోమాత్రం ఊపిరిఆడకుండా కారికలను కురిపించి తమసిద్ధాంతమును గురువుగారు బలపర్చుకొన్నారు కాదూ!

నర:- అవధాన్లూ! తెయితక్కలపనస, డమడక్కలపాట వలె, అర్థం పర్థం లేనిమాటలహడావుడికి నీవు మెచ్చుతావు గాని పండితులు మెత్తురా?

శ్యామా:-నీమాటలువింటే నావొళ్లుమండుతున్నది. అతప్పు లేదో చూపింపుమీ!

నర:,ఏస్థలంలో చూపించమన్నావు?

శ్యా:-శ్లో. అకామతః కృతే పాపే ప్రాయశ్చిత్తం విదు ర్బుధాః; కామకారం కృతే ఒప్యాహు రేకే శ్రుతినిదర్శనాత్. అని మనువు "ఏకే" అనుటలో మతాంతరమం దస్వరసతను కలిపి యున్నాడు. కాబట్టి కామకృతంలో ప్రాయశ్చిత్తం లేదు. శాస్త్రుల్లూ! దీనిలో తప్పేమి యున్నది?

నర:-దీనిలో బండతప్పు ఉన్నది చూడు "శ్రుతినిదర్శనాత్" అనే హేతూపన్యాసముయొక్క అర్థమునువిచారిస్తే ఆతప్పు బయలుపడుతుంది. వేదములో కామకృత మహాపాతకములకు ప్రాయశ్చిత్తము స్పష్టముగా చెప్పబడియున్నది. కాబట్టి కామకృతంలో కూడా ప్రాయశ్చిత్తం కలదని కొందరు ఆచార్యులు చెప్పిరి. అని దానితాత్పర్యము. వేదంలో చెప్పబడినదే అస్వరసము, మతాంతరము అప్రమాణము, అంటే మన ఆస్తికత్వము మహర్షిత్వము మనవైదికత్వము ఏరేవుట్లో కలుస్తవి? మనువే. శ్లో. ధర్మం జిజ్ఞాసమానానాం ప్రమాణం ప్రథమం శ్రుతిః అనగా ధర్మనిర్ణయమునకు వేదమే ముఖ్యప్రమాణము అని చెప్పియున్నాడు. "ఏకే" అనుపదము సర్వత్ర అస్వరసతాసూచకము కాదు. ఉజ్జ్వల మస్కరి, మన్నగు భాష్యములలో "ఏకే ఆచార్యాః" అని వ్యాఖ్యానమును చేసియున్నారు.

గౌతమ:-సూ. త్రిరోష్ఠౌ పరిమృజేత్, ద్వి రిత్యేకే, సకృదుపస్పృశేత్, ద్వి రిత్యేకే; ఈరెండుస్థలములలోను తుల్యవికల్పము. అస్వరసత లేదు.

సూ:-"తస్యాశ్రమవికల్పమేకే బ్రువతే!" ఇది జాబాలిశ్రుతి తము. నేడును మనవారందరున్నూ వికల్పమతమునే ఆశ్రయిస్తూ ఉన్నారు గాని సముచ్చయమును ఆశ్రయించలేదు.

కఠశ్రుతి:-"అ స్తీత్యేకే; నాయ మస్తీతి చైకే" ఈరెండున్నూ మతాంతరము లేనా?

సూ:-"ష డిత్యేకే" ఇది మనుమతము.

ఇట్టివి శ్రుతిస్మృతులలో వేనవేలు గలవు. వాటి పరిచయంగలవారికి "ఏకే"అన్నది సర్వత్ర అస్వరసతాసూచకమని తోచదు. 'ఏకే' అనుపదమునకు ముఖ్య, అన్య, కేవల, అనేఅర్థములే యున్నవి గాని నింద్యార్థము లేదు. మాధవాచార్యులుగారు "గవాంబంధనమోక్షేషు" అనుశ్లోకవ్యాఖ్యలో "అకామతః కృతే పాపే" అనే యీవచనమునే ఉదాహరించి మనువును ప్రాయశ్చిత్తసద్భావవాదులలో మొదటివానినిగా పేర్కొన్నాడు. వేదవేదాంగభాష్యకర్తయగుమాధవునకు మనపాటిపాండిత్యం లేక పోలేదు. మనువును అవైదికునిచేయుటకంటె శ్రుతికిన్నీ మనువునకున్నూ, కామకృతములలో ప్రాయశ్చిత్తము ఇష్టమని చెప్పటే స్వరసము. మనువు దీనిపైశ్లోకము. "కామతస్తు కృతం మోహా త్ప్రాయ

శ్చిత్తైః పృథగ్విధైః" అని విస్పష్టముగా కామకృతము నకు ప్రాయశ్చిత్తమును విధించియున్నాడు.

శ్యామా:—శాస్త్రుల్లా! ఆశ్రుతియేదో చూపిస్తావా?

నర:—కుల్లూకభట్టుగారే ఆశ్రుతిని వ్యాఖ్యలో చూపించినారు. శ్లో. ఇంద్రో యతీన్ సాలావృకేభ్యః ప్రాయచ్ఛత్; త మశ్లీలా వా గభ్యవదత్; స ప్రజాపతి ముపాధావత్; తస్మా ఏత ముపహవ్యం ప్రాయచ్ఛత్" ఇతి.

తా. ఇంద్రుడు యతులను కుక్కలచే కరిపించి చంపించినాడు. వానికి బ్రహ్మహత్య చుట్టుకున్నది. బ్రహ్మదేవునిదగ్గరకుపోయి మొరపెట్టగా ఉపహవ్యమనే ప్రాయశ్చిత్తమును విధించినాడు. అని ఈవిధంగా శ్రుతిలో కామకృతమునకు ప్రాయశ్చిత్తం ఉండుటచేత మనువుకున్నూ ప్రాయశ్చిత్తం ఇష్టమే అని సిద్ధాంతము.

శ్యా:—శాస్త్రుల్లా! నాకొకప్రశ్న పుట్టినది. ఇంద్రుడు చచ్చిన యతులను కుక్కలకు వేసినాడా? లేక బ్రతికిన యతులను కుక్కలకువేసినాడా? శ్రుతిలో హత్య జ్ఞాపకము లేదుకదా?

నర:—అవధాన్లూ! నీకున్నూ తర్కము బాగా ముదిరినదిలే.

ఈకథ వేదంలో మూడునాలుగు స్థలములలో చెప్పబడినది.

"శ్లో. యతీనా మద్యమానానాగ్ం శీర్షాణి పరాపతన్ తా ఉత్తరవేద్యా అభవన్. ఇతి"

ఇంద్రుడు కర్మపక్షపాతి. యతులు కర్మత్యాగులు. ఆకోపంచేతను యజ్ఞంలో ఉత్తరవేదిదగ్గర కుక్కలచే కరిపించి చంపించినాడు. ఇది బుద్ధిపూర్వకమే. విద్యారణ్యభాష్యమును చూడుము. కుల్లూకభట్టు మనవలెనే వేదవేదార్థజ్ఞానములేని భట్టాచారికాడు. ఇంకనూ అనేకశ్రుతులు కామకృత మహాపాతకములకు ప్రాయశ్చిత్తమును చెప్పుచున్నవి, శ్లో. ఏషా వా సర్వ ప్రాయశ్చిత్తిః తరతి సర్వపాప్మానం తరతి బ్రహ్మహత్యాం యోఽశ్వమేధేన యజతే. బ్రహ్మహత్యాం వా ఏతే ఘ్నంతి. భ్రూణహత్యాం వా ఏతే ఘ్నంతి; వీరహత్యాం వా ఏతే ఘ్నంతి. ఇట్టివి అనేక శ్రుతులు బ్రహ్మహత్యాదిమహాపాతకములకు కామకృతములకు ప్రాయశ్చిత్తమును విధిస్తూ ఉన్నవి. శ్రోత్రియులు నీప్రశ్నను వింటే నవ్వుతారు. పైన యెక్కడా యిట్టిప్రశ్న వేయకుము.

శ్యా:-ఈప్రశ్న మహామహేంద్రజాలవ్యాసంలోనిది కాదుగాని కర్ణాకర్ణికగా విని వేసినాను. సమాధానమును జక్కగానే చెప్పితివిలే.

నర:-ఎన్ని ప్రమాణములను, యుక్తులను, చూపి సమాధానమును చెప్పినా నీపల్లవిని నీవు విడువువాడవు కావు.

శ్యామా:-శ్లో. ప్రాయశ్చిత్తీయతాం ప్రాప్య దైవాత్పూర్వకృతేన వా; న సంసర్గం వ్రజేత్సద్భిః ప్రాయశ్చిత్తే ఽకృతే ద్విజః. దీనిలోకూడా "దైవాత్" అనుపదముచేత అనిచ్ఛాకృతములకే మనువు ప్రాయశ్చిత్తమును చెప్పినాడుగదా!

నర:-పూర్వోత్తరసందర్భముల నెరుగనివారికట్లే కనపడవచ్చును. అది కేవలము పొరపాటు.

మూ:-శ్లో. అకుర్వ న్విహితం కర్మ నిందితం చ సమాచరన్, ప్రసక్తశ్చేంద్రియార్థేషు ప్రాయశ్చిత్తీయతే నరః.

తా. విహితకర్మలను చేయక పోవుటచేతనున్నూ నిందితకర్మలను చేయుటచేతనున్నూ ఇంద్రియార్థప్రసక్తి (భోగలంపటు) డగుటచేతనున్నూ ప్రాయశ్చిత్తార్హుడగుచున్నాడు. శ్లో. ఇంద్రియార్థేషు సర్వేషు న ప్రసజ్యేత కామతః" అని స్మృత్యంతరవచనముచే కామకృతము లయిన యింద్రియార్థప్రసక్తులే ప్రాయశ్చిత్తనిమిత్తములని స్పష్టమగును. "౨౨౮ శ్లో. కామకారకృతే ప్యాహు రేకే శ్రుతినిదర్శనాత్. ౨౨౯ శ్లో. కామతస్తు కృతం మోహా త్ప్రాయశ్చిత్తైః పృథగ్విధైః." అని కామకృతమునకు ప్రాయశ్చిత్తమును చెప్పినమనువు ౨౬ వ శ్లోకములో అనిచ్ఛాకృతములకే ప్రాయశ్చిత్తమని స్వోక్తివిరోధముగా సూచించునా?

శ్యా:—"దైవాత్" అంటే అర్థమేమి?.

నర:—దానికి కుల్లూకభట్టు యొక్క వ్యాఖ్యానమును చూడు "ప్రాయశ్చిత్తీయతామితి దైవాత్ ప్రమాదాత్. అన్యశరీరకృతేన పూర్వజన్మార్జితేన దుష్కృతేన తద్యరోగాదిభి ర్నూచితేన ప్రాయశ్చిత్తీయతాం ప్రాప్య అకృతేప్రాయశ్చిత్తే సాధుభిస్సహ యాజనాదినా సంసర్గం నగచ్ఛేత్." అని

తా. గతజన్మలలో బ్రహ్మహత్య మొదలయిన పాపములు చేసినవారికి ఈజన్మలో క్షయరోగము, పుప్పిగోళ్లు, పుప్పిపన్ను మొదలయిన చెడులక్షణములు కనపడును. ఆచిహ్నములను బట్టి గతజన్మపాపస్వరూపమును తెలిసికొని వాటికన్నీ విహితప్రాయశ్చిత్తమును చేయించుకొనక సత్పురుషులతో సంసర్గము చేయకూడదని యీ శ్లోకములలో నిరూపించినాడుకాని అనిచ్ఛాకృతములకే ప్రాయశ్చిత్తమని నిరూపించలేదు. దీని తరువాయి శ్లోకములను చూడుము. "౪౮. ఇహ దుశ్చరితైః కేచిత్ కేచిత్పూర్వకృతైస్తథా. ౪౯. సువర్ణచోరః కౌనఖ్యం సురాపః శ్యావదంతతాం" అని చెప్పినాడు.

శ్యామా:—పూర్వోత్తరపదార్థాలను బాగా కప్పివేసి ఇంద్రజాలం తమాషాగా నే చేసినారు. బోధపడ్డది లే.

నర:—ఇంద్రజాలమే కాదు. విమర్శనాశక్తి పసకూడా అంతే.

శ్యామా:—చాలుస్లే! ఇంకొక ముఖ్యప్రశ్నకు సమాధానం చెప్పుము.

శ్లో. ఇయం విశుద్ధి రుదితా ప్రమాప్యాకామతో ద్విజమ్
కామతో బ్రాహ్మణవధే నిష్కృతి ర్న విధీయతే.

అనియే చెప్పినాడు. 'అవిధీయమానం' అనగా అనిర్దేశ్యం "మరణాంత మనిర్దేశ్యం" అను పరిభాషచేతనున్ను "భృగ్వగ్ని పతనా ద్భృతే" అను నితరమహర్షి వచనముల చేతనున్ను మరణాంతప్రాయశ్చిత్తం సిద్ధిస్తున్నది కాదా!

అవధాన్లూ! వ్యాకరణజ్ఞానము దివ్యచమత్కారంగా వున్నది. శానచ్ ప్రత్యయాంతమయినవిధిన్నీ, యత్ప్రత్యయాంతమయిన నిర్దేశమున్ను తుల్యార్థకములెట్లు అగును? విధినిర్దేశములు భిన్నార్థకములు. కావుననే యీవ్యాఖ్యాతయు నట్లు సమన్వయించలేదు. కుల్లూకభట్టు వ్యాఖ్య "ఇయ మి తి: ఏతత్ప్రాయశ్చిత్తం విశేషతః ఉపదేశమంతరేణ అకామతో బ్రాహ్మణవధే అభిహితం. కామతస్తు బ్రాహ్మణవధేనేయం నిష్కృతిః నైత ప్రాయశ్చిత్తం కిం త్వతో ద్విగుణాధిక మరణాత్మక మితి ప్రాయశ్చిత్త గౌరవార్థం న తు ప్రాయశ్చిత్తాభావార్థం 'కామతస్తు కృతం మోహాత్ ప్రాయశ్చిత్తైః పృథగ్విధైః' ఇతి పూర్వోక్తవిరోధాత్" ఇతి.

తా. పూర్వార్థమందున్న "ఇయం" అను సర్వనామమును ఉత్తరవాక్యమందున్న "నిష్కృతి" అను పదమునకు విశేషణముగా సమన్వయించి అకామకృతమునకు ఈపూర్వోక్త ద్వాదశవార్షిక ప్రాయశ్చిత్తము విహితమనిన్నీ, కామకృతమునకు ఈ ద్వాదశవార్షిక వ్రతము విధింపబడదనిన్నీ చెప్పి ద్వైగుణ్యమున్ను, మరణాంతికాదులున్ను కామకృతమునకు విహితప్రాయశ్చిత్తములని చెప్పి ప్రాయశ్చిత్తమే లేదంటే మనువునకు స్వోక్తవిరోధమును చూచి సరసంగా సమన్వయించినాడు.

శ్యా. 'ఇయం' అంటే ఒక్క ద్వాదశవార్షికమునకు గ్రహణమెట్లు? మనువు దీనికి పూర్వమందు ద్వాదశవార్షికమున్ను, మరణాంతికమున్ను, అశ్వమేధమున్ను, ఇంకను మరికొన్నిటిని చెప్పినాడు కాదా?

నర:—అవును; ఆమతే ప్రకారము సమన్వయముచేసి చూడుము.

శ్యా:—"అకామతః ద్విజం ప్రమాప్య ఇయం విశుద్ధిః ద్వాదశవార్షికం మరణాంతికం అశ్వమేధాదిచ ఉదితా" అంటే అకామకృతమునకే మరణాంతికముకూడా సిద్ధిస్తుంది.

నర:—అవధాన్లూ! మహామహేంద్రజాలవ్యాసంలోనే "ప్రాణాంతికం చ యత్ప్రోక్తం... తత్కామకారవిషయం" అని యున్నదిగదా. మరణాంతికప్రాయశ్చిత్తమును అకామకృతమునకు చెప్పితే స్వకల్పోక్తం తద్విరోధము రాదా? ఇంతే కాక యిదివరకే మరణాంతికమును మనువు విధించియుంటే తిరిగీ యిక్కడ "నవిధీయతే" అవిధీయమానం అనిర్దేశ్యం మరణాంతికం" అని క్రొత్తగా మరణాంతికమును విధించ నేల? అకామకృతమునకు కామకృతమునకు రెంటికిన్నీ మరణాంతిక ప్రాయశ్చిత్తము మనువుచే విధింపబడునా? ఆలోచింపుము.

శ్యా:—"ఇయం" అను సర్వనామము పూర్వోక్త బ్రహ్మహత్యా ప్రాయశ్చిత్తముల నన్నిటినీ గ్రహించుటకు వీలులేదని యిప్పుడు స్పష్టమయినది. కాని ద్వాదశవార్షికమునే గ్రహించుటకు ఉపపత్తి యింకను కనబడదు.

నుండవలయునని యాతఁడు భీతి నొందెను. తలిదండ్రులను విడిచి యీ యుబల పరదేశమున నుండఁగలదా యని యతఁడు సంశయించెను. కాని యిప్పుడాతనికన్నులకల్లెడలను చెలియలి చెలికత్తెలే యగపడిరి. మాలతియాలమునఁ దా నంజలికిని దగ్గఱబంధువగుచుండుట కాతఁ డెంతయు సంతసించెను. ఇంటను బాఠశాలలోను చెలికత్తెలు మాలతిమట్టును పండ్లగంపమట్టునువలె గుమిగూడి యుందురు. వారి కంజలికి మాలతిపట్ల నింత చెలిమిగలుగుటకుఁ గారణము లేక పోలేదు. మాలతి సుస్వభావముగలబాలిక. ఈ క్రొత్తదేశపుబాలిక యుచ్చారణము, పావడగట్టుకొనుట, జడముడుచుకొనుట మొదలగు చిన్న పను లన్నియుఁ దెలుఁగుబాలలకు వింతలే. క్రొత్తదీజివనమునకు మాలతి చెలిమియే వారి హృదయముల నాకర్షించెను. గంజాము బాలికలెట్లు పయఁట వేసికొనెద రని యొక చెలికత్తె యడుగును. తలదువ్వుకొనునపు డోఢ్రిబాలిక లేరపాపట యెట్లు తీసికొందురని వేఱొకతె ప్రశ్నించును. వారి దేశమున బాలికలు జడలో ముడుచుకొను "చెట్టుసంపెంగ"పూవు లెటులుండునని యింకొకసహచరి యచ్చెరువొంది యడుగును. తెలుఁగుబాలికలు తన్ను వేయు లెక్కలేని యీప్రశ్నముల కేమియు విసివికొనక, వారికి మఱింత నోరూరునట్లుగ నుత్తరము లిచ్చు నైపుణ్యము మాలతికే కలదు. వినినకొలఁది నింకను ఓఢ్రదేశమును గాంచిరయే చెప్పుమని యామెనుమట్టు వారు మూఁగుదురు. పట్టిమాటలలోనే కాక, చదువునందును మాలతి వారిని మించెను. కావుననే సెలవులకు ముందు చేయఁబడిన పరీక్షలో మాలతి తనతరగతి బాలికలలో మొదటి దగుట చేత, గొప్పబహుమానమును బడసెను.

శశిభూషణుఁడు

శశిభూషణుఁడును దన చెల్లెలివలెనే సహాధ్యాయుల హృదయముల నాకర్షించెను. సామాన్యవిద్యార్థులవలె నతఁడు పఠనీయగ్రంథములే మోక్షదాయకములని నమ్మి యుండువాఁడు కాఁడు. ఎంతో శ్రమ కోర్చి, సవిమర్శముగ నుద్గ్రంథపఠనముఁ జేయును. ఇంతియ కాదు. అతఁడు విద్యాలాభము తనకొక్కనికే కాక, దేశీయులందఱకిని జేకూఱవలెనను సదుద్దేశము గలవాఁడు. దేశక్షేమాభివృద్ధికరములగు కార్యములందుఁ బాల్గొనవలయుననుట యాతని ముఖ్యాశయము. కావుననే యాపట్టణమునందలి "సంఘోజ్జీవనసమాజము"న కాతఁడు సహాయ కార్యదర్శి యయ్యెను.

శశిభూషణుఁడు తాను జనువుగొనుట కేర్పఱుచుకొన్న చిన్నగది రానురాను పిన్నలు పెద్దలు విద్యార్థులు విద్యాధికులును దీక్షాసమయమునఁ గార్యాలోచనము సలుపుటకువచ్చు రచ్చపట్టయ్యెను. తాను గంజాముమండలమున నున్నప్పుడు ఆంధ్రులకును ఓఢ్రులకును గల వైమనస్యము లలంఘనీయములని శశిభూషణుఁడు తలంచుచుండెడివాఁడు. "గోమాత్రబ్రాహ్మలు కొండగొర్రెలు"ని యాంధ్రుల నోఢ్రులును, "వడ్డివారు మడ్డివార"ని యోఢ్రులను దెలుఁగువారును గేలిచేసి యొండొరులను ద్వేషబుద్ధితో నిందించుచునికి అతని కెఱుకయే. కాని యన్యదేశీయుఁడగుతా నాంధ్రదేశకేంద్రస్థానమగు నొకపట్టణమున నిపుడొంటరిగ నున్నను, తెలుఁగువారు తనయెడల నమాయకతలేక మిక్కిలి తనతోఁ గలసి మెలసి యుండుట చూడఁగా, నాతని కాశ్చర్యము గలిగి, దేశహితైక కార్యములపట్ల నందఱు నేకీభావము గలుగునని యాతఁడు సిద్ధాంతము చేసికొనెను. శుభబుద్ధితో ప్రజాక్షేమము నొడఁగూర్చునట్టి దేశసేవ చేయుటకే యాతఁడు పూనియుండెను.

మురహరి

శశిభూషణసాఢీకిఁ గల తెలుఁగు మిత్రులలో మురహరి ముఖ్యుఁడు. ఇతనికి దేశోజ్జీవనకరములగు కార్యములపట్ల పాఢీకిఁగల యుత్సాహమున్నను, పైకిమాత్రమట్లు గానఁబడువాఁడు కాఁడు. శ్రోతలకు హృదయరంజకముగ పాఢీ యుద్రేకముతో సభలోఁ బ్రసంగించునపుడు, మురహరి ప్రల్లవిలువ్రతూటు యొకటే నడుమఁ బ్రయోగించి, యుపన్యాసకునికాశ్లేష బంధములు గల్పించును. వాదనిర్వాహమునందలి విజయము నభిలషించి మురహరి యిట్లు చేయువాఁడు కాఁడని యాయిరువురి హృదయముల నెఱిఁగిన మిత్రులకుఁ దెలియును. పాఢీవలె మురహరి వాచాటుఁడు కాఁడనియు, కార్యశూరుఁడనియు నందఱు నెఱిఁగియున్నారు.

ఒకనాఁటి సాయంకాలము గోదావరినదియొడ్డున చల్లగాలి సేవించుచు మురహరి శశిభూషణులు గూర్చుం

డి యుండిరి. మలయమారుతము వీచుచుండినను, గొప్ప విషయములను గుఱించి వీరికి తీవ్రచర్చ జరుగుచుండుట చేత మానసములు మాత్రము తహతహపడుచుండెను. ఇంకఁ గొలఁదికాలములోనే విద్యాపరిపూర్తియై యిరువురు నాపట్టణము విడిచి పోయెదరు. తాను బరీక్షలో జయ మొందిన, యుద్యోగస్వీకారము చేసినతోడనే, లోకోపకారకార్యములందుఁ దనకుఁ గల యమితోత్సాహమను మహాప్రవాహమందు జనులహృదయములు మున్కలు వేయునట్లుగా గావించెదనని శశిభూషణుఁడు పలికెను. మురహరి యట్లు ప్రసంగింప నొల్లక, తన యుద్దేశము ముందైన నంతియునుండుననియును, నిష్కపటముగ లోకము నుద్ధరింపఁగలవి మాటలకంటె పనులే యనియును వక్కాణించెను. అంత వారిద్దఱికిని బ్రబలమైనవాదము జరిగెను. కాని దానిపర్యవసానము, "శేషం కోపేన పూరయేత్" అనువిధముగఁ బరిణమింపక అది వారిహృదయములను మఱింతమిత్రభావముతోఁ గట్టునట్టిసూత్ర మయ్యెను. తుట్టతుదకు వాఁడు, "అట్లైన నమ్మెడల నీవీకార్యమునకుసిద్ధముగ నున్నావా?" యని యడుగఁగా, "మీ రిద్దఱుసిద్ధముగ నున్నయెడల, నేనును సిద్ధమే," యని మురహరి పలికెను. ప్రేమ యుట్టిపడునట్లు నంత నామిత్రులొకరినొకరు కౌఁగిలించుకొని, తమయిండ్లకు వెడలిపోయిరి.

అన్నచెల్లెండ్ర సంభాషణము.

ఆరాత్రి మాలతీ శశిభూషణులకుఁ గంటఁ గూర్కు రాలేదు. వారుమాటలసందడిని నిద్రమాటయే మఱచిరి. రాత్రి యనుట, తెల్లవారుట,—ఇవి రెండు మాత్రమే వారికన్నులకుఁ బొడఁగట్టెను. కాని, తెల్లవారులోన నన్నయుఁ జెల్లెలును దీర్ఘకాలానుభవము వలనఁ గాని తేలని విషయములఁగూర్చి చర్చలను గావించుకొనిరి. ఆసోదరీసోదరులకు జరిగిన రహస్యసంభాషణమంతయు నిచట వెలిపుచ్చ నక్కఱలేదు. ఇంకఁ దెల్లవారు ననఁగా శశిభూషణుఁడు చెల్లెలు నిట్లు మాటాడుకొనిరి:—

శశిభూషణుఁడు:—"కాని, అమ్మాయీ! నీకానవియందుఁ గలయనురాగము, ఇదివఱ కెన్నఁడును సూచింపనైన సూచింపలేదే?"

మాలతి:—"అవసరములేని ప్రసంగములకు అంగనలు పోఁగూడదని."

శశి:—"మనతలిదండ్రులు నీ కీవేసవిలో వివాహము చేయఁబూని యున్నారు సుమీ!"

మాలతి:—"నీ వేమి చేయఁ బూని యున్నావు?"

శశి:—"పెద్దవారలుండఁగా పిన్నవారేమిచేయఁగలరు?"

మాలతి:—"నాబోఁటిబోటు లిచ్చుసమాధానము విద్యాధికుఁడగు పురుషునినోట వినవచ్చుచున్నదే!"

శశి:—"కాదు మాలతీ! నీవు మనసిచ్చి ధారాళముగ మాటాడుము."

మాలతి:-"అన్నరో నాకీవిషయమున దారిచూపవలెను."

శశి:—"ఐతే విను మురహరి నాకుఁ బ్రాణసమానము."

మాలతి:-"అన్నయ్యకు నాకును హృదయ మొకటియే."

శశి:—అతఁడే నీకుఁ దగినవరుఁడని భావించెదను."

మాలతి:—"ఐన?"

శశి:—"మనజననీజనకులు పూర్వాచారపరాయణులగుటచేత ఓఢ్రవనువు నాంధ్రవరుని కీయరని నా భయము.'

మాలతి:—"భయపడి యేమి లాభము?"

శశి:—"కాఁబట్టి యేమి చేయవలెను?"

మాలతి:—"నీకుఁ దెలియదా?"

శశి:—"అంతరాత్మ ప్రబోధముండుట జననీజనకుల పట్ల మనకున్న విధుల నొక్కింత తగ్గింపవచ్చును."

మాలతి:—"ధైర్యముతో మెలఁగఁగలవారే యిట్లుచేయవలెను."

శశి:—"చెల్లీ! ఈవిషయమున నిఁక మాటలకంటెఁ గ్రియలే ముఖ్యమని నేను మురహరియుఁ దలంచుచున్నాము."

మాలతి:—"నన్నుఁగూడ మీలోఁ జేర్చుకొనండి."

శశిభూషణుఁడు తనచెలియలి హృదయ మెఱిఁగి, తనప్రాణమిత్రమగు మురహరిప్రణయము తా నొనఁగూర్పఁగలిగినందున కెంతయు సంతసించెను.

మాలతి వివాహము

ఈ సంభాషణము జరిగిన రెండుమూఁడు దినముల పిమ్మట నొకనాఁటి ప్రాతఃకాలమున రాజమహేంద్రవరమున గోపాలస్వామి దేవళమునందలి ముఖమండపము

పచ్చనితోరణములతోను, సుందరములగు రంగుపూలతోను నలంకరింపఁబడియుండెను. ఒకవైపున వాద్యములు మ్రోగుచుండెను. సదస్యులలోఁ జాలమంది హిందూవిద్యాభ్యాసము చేయుచుయువకులును, సంఘసంస్కరణాభిమానులును, వయస్సువచ్చిన స్త్రీలకంటె బాలికలు మెండుగ నుండిరి. పురోహితుఁడు గ్రక్కత్రిప్పక, మంత్రము పఠించుచుండెను. అచటఁ గూడినవారెల్లరును వరుని విద్యాబుద్ధులను గుణించియు, వధువురూపగుణాధిక్యము గూర్చియుఁ, బ్రశంసించుకొనుచుండిరి. ఎట్టకేలకు వివాహము పరిసమాప్త మయ్యెను. సదస్యులు మంత్రములు చదివి యాశీర్వాదము లొసంగిరి. అక్షతాంబూల మొసఁగి కీయవలెనను సంగతి యపు డాలోచనకు వచ్చెను. అంత నచటి ప్రముఖుల యనుమతిఁ జొప్పున, ఒకప్రక్కఁ గూర్చుండియుండు వయోవృద్ధునొద్దకు నూతనవధూవరులు వచ్చి, ఆయనకు మ్రొక్కి, ఆయనచేతిలో నక్షతాంబూలము నుంచిరి. ఆయన మంత్రములనాలమున నాశీర్వదింపఁ బొంగి పొరలివచ్చు నుత్సాహమున నాలుక తడఁబడుచుండ, మాటి మాటికిని వచ్చుడగ్గు నాఁపుకొనుచు తేటతెలుఁగు మాటలతో నిట్లు పలికెను. "మురహరీ! మాలతీ! హిందూజాతియైక్యమునకును, దేశాభివృద్ధికిని, పరమసాధనమగు నంతర్జాతీయవివాహపక్షమున మీరు మార్గదర్శులై ధన్యులైతిరి. మీరు నేఁడు చూపించిన ధైర్యమున కీశ్వరుని నేను మిగుల వినుతించుచున్నాను. శశిభూషణా! నీవుకనఁబఱచిన కార్యోత్సాహ మెంతయు శ్లాఘనీయమైనది!" అని పలికి, తాను రచించినగ్రంథరాజము నానూత్నదంపతులకు మెదటికట్నముగ నొసంగెను. ఈయనయే, సంఘసంస్కరణోద్యమము నుద్ధరించుటకును, దేశోపకారకార్యములు జరుపుటకును తనసర్వస్వమును ధారపోసిన పంతులుగారని యందఱు చెప్పుకొనిరి. వధూవరుల నభినందించుచు సదస్యులలో ననేకులు బహుమతులతో వారలను ముంచివేసిరి.

వివాహవేదికనుండి నూతనదంపతులు క్రిందికి దిగుచుండఁగనే, యపుడే వచ్చిన పొగబండినుండి దిగి, పెండ్లివారెక్కడనని యడుగుచు గుండెలు బాదుకొనుచు నిద్దఱు ముదుసలు లచటికి విచ్చేసిరి. వీరు విశ్వనాథపాఢీయును, ఆయనభార్యయును, అని చెప్పవలయునా? తనయనుమతి లేకయే కుమారుఁడు చేయనున్న యీ యశాస్త్రీయమును అనాచారమును నగు వివాహముసంగతి తంత్రీమూలమున నెవ్వరో క్రిందటిదినముననే వారికిఁ దెలియఁజేసిరి! తెడిసింపును దిఁటయవచ్చు పెద్దపులివలె పాఢీ యాగ్రహావేశపరవశుఁడై, తనసేవకులకు సమీపించెను. కాని వధూవరులు తక్షణమే యాయనపాదముల కెరఁగి, యాయనదీవనలఁ బడసి కాని లేమని చెప్పిరి. నూతనదంపతులను దీవింపుఁడని సదస్యు లొక్కపెట్టునఁ గేక లిడిరి. అంత పాఢీగారియొక్కయు, ఆయన భార్యయొక్కయు దీవనలందుకొని ఆక్రొత్త పెండ్లికొడుకును పెండ్లికూఁతురును, అప్పుడే పట్టాభిషేకమునొందిన రాజును దేవేరియుంబలెఁ దేజరిల్లిరి. కోపమని కోపకితను, గాఁగెలించికొని, పాఢీయు భార్యయు నానంద బాష్పములు విడిచిరి వారి కోపానల మంతటితోనే యుపశమించెను.

తరువాతి వృత్తాంతము విపులముగఁ జెప్పనవసరము లేదు. విశ్వనాథపాఢీగారిపుడు వయోవృద్ధులై యున్నారు. వేదాంత కాలక్షేపములు సలుపుచు నీయన, "ఆర్యజనైక్యము" అను గ్రంథరాజము రచియించుచున్నారు. దానిలో గౌడ ద్రావిడు లిరువురును ప్రాచీనార్యులసంతతివారలే యనియును, వివాహసంబంధములు భోజన ప్రతిభోజనములును వారలలో నుండుట న్యాయమనియును వారు నిర్ధారణచేయుచు, దీనికి నలసిన శాస్త్రప్రమాణములను జూపించుచున్నారు. శశిభూషణుఁడు ఆంధ్రదేశమం దొకగొప్ప యుద్యోగమున నున్నాఁడు. దేశములోని సంఘసంస్కర్తలలో వీరు పేరెన్నికగన్నవారు. మాలతీ మురహరులు విజయవాటికయందుఁ గాఁపురమున్నారు. న్యాయవాదివృత్తిఁ జేకొని మురహరి ఋజువర్తనముచేతను పరోపకారపారీణతచేతను సంఘముచే గౌరవింపఁ బడుచున్నాఁడు. వీరి పుత్త్రులు పుత్త్రికలును, ఆంధ్రులకు ఓఢ్రులకును గలసు గుణశీల్యములు గలిగి వర్ధిలుచున్నారు. మాలతి యిపుడు బెజవాడలో హిందూకాంతలజ్ఞానాభివృద్ధికై యనేకవిధములఁ గృషిచేయుచున్నది. మాలతి కుసుమపుఁ బరిమళలహరులవలె మాలతి గుణగణములు, ఎల్లెడల వ్యాపకములై, స్త్రీజాత్యుద్ధరణమునకుఁ దోడ్పడుచున్నవి.

సుఖము

కూచిమంచి వేంకటరాజు గారు

I

భర్మనిర్మితాంతఃపురపంక్తియందుఁ
చారుతర రత్నదీపిత సౌధమందు
నమల మణిమయ దివ్యపర్యంకమందు
లాలితం బగు తూగుటుయ్యాలలందు
నిలువఁజాలదు సౌఖ్యంబు నిశ్చయముగ.

కులుకుజవరాండ్ర పైన వక్షోజములను
రంగురంగుల పయ్యెదకొంగులందుఁ
బలుకులందును సొంపుసంగదలయందుఁ
దళుకుబెళుకులఁజూపుల కలిమియందు
నిలువఁజాలదు సౌఖ్యంబు నిశ్చయముగ.

రాజితంబగు శారదరాత్రులందుఁ
బండువెన్నెల తెలినిగ్గుపంటలందు
సలలితంబగు సెలయేటి సైకతముల
మరునిశరములభరమున మనసు విఱుఁగఁ
దామరసనేత్రపైఁ గూర్మిఁ దగిలితగిలి
తెలిసింగారంపుమాట్కలఁ దలఁచితలఁచి
యింతిచెన్నారుహొయలుఁ దానెంచియెంచి
ఘల్లుఘల్లనవిని గుండె జల్లుమనఁగ
దిక్కు వీక్షించి ప్రేయసిఁ దేరిచూచి
యొట్టు బిగియారఁ గౌఁగిట నాదరించి
చెక్కు ముద్దాడి ముంగురుల్ చిక్కుదీసి

*   *   *

ప్రీతిఁ గ్రీడించు వేడుక క్రీడలందు
నిలువఁజాలదు సౌఖ్యంబు నిశ్చయముగ.

II

ప్రథితధనధాన్యరత్నసంపచ్చయంబుఁ
గరము గలిగియు నిఱుపేదనరునిబోలె
హేమకూపంబులోఁ బడి యీఁదుచుండి
చిల్లిగవ్వకు వినతుఁడై చేయిచాఁచు
నేదిసంతృప్తి? జనుల కింకేదిసుఖము?
ఆశ విడనాడకున్న సౌఖ్యంబు గలదె?

అరయ నిఖిలలోకముల నాశానలంబు
మించి మూలముట్టుగను దహించుఁ గాన
లేదు సంతృప్తి; సంతృప్తి లేకయున్న
నిలువఁజాలదు సౌఖ్యంబు నిశ్చయముగ.

ఆశ దుర్భరచింతల కాస్పదంబు
చింతగల్గిన మనసున శాంతి కల్ల
యిఁకను శాంతి లేకున్నఁ దృప్తి లేదు
లేదు సౌఖ్యంబు తృప్తియే లేకయున్న.

శాంతి,సత్యంబు,శౌచంబు,శమము,దమము
గలిగి తృష్ణను వీడి నిర్గర్వియగుచు
సకలజీవుల కాధారమైనవాని
నాదిమధ్యాంతరహితుఁడై యలరువానిఁ
బరమపావను సకలాత్ము భక్తిఁగొలుచు
వాఁడెపో సుఖి; సంతోషి వాఁడె కాదె?

కుటుంబరావుగారి సంసారగోష్ఠి

వెలువలి వీరరాఘవస్వామి గారు, బి. ఏ., ఎల్. టి.

కుటుంబరావుగారు:—దేవుడిచేత సృజింపబడి, మనుష్యుడిచేత వన్నె తేబడిన, ఈమానవప్రపంచకంలో ముఖ్యమైనపదార్థములలో ఒకటి అయి ఉన్నటువంటిది—నిచ్చెన.

అయితే ఒక ఇల్లుమార్చి ఇంకో ఇంట్లోకి వెళ్లేటప్పుడు నిచ్చెన లేకపోతే, మరీ అవస్థపడిపోతాం. ఇంటికప్పు, గోడలూ, బూజు లేకుండా దులుపుకోడానికి, సున్నం గట్రా కొట్టుకోవడం వగైరా పనులన్నిటికీ కూడా నిచ్చెన లేకపోతే వీలే లేదుగదా?

పోనీ, ఇరుగుపొరుగువాళ్లని అడుగుదామంటే, ఆవీథిని మనం కొత్తవాళ్లం అవడంచేత, నిచ్చెననిండా సున్నవేపోసేస్తారేమో, లేకపోతే నాలాంటి లేకిమనుష్యులెక్కితే విరిగిపోతుందో అని నిరుత్సాహమాటంగా, అపథ్యదోషం తగులుతుందనైనా అనుకోకుండా—"మాయింట్లో నిచ్చె నెక్కడుందివాయినా, నిచ్చెనకేం భాగ్యం ఉంటే ఇవ్వడానికి" అని వాకిట్లో కూర్చున్న బోడిముసలమ్మ జవాబుచెబుతుంది. నిచ్చెనఎదురుగుండా గోడకుచేర వేసి కనబడుతూనే ఉంటుంది. అందుచాత—"ఆగోడకు చేరవేసిననిచ్చెన ఒకపర్యాయం ఇప్పిద్దురూ, మళ్లీ ఇప్పుడే ఓగంటలో పంపించేస్తాను" అని అడిగితే, ఆముసలమ్మ—"ఆనిచ్చెన మాదికాదు నాయినా! మా నిచ్చెన బంగారంలాంటిది ఎరువని తీసికెళ్లి—వాళ్లమ్మ కడుపుకాలా!—విరిచి తీసుకొచ్చారు. ఈనిచ్చెన, ఆ వీథిమన్న కోమట్లది. నిచ్చెనకోసం ఇప్పుడే కబురు పంపించారు, దానిది రాగానే పంపించేదామని వైట పెట్టాను. మానిచ్చెనైతే ఇంతసేపా నాయినా! అడగ్గానే పట్టుకెళ్లమందును" అని చమత్కారంగా కథ కల్పించి సంతనాగా మాటలు చెబుతూనే వెళ్లమంటుంది. ఇల్లాగ 'ఉపకారంఅంటే ఊళ్ళోంచే వెళ్లిపోతాం' అని అననివా రెవరైనా ఎరువిచ్చినా నిచ్చెనమెట్లు దూరంగా ఉంటే ఇంట్లోపని చేసే కాపుగుంట చిన్నదవడంచేత ఆనిచ్చె నెక్కలేక పనిమానేసి పారిపోతుంది. అందుచేత ఈ అవస్థంతా తప్పించుకోవాలంటే, స్వంతనిచ్చెన, మెట్లు దగ్గిరదగ్గిరగా ఉండేది, అత్యవసరంగా ఉండితీరాలి.



ఇదంతా ఆలోచించే నే నోనిచ్చెన కొన్నాను. దానిసంగతి చాలాఉంది తరవాత చెబుతాను. ఇప్పుడు నిచ్చెనయొక్క అగత్యమును గురించి మాట్లాడుతున్నాను.

ఒక్కకాపుగుంటకే కాదు, ఇంటి ఎజమానుడికీ, ఎజమానురాలికీకూడా నిచ్చెవకనుంటుంది. పెద్దగడియారం, రవివర్మాబొమ్మలూ, ఫోటోగ్రాఫులూ, అన్నీ ఎత్తుగా తగిలించుకోవాలా? ఎత్తుగా తగిలించుకోకపోతే మారెండోవాడు మాపెంకిపక్షవ చేతికఱ్ఱతో పొడిచి తనకికావాలని నబొమ్మ కింద పడేస్తాడు. చెబితే వినడు.

వాడికే ఏడుస్తాడు. ఏడిచేటప్పటికి తల్లి "వాడి కేంతె లుసూ! చిన్నపిల్లాడూ—ఆఁ!! మీ కుందిబుద్ధీ వాడికి లేకపోయింది!" అని వెనకేసుకొస్తుంది. ఈఅవస్తంతా పడేకన్న బొమ్మలే నిచ్చెనేసుకుని అందుకు రాకుండా ఎత్తుగా తగిలించుకుంటేనే మంచిది—అంత ఎత్తుగా ఉంటే కనపడవంటా మీఅభిప్రాయం? కనబడకపోతే అదేపోయిరి. ఏ టెలెస్కోపైనా (Telescope) పెట్టి చూసుకోవచ్చు. కుద్దామనుకలేస్తే మళ్లీ కొనుక్కోలేము. అసలే గ్లాసు మాఖరీదుగా ఉంది.

అటకమీద ఊరగాయకుండలూ, పొయ్యిలో కర్రలూ, పిడకలూ, అన్నీ పడేసుకోవాలి. అవి ఎప్పటి కప్పుడు తీసుకుంటూండాలి. ఒడియాలెండబెట్టుకోడా నికి డాబా ఎక్కాలంటే నిచ్చె నుండి తీరాలి. వంటింట్లో, నెయ్యిగిన్నె పెరుగూ పెట్టుకోడానికి ఉట్టి ఒకా టిన్నీ, పూలపెట్టా అది పెట్టుకోడానికి బల్లొకా టిన్నీ కట్టి ఇవ్వకపోతే, ఇంటావిడ చేతులాడించు కుంటూ వచ్చి, "ఎల్లాగండీ! ఈయింట్లో కాపరంచెయ్య డం! గోడల్ని గూళ్లూ లేవు ఏమీ లేవు. గూడు కావా లంటే ఇంటివాళ్లు దెబ్బలాడతారాయెను. ఓ ఉట్టినీ ఓబల్లానూ కట్టిపెడితేనే కట్టిపెట్టాను. లేకపోతే ఈ యింట్లో కాపరం చెయ్యడం నావల్లకామనుకుండి!" అని బెదిరిస్తుంది. ఈపనులన్నిటికీ కూడా నిచ్చెన ముఖ్యా ధారంగదా? నిచ్చెనయొక్క ఉపయోగాలు ఇంతటితో సమాప్తిచేసి నేను కొన్న నిచ్చెనసంగతి చెబుతాను.

దీన్ని గురించి మొట్టమొదట చెప్పవలసిన ముఖ్యాంశం ఏమిటీ అంటే మీరెవరూ మాత్రం నేను కొన్నలాంటినిచ్చెన మాత్రం కొనొద్దని. ఎందుకు కొనొద్దన్నానో దానిసంగతంతా చెప్పేతరవాత మీకే తెలుస్తుంది.

కొత్తగా జపాన్ నుంచి వచ్చాయి మూడువిధ ములుగా ఉపయోగించే మడతనిచ్చెనలు. దీనికే నేను, 'త్రిగుణయంత్రం' అని పేరుపెట్టాను. ఇది మూడుపను లకే ఉపయోగిస్తుంది.

ఒకటి:—నిచ్చెన (ఎక్కడిగడానికి)

రెండు:—గడమంచీ (వంటింట్లో పడేసుకుంటే మంచినీళ్లబిందెలూ అవీ పెట్టుకోవచ్చు.)

మూడు:—టేబిల్ లేక మేజాబల్ల (దానిమీద ఒకా అట్లాంటెనిన పడేసుకుంటే దగ్గిరకూనుని ఆఫీసుపనీ అదీ చేసుకోవచ్చును.) దగ్గిరకూచోడమేగాని దానిమీద కూచుంటే ప్రమాదంఉంది. ఆసంగతి తరవాత మనవి చేస్తాను. ఈనిచ్చెనకి కొన్ని స్ప్రింగులున్నాయి అవి కొంచం మార్చుకుంటే సరి—ఇప్పుడు చెప్పిన నిచ్చెన, గడమంచీ, టేబిల్—ఈమూడింట్లో ఏదికావాలంటే అది అవుతుంది.

బాగుంది:—"ఏకక్రియాద్వ్యర్థకరీ" అన్నాడు. ఇది అంతకన్నా ఇంకోటి ఎక్కువే "కరీ" అని సరదా బడిగొన్నాను. ఒకటికొంటే మూడూ కొన్నంతఫలం. ఈరోజుల్లో కొంచం ఎకనామిక్ (economic) గా నడుచుకోవాలి అనుకొన్నానుగాని దీనియకానమీ యిట్టిదని అప్పుడే తెలిసుంటే దానిజోలికే వెళ్లక పోయుందును.

ఏంజరిగిందంటే:—నిచ్చెన కొన్నరోజునే కాప గుంటని, పటాలూ, గ్లోబులు తీసి, గోడలూ పైనా చీపు రుతో బూజు దులపమని చెప్పి వీధిలో కెళ్లాను. ఆగ్లోబూ తియ్యడంలో ఓపక్కకి బరువానడంచేత, అక్కడ స్ప్రింగేదైందోగాని నిచ్చెన 'చక్' మని విరిగి టేబిల్ గా మారిపోయింది. కాపగుంట దభీమని తాటిపండు పడ్డట్టు బోర్లాపడిపోయింది. చేతులో ఉన్నగ్లోబు కింద పడి తుంటితుంటాలై పోయింది. మోకాలు బెణికి మరి నడవలేకపోయింది. నేనింటికొచ్చేటప్పటికి వీధంతా ఎగిరిపోయేటట్టు ఆపగిలిపోయిన గాజుపెంకులమధ్య కూర్చుని సప్తమస్థాయిని రోదనం చేస్తోంది.

'ఇదేవిట్రాబాబూ ఈకొత్తఉపద్రవం!' అనుకొని ఒకరూపాయి తీసుకొచ్చి దానిచేతులో పెట్టి ఊరుకో మని బతిమాలి, కొంచం అమృతాంజనం మోకాలికి రాసి, తోమి, ఏంచెయ్యడం 'నిచ్చెనెక్కించి నాకాలు విరగ్గొట్టేశారు కుటుంబరావుగారు' అని కేసుచేస్తే!! ఈరోజుల్లో ప్రతీదానికీ కేసే కాదూ? లేకపోతే ఇన్ని కోర్టెందుకు? ఇందరు ప్లీడర్లెందుకు! మొన్న నోరోజున గట్టిగా తుమ్మేసరికి పక్కింటాయన కోపంగా వొచ్చి "మేమంతా హడిలిపోయాం, మా పీస్ ఆఫ్ మైండు (Peace of mind) అంతా చెడిపోయింది. మాకు నిద్రా భంగంగలిగింది. రాత్రి తొమ్మిదిదాటింతరవాత ఈమాటు అంతగట్టిగా తుమ్మకూడండి. ఏంజరుగుతుందో చూడు"

దుగాని? ఈమాటు మీమీద న్యూసెన్సు (nuisance)కి చార్జీ ఇయ్యకపోతే నేను బ్రాహ్మణ్ణేకాను" అని గదమాయించాడు. 'ఇదేమిట్రా బాబూ పాడుపీడ' అనుకుని అప్పట్నుంచీ స్వేచ్ఛగా తుమ్ముకోడమే మానుకున్నాను. అది అలావుండ్నివ్వండి.

కాపగుంటకి బండీ కుదిర్చి వాళ్ళింటికి పంపించేసి కాలునొప్పి తీసింతరువాత పనిలోకి రావలసిందని కబురు పంపించాను. "ఆనిచ్చెన మీయింట్లో ఉన్నంతకాలం మీయింటికి పనికోకిరా" నని తిరిగి కబురు పంపించింది. దీనికోసం బోలెడుసొమ్మిట్టి కొనుక్కున్న నిచ్చె నెక్కడపారెయ్యడం. ఇంకొక రైని కుదుర్చుకుందాం అనుకుని టేబిల్ లాగ దానిమట్టుకు అదే ఎడ్జస్టు (adjust) అయిన నిచ్చెన్నికచేరీ సావిట్లో వేయించి దానిమీదే ఆఫీసుపనీ అదీ చేసుకుంటూండే వాణ్ని.

నాకేం ఉద్యోగం అవా అనుకుంటున్నారు? కలెక్టరు కచేరీలో హెడ్డుగుమాస్తాగా ఉంటున్నాను. ఇప్పుడు 65 ఇస్తున్నారు. ఫార్టీ(40) పెర్సెంటు. ఓల్డుమెట్రిక్యులేట్ని, నావయస్సా?—రెండుమైవారికేలు దాటి మూడోమైవారికిప్రవేశం అయింది. అనగా 37 వ సంవత్సరం. పదిహేడేళ్లు గవర్నమెంటు సర్వీసుంది. ఇద్దీ నాసంగతి.

సరి:—దానిమీదే ఆఫీసుపనీ అదీ చేసుకుంటూండే వాణ్ని. ఒకరోజు నేనైందీ, కాన్ఫిడెన్స్తో తలూంచుకురాసుకుంటూంటే మన్యా ఏస్ప్రింగుకదిలిందో గాని రెండు ఊసలు ఊగి 'చవ్' మని తన్నింది. దాంతో నాచేతులోఉన్న ఫౌంటెన్ పెన్ ఎగిరిపోయి పాళీ గోడకిగుచ్చుకొని కలం దమ్మిడీకి పనికిరాకుండా పోయింది. నానుదురుమీద దొరగారికి ప్రెజెంటుచేసే నిమ్మకాయంత బొడిప కట్టింది. టేబిల్మీద రెండుపుస్తకాలుంటే అవి రెండుడూడిపోయి అట్టకిఅట్టా, లోపలి కాయితాలకి లోపలికాయితాలు,విడమర్చినట్టు ఎనలైజ్ (analyse) అయిపోయినాయి. ఆఫీసుకాయితాలుకొన్ని చిరిగిపోయాయి, కొన్ని కత్తిరించుకుపోయాయి. మర్నాడు దొర ఇన్స్పెక్షన్కి ఒస్తున్నాడు. ఆరాత్రల్లా కూచుని ఆకాయితాలన్నీ తిరగరాసి ఏక్నిమెత్తుకున్నాం. తీరిపోయింది.

టేబిల్ తల్లి నిచ్చెనరూపం దాల్చి గోడకి చేరబడి తానుచేసినపని తప్పన్నసంగతి తెలుసు కేమో అన్నట్టు వణకడం ఆరంభించింది. ఈనిచ్చెన్ని ఇంట్లో ఉంచడమా? వీధులో పారెయ్యడమా? (To keep or not to keep the ladder; that is the Question.) అని కొంచెం ఆలోచించేసరికి ఏంతోచిందీ—దీన్ని నిచ్చెనగాను, టేబిల్ గాను ఉపయోగించి మాసి తిరగబడ్డాం—పోనీ మూడోవిధంగా గడమంచీలాగ ఉపయోగించుకుంటే పడివుంటుందేమో అని, ఇల్లాలికి మెరాయినీగా ఉండాలని వంటింట్లో పెట్టించాను. పెట్టించానేమిటి—పనివాళ్ళ—నేనే పెట్టాను.

కొన్నాళ్లదాకా బాగానే పనిచేసింది పాపం! అయితే ఏకాదశీ మాయింట్లో తద్దినం ఒచ్చింది. మంచినీళ్ళపర్వత పడుతుందిగదా అని గంగాళం దానిమీద పెట్టింది. ఆగంగాళం మూడుబిందెల నీళ్ళు పడుతుంది. నీళ్లబ్రాహ్మడు వెంకన్న ఓకావిడి నీళ్లందులో పోసి రెండోకావిట్లోవిమూడా ఓబిందెడునీళ్లందులోపోసి, నాలుగోబిందె కింద దించి వెళ్ళిపోయాడు. వంటిల్లు చిన్నది వడంచాత ఆ బిందెకూడా గడమంచిమీద పెడితే విశాలంగా ఉంటుందని ఇంటావిడ ఆట్లావేసింది. బిందె పెట్టే పెట్టడంలో గడమంచీ కిరకిరమని వణకడం ఆరంభించింది. వణుకు ఊపుగా పరిణమించింది. ఊగి ఊగి "చవ్" మని తన్ని పెరట్లో కెగిరిపోయి మళ్లీ ముందటి అవతారం అయిన నిచ్చెనరూపంగా, పెరట్లో తులసికోటకి చేరబడి ప్రత్యక్షమైంది. బిందె ఎగిరివెళ్లి పొయ్యిమీదపడి పొయ్యి చితికిపోయింది. గంగాళం తిరగబడిపోయి వంటిల్లు చిన్న చెరువులాగ తయారైంది. మాయింటావిడకి గాభరా జేసిపరుగెత్తుకొచ్చి:—

"ఏమండోయి! మీరుకొన్న నిచ్చెన వంటింట్లో మొగ్గలేసి, పెరట్లో సర్కసు చేస్తోంది. బిందె నెగిరేసి గంగాళాన్ని తిరగదోసేసింది. దాంట్లో దెయ్యమో భూతమో ఉన్నట్టుంది. ఇంకానయంనే బిందె నామీద పడలేదు; పొయ్యిమీదపడి పొయ్యి విరిగిపోయింది. కర్రలన్నీ తడిసిపోయాయి. సగమైన వంటకూడా చెగలచిపోయింది. అసలే పొద్దెక్కిందనీ, పొయ్యిమండలే

[illegible]

[illegible]

[illegible] (feats) [illegible]

[illegible] (Evidence Act) [illegible] —(సశేషం)

ఆకాశము - వేదరాసి పెద్దమ్మ

(హాస్యకథ)

అధికార్ల సుబ్రహ్మణ్యరావు గారు బి. ఏ, బి. ఎల్.

వెన్నెల వీథిలో విందారగిస్తూ;
ఆటలెన్నో బాగ ఆడుకొంటావు?
అన్నము తింటుంది రమ్మ నాయమ్మ
[illegible] పోసినమన్న!
[illegible]
తలుపుమెల్లగమూసి [illegible]
అటురావే చెల్లి అంబాలతల్లి!

[illegible] వస్తున్నాడు;
చల్లనికిరణాల జారుస్తున్నాడు!
మేఘాలవెన్నాడి [illegible]
పరుగెత్తుతున్నాడె పంతాలుపట్టి!
నేలపై చెట్లపై పాలవెన్నెలలు
పోస్తూను హాయిగా పోతువున్నాడె!
"ఎన్ని బారలదూరమున్నాడు [illegible]?

రమ్మని పిలిస్తేను రావేమి అక్కా?"
ఎంతదూరము పోయెము చెప్పగలనే?
ఏలా లతలలో వెళ్ళి వెదక నున్నాను?
పచ్చువాడే దూరభారంబునందు.
మసలుచుండేవాడు మనము పిల్వగనె?
హాయిగా ఆటల నాడుకోటాని
కిన్నరమే మరి యిక్కడా లేదె!
లలితయింటికిపోయి పిలిచిరారాదె?
ముగ్గురైనా లేక ముచ్చటలేదె!
తొలి తల్లిగాపోరు, దొంగగాపోరు
పెన్నంటి దొంగని పట్టుకొందుకోరు
మాయక్కా- నిన్ను రమ్మంటనిపిలుస్తు!
నీవు వచ్చేదాక నేనుండు నిచట!
లలితను మెల్లగా పిలుచుచున్నది
చెల్లి వద్దని యీమె తల్లి యున్నాది
అందుకే రాదట ఆడుకోటానిక్కా.
పోనిలే, ఆటలుమానివేశాము
చిన్నకథ యొకటైన చెప్పవే నాకు!
ఆకాశమంతా కథ నిదూరముగ
పోయినదో నీవు పోల్చుకోగలవె?
చిన్నదానవు నీవు చెప్పలేవు,
వినిపించుతాను నీవు వింటావె చెల్లీ!
అనగనగనాక పల్లె అవనియున్నాది,
పల్లెలో నొక చిన్నయిల్లు వెలిసింది.
ఆయింటిలో పేదరాసి పెద్దమ్మ
కవరులా తిప్పుతూ కాపురం వుంటె!
పలనో ఆమెను ఎరుగనుగాని
దీనికిమాటికే పోకాను మెందు;
ఊరంతకోవమ్మ యీ అనంగానే!
పరమమ్మ లావె పని ఒకటిపోలేదు!
పెనుగాలి ఒకనాడు పుట్టినే చెల్లీ!
చాలగావాకిట ధూళి మూడింక!
ఘూళిమాటనక్కోలది న్కుఖ మొత్తిందే!

సదివాకిలిని వేగ తుడవసాగింది.
ముసుపు ఆకాశమూ పొట్టిగాక్రంకి
నడివడిగా నట్లు తుడుచుచున్నపుడు
పెద్దమ్మచీపురే పెళ్ళని విరిగె.
కళ్ళుగిజుకలుకదిల్చి గంటిందినదును
ఘళ్ళుమన్నంతనే పెద్దకోపమ్ము
వచ్చెపెద్దమ్మకూ, పట్టలేదాయె.
చీపురుతిరగేసి ఘళ్ళు ఘళ్ళుమని
బాదింది పెద్దమ్మ బాధపడలేక
అంతరితావిరి ఆకాశమెగిసె!
చెల్లి యీపెద్దమ్మ చెయ్యెత్తకపోను!
కళ్ళుమూసింగు ఆకాశాన్ని యింత
పాకిస్తేవసచేసి పారతోలిందె?
ఆకాశమే మన కందుకోస్తేను
ఎంతహాయిగవుండునే చిన్ని చెల్లి!
కూడపక్కరలేదు పాడుముళ్ళాలు
చుక్కలేనాడు మన ప్రక్కనే వుంటే!
ఇటుఅటూ మేఘాలు యీడాడుతుంటే
దాగుడుమూతకు దాపులేదే?
రంగురంగుల చిట్టిపిట్టలన్నిని
అంతవిహారికిపోక చెంతనుండవటే?
దిగువనే చంద్రుడు తిరుగుతుంటేను
తమ్ముని లలితను పలిమాలకేల?
చెల్లి వద్దని దాని తల్లి అననేల?
ఇట్లు మనపాలిటి కీలుపుట్టిందో
రాకాసిలా పేదరాసిపెద్దమ్మ?
చంద్రుడు మేఘాల చాటున నిద్రించె.
వెలుగు లేదాయెంగ చేయు లేదే!
ఎంత సేపాయెనో యిచటకొచ్చాము
భోజనాలపాటి ముగిసిన్నంటాయి
వచ్చులోక్కైనా పలుకనేలేదు.
వేగమువోవుదాం నిదరకుంటారు!
దవ్వదుబేరుకు దలదల్లగాను
[illegible]

జంతువు లెట్లు పగతీర్చుకొనును?

కే. నృసింహాచారిగారు

శ్లో. మాతృవత్పరదారాంశ్చ పరద్రవ్యాణి లోష్టవత్,
ఆత్మవత్సర్వభూతాని యః పశ్యతి స పశ్యతి.

ప్రపంచమున మేలునుగాని కీడునుగాని జ్ఞాపకము పెట్టుకొనుటయు దానికి బ్రతిగా మేలునుగాని కీడునుగాని చేయుటయు మనుష్యులలో సామాన్యముగా నున్నది. ఇట్టిది నోరెరుగని జంతువులలోగూడ నున్నదన్న సాధారణముగా నూటికొక్కటిగా నుండునని తలచెదరుగాని సర్వసాధారణముగా నున్నదనుట నమ్మజాలరు. కారణమేమనగా: ప్రత్యుపకారాపకారములను చేయుటకు జాల జ్ఞాపకశక్తియు, ఇంగితజ్ఞానమును, యోచనాశక్తియు కావలసియున్నవి. ఇట్టిశక్తులు జంతువులకు సాధారణముగా, లేవనుట న్యాయమే యెంచు; కాని యుపకారమాటు కొద్దిగనో గొప్పగనో జంతువులకు నిట్టిశక్తులు గలవు. ఏటికి నీటికొరకు పోవుచుండిన ఏనుగు, తనకు ప్రతిదినమును తినుట కిచ్చుచుండిన దర్జీవాని యొద్ద కొకనాడు వాడుక ప్రకారము పోవుటయు, వాడు దానికి తినుట కిచ్చుటకు మారుగా తన సూదితో దాని తొండమును పొడుచుటయు నాయేనుగు తత్కాలమున కేమియు చేయక దానివలనే నేటికి పోయి నీరు త్రాగి తొండమునిండ బురదనీటిని నింపుకొని మరల వచ్చునప్పుడు దర్జీవానిని, వానికుట్టినబట్టలను నాబురదనీటితో తడిపి పగతీర్చుకొనుటను కథాపాఠమున పసిబాలురు వాచకపుస్తకములలో జదివియున్నారు. ఇంకను నిట్టి వెన్నియో కలవు.

ఒకానొక సమయమున నొకమనుష్యు వానర మొకదానిని తీసికొని పోవునట్లు తటస్థించెను. ఓడలోనివారందఱు నావానరముతో నొకసమ్యము లాడుటకును ఆటలాడుటకును నిష్టపడుచుండిరి. అదియు నెనుకోయక వారితో సమానముగ నేమఱక భోజించుచు వారిని సమ్మోదింపుచుండెను. వారు భోజనముచేయునపు డంతయు వారియొద్ద కది పోవుటయు, దానికి వారు తినెడు పదార్థము లిచ్చుటయును జరుగుచువచ్చెను. ఇట్లు కొంత కాల మాకోతి, యానావికులకు ముదము నొసగుచు మెలగుచుండెను. అంత నొకనా డాయోడ లోనికి నూతన ప్రయాణికులు వచ్చిరి. వారి యొద్ద నొక చిన్నబిడ్డ యుండెను. ఆబిడ్డ చాల ముద్దుగొలుపుచున్నందున నాయోడలోని వారికి ప్రీతిపాత్రమయ్యెను. ఇట్లు వారియొక్క ప్రీతియు లక్ష్యమును దినక్రమమున నాబిడ్డపై పెరుగుటయు వానరముతో నాటలను కొంతవరకు మట్టగించిరి. ఆకోతి నాబిడ్డ దా


బిడ్డయందలి ప్రేమాతిశయమున దన్నాదరించుట మానిరని గ్రహించి చింతాక్రాంతమై యుండెను. వారుగా బిలిచినగాని మొసలిమొద్దకును బోవకుండెను. భోజనము ఎక్కువ చెరలాటమాడకుండెను. దానిమనస్సులోని ఊహాపోహలెట్టివో ఎవరికిని తెలియదు; కాని ఆయూహలో ప్రయాణము సాగించుచుండిన స్వభావశాస్త్రజ్ఞుడు మాత్రము దానియందుగల భేదమును గ్రహించి దానిచర్యలను గమనించుచే యుండెను. ఇట్లుండ నొకనాడు మొసళ్ల పెంపకవారందరు భోజనమున కొకచోట చేరిరి. కోతియు పిల్లయు నెరుగనిదానివలె వారికి ప్రక్కారము వారియొద్దకు చేరెను. అందలు పక్కకి వచ్చి చేరాయుని చూచుకొనియా కోతిమాత్రము భోజనము చేయుచుండే వారియొద్దనుండి లేచిపోయెను. స్వభావశాస్త్రజ్ఞుడు మాత్రము దీనిని కనిపెట్టవలెనను బుద్ధితో దానును లేచి చేతిసంచితో దానివెనుకనే దానికి తెలియకుండ దానిని వెంబడించెను. అట్టి సమయమున వాబిడ్డతల్లి, నిద్రపోవుచుండిన తనబిడ్డ నుయ్యాలలో పెట్టి క్రింద వచ్చియుండెను. దానిని గుర్తించినటి గాన వానరి మెల్లమెల్లగా నుయ్యాలకడకు పోయి బిడ్డ నెత్తుకొని వేగముగా సముద్రములో వేయ నుంకించునంతలో నాశాస్త్రజ్ఞుడు తటాలున తనవద్ది తుపాకిని గాల్పవానివలె నటించెను. కోతియు భయపడి బిడ్డ నక్కడనే పారవైచి తాను దప్పచేసినసంగతి తెలిసినదిగాన వనమునకు, పరుగున నాతనిజాగ్రత్తపై బడి మన్నింప వేడుదానివలె దీనముగా నుండెను. అప్పటినుండి దానిని దైవముగా జేసి జాగ్రత్తగా కనిపెట్టియుండిరి. ఇట్టిపని చేయుటకు దాని కేంతదూరాలోచనయు, క్రోధమును నుండియుండవలెనో యూహించుడు.

ఒకానొకసమయమున సైనికులకు సీమ నావలనివచ్చెను. పిల్లను, చెరువులును ఎండిపండున వారికి బాధలే గలిగియుండెను. అట్టి తరుణమున పెకఖాలిమొద్దకు నొకటి తన తోండమున బొక్కెనతోను, మరొకటి యుద్ధరకము కొంచెనులు మావటివారంత్రతో వచ్చెనవి. బొక్కెన తెచ్చినయేనుగు బలముగలదిగా నుండెను. ఈయేనుగు స్వాభావికముగనో మావటివానికి బలవంతో చిన్నయేనుగునుండి తటాలున నాబొక్కెనను లాగుకొనెను. బలహీనతవల్లను చిన్నదిగాయుండుటను ఆయేనుగు పనులు చేయజాలకుండెను, నప్పటికి జగడమాడు నుద్దేశ్యమును జూపలేదు. ఆపెద్దయేను



గును దాను సూత్రముగ జయించినందులకు

లంకాదహనము



[illegible]
[illegible]

శ్రీమద్రామాయణము - సుందరకాండము

హనుమత్ప్రత్యాగమనము



క. కనుఁగొంటి సీత నీకుం, బని యున్నది యిమ్ము భావమున నిడికొని భా
వన రామ రామ నృపతియుం, దును వినాక సమయము తెలుపుమ్.

భాస్కర రామాయణము - సుందరకాండము

గర్వాదమును స్పష్టముగ నాబావియందున్న పతి దవిలోపమున పిరాకుగా నుండెను. సమయము కొరకు వేచియుండినదిగాన నా చిన్న యేనుగు ఇదియే సమయమని యెంచి కట్టుఉన్న పెద్ద యేనుగును బావిలోనికి త్రోసెను. అగ్రస్థగా నుండినదిగాన పెద్దయేనుగు బావిలో పడెను. తర్వాత బావిలోనికి పెద్దదూలములు దింపి దూలమాపకుండ్రు దానిని పైకి లాగివేసిరి.


ఒకయోడపై నొకకోతిగూడ ప్రయాణముచేయుచుండెను. పోకర్యార్థము నావికలను పేరుల పెట్టి పిల్చుటకు మారుగ సంఖ్యల నుపయోగించుచుండిరి. అటులనే యాకోతికి '4' సంఖ్యను గుర్తుగా పెట్టుకొని యుండిరి. ఏదైనసంఖ్యను పిల్చిన వారు పలుకుచుండిరి. భోజనసమయమున ఒకటి, రెండు అని సంఖ్యలను పిల్చుటలో పొరబాటున '4' ను పిలువక యే తక్కువసంఖ్యను పిలిచిన నాకోతి తన్ను పిల్చునంతవరకు పోవునది కాదు. '4' అనిపిలిచినవెంటనే యది పోవును. ఒకనాడు కిడవటివాడు త్రోవను తప్పించుటకు బొక్కపలలో నీరు తెచ్చి దోరాడను గనుగొనుచుండెను. పోయియు వానివలెనే యా నకలు బొక్కపలలో నీటను కడుగ మొదలు పెట్టెను. అప్పుడు తొంటిపనివాడు పోకము పనియందలయు ఉదిన వెనుక నొకబొక్కెన నిండ నీటిని దెచ్చి యా కోతిముఖముపై పోసి పరిగెత్తి పోయెను. అదియు వానినేమి చేయుటకు నవకాశము దొరకనందున పగ తీర్చుకొనుటకు వేచియుండెను. మరియొకదినమున పనివారందరు ఓడపై భాగమున మరమ్మతులు చేయుటకొరకు త్రాళ్ల విప్పినంత గొల్ల పనిచేయుచుండెను. అప్పుడాకోతియు దాను పనిచేయువానివలె నొక త్రాటినుండి మరియొక త్రాటికి త్రాడును త్రిప్పి విధానమును దేరవాలకమాడి చూపుచుండెను. కుడకుండనమీద నీరు గుమ్మరించిన పనివానిపెద్దకు రాగానే వానిని గుర్తించి వానిరెండుకాళ్లను కరచి తప్పించుకొని పారిపోయెను. ఈకోతి తన్ను పిలుచుట కేర్పడిన సంఖ్యయు ఆసంఖ్యను పిలువకున్న తన్ను పిలువలేదను జ్ఞానము, తన కపకారము చేసిన వానిని గుర్తించుశక్తియు నుండుట చిత్రములు గదా!

పక్షులయందును కొన్ని పగతీర్చుకొను గుణము గలదు. గుడ్లగూబలు రాత్రించరములు గదా! అవి రాత్రులందు తక్కిన చిన్న పక్షులకు కీడు నపాయము విపరీతముగా నుండును. అయిన నవి దివాంధములు గాన తప్పి జారి పగటిపూట బయటికి రావలసించిన, పూర్వవిరోధమును దీర్చుకొనుటకు గూబలను తరుముటకును పొడుచుటకును గుంపులుగా చేరుచుట్టును చూచియే యుందుము. ఈచిన్న పిట్టలచేతను, కాకులమొదలగు పక్షు




లచేతను వేటాడబడునవి యగుటచే గావు. ఇతరమాంసాహారములగు పాము, గ్రద్ద మొదలగు పక్షులు కూడను వానియవస్థను జూచియే యుందుము. కోయిలలు తా మెంత యితర చిన్నపక్షుల వేధించుచున్నవో అంత యితర పెద్దపక్షుల బాధనుండి తప్పించుకొనుటకు బాధ పడుచున్నవి.

ఒక్కొక్క సమయమున కొన్నిపక్షులు తమగూండ్లను కట్టుకొని వాటియుపయోగము తీరిన వెనుక వాటిని వదలి మరుసంవత్సరమున క్రొత్తవాటిని కట్టుకొనక నాగూండ్లకే వచ్చువాడుక గలదు. ఇటు లాగూండ్ల పాతకాపులు వచ్చులోపల వేరొకపక్షి దాని నాక్రమించుకొనుటయుఁ గలదు. ఒకసారి యొకపక్షి యొక గూటి నాక్రమించుకొనినమొదల దానిని వెడలఁగొట్టుట కష్టము. పిలవన లోపల చేరి తన వాడిముక్కున బయటగల యొన్నిపక్షులనైన నిరాకరించఁగలదు. అట్టి సమయములయందు గూండ్లను కష్టపడి కట్టుకొని యిప్పుడు వాటి ననుభవింప నోచుకోనని చిన్నపక్షులకు గల మనస్సంతాపము వర్ణింప శక్యము. లోపలి పిట్టను బలవంతముగ బయటికి లాగలేకపోయి నను దమ కపకారమొనర్చిన యాశత్రువును వేఱువిధముగ శిక్షింప బ్రయత్నించును. పిట్టలన్నియు దక్షిణమునకు బోయి తడిబంకమట్టిని తీసికొనివచ్చి గూటిపైన గూటిని (కోటను) గట్టును. లోని పక్షి గదలక మూయబడినను కనుగొనజాలక లోపలనే యుడిగి యుండును. ఇట్లు క్రమముగా బయటికోట పూర్తియగుచు లోనిపక్షికి బయటికి రా మార్గము లేక ను, యూపిరియాడకను చావవలసి వచ్చును. ఇట్టిపని కెట్టిదోసము కావలెనో యూహింపుడు.



ముత్యములు సముద్రమున గల యొక విధమగు ప్రాణుల శరీరములలో గలుగుచున్నవని చాల మందికి తెలిసియే యున్నది. సముద్రమున గల సూక్ష్మజీవములు మెల్లగా నీ ముత్యపుచిప్పలలో బ్రవేశింపగలుగుచున్నవి. అటులు ప్రవేశించగనే యాప్రాణు లాముత్యపు చిప్పలో మెత్తభాగమును జేరి యాముత్యపుపురుగునకు, మనకంట నలుసుపడినరీతి, సంకటము గలుగజేయును. ఆబాధ నివారించుటకు పురుగు తనలో ప్రవేశించినయాప్రాణిని యొక విధమగు ద్రవముతో గప్పుచువచ్చును. ఇట్లు క్రమక్రమముగా గప్పుటవలన నేర్పడిన పదార్థము గట్టిపడి ముత్యముగా నేర్పడుచున్నది. అందులో జిక్కినయాప్రాణి నశించుచున్నది. ఒకవ త్రిగుల్ల తేనెగూటిలో ప్రవేశించగా దాని నాతేనెటీగలు నలువైపుల చేరి కుట్టుటయే కాక దానిచుట్టును మైనపుగూటిని గట్టి చంపుచున్నవి.



ఇట్టిని దర్శనములఁ బట్టియు, యింకను మన కనుభవగతములగువిషయముల బట్టియు జూడ కీటకములు, పక్షులు, జంతువులు మొదలగువాటిలో బ్రతిప్రాణియు దనశక్త్యనుసారము తనకు సంభవించినకీడునకు దగిన రీతిని బగ దీర్చుకొన జూచుచున్నవి. వాటిజ్ఞానమునకు దగినట్లు చేసినమేలునకు బ్రత్యుపకారమును జేయుచునుగూడ నున్నవి. కాన నోరులేనిజీవముల బాధించక యాచిన్నప్రాణులను సహితము తనవలెనే చూడవలసినది మనుష్యునకు విధియైయున్నది.



సముద్రము

బసవరాజు అప్పారావుగారు బి. ఏ.

ఎంతలోతుంటుందో
 యీసముద్రము చిట్టీ!
అంతులేనే లేద
నంటారుకాదా?

ఈసముద్రముదరిని
నీ అగాధపుహృదయ
మది యేమొ, చిట్టి, నా
కట్టె తలపొచ్చింది!

బ్రహ్మాండమైనసీ
ప్రణయాబ్ధిలోబడే
పిల్లకాలవను నా
ప్రేమలెఖాజమా?

కలికి - చిలుక

వేటూరి ప్రభాకరశాస్త్రి గారు

"కలికీ! నాలుగుదినములనుండి నీచెలికారము నన్నెంతసంతోషపెట్టుచున్నదో చెప్పుటకు నాకు చేతగాకున్నది. ఆహా! భవభూతికవి ఉత్తరరామచరిత్రలో 'అద్వైతం సుఖదుఃఖయోః' అని ఆరంభించి దాంపత్యమునుగురించి ఎంతమంచిపద్యము చెప్పినాడనుకొన్నావు! ఏదీ! నీవు సంస్కృతము నేర్చుకోనైతివిగదా! మీనాయనగారికి అప్పుడప్పుడు ఉత్తరాలలో వ్రాస్తూవచ్చినాను. "మీకుమార్తెకు సంస్కృతము నేర్పించండి" అని, అట్లా యేమీ జరుగలేదుగదా! అబ్బ! ఆయనమాటే ఆయనమాట ఆయన నింకొకరు చెప్పి ఒప్పించడము కష్టసాధ్యము. ఇంతవరకు వారియిష్టము. అయినది అయినది గాని, యికనైనా నా దగ్గరకు వచ్చినతర్వాత సంస్కృతము నేర్చుకోవలెసుమా! నేర్పుతాను; ఏమయినది చెప్పవు నీప్రయాణముమాట యింతకూను? మీనాయనగారు, అమ్మగారు, ఏమనుకొంటున్నారు? ఇప్పుడు పంపిస్తారా? గట్టిగా కనుక్కోవద్దూ! ఎట్లా యిక మరి? నీవూ కనుక్కోలేకపోతివి; అంతకంటె నేను అసలే అడుగలేకపోతిని; పాడుసిగ్గు. నిన్నసాయంకాలము అట్లా వీధిలోకి వెళ్లినప్పుడు ఎట్లాగో మనసును గట్టిపరచుకొని మీఅన్నయ్యతో చెప్పినాను; కాని; ఆయన 'నాకనగారితో అనకపోయినావా, నాతో చెప్పితే ఏమి లాభము, నామాట వింటారా? అయినా చెప్పిచూస్తాను' అన్నాడు. అడిగితే అనరు అడుగవలసినదే గాని నే నడుగలేను సుమా! నాకు అసలే మీనాయనగారిని చూస్తే ఠారు! ముఖము చాటుగా ఉన్నప్పుడు ఏదయినా ఉత్తరాలలో వ్రాస్తే వ్రాయగలను గాని ఎదట బడితే మెదలలేను. మీనాయనగారికి మీమీద వెఱ్ఱిప్రేమసుమా! మీమీద అంటే కూతుళ్లమీదనే, కొడుకులమీద అంతలేదు. కూతుళ్లను పంపించండి అని అడుగకుండా ఉంటే అల్లుళ్లమీదకూడా అంతప్రేమ ఉంటుందిగాని ఆమాట వస్తేమాత్రము చెడుస్తుంది. ఇక నాకు సెలవులేదు. అదీ కాక ఇంటిదగ్గర మాఅమ్మ ఒక్కత్తే ఉన్నది. రేపు వెళ్లక తప్పదు. నిన్ను విడిచి వెళ్లడానికి కాళ్లాడడము లేదు. ఎట్లాగయినా తీసుకొని వెళ్లవలెనని ఉన్నది." అని శ్రీరామమూర్తి మధ్యాహ్నము భోజనమయినతర్వాత పడకగదిలో కూర్చుండి తాంబూల మియ్యవచ్చిన ప్రేయసికౌ సీతతో ముచ్చటించెను.

ఎదట ఎవరూ లేకుండుటను చూచి సీత గదితలుపు ఓరవాకిలిగా వేసి కవటాకులను

చిలుకలుగా పుట్టి వ్రేళ్లను పెట్టుకొని ఒక్కొ-



క్కటిగా వడ్లగింజలు ముక్కులకు అందిస్తూ ఈవిధముగా బదులు చెప్పెను. "నిన్న మీరిట్లు అడిగినారని మా అన్నయ్య ప్రొద్దున నాన్నగారితో అన్నాడు."

శ్రీరామ:—ఏమని? నేను అడిగినానా! మీ నాన్నగారేమన్నారు? మీ అమ్మగారేమన్నది?

సీత:—నాన్నగారు కసురుకొన్నారు. 'ఇప్పుడేమిటోయి పంపించడము? అయినా నీ [illegible]మేమిటోయి? నీవు బదులు చెప్పడమేమిటి, పోనీ'వ్వనీ;

శ్రీరామ:—మీ అమ్మగారేమన్నారు?

సీత:—మా అమ్మ [illegible]ము మాటాడింది. "ఎందుకు అట్లా కసురుకొంటారు బావ మరిదిచేత అడిగిస్తే తప్పువచ్చిందా యేమిటి? ఎట్లాగూ పంపక తప్పుతుందా? ఇంకా నాలుగురోజులలో చిన్నమ్మాయి పుట్టినదినము పండుగ వస్తున్నది. అది అయినతర్వాత పంపి స్తానని చెప్పండి" అన్నది. "[illegible]

సారం అక్కల్లు కాలేదు. ఎవరు చెప్పావే! ఇప్పుడే పంపించమని! ఛట్! వల్ల కాదు. ఆ మాట చెప్పడు ఎత్త రాదు. కొన్నాళ్లదాకా పంపించడానికిలే లేదు. పసికూనను పంపిస్తుందట పదిరోజులైనతర్వాత!" అని నాన్నగారు మరింత గద్దించినారు గాని, మా అమ్మ నెమ్మదిగా నచ్చిం చి ఎట్లాగో [illegible] మీతో ఈవిషయము చెప్పమని మా అన్నయ్యతో చెప్పినది. పదిరోజులయినతర్వాత పంపిస్తా నన్నది. కాని మా నాన్నగారికి ఇష్టములేదు."

శ్రీరామమూర్తి ముఖము చిన్నబుచ్చు కున్నాడు. కటకట పడ్డాడు. ఏమి చెయ్య గలడు! ఆలోచించినాడు. తోచలేదు. 'సరే— ఇంటికి వెళ్లి నేమో, గట్టిగా ఉత్తరము వ్రాస్తాను. ఇంతకంటె ఏమి చేసేది.' అను కొన్నాడు.

పంజరములో చిలుక కిలకిలలాడింది. మూన్నాళ్లనుండి దానిముచ్చటలతో కొంచెం కొంత వినోదము అతనికి కలుగుతూ ఉండేది. శ్రీరామమూర్తి కిప్పుడు సీతను వదలి వె ళ్లడము కాక చిలుకను వదలి వెళ్లడముకూడా దుస్సహమే అని తోచినది.

శ్రీరామ:—నీ విరహదుఃఖము నాకు దుస్సహముగా ఉంటుంది. ఇంటికి వెళ్లిన తర్వాత కాలక్షేపము ఎట్లాగో నాకు తోచ లేదు. నీపలుకులకు బదులు చిలుకపలుకు

అయినా వీరుమా ఉంటే కొంతకాలము పోగా ఉంటారేమో! దీనిని తీసుక వెళ్తారా? దీని తీసుకు వెళ్ళ డానికి మావాళ్ళ గ్రహచారములకు తైన సత్కారం లేదుగద!

సీత:—మీరంతా క్షేమముగా ఉన్నారా? ఇంత కాలమైన దేమున్నది? తప్పక తీసుకొని వెళ్లండి; కాని దానితో వినోదము పదిరి నన్ను మరచిపోతారేమోనని దిగులుగా ఉన్నది. మళ్ళీ ఎప్పుడు వస్తారు? ఎప్పుడు వస్తారో? నన్ను కూడా తీసుకు వెళ్ళుదురూ!


శ్రీరామ:—కన్నులు నీరు కమ్మగా—"నేను చెప్పేది. ఉత్తరము వ్రాస్తాను గదా? ఇప్పుడు ఎట్లా తీసుకువెళ్లడము? నీ వేమయినా అడిగి ఏర్పాటు చేయగలిగితే సరే! నేను గట్టిగా పట్టుపట్టి అడగలేను."

అంతలో శాస్త్రులుగారు సావడిలో 'రావ ఎక్కడున్నా' రని విచారించడము విని శ్రీరామమూర్తి గదిలోనుండి బయటికి వచ్చెను.

శ్రీరామమూర్తి ఒక్కడే వెళ్లేటట్లు ఏర్పాటయినది. అల్లునకు బట్ట లిచ్చి అంగీకరించి పండుగలకు మామగారు మహోత్సంధభరితులయినారు. కూతుర్ని పంపండి అని కోరి నప్పుడు పుట్టినతల్లులకు పుట్టినిళ్ళు యెప్పుడు తెలుస్తుంది అలుకనకు అంతకుముందు పదిసంవత్సరములనుంచి పాయలతోవతులబాధపు కట్టుబట్టలను కొన్న వారు ఏబదిరూపాయల ఖర్చులతో పాయము కట్టించి, కట్టుబట్టలిచ్చినారు. రైలుఖర్చులకు పదిరూపాయలు ఇచ్చినారు. వారినుండి ఒక ముళ్ళ ఎడ్లబండిమీద వెళ్లి తర్వాత రైలెక్కవలెను. తెల్లవారుజామున ప్రయాణము చేతనైనా పండినాడు పాలుమాలి పండి తోలుకొని రాబోతే ప్రయాణము కొంచె పడిపోతుందేమో, మళ్ళీ కూతుర్ని పంపండని అల్లుడు అడిగిపోతాడేమో యని దిగులుచేత మామగారు సాయంకాలానికే బండి తెప్పించి వాకిటిముందర ఉంచియుంచినారు. అబ్బాయిని బాగా, శ్రీరామమూర్తి, సీత, కంటపడి వెళ్ళ కొ సాగించినారు. అవతల ఉద్యోగపు తొందర మొదలయిన చిక్కులు ఎట్లా ఉన్నా శ్రీరామమూర్తి అప్పుడు ఏదయినా కారణము చెప్పి ప్రయాణము నిలిచిపోతే బాగు అనుకొంటాడు.

కలుపుదిరుగుడాయలు, ఒకవంటి కాయలు, సక్కినన్నకంగాలు, మొదలయిన తినుబండారములు మూటకట్టినారు. ప్రయాణము సర్వసిద్ధమయినది. రాత్రి శ్రీరామమూర్తికి, సీతకు, ఏకాంతవిహారము ఎట్లకో వాయుపురంపితులు కొంతయినా తెలుసుకోగలరు. తెల్లవారుజామున బండి సిద్ధపరచించి మామగారు అల్లుని లేపినారు. నాలుగు పిలుపులు పిలిచిన తర్వాత నిద్ర మేల్కొని నటిస్తూ కన్నులు నులుముకొంటూ ఉన్నట్టు కన్నులు తుడుచుకుంటూ, శ్రీరామమూర్తి చీకటిపంజరము చేత ప్రత్యక్షమై గదిలోనుండి బయటికి వచ్చినాడు.

గదిలోనుండి వచ్చేటందుకు ముందు అతడు, సీతచీర చెంగున ఒక ముడివేసి తర్వాత మాటకొమ్మని చెప్పెను. కార్యమునాడు కట్టినట్లు బంగారమయినా కట్టినా తను కాని సీత కన్నులు తాకుతూ 'నావద్దకే ఉంచు



ఊడదీస్తూ, సీతతండ్రి సావడిలో ఉండగా టపా బంట్రౌతు సుబ్బయ్య 'ఉత్తరాలు, ఉత్తరాలు' అని కేక వేసుకొంటూ వచ్చి ఉత్తరమిచ్చిపోయినాడు. బంట్రౌతు కేక విని వచ్చి సీత ఉత్తరము తీసి చూస్తూ తండ్రి ఊడదీసిన తాళ్లను చుట్టిపెట్టి ముడులు పెట్టింది. ఉత్తరము తెరచి సగము ముప్పాతిక పాలు చదివి ఆయన విసరి పుచ్చుకొని దూరముగా పారవేసి మొగాన గంటు పెట్టుకొన్నాడు. ఇంతలో ఆయన కుమారుడు వచ్చి ఉత్తరము ఎత్తి పుచ్చుకొని, గల్లి దగ్గర చదువుటకు లోనికి తీసుకొనిపోయెను. [illegible] తర్వాత ఆగ్రహ వికారము అణచుకొని లోనికిపోయి భార్యాపుత్రులయెదుట ఈ క్రిందివిధముగ ఆయన మాటలాడెను.

"ఏమే! అల్లుడుగారు వ్రాసిన ఉత్తరము విన్నావా? చిలుక బెంగపెట్టుకున్నదట! ఆహారము తినుటము లేదట! అందుకని దానిని పెంచుకొనుచున్న అమ్మాయిని వెంటనే పంపవలెనట! లేదా చిలుకను వెంటనే తీసుకొనివెళ్లైనా వెళ్లవలెనట! [illegible]! ముఖము ఎదుట [illegible] ఊరుకుంటాడు! మొగము చాటుచేసుకొని ఉత్తరాలలో చూపిస్తాడు పాండిత్యము అంతాను. ఈ పనిరోజులలోనే యింత పన్నుగడ పన్నుతా

కొంచె, నా కిప్పుడు సొమ్మెందుకు, వద్దు వద్దు.' అని చెప్పి వెళ్ళిపోయినదిగాని, 'అది కాదు, తర్వాత మాట్లాడుకొందామని శ్రీరామమూర్తి కన్నీరుతుడుస్తూ చెప్పలేక చెప్పలేక, చెప్పి మరీ బయటికి వచ్చినారు. తెల్లవారుతున్నదని తొందరపడి ప్రయాణము చేయించి మామగారు ఊరుబయటిదాకా ఉండి సాగనంపి మరీ ఇంటికి వచ్చినారు.

ఆ తర్వాత సీత ముడి ఊడదీసి చూచుకొన్నది. కాగితము ఉన్నది. అందులో ఈ క్రింది పద్యాలున్నవి.

క. కలికి! చిలుకల కొలికీ!
[illegible]
చెలి నిన్నా! జలజంబు
[illegible]

క. [illegible]
[illegible]
[illegible]
[illegible]

౨

పూర్వదినము చిన్నకూతురు పుట్టిన దినమునందు కట్టిన ఉయ్యాలతాళ్లను,

దనుకొంటే, అన్నిరకాలైనవి కల్పపెట్టి కట్టుబట్టలు అవీ కొనియిచ్చేవాళ్లట! అవీ కాతేశాడు. మళ్లీ అటూ సాగించాడు. పిల్ల చిలక శిక్షణ తీసుకు వెళ్లమన్నాడు? ఈ పెళ్లి ఎవరి శాస్త్రమన్నాడు? నిజమే వ్రాయరాదూ? చిలక నేర్పడమెందుకు? చిలకలైతే నిజమే రూపాలై మరేమిటా భరవాలేదులే! నాలుగురోజులు పోతే అదే అలవాటు పడుతుంది. ఇట్లాగనే జవాబు వ్రాస్తాను. కన్నులలో నీరులూరా ఉంటే కన్నతల్లిని విడిచి వేరుండగలదా? నన్ను విడిచి మా అమ్మాయి ఉండగలదా" అని కన్నీరు తెచ్చుకొనెను!

కుమారుడు:— నాన్నా! మీరు చిన్న మాట నిజమే! కాని అమ్మాయిని పంపించని హాస్యంగా వ్రాయలేక చిలకమీద పెట్టి ఉత్తరము వ్రాసినాడు. అతనిసిగ్గరితనమును గురించి మీరు అమ్మాయిని పంపిస్తే బాగుంటుంది. నాలుగురోజులు పోతే బెంగ తీరి చిలక అలవాటుపడుతుందని మీరంటిరి గదా! అట్లాగే నాలుగురోజులు పోతే మీకూ బెంగతీరుతుంది. అలవాటవుతుంది. అమ్మాయీ అంతే;

తండ్రి:— ఓరీ! నీ పెళ్ళికిపుట్టి పురా నాకు! పతి అంటే ప్రీతి అంటావు!

అంతలో రోజులు వచ్చి మామగారు చూడకుండా భర్తను కళ్లతో సూచించి పని మీదమీద అక్కడనే నిలుచుండెను.

కొడుకు:— కాదు నాన్నా! అన్నెళ్లయినా అమ్మాయిని పంపడానికి అభ్యంతరము చెప్పడము బాగుండలేదు. పెళ్లి మీద కట్నము కురిపించి నెలలోనే కోడలిని మనము తీసుకు వచ్చినాము. లేదా? అది తెలుసునా వద్దా?

తండ్రి:— ఓరి దుర్మార్గుడా! కోడల్ని వెంటనే ఎందుకు తీసుకురావడము? వచ్చే కొన్నాళ్లు పుట్టింటనే ఉండనిచ్చావు అప్పు నిదర పోయినావటరా! నీ బుజపాలన్ని పట్టి కాదా నే కష్టపడు అన్నికబుర్లు కంపించి; తీసుకు వచ్చింకేని! అది నా కిష్టము లేంగా అయినది?

కొడుకు:— నాన్నా! అప్పుడు నాయిల పాటన్ని బట్టి మీరు తీసుకువచ్చినట్లే, ఇప్పుడు బావగులపాటున్ని బట్టి పంపించండని కోరుతున్నాను.

తండ్రి:— ఛా! పో! పిల్లగాని కేమి తెలుస్తుంది. మిమ్ముకునూ! నీవు చెప్పేదేమిటి! నేను వినేదేమిటి!" అని తూటాడించి భార్యనుచూచి.. ఏమిటే! ఏమంటావు? నీవు కనేమిటి? మాటాడవు. నేను నిన్నడిగితే ఏదేమో జవాబు చెప్పవస్తావు.

భార్య:— ఏమ్నో ఏమి చెప్పమంటారు! మీరాయిష్టము. నే నేమైనా చెప్పితే కొడుకును కలిసినదానివనే నాకు తగుల్తుది. మీరు ఏజటి వాళ్లను గురించి మాట్లాడేటప్పుడు మిమ్మల్ని మరచిపోతారు. వచ్చి స్వస్థాన ఉన్నారు మా నాయనగారు నేనాడు మిమ్మల్ని 'నాయనా! మీకు పుట్టబోయే నాలుగు రాయలు కాస్తే నే గాని తెలియు" దని. ఆయన ఆశీర్వాదము ఫలించినది. నన్ను కార్యమయినతర్వాత మహారాత్రులు అయినపోయినా ఈడు చేసుకు వచ్చారు. జ్ఞాపకమున్నదా? నన్ను చిన్నప్పటి నుంచీ పెంచిన పెద్దమ్మను మా నాయనమ్మ



శ్లో. వైదేహీసహితం సురద్రుమతలే హైమే మహామంటపే, మధ్యే పుష్పకమాసనే మణిమయే వీరాసనే సుస్థిత
అగ్రే వాచయతి ప్రభంజనసుతే తత్త్వం మునిభ్యః పరం, వ్యాఖ్యాంతం భరతాదిభిః పరివృతం రామం భజే

మంచము మీద ఉండగా 'నాయనా! ముసలమ్మ కైతే సమానుడని పదిరోజులయిన తర్వాత పంపి స్తా'నని మానాన్న చెప్పుచూ ఉండెను. నన్నుయిరా అని కట్టుకట్టి తీసుకు వస్తిరి. మరచిపోయి నారా యేమంటివి? సరే! ఆకాలము అన్నది వెళ్ళి పోయింది. ఇప్పు డెందుకు! చిన్నవాళ్ల స్నేహము చిన్నవాళ్ల మనస్సులు కొంత ఆలోచించు నన్నా! ఆచిన్నవాడు ఎదుట అనగలేక వెళ్ళి ఉత్తరము వ్రాసినాడు. మీ...వాడే [illegible] గే ఇప్పుడే పుట్టినట్టున్నాడు. [illegible] తున్నాడు [illegible] చెప్పుతున్నాను [illegible] చిరి. అతడు కోరినప్పుడు మనం పంపితే మనం కోరినప్పుడు పంపడానికి అతనికి బుద్ధి పుట్టు తుంది. ఎట్లాగా వాళ్ల బిడ్డగాని మనబిడ్డగాదు గదా!"

తండ్రికి అల్లునిమీద అగ్రహము, [illegible] తురుమీద [illegible], చివికుచిపడెను. సీతను పేరబిలిచి దగ్గరకూర్చుండబెట్టుకొని కన్నీరు నించుకొనెను. సీత చక్కగానుగ [illegible].

"నామాట [illegible] గాని, చిలకా! ఎట్లా పంపేది. వెళ్ళి ఉండగలదా! [illegible] పెట్టినది. ఏమయినా నకే [illegible] పంపను" అంటూ తండ్రి సీత నడిగెను—అమ్మా! నీ వేమంటావు?

సీత:—(పెదవులు అదరగా) ఇప్పుడేదో సాహసించి అనకపోతే చెడుతుందని లోన అనుకొని, "నాన్నా! చిలకపలుకుతుందో!" అంటూ ఉండగా ఏదో చెప్పుచున్నదిగాని తండ్రికి కాని [illegible] లేదమ్మాయను. [illegible] పము వచ్చినది. ప్రేమ పరిణామము మనస్సు లో పట్టినది. ఊయుమని లేచినాడు. "సరే! నీవో యిల్లుండో మంచిరోజు చూచి ప్రయా ణం చేసి దిగవిడిచి వచ్చెదగాక. తల్లి కొడు కూను;" అంటూ [illegible] [illegible] [illegible] చేసిపు [illegible] "పాలానికి పోతున్నా" నని భార్యతో చెప్పి బయటికి వెళ్లినాడు. మూడు రోజులు అయినతర్వాత అల్లు డంపించినారు.

గీ. [illegible]
　[illegible]
　[illegible]
　[illegible]
　　　శృంగారనైషధము.

౩

సీత వచ్చి పదిరోజులే అయినదిగాని యింతలోనె చక్కని [illegible] [illegible] [illegible] కన్నులలో కప్పుకొని [illegible] తల్లి ని తండ్రిని విడిచి వచ్చినదున్ను మాచిన్న దానికి దుఃఖముగా ఉండెను. [illegible] పులుకుపులుకున [illegible]. భర్త చేరవచ్చి నప్పుడు కొంత సమాధానముగానుండి [illegible] [illegible] అక్కడ [illegible] [illegible] [illegible] చుండును. ఈ వైఖరి చూచి భర్త తన మనసులో [illegible] "నీవు [illegible] దుఃఖిస్తున్నావు. 'కడుపునిండ ఆహారముకాదా తినడము లే'దని మాఅమ్మ అంటున్నది. మీ నాయనగారికి వ్రాస్తాను. వచ్చి తీసుకువెళ్ల వలసినదని; [illegible] ఉంటే నా కేమి ముచ్చట [illegible]! పుట్టినింటిదగ్గరనే దిగులు లేకుండా ఉండవలెగాని." ఈమాటలకు సీత మరింత దిగులుంది [illegible] పోయిన [illegible] చిత్త మును చేరదీసుకుంటూ ఉండెను. తండ్రిని

మాపవలెనని కోరిక ఉన్నదిగాని, ఆయన వస్తే తన్ను పట్టించుకొని తనకు వెళ్లిపోవలెనన్న అదికేవభర్తకే తాక తనకుకూడ దున్నదామే అనిన్ని ఆచిన్నది తెలుసుకొన్నది. తల్లిదండ్రులనువిడిచి వచ్చుట ఎంతవిదారకముగా ఉన్నదో, భర్తను విడిచి వెళ్లుట అంతకంటె హెచ్చుగా విదారకర మవునని ఆచిన్నదానికి అప్పుడు బాగా తెలియవచ్చినది.

ఒకనాడు ఉదయము తొమ్మిదిగంటల వేళ సీత వంట్లో ఏదో పని చేస్తూ ఉండగా అత్తగారు వచ్చి 'పిల్లా! మీనాయనగారు వచ్చినారు. అల్లుడూ మామా సావిట్లో ఏమో గట్టిగా మాటాడుకుంటున్నారు" అన్నది.

అదివిని సీత దిగ్భ్రమచెంది తొందరగా పొయ్యిదగ్గర వదిలి గదిలోనికి వచ్చి తలుపుచాటున నిలిచి వారిమాటలు వినెను. అప్పటి వారి మాటలివి:—

మామ:—ఎవరు చెప్పినావోయి నీకు? వచ్చినవాని తోటివాలోనే అటువంటి ఉత్తరము వ్రాయుటకు? అంత తొందరా! కష్టసుఖాలు ఆలోచించ నక్కరలేదా? కన్నమోహము, కడుపుతీపు, ఎట్టిదో నీకిప్పుడు తెలుస్తుందా? వచ్చి తీసుకువెళ్లవలసినదని కూడా ధిమాకా!

అల్లుడు:—అంతకంటె ఏమి చేయుటకూ నాకు తోచలేదు. నాదగ్గర ఉన్నదన్నమాటే కాని నా కేమీ లేదాయెను. ఆహారము తినదాయెను. కన్నులనిండా నీరు తెచ్చుకొని దిక్కుమాపులు చూచుటయు, పలుకరిస్తే పలుకక పోవుటయు, చూచేటప్పటికి ఏమవుతుందో అని నాకు దిగులు తోచింది. ముఖ్యంగా అన్నపానీలు లేక చిక్కిపోతోంది, జబ్బుకూ ఉంటే ఏమి చేసేది? ఆతర్వాత ఎందుకు తెలుపలేదని మీరు కోపమున్నా అందుకోసమే అది కూడా తోచింది. అక్కడ మీరు అంత క్షేమతో పెంచుకొంటిరి. నా కెందుకు ఈ దుఃఖము? మీరా కడరయినా వచ్చి తీసుకు వెళ్లినారని అట్లా వ్రాసినాను.

మామ:—పెండ్లికొడుకులు అలవాటుపడితే తెలుగుతీరదూ! దాని కంత త్వరముగా వెంటనే తావలసినదని వ్రాయవలసినదేనా? ఇందుకోసమే గాజులు కొత్త కొని తెచ్చుకొన్నది! నా చే నాయనా! పెద్దప్ప తాతకు జరిగి పిల్లగదా! ఎట్టాగూ పిల్లనిచ్చుకొన్న తర్వాత వంగివంగి సలాములు చేయవలసినదే!" అంటూ అక్కడ నుండి లేచి, కుతూహలముగా చూచుటకు వాకిలి అయన లోపలికి వెళ్లెను. సీత గదితలుపుపై చేతిని పెట్టి కదల్చెను. శ్రీరామమూర్తి గది లోని కరిగెను. తెలికన్నులు తేలవేసి కన్నీరు కింపగా, పెదవులు అదరగా వగపుతో సీత మగనిచేతులు రెండూ పట్టుకొని యిట్లు పలికెను.

సీత:—నాన్నా! నన్నేనా! పుట్టింటికి పంపివేస్తారా? నేనుండనున్నానని, వచ్చి తీసుకు వెళ్లవలసినదని, మా నాన్నకు ఈ ఉత్తరము వ్రాసి పిలిపించినారా? నావల్ల మీకు ఆనందము కలుగకుండలేదా? అప్పటికీ మీకు వ్యాకులత కలుగుతుందని నేను ఎంతో తంటాలుపడుతుండగు

కాని ఉం[illegible] ఉంటే"— [illegible] [illegible]కెను. [illegible] పలుకలేకపోయెను.

శ్రీరాము:— "[illegible]! చిలుకమాట నేను చెప్పితే [illegible] మాట[illegible] [illegible] నిన్ను [illegible] [illegible] పెట్టి నేను వ్రాసిన ఉత్తరము మాటగ జే[illegible] ముచ్చటించినది!" అని [illegible] [illegible] పుడికెను అంత సీత ముఖము చిత్రముగా మారెను. [illegible] వ్రాలెను.

గీ. [illegible]

[illegible]

[illegible]

[illegible]

అభిలాష

[illegible] శాస్త్రి గారు

వ[illegible] [illegible]
[illegible]
[illegible] పుట్టి
[illegible] కొంపొమ్ము [illegible] నన్ను.

[illegible]
[illegible]
[illegible] బుద్ధి [illegible]
[illegible] కొంపొమ్ము [illegible].

[illegible]
[illegible]

[illegible] బుద్ధి
[illegible] లారా!
[illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
[illegible] కొంపొమ్ము [illegible] నన్ను.

శ్రీమచ్ఛంకరభగవత్పాదాచార్యుల చరిత్రము

[illegible]

౧

[illegible]

[illegible]

యుండే గురువులవారెక్కుడభిమానము చూపుచున్నారని తలంచి సనందునియందుఁ దక్కిన శిష్యు లందఱు నీసు వహించి యుండఁగా ఆచార్యులవా రీసడి తెలిసికొని సనందుని గురుభక్తిని వారికిఁ దెలుపవలయునని భావించి ఒకనాఁడు నదియం దవతలి యొడ్డునందుఁ దా నుండి యవతలి యొడ్డునందున్న సనందుని రమ్మని ఆచార్యులవారు పిలిచిరి. "అగాధజలమే రొంటులు బోవునది" యని ఇసుమంతయైన శంకియింపక నదియందు దిగి అవతలి యొడ్డునకు నడచిపోవుచుండఁగా నీటియందు నొక్కొక్కపద్మము గనంబడుచుండెను. ఆపద్మములమీఁద కాలు పెట్టినడచుచు గురువులవారిసమీపమునకు సనందుఁడు వచ్చెను. ఈయద్భుతచర్య నచటఁగలశిష్యు లందఱు చూచి యది మొదలుకొని సనందునియందుఁ దామున్న భక్తిఁ గలిగియుండిరి. నాఁటి నుండి సనందుఁడు పద్మపాదుఁడని ప్రసిద్ధిని వహించెను. తరువాత పండితు లెందఱో ఆచార్యులవారి ఉపనిషద్భాష్యాదిగ్రంథములను ఖండించుటకయి వచ్చి వాదవివాదములు సలిపి ఓడిపోయి శిష్యులయిరి. తరువాత పరమశివునియాజ్ఞానుసారము శారీరక భాష్యము (సూత్రభాష్యము)ను రచించి శిష్యులకుఁ బ్రవచన మొనర్చుచుండెను.

వ్యాసశంకరసంవాదము

శంకరాచార్యు లొకనాఁడు గంగానదియందు స్నానము చేసి ఆహ్నికము చేసికొని మణికర్ణికాఘట్టమున ఆఱువేలశిష్యులచేతఁ బరివేష్టింపఁబడినవాఁడయి శిష్యులకు భాష్యగ్రంథముల బోధించుచుండఁగా ఒకానొకముసలిబ్రాహ్మణుఁడు శంకరునికడకు వచ్చి "నీవేనా వ్యాససూత్రములకు భాష్యమొనర్చితివని ఇచటివారలు చెప్పఁగా విని నిన్ను కొన్నివిషయము లడుగుటకు వచ్చినాఁడను. నిజముగా వ్యాససూత్రార్థమును నీవెఱింగియున్నయెడల మూఁడవ యధ్యాయప్రారంభమునఁ గల "తదంతరప్రతిపత్తౌ రంహతి సంపరిష్వక్తః ప్రశ్ననిరూపణాభ్యాం" అనుసూత్రముయొక్క భావమేమియో తెల్పుము" అని యడిగెను. అతనికిఁ దెలిసినయర్థమును శంకరుఁడు పలికెను. ఆముసలిబ్రాహ్మణుఁ డనేకవిధములుగా శంకరుఁడు చెప్పినవిషయమును ఖండించెను. శంకరుఁ డాబ్రాహ్మణుని వాదము ఖండించెను. మఱల ఆబ్రాహ్మణుఁడు శంకరునియుక్తుల నన్నిటిని ఖండించెను. ఇట్లు వారిరువురకును ఎనిమిదిదినములు వాదము జరుగుచుండఁగా సమీపమునందున్న పద్మపాదుఁ డాముసలిబ్రాహ్మణుని వ్యాసునిగా నెఱింగినవాఁడయి "గురువరా! మీరు సాక్షాచ్ఛంకరావతారులు. ఈబ్రాహ్మణోత్తముఁడు నారాయణావతారుఁడగు వ్యాసభగవానుఁడు. మీ రిరువురు వాదించుచుండఁగా నే నేమి చేయఁగల"నని పలుకఁగా శంకరుఁ డాశ్చర్యపడి వెంటనే యాముసలిబ్రాహ్మణునకు వందనము సల్పి "నాభాష్యము వ్యాససమ్మతమగునెడల స్వయముగా నిజరూపమున వ్యాసభగవానుఁడు నాకు దర్శన మిచ్చుఁగాక" యని పలుకఁగా పరిశుద్ధుఁడయి వ్యాసుఁడు, దర్శన మొసంగి భాష్యమంతయుఁ బరిశీలించి "నీ భాష్యము నాకు సమ్మతి" యని పలికి శిష్యసమేతముగ నటనుండి వెడలిపోవుటకు వ్యాసుఁడు ప్రయత్నించుచుండఁగా "మునిసార్వభౌమా! నే నెందులకు వచ్చినాఁడనో ఆకార్యము నెఱవేఱినది. కొంతకాలము మీసేవ చేయుచుందును. నీసమక్షమున నీమణికర్ణికాక్షేత్రమున నీశరీరమును వదలఁదలంచితిని" అని శంకరుఁడు పలుకఁగా "నీ వింకను దిగ్విజయ మొనర్చి యద్వైతసిద్ధాంతమును ప్రచార మొనర్పవలయును. నీకు మొదట

౧. ౮ సంవత్సరముల ఆయుస్సును ఈశ్వరుఁడను గ్రహించినాఁడు.

౨. నీవు నీశక్తిచేత ౮ సంవత్సరముల ఆయుస్సును గడించితివి.

౩. మఱియు ౧౬ సంవత్సరముల ఆయుస్సును పరమేశ్వరుఁడు నీకనుగ్రహించును.

అని పలుకుచు వ్యాసుఁ డంతర్థానుఁడయ్యెను.

దిగ్విజయము

శంకరుఁ డంతట దిగ్విజయార్థము బయలుదేఱి వేదప్రామాణ్యముచేత జైనబౌద్ధాదివేదబాహ్యమతముల జయించినకుమారిలభట్టును జయించి తనభాష్యమునకు వార్తికము చేయించవలయు నను కుతూహలముతో ప్రయాగతీర్థరాజమునకు వచ్చి త్రివేణీస్నాన మొనర్చి కుమారిలభట్టును సందర్శింప వచ్చుటకుముందే తుషాగ్నికుండమునందు దిగి దేహమును వదలుటకు సంకల్పిం

మానిని యీతుషాగ్నిలో సగము దేహము కాలియున్న సమయమున నాచార్యులవారు కుమారిలభట్టును జూచి కర్మకాండనిష్ఠాపరుడయి స్వర్గపథప్రాప్తిమునేర నా యగ్నిని శమింపజేసి కుమారిలభట్టు దేహమునకు వహ్ని బాధ కలుగకుండునట్లు చేయ నప్రయత్నింపగా "యతిసత్తమ! నా సంకల్పమును జెరపవలదు. నేను గర్హల నాచరించినట్టే పాపము సిద్ధింపదని తుషాగ్నిమునచేసి పరమేశ్వరసద్భావమును గూర్చి యంగీకరింపనైతిని. తత్పాపపరిహారార్థ మీ తుషాగ్నియందు బ్రవేశించితిని. నాశిష్యుడు మండనమిశ్రుడు గలడు. అతని జయించి మతప్రచారము చేయుడు," అని కుమారిలుడు పలుకగా నతనికి దత్త్వోపదేశముచేసి మండనమిశ్రునిగృహమునకు బోయి యతనితోడ స్వసిద్ధాంతమును గురించి వాదింపుటకు బ్రతిజ్ఞ గైకొని యతనిపత్నియు విదుషీమణియునగు ఉభయభారతిని మాధ్యస్థముగ నంగీకరించి యుభయులు దమతమసిద్ధాంతములగూర్చి వాదింప నిశ్చయించుకొనిరి.

'ఓడిపోయినవారు జయించినవారలకు శిష్యులయి వారియాశ్రమమును గ్రహించి తీరవలయును' అని పందెమును నిర్ణయించుకొనిరి. ఆయుభయులకు నిట్లు లెనిమిది దినములు వాదము జరుగుచుండగా జివరకు మండనమిశ్రుడు ఓడిపోయెను. మండనమిశ్రునిపత్ని యగు నుభయభారతి భర్తయొక్క పరాజయము నంగీకరించినదై 'మీరు మండనమిశ్రుని సగముమాత్రము జయించితిరి. రెక్కిన యర్ధభాగ మగు నన్నుగూడ జయించినగాని సంపూర్ణముగ జయించినట్లు కాదు' అనిపలుకగా శంకరుడు 'బల్లే' యని యంగీకరించెను. సకలశాస్త్రములందు శంకరునితోడ క్రమముగ వాదించి వాదించి "ఈ శాస్త్రములయందితనిజయించుట యసాధ్యము. బాల్యమునందే సన్యసించినవాడు కావున కామశాస్త్రమున నితని నిజయించెద"నని భావించి కామశాస్త్రసంబంధములగు ప్రశ్నలను కొన్నింటిని చేయగా శంకరుడు జందులకు నొక మాసము గడువు తీసుకొని పరకాయప్రవేశవిద్యచేత అమరుకుడను రాజుయొక్క దేహము ప్రవేశించి కామశాస్త్రము నభ్యసించి పిదప నాదేహమును వదలి స్వదేహమునందు బ్రవేశించి యుభయభారతి కడకువచ్చి యాశాస్త్రమునందు నైత నామెను జయించెను. సరస్వత్యవతారముగు నామె నంటనే దేహమును బాలించి బ్రహ్మలోకమునకు బోవుటకు బ్రయత్నింప "లోకజననీ నీవు నేను స్థాపింపబోవు పీఠములందు నెల్లప్పుడు సాన్నిధ్యము కలిగియుండునట్లు లనుగ్రహింపు"మని ప్రార్థింప 'అట్లే' యని యంగీకరించి బ్రహ్మలోకమునకు బోయెను.

పిదప మండనమిశ్రుడు యథాశాస్త్రముగ సన్యసించి బ్రహ్మోపదేశమును బొంది సురేశ్వరాచార్యు డనునామము వహించెను.

శంకరాచార్యు డొకప్పుడు సమాధినిష్ఠుడై యుండుచుండగా కాపాలికమతస్థుడగు క్రూరుడు ఉమనకుడు త్రిశూలముచేత నాచార్యుని జంపుటకు రాగా బద్మపాదుడను శిష్యుడు నదేగని నృసింహావతారుడయి వానిని వధించెను.

తరువాత శంకరుడు గోకర్ణక్షేత్రమునకు బోయెను. ఆక్షేత్రసమీపమునగల బలియగ్రహారమునందలి బ్రాహ్మణకుమారులలో గల ప్రభాకరుడను బాలకుడు పిచ్చివానివలె నుండగా వాని తలిదండ్రులు బాలుని శంకరుని కడకు పిలుచుకొని వచ్చిరి. శంకరుడాబాలుని నీవెవ్వడవని యడుగ "నాహం జడః కింతు జడః ప్రవర్తతే" మున్నగు శ్లోకములతో నద్వైతతత్త్వ మంతయు నాబాలకుడు వివరించెను. చేతియందున్న యుసిరికకాయవలె నద్వైతతత్త్వ మంతయు నాశ్లోకములయందు దేటపడుచుండుటచేత శంకరుడా బాలుని "హస్తామలకుడని" సంబోధించి శిష్యునిగా బరిగ్రహించి తుంగభద్రాతీరమున శృంగేరికి బోయి యచ్చట విద్యాపీఠమును స్థాపించి సురేశ్వరు నాపీఠమున కధ్యక్షునిగా నేర్పరచెను. శంకరునిశిష్యులలో గిరి యను పేరుగల మందమతియగు శిష్యుడు సర్వదా గురుశుశ్రూషయే ప్రధానముగ భావించి యాయాసమయములందు భాష్యము నితరశిష్యులందఱితోడ గలసి చదువుచుండెను. సూక్ష్మబుద్ధిగలయితరశిష్యులందఱు "మందబుద్ధి" యని యతని బరిహసించుచుండిరి. ఒకనాడు శిష్యులందఱు భాష్యమును జదువుటకు శంకరునికడకు వచ్చిరి. ఆసమయమునందు గురువులవారికాషాయవస్త్రముల నుతుకుచు గిరి యుండెను. శిష్యులు శాంతిపాఠము నుపక్రమించిరి. 'గిరి వచ్చువఱకు నిరీక్షింపుడు' అని శంకరుడనగా 'మందబుద్ధియగు నితడు భాష్యముచదువుట కనర్హుడు. చదివినను జదువకపోయినను అతనికి

ఒక్కటియే' యని శిష్యులందఱనిరి. పరమదయాళువగు శంకరాచార్యుఁడు శిష్యులగర్వమును గ్రహించి గిరియను శిష్యునకు మనస్సుచేతనే పదునాలుగువిద్యల ననుగ్రహించెను. అతఁ డప్పుడే సకలవిద్యాసనాథుఁడయి తోటకవృత్తములచేత నద్వైతతత్త్వమునంతయు వర్ణింప శిష్యులందఱు నాయద్భుతమును గాంచి ఆశ్చర్యపడిరి. గిరి తోటకాచార్యుఁ డాయెను.

తరువాత శంకరాచార్యశిష్యులందఱు నద్వైతమతమును గూర్చియు ఆచార్యులవారిభాష్యములమీఁదను గ్రంథములను వ్యాఖ్యానములను రచించిరి:—

౧. పద్మపాదుఁడు పంచపాదికయను పేర శారీరకభాష్యమునకుఁ డీకను రచించెను. ఇది పూర్వభాగము. తక్కినభాగమునకు వృత్తియని ప్రసిద్ధి. 'విజయడిండిమ' మను పేర వ్యాససూత్రములకు వివరణభూతమగు గ్రంథమును రచించెను.

౨. సురేశ్వరుఁడు తైత్తిరీయ బృహదారణ్యకోపనిషద్భాష్యములకు వార్తికములను రచించెను. నైష్కర్మ్యసిద్ధి యను ప్రకరణగ్రంథమును గూడ రచించెను. మఱికొందఱు శిష్యులు కొన్నిగ్రంథముల రచించిరి.

తరువాత పద్మపాదులవారు తీర్థయాత్రకుఁ బోయిరి. శంకరుఁడు శృంగేరియందె కొంతకాలము నివసించియుండఁగా యోగశక్తిచేతఁ దల్లికి మరణకాలమాసన్నమయినదని గ్రహించి వెంటనే కేరళదేశమునందున్న తల్లికడకుఁ బోయి యామెకు వందన మొనర్పఁగా సంతుష్టురాలయి 'నాయనా! నా కిహలోకవాంఛ లన్నియుఁ దీరినవి. నీవును సమీపమునం దున్నావు. ఈదేహమును వదలఁదలఁచినాను.' అని తల్లి యనెను. ఆమెకుఁ దత్త్వోపదేశమును శంకరుఁ డొనర్చెను. సంతుష్టహృదయయై యామె పాంచభౌతికశరీరమును వదలెను. మాతృవాక్యానుసారము శంకరుఁడే తల్లికి దహనాదిసంస్కారముల నాచరించెను. దహనాదిసంస్కారముల నాచరించుటకు నధికారము లేదని జ్ఞాతులందఱు పలికి శంకరునకుఁ దోడ్పడక పోయిరి. పిదపఁ గొంతకాలమునకుఁ దీర్థయాత్రకుఁ బోయిన పద్మపాదుఁడు శంకరుని వచ్చి కలిసికొనియెను. ఆదేశవాసియగు రాజశేఖరభూపాలుఁడు తాను రచించిన నాటకత్రయము నాచార్యులవారికి నివేదించి సంస్కరించికొనియెను.

తరువాత సుధన్వుఁడను రాజుతోడను, వేలకొలది శిష్యులతోడను దిగ్విజయార్థము శంకరుఁడు బయలువెడలి ప్రథమమున సేతువునకుఁ బోయి పాండ్య చోళ ద్రవిడ దేశముల సందర్శించుచుఁ గాంచీనగరమునకు విచ్చేసెను. తరువాత క్రమముగ నాంధ్రదేశము, వేంకటాచలము, విదర్భము, కర్ణాటకము మున్నగు దేశములకుఁ బోయియచటనుండు పండితులను జయించి తనశిష్యులనుగాఁ జేసికొనుచు గోకర్ణక్షేత్రమునకు విచ్చేసి నీలకంఠపండితునితో స్వసిద్ధాంతమును బ్రతిపాదించుట కాచార్యుఁ డుపక్రమింపఁగా నిట్టి స్వల్పవిషయమునందు గురువులవారు శ్రమపడ నక్కఱలేదని సురేశ్వరాచార్యుఁడే నీలకంఠుని మతమును ఖండించెను. హరదత్తాదిశిష్యబృందసహితముగ నీలకంఠుఁడు శంకరునకు శిష్యుఁ డాయెను. పిదప సకియనాదిపండితులు పరాజితులయి శిష్యులయిరి. తరువాత సౌరాష్ట్ర ఉజ్జయిని బాహ్లిక దరద భరత శూరసేన కురు పాంచాల కామరూప అంగ వంగ గౌడాదిదేశములను దిగ్విజయము చేయుచుఁ బండితులను స్వశిష్యులనుగాఁ జేసికొనుచు మతమును వ్యాపింపఁ జేసిరి.

ఆచార్యులవారిచేత జితుఁడయిన యభినవగుప్తుఁడను మాంత్రికుఁ డభిచారక్రియ నొనర్చెను. ఆశ్చర్యముగ ఔషధములవలన నివారింపఁ శక్యముగాని "భగందర రోగము" ఆచార్యులవారికి సంభవించెను. సహింపశక్యముగాని బాధను శంకరుఁ డనుభవించుచుండెను. తోటకాచార్యుఁ డహర్నిశములు పరిచర్య చేయుచుండెను. ఆచార్యుఁడు వలదని వారించుచున్నను శిష్యులందఱు ధన్వంతరితుల్యులగు వైద్యుల రావించి చికిత్సచేయించిరి. ప్రయోజనము లేకపోయెను. అభిచారికముచేతఁ గలిగినయారోగ మౌషధములచేత నివారింపఁబడదని పెద్దలు చెప్పఁగాఁ బద్మపాదుఁడు విని జగద్గురుసార్వభౌమునియందుఁ గూడ నిట్టి దుష్కృత్యముగ చేయు నరాధముఁ డుండునా యని క్రోధముతో నరసింహమంత్రమును జపించినవెంటనే శంకరుఁడు రోగవినిర్ముక్తుఁడయ్యెను. అదేరోగముతో అభినవగుప్తుఁడు మరణించెను.

పిదప గంగాతీరమున నొకనాఁటి సాయంకాలమున నాచార్యులవారు బ్రహ్మతత్త్వానుసంధానము చేయు

చుండఁగా శంకరుని పరమగురువులగు గౌడపాదాచార్యులవారు గనంబడి 'వత్సా! నీవు భాష్యాదిగ్రంథముల నొనర్చితివని గోవిందయతి చెప్పఁగా విని నిన్నుఁ జూచుటకు వచ్చినాఁడ'నని పలుకఁగా స్వకృతభాష్యగ్రంథములనుఁ బరమగురువులగు గౌడపాదులవారికి సమర్పింపఁగా వారచ్చటచ్చట పరీక్షించి సంతుష్టులయి వరమొసంగి యంతర్ధానులయిరి. ఆచార్యులవారు తమ శిష్యులతో గౌడపాదాచార్యులవారి సందర్శనము మున్నగువానిని దెలిపిరి.

మరునాఁ డుదయమున గంగాతీరమున స్నానమొనర్చి ప్రాతరాహ్నికమును శంకరాచార్యుఁడు చేయుచుండఁగాఁ "గాశ్మీరదేశమునందు శారదాదేవిపీఠ మొకటి గలదనియు, ఆమఠమునకు నాల్గుదిక్కుల నాలుగుద్వారములు గలవనియు, సర్వజ్ఞుఁడయినవాఁడుగాని నాద్వారమును దెఱువఁజాలఁడనియు నా శారదాలయముయొక్క ప్రాక్పశ్చిమోత్తరదిగ్ద్వారము లాయాదేశపండితులు స్వసామర్థ్యముచేతఁ దెరవఁగలిగిరనియు దాక్షిణాత్యులలో సర్వజ్ఞుఁడగువాఁ డొకఁడును లేనందువలన నాద్వారము మూయఁబడియున్నదనియు" నను జనశ్రుతి నాలకించి దాక్షిణాత్యులకు వచ్చిన యపకీర్తిని బోఁగొట్టఁదలఁచి కాశ్మీరదేశమునకుఁ బోయి శారదామఠమునకుఁ బోఁగా దాక్షిణాత్యులయందుఁగూడ సర్వజ్ఞుఁడగు పండితుఁడుండునా యను దురహంకారముతో నొకరితరువాత నొకరు చొప్పున సకలశాస్త్రపండితులు శంకరునితోడ వాదించి పరాజితులయి శిష్యులయి జయజయధ్వానము లొనర్పుచుండ సర్వజ్ఞపీఠము నధిష్ఠించి సర్వజ్ఞపదమును స్వీకరించిరి.

తరువాత శంకరుఁడు ధర్మకార్యనిర్వహణార్థమును మతాచారపరిపాలనార్థమును;

౧. తూర్పున జగన్నాథమున గోవర్ధనమఠమును,

౨. పశ్చిమమున ద్వారకయందు శారదామఠమును

3. ఉత్తరమునఁ గేదారమున జ్యోతిర్మఠమును,

౪. దక్షిణమున శృంగేరియందు శృంగగిరిమఠమును

స్థాపించి అచట శిష్యులను దన్నిర్వహణార్థము నియమించి కేదారక్షేత్రమునకుఁ బోయి యచట కొంత [illegible]

ఆచార్యులవారు కాంచీక్షేత్రమునందుఁ గామకోటిపీఠమునుగూడ స్వయముగ స్థాపించిరనియే పెద్దలు చెప్పుచున్నారు.

శంకరుఁ డొనర్చిన గ్రంథములనుగూర్చియు, శంకరుని కాలనిర్ణయమునుగూర్చిన బహువిధములగు నభిప్రాయభేదములను మఱొకపర్యాయము వివరించెదను.

ఆచార్యులవారు ౭౨ మతములవారిని జయించిరని సుప్రసిద్ధి:

కొన్నిమతములనామముల నిట
పేర్కొనుచున్నాఁడను

౧ శైవమతము
౨ శివమతైకదేశిమతము
౩ భాగవతమతము
౪ వైష్ణవమతము
౫ పాంచరాత్రమతము
౬ వైఖానసమతము
౭ కర్మహీనవైష్ణవమతము
౮ హైరణ్యగర్భమతము
౯ సౌరమతము
౧౦ అగ్నిమతము
౧౧ మహాగణపతిమతము
౧౨ హరిద్రాగణపతిమతము
౧౩ ఉచ్ఛిష్టగణపతిమతము
౧౪ నవనీతస్వర్ణసంతానగణపతిమతము
౧౫ శాక్తమతము
౧౬ మహాలక్ష్మీమతము
౧౭ వాగ్దేవతామతము
౧౮ వామాచారమతము
౧౯ కాపాలికమతము
౨౦ కాపాలికైకదేశిమతము
౨౧ చార్వాకమతము
౨౨ సౌగతమతము
౨౩ జైనమతము
౨౪ బౌద్ధమతము
౨౫ మల్లారిమతము
౨౬ [illegible]

౨౭ మన్మథమతము
౨౮ కుబేరమతము
౨౯ ఇంద్రమతము
౩౦ యమమతము
౩౧ వరుణమతము
౩౨ ప్రాణమతము
౩౩ భూమిమతము
౩౪ శూన్యమతము
౩౫ వరాహమతము
౩౬ చతుర్దశలోకోపాసకమతము
౩౭ గుణమతము
౩౮ సాంఖ్యమతము
౩౯ కపిలమతము
౪౦ అణువాదిమతము
౪౧ కర్మవాదిమతము
౪౨ చంద్రమతము
౪౩ రాహుమతము
౪౪ క్షపణకమతము
౪౫ పితృమతము
౪౬ శేషోపాసకమతము
౪౭ గరుడోపాసకమతము
౪౮ సిద్ధమతము
౪౯ గంధర్వమతము
౫౦ భూతవేతాళమతము
౫౧ దిగంబరమతము
౫౨ భక్తమతము

ఆచార్యచరిత్రవలన మనము గ్రహింపదగిన ఉపదేశములు

౧. "న గాయత్ర్యాః పరం మన్త్రం న మాతుః పరదైవతమ్" అను ప్రమాణవచనము ననుసరించి అందఱుఁ దల్లియాజ్ఞను బరిపాలించవలయు నను ధర్మమును దాము సన్న్యాసాశ్రమమునందుండియుఁ దల్లియొక్క యంత్యకర్మ నాచరించి లోకులనుగూడ నట్లే పరిపాలించవలయు నని శాసించుచుఁ దమయాచార్యత్వమును సార్థకపఱిచినారు.

౨. కేరళదేశీయులను కర్మభ్రష్టులనుగా శపించుటచేత నాపత్కాలమునం దందఱు నొకరి కొకరు సహాయము చేయుట విధియనియు నట్టివిధి నతిక్రమించు దుష్టులను నిగ్రహించుటయు సమర్థుఁడగు నాచార్యునకు నావశ్యకమనియుఁ బ్రకటీకరించిరి.

౩. తాము సాక్షాచ్ఛివావతారులయి తత్త్వార్థము నంతయు నెఱింగియున్నను గురూపదేశరహితముగ నాత్మవిచారము సలుపఁగూడదను శాస్త్రీయసంప్రదాయమును గోవిందభగవత్పాదులవారికి శిష్యులై కాపాడిరి.

౪. సంసారమునం దట్టిసౌఖ్యము లభించినను నది తుచ్ఛమను విషయమును బ్రహ్మచర్యమునుండియే సన్న్యసించి లోకులకు గనంబఱిచిరి.

౫. నిర్వ్యాజభక్తితో గురుశుశ్రూష చేయువానికి విద్య అవశ్యము లభించు ననువిషయమును మందమతియగు తోటకాచార్యునకు సంపూర్ణానుగ్రహముతో సకలవిద్యల నొసంగి ప్రకటించిరి.

౬. తాము బ్రహ్మచర్యమునుండియే సన్న్యసించి పీఠాధిపత్యము వహించినను సర్వజ్ఞత్వాదిగుణవిశిష్టులగువారలు గృహస్థులయి సన్న్యసించినను పీఠాధిపత్యమునకు నర్హులగుదు రను విషయమును సురేశ్వరాచార్యుని శృంగేరిపీఠమున నధిష్ఠింపఁజేసి ప్రకటించిరి.

౭. జ్ఞానులు సైతము తీర్థయాత్రల సేవించి దేవతాదులఁ గొనియాడుట ఆవశ్యకమనువిషయమును స్వయముగ నాసేతుహిమాచలము తీర్థయాత్రచేసి నిరూపించిరి.

౮. జగద్గురుపీఠము నధిష్ఠించినవారలు దుర్మతఖండనపూర్వకముగ స్వమతస్థాపనమును జేయుట అత్యావశ్యకమను విషయమును స్వయముగఁ దా మాచరించి లోకులకు బోధించిరి.

౯. సాధనచతుష్టయసంపత్తి గలవారలు ప్రతిబంధకాతిశయముచేత గృహస్థులయియున్నను వారికి బ్రహ్మవిద్యయం దధికారము గల దనువిషయమును ప్రభాకరాదిశిష్యులకుఁ దత్త్వోపదేశ మొనర్చి విశదీకరించిరి.

ప్రేమతత్త్వము

నల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు

ప్రేమతత్త్వనిరూపణము

(ప్రథమ భాగము)



ఖిలమతియైన కాపు విటకర్త యొకర్తుక నింపగాంక్ష రూ
కలఁ దనివారఁ బ్రార్థన నొకానొకభూసురు నిల్లుచొచ్చి రోఁ
కలిగొని యింట నున్నతఱి కన్నియ నెత్తి పగిల్చి కంటకా
సులు హరియించె మొన్న నిటఁ జూడుఁడు దుర్ధనకాంత యెట్టిదో!

చ. తమపయి వారిఁ గన్నులఁగి దగ్గఱఁ జేరినవారియొద్ద లం
చములు గ్రహించి బందుగులచాటున భూములు విల్చి వానితోఁ
దమయధికారవృత్తులకుఁ దప్పినవారలఁ జూచియైన లం
చములు గ్రహింపకుందురె విచారణయందు నొకో ధనార్థికిన్

చ. దురితము చూడఁబోరు జనదూషణ మెన్నఁగఁబోరు కాళికే
శ్వరి తమయిష్టసిద్ధుల నొసంగునయంచుఁ దలంచి శక్తికిన్
గరకరిఁ గోడిగొఱ్ఱెలను గానుక లిచ్చుటయే! లభించినన్
నరబలికైన నిత్తురు ధనంబున కూరిమి కన్నుఁ గానునే?

వ్యసనములు - ప్రేమ

గీ. వెలఁది జూదంబు పానంబు వేఁట యనెడి, వ్యసనములఁ బ్రేమ కామదోషావిలంబు
పరుషవచనార్థదూషణపరుషదండ,నాభిరతి యెన్నఁ గోపదోషావిలంబు.

చ. పరసతిఁ గోరి రావణుఁడు వాలియుఁ బానముచేత యాదవుల్
పరుషపుమాటఁ గౌరవులు, పాపపువేఁటను పాండురాజు పం
క్తిరథుఁడు, జూదమాడఁగ యుధిష్ఠిరుఁ డున్నలుఁ, బరనిందలోం
దర బలిచక్రవర్తి, కడుదండన మాగధుఁ డెగ్గుచెందరే?

ఉ. ఈయవకార్యముల్ నరుల కీర్తిఫలంబు లొసంగునంచు రా
మాయణభారతాదు లనయంబును మొత్తులు పెట్టుచున్న, నీ
హేయకృతుల్ పొనర్చు మతిహీనులపాటులు చూచుచున్న, వి
ద్యాయుతులైనవారిమదులైనను వీనిని గోరకుండునే?

ఉ. ఆఁకలి సీరునట్టు నణఁగారు, దయారస మింకిపోవుఁ, బెం
జీఁకటి క్రమ్మినట్టులు నశించును దృష్టి, పణంబు శాకయుం
బోకయుఁ గానరాదు, చెడిపోవుట బుద్ధియు నాలుబిడ్డలన్
సోఁకదు జూదపుందమిని సోఁకని దుర్గుణ మొండు గల్గునే!

చ. అలవడెనేని యొక్కపరి యా చెడుజూదము నాడ నెంతవా
రలమన మేని ముందుగనఁబోదనుచోఁ బరమ ప్రమాణమై
నలుఁగడఁ బెద్దపెద్దలె కనంబడుచుండఁగఁ బ్రాఁగుఁబోతునీ
చులహృదయంబు దానిఁ జవిచూచినఁ జూచునె ముందు వెన్కనున్.

చ. చోరవయు నేర్పు గల్గు నెకజూదరి యెప్పుడు గెల్చుదానికిన్
బరకితవుల్ సహింప కోకపండుగనాఁడు మజోక్కచో దురో
దరమని చెప్పి పుచ్చిరి, యతంతును జూదపుఁ గూర్మి వారిమ
చ్చరము గణింప కేగి తనసంచియుఁ బ్రాణము లిచ్చె వారికిన్

ఉ. పానము నొక్క నాగరికపద్ధతిగాఁ దలపోసి నేఁటివి
ద్యానిధులందుఁ గొందఱు దురాసవసేవల నర్థశక్తి వి
జ్ఞానము లోటుపోవుచు పిషాదకరస్థితిఁ గాంచుచుండ, న
జ్ఞానులు త్రాగుఁబోతులయి కష్టము లొందుచు నున్కి చిత్రమే?

ఆ. ఒడలు గుల్లయైన నుడుగును వెలయాలి, కోర్కె యొడలు నిల్లు గుల్లయైన
నుడుగకుండుఁగాదె చెడుగు త్రాగుడుకోర్కె, ద్యూతచౌర్యములకు నూఁత యగుచు.

చ. సురయునఁ బ్రాణమిచ్చు నొకశుంఠ నిజాంగనఁ గూడఁ గూర్మినై
నరయుచు నుండు, నాఁతఁ డొకయప్పుడు త్రాఁగఁగ డబ్బులేక వం
దురి కరభూషణం బడిగి తొయ్యలిఁ, గోరిక తీర కానతి
శిరమును ద్రుంచి యాముసుగు చే కొనిపోయెను పానశాలకున్.

ఉ. కోపము పెంచు నస్థిరతఁ గూర్చు ధనంబు హరించుఁ జిత్తసం
తాప మొనర్చు సత్యకరుణాసుచితాదులఁ ద్రుంచు నమ్మికన్
బాపు బలంబు కాంతి మతి నాశముచేయును వేయునేల! యే
పాపగుణంబు లీచెడుగుపానమునం గనరావొ చూడుఁడీ!

ఉ. సారమతోన్నతం బమలసాంఘికజీవన మార్యధర్మవి
స్తార మశేషభూస్థలి నుదారగుణంబుల కాదిమంబు వి

దార్యరమణీయనాగరకతన్ గణుతింపఁ బురాతనంబు నా
భారతదేశ మిప్పు డతిపానరతిం జెడుచుండె నక్కటా!

ఉ. న్యాయము చెప్పువారును సమర్థపదంబుల నుండువారు శా
స్త్రీయులుఁ గొంద ఱన్నిటను దీరినవారయి మద్యపానపా
పీయము గ్రోలుచుండి రన, నీచపు వెంగలిమూఁక కల్లుసా
రాయిని ద్రాగునంచు వనరం దగునే? మధువాంఛ యెట్టిదో?

ఉ. నాఁటికినాఁడు మద్యము ననారత మానినఁగాని దానిపై
గాటపుఁగాంక్ష తీరనియొకం డొకకాసు గణింపలేక యా
రాటము చెంది తాఁ దెగఁ బ్రాఁకుట నేరిచి యొక్కరేయి పె
త్తాటిని బ్రాఁకి లొట్టికలు ద్రాగియు డిగ్గుచుఁ గూలె విస్మృతిన్.

ఉ. సారపువృత్తి గాదు, సుఖసాధకమార్గము గాదు, జీవనా
ధారము గాదు, కాని తనదారిని బూరిని మేసి కానలోఁ
గేరెడి లేడిఁగూడ నడగించుచు నుందురు గొంద ఱట్టిని
ష్కారణహింసఁ జొచ్చు తమకంబునకుం జొరరాని దున్నదే!

ఉ. ధారుణిఁ బొట్టపోసికొన దారు లనేకము లున్నఁ గొంద ఱా
చారులుతీరి కన్నులకుఁ బండువుగా దివినేగు శారికా
కీరకపోతవారములఁ గేలిమెయిం గురిపెట్టి కొట్టఁగాఁ
గారణమేమి? వేఁటతమకంబ, బలీ తమి కడ్డమున్నదే!

చ. ఘనమృగయుండు వేఁటతమకంబునఁ గానకుఁ బోయి మచ్చుమేఁ
కను దినవచ్చు బెబ్బులిని గాంచి తుపాకిని గాల్చి కూల్చి వెం
టనె పరుగెత్తి వేడ్కఁ జరణంబున దాని మొగంబు దన్ని కా
లిని బులినోటఁ బట్టి కబళింపఁగఁ జచ్చెను గొన్నినాళ్లకున్

సీ. పరుషవచనార్థదూషణపరుషదండ,నంబు లణఁగించుచుండె లోకంబు నిల్లు
ఐహికాముష్మికసుఖంబు లణఁగఁద్రొక్కు-, ప మతిత్రుప్పు వ్యసనసప్తకముగాదె?

అధికారులు - ప్రేమ.

ఉ. పిన్నలయం దవజ్ఞయును బెద్దలయం దనాదరంబు నా
పన్నులయందు నిర్దయత బందుగులం దవలేప మర్థసం
పన్నులయందు నీసును సమానులయందు ససూయ దీనులం

చ. చులుకన చేసి యెల్లరను జూచు భుజంబుల శంఖచక్రముల్
మొలచినయట్లు చూచుఁ బెడమోమిడిపల్కుచు మీఁదుచూచుఁ బె
ద్దలు తను మ్రొక్కఁ జూచుఁ దనదర్శన మిచ్చుటె యర్థికోటికిం
గలిమి యటంచుఁ జూచు నధికారబలప్రియుఁ డెట్టి మోహమో!

ఉ. భూసురపాంథబంధుజనమున్ ధన మన్న మొసంగి తన్పుచుం
గాసు గడింపకుండి తనకల్గినముప్పదిపుట్ల భూమిఁ గాఁ
జేసి యొకండు పుత్త్రులకుఁ జిప్పయుఁ గఱ్ఱయుఁ జేతి కిచ్చి స
న్న్యాసులఁ జేసె నవ్వితరణప్రియు తామహిమంబుఁ గంటి రే?

ఉ. లోకమునందుఁ గొంద ఱతిలుబ్ధులు పిల్లికి భిక్ష వేయ ర
క్షైకపరాయణత్వమున నార్జనచేయుచు విజ్ఞమీఁగి సు
శ్లోకతఁ గోరి తా ముధయలోకసుఖంబొనగూర్పరాని యే
వో కొఱగానికార్యముల కూరక దుర్వ్యయ మాచరింతురే?

చ. తనగతిఁ దా నెఱుంగక వదాన్యతకుం బరుగెత్తు, ముందు వె
న్కను గనఁ, డైన దాకునను గానిది కంచమునందుఁ బెట్టు, వం
చనము నిజంబుగాఁ గను, విచారణ చేయఁడు కార్యరీతి నే
ర్పొనర, ముఖస్తుతిప్రియుల నుబ్బులరంగఁడు దుర్విదగ్ధుఁడై.

ఉ. ఇంతకు నంతచేర్చి వచియించుచు సన్నిటియందు నాత్మవృ
త్తాంతము దూర్చి వానికి నుదాహరణంబు ప్రమాణమంచుఁ ద
న్నెంతయుఁ దానె చాటికొను, నేమనుకొందురొ యన్నచింతయుం
వంతయు లేక గొప్పకయి యాత్మనుతిప్రియుఁ డెట్టిమోహమో!

రసములు — ప్రేమ

శృంగారము:—

గీ. హాస్యరతిశోకకోపభయాదులైన, స్థాయిభావంబులకు నెల్ల సదనమైన
మానసంబు ప్రవృత్తిప్రేమమున నగుట, సకలరసములు ప్రేమమూలకము లయ్యె.

ఉ. కోరికలూరుపల్కులను గుల్కులుచిల్కెడి నవ్వుఁ బున్నెలం
దేరెడి మోవి తావి తఱిదీపుల ముద్దుల మేను మేనుమాం
గారెడి కౌఁగిలింతల సుఖానుభవంబను పేరఁ దీరు శృంగా
గారము రాజధానిగ జగంబును బ్రేమమహీశుఁ డేలెడిన్.

చ. పరిణయబంధబీజ మనుభావబలాంకుర ముత్సవక్రియా
పరిచయమూల ముల్లసితభాషణపల్లవ మాద్యసంగమ
స్థిరహృదయానుసంధిమ ఁదివ్యసుమంబగు ప్రేమకల్పవ
ల్లరి సుఖవి స్తరామృతఫలప్రదమై యజరామరం బగున్.

మ. కనులారం గని యాననాబ్జ మనురాగశ్రీనివాసంబు నె
మ్మన ముప్పొంగ, వచోఽమృతం బధరబింబంబాని కూర్మిం జిగి
ర్చిన మైడీఁగను దాఁకి మే నలరఁగా శ్రేష్ఠాంతరాత్ముండు పా
వనసంపూర్ణసతీసుఖామృతరసాస్వాదైకలోలుం డగున్.

మ. స్మరబాధం బడలేఁ రాత్రిచరుఁడై సంకేతముం జేరుచోఁ
బరు లీక్షించెదురన్న సంశయభయభ్రాంతుల్ మనంబందు ము
ప్పిరిమై వేఁచిన, మానలేక చని యల్పిష్ఠాంతరాత్ముండు దాఁ
బరకీయాసుఖమద్యపానవివశప్రజ్ఞావిమూఢుం డగున్.

సీ. సరివారు చూచిరా! పరియాచకము చేసి, ఛీఛీయటంచు దూషింతు రేమొ
తమవారు చూచిరా! తలమెత్తికొని యింట, నల్లాడ మొగ మిఁకఁ జెల్లదేమొ
మగనికిఁ దెలిసెనా! మఱిలేదు తప్పర, ప్రాణాలమీఁదికే వచ్చునేమొ
పిల్లలు చూచెనా! పెఱవారి కెఱిఁగించి, తిట్టిపోయుచు రచ్చఁ బెట్టునేమొ
గీ. యనెడిసందేహముల గుండె లదరుచున్న, జారిణీజారు లనురాగసారసుఖము
లనుభవింపరె? చూడుఁడీ యయ్యలార! వలపు చెలరేఁగు చెడుగునర్మిలి విధంబు.

మ. ఎవ రేమన్నను నిర్దయాత్ముఁడయి మే లిల్లాలి నేడ్పించుచోఁ
నవమానంబును దోషముం గనక త న్నావేశ్య కామింప రో
యి విశేషంబని కాంచలేక మదనాయిష్ఠాంతరాత్ముండు వా
రవధూటీమృగతృష్ణికాసుఖజల భ్రాంతాత్మకుం డగున్.

త్యాగము:—

ఉ. కోరినయట్టియర్థమునకుం బ్రతిబంధము గల్గినంత నే
పారొనరించియుం, గరుణఁ బూని పదార్థము నిర్వహించియున్
గోరిక దీర్చియుం బతులకున్, ఘను లిష్టము నిర్వహింతు రా
వీరము ప్రేమరాజనకుఁ బెట్టనికోట గుణత్రయంబునన్


అజంతా చిత్రములలోని ఆయుధములు

కొ. నరసింహాచారిగారు

౧ ఆయుధములు

బౌద్ధయుగమునాటి ఆయుధములును యుద్ధోపకరణములును ఆకాలపుజనుల నాగరికతావిశేషములను, యుద్ధనైపుణ్యమును వెల్లడిచేయదగియున్నవి. మఱియు నివి ఈ కాలములోఁ జూడ నుపయోగములో నుండుట వారికీర్తి నినుమడింపఁ జేయుటయే.

పటము ౧



కత్తులు వంకరగానుండి, 1 పటము "అ"లో వంపునట్లు వాదర కలిగియున్నవి. కొన్ని కత్తులు సాధారణముగా వంకర లేక యున్నవి. 2 పటము "ఛ" పూర్వపు ఒరకత్తిని తెలియఁజేయుచున్నది. దాని పిడియందుగల పనితనము చిత్రకళా కౌశలమును జూపుచున్నది.

బాకులు 1 పటము "ఇ" పూర్వము సర్వసాధారణముగానుండిన ఆయుధములు.

1 పటము "ఉ" పూర్వము రాక్షసులుపయోగించుకత్తులను తెలియపరచుచున్నది.


1 పటము "ఈ" పరశువు లేక గండ్రగొడ్డలి. ఇదియు సాధారణమైన ఆయుధముగా నుండినది.

1 పటము "ఊ" కురుచగానుండు బల్లెములు వీటికి కడివైపు పెద్దగుబ్బ లున్నవి.

1 పటము "ఎ" పొడుగైనబల్లెము. కొన్నిసమయములలో దీనికే పతాకములనుగూడ కట్టుట కలదు.

చీనా, టిబెట్టు మొదలగు పాశ్చాత్యదేశములలో మిక్కిలి ముఖ్యమగు చిహ్నముగాను, ఇంద్రునియొక్క ఆయుధముగాను నుండు "వజ్రము" పూర్వకాలపుయుద్ధభటులు వాడు ఆయుధము (1 పటము "ఌ") గాగూడ నుండినది. శ్రీకృష్ణుని ఆయుధవిశేషమగు "చక్రము" (1 పటము "ౡ") కూడ వాడఁబడుచు వచ్చినది. దీనికిచుట్టును వెలివైపు వాదరఁ గలిగియున్నది.

పటము ౨




కేడెములు లేక డాళ్లు

కేడెములు సామాన్యముగా వలయ, చతుర్భుజ, త్రిభుజాకారములుగలిగియున్నవి. అన్నియు లోవైపు పల్లముగా(తాబేటిచిప్పవలె) నున్నవి. 2 పటము "క, ఖ,గ,చ" ల పైన వింతయగు వికారరూపములు చిత్రింపఁబడియున్నవి. చతుర్భుజాకారము లగు కేడెములు పొడ వెక్కువయై పిలువంపుగా నున్నవి. వీటికిఅంచులయందు (2 పటము "ఖ, ఘ,") పట్టుకుచ్చులు అలంకారము కట్టబడియున్నవి 2 పటము "గ"

చిత్రమగు చిహ్నములతో గూడి యున్నది.

కత్తియు డాలును తోలుపట్టాకు గట్టబడి భుజమున వ్రేలవేయుట కనువగుమాదిరి 2వ పటము "ఘ" లో చూపఁబడియున్నది. కొక్కులు తగిలించుమాదిరి పూర్వమున్నమాదిరియే ఇప్పుడును ఉన్నదని ఈచిత్రమునుండి తెలియనగును.

పటము 3



వింట్లు

వింట్లు రెండువిధములు. 3 పటము "క" ఒకటేబద్దను గలిగియున్నది. 3 పటము "ఖ" రెండుగాని మూడుగాని బద్దలను కట్టి రెండు వంపులు వచ్చునట్లు చేయఁబడియున్నది.

వేత్రములు మొదలగు పరికరములు.

కోలలు, వేత్రములు, బల్లెములు, (3 పటము "గ,ఘ") పూర్వపుయుద్ధభటులఆయుధములలో జేరినవే.

వేత్రములు 3 పటము "ఘ" వెండి, బంగారు మొదలగు విలువగల లోహములలోఁ గూడఁ జేయబడి, మంచి చెక్కడపుబనితనమును జూపుచున్నవి.

పతాకములు సాధారణముగా చిత్రవర్ణములు గలిగి యుద్ధవీరుల కుత్సాహదాయకములై యున్నవి.

3 వ పటము "చ, ఛ," అంకుశములు చిత్రములు. భారత యుద్ధములో భీముని హాస్తమునలంకరించి దుర్యోధనునిగర్వము నడచిన గదయు (3 వ పటము "జ,") బుద్ధయుగములో నుండియున్నది. ప్రస్తుతము దీనిని బోలు లోడీల (Clubs) ను యుద్ధములలో నుపయోగింపక పోయినను, వ్యాయామము సలుపువారు చేతిం ద్రిప్పుట నభ్యసించుట కుపయోగించుచున్నారు.






చుక్కలు

దేవులపల్లి వేంకటకృష్ణ
శాస్త్రి, బి. ఏ.,

మింటనెన్నటొ మెఱయు చుక్కలఁ
గంటిఁ జూచితిఁ గాంక్ష లూరఁగఁ
గాంక్ష లారినకొలఁదిఁ జుక్కలె
కాంచి బ్రదుకే గడపితిన్.
చేతి కందవు పూలకొఱకై
చేయి చాపక చేత కోరక
దూరముగ లే వంపు వానిని
దూచి వదలితిని.
మింటఁ జుక్క లస్పృశ్యమాయెను
చేతికందవు పూలు వాడెను
సారహీనపు జీవితమునఁ
గోరికలె మిగిలెన్.
పక్షివలె నాకాశ నిర్మల
పథవిహార స్వేచ్ఛఁ గోరితి
పక్షములు లేవం చెఱుంగక
ప్రాకులాడుచుఁ జొగిలితిన్.
ముగిసిపదనె నా కోర్క్ల బ్రదుకిటు
మూఁడునాళ్ళకె ముక్కలాయెను
మోడు బ్రాఁకై పూవుకుండగ
వాడిపోలిన జీవము.
తళుకు బంగరు తారలేలా?
తలపు మీఁటిన తలఁపు లేలా?
వలచి పొందఁగ గగనకుసుమములు
కలవె జీవితము?


ప్లే ౧౩

వేళావలీరాగిణీ



శ్లో. సంకేతదీక్షాం దయితేన దత్వా విలప్యతీ భూమిగ మంగకేషు;
ముహుః స్మరంతీ స్మర విష్ణ దేవం వేళావలీ నీలసరోజకాంతిః.

పదమంజరీ రాగిణీ



శ్లో. వియోగినీ క్లాంతవిశీర్ణగాత్రా, స్రజం వహంతీ వపుషాచ పుష్పాః;



కాశీనాథుని భైరవమూర్తి గారు

శ్లో. వందే వాగ్భవ మైందవాత్మసదృశం వేదాదివిద్యాగిరో
భాషా దేశసముద్భవాః పశుగతా శ్ఛందాంసి సప్తస్వరాన్,
తాళాన్ పంచమహాధ్వని ప్రకటయ త్యాత్మప్రసారేణ య
త్తద్బీజం పదవాక్యమానజనకం శ్రీమాతృకే తే పరమ్.

కిందటి సంచికయందు నిరూపింపబడిన విధుల ననుసరించి చేయబడు గానముగూడ, సద్వినియోగార్థ ముపయోగింపబడవలెననిన, భక్తియుతము కావలె ననిరి. లేనిచో సన్మార్గసాధనమగుట దుష్కరమనిరి. భక్తియనగ త్రికరణశుద్ధిగ ననగా మనోవాక్కాయకర్మలను నీశ్వరు నారాధించుటయే.

శ్లో. అంకోలం నిజబీజసంతతి రయస్కాంతో
పలం సూచికా, సాధ్వీ నైజవిభుం లతా
క్షితిరుహం సింధు స్సరిద్వల్లభమ్; ప్రాప్నో
తీహ యథా తథా పశుపతేః పాదార
విందద్వయం, చేతోవృత్తి రుపేత్య తిష్ఠతి
సదా సా భక్తి రిత్యుచ్యతే.

(శ్రీశంకరాచార్య విరచిత శివానందలహరీ)

అట్టిభక్తిచే నాయాయింద్రియముల నీశ్వరాయత్తముల జేయుటయే ముఖ్యమని శ్రీశంకరులవారు నిరూపించిరి.

శ్లో. మన స్తే పాదాబ్జే నివసతు వచః స్తోత్ర
ఫణితౌ, కర శ్చాభ్యర్చాయాం శ్రుతిరపి
కథాకర్ణనవిధౌ; తవ ధ్యానే బుద్ధి ర్నయ
నయుగళం మూర్తివిభవే, పరగ్రంథాన్
కైర్వా పరమశివ! జానే పరమతః.

(శ్రీమచ్ఛంకరాచార్యకృత శివానందలహరీ)

ఇటులనే శ్రీత్యాగరాజస్వామి శ్రీరామధ్యానతత్పరులగుటకై వేడుకొనియున్నారు.

ఖరహరప్రియ - త్రిపుట

ప. ప్రక్కల నిలబడి గొలిచే ముచ్చట బాగా దెలుపరాదా.

అ. చుక్కలరాయని గేరు మోముగల
సుదతి సీతమ్మ, సౌమిత్రి, రాముని కిరు-
ప్రక్కల.
చ. తనువుచే వందన మొనరించుచున్నారా?
చనువున నామకీర్తన సేయుచున్నారా?
మనసున దలచి మైమరచి యున్నారా?
నెనరుంచి త్యాగరాజునితో హరిహర
విరా లిరు-ప్రక్కల.

మఱియువారు "సంగీతశాస్త్రజ్ఞానము సారూప్యసౌఖ్యదమే మనసా" (ఇది ప్రథమసంచిక యందు ముద్రితము) అని చెప్పియున్నను మరి యొకచో భక్తియుతమగునేని సన్మార్గసాధన మగు ననిరి.

ధన్యాసి - ఆది

ప. సంగీతజ్ఞానము భక్తివినా సన్మార్గము
గలదే? మనస!
అ. భృంగి, నటేశ, సమీరజ, ఘటజ, మా-
తంగనారదాదు లుపాసించు సంగీత.
చ. న్యాయాన్యాయములు దెలుసును, జగ
ములు, మాయామయమని దెలుసును,
దుర్గుణ, కామజాదిషడ్రిపుల జయించెడి
కార్యము దెలుసును త్యాగరాజునకు-సం.

అనగా సంగీతానుభవము గల్గియున్నను దాన భక్తి చేరనిదే గానమున కుద్దేశింపబడిన పరమసాధనమగు నట్టియు, చిత్తైకాగ్రతా మూలకమగు నట్టియు, మోక్షప్రాప్తికి సోపానమును బడయజాలరు. దీనికి దార్ఖాణముగ పాశ్చాత్యాధునికభీము డన బరగు శాండోయనువారు తమ శరీరవ్యాయామవిధులందు, నొక్కొక్క కండరమునకును దాని యభివృద్ధికై నియామకమగు పరిశ్రమ నొనర్చునపుడు, సంపూర్ణసాఫల్యము నొందవలె నన్న తనచిత్తమును నాయాకండరప్రదేశ మందు నిల్పవలెనని వక్కాణించియున్నారు. మనస్సు నన్యథా యుంచి శారీరవ్యాయామము చేయుచో సంపూర్ణసార్థక్యము లేదనిరి. అట్లే ఏపనియందైనను చిత్తైకాగ్రతయే ముఖ్యము. చిత్తము ప్రమత్తమైనచో కార్యసాఫల్యము నందుట దుర్లభము. గానమునకును ముఖ్యసార్థక్యము మనసు నిల్పుటయే యనిరి.

అభోగి - ఆది

ప. మనసు నిల్ప శక్తి లేకపోతే
మధురఘంట విరుల పూజేమిచేసును?
అ. ఘనదుర్మదుడై తా మునిగిన
కావేరి మందాకిని ఎటు బ్రోచును?-మ
చ. సోమిదమ్మ సొగసుగాండ్ర గోరిన
సోమయాజి స్వర్గార్హుడౌనే?
కామక్రోధుడు తపమొనర్చిన
గాచి రక్షించునే? త్యాగరాజనుత– మ.

అని నుడివియున్నారు. కాని మనసు నిల్పుటనిన సన్మార్గమున నేకాని, దుర్మార్గమున గాదనిరి. అనగ చౌర్యజారత్వాదిపాపకర్మలం దాసక్తిం దగుల్కొనియెడు చిత్తైకాగ్రతవలన చెడుగే కాని మంచి లేదు. గానమునకు పరమమిత్రమైన ముక్తిసాధకమగునట్లొనర్చునట్టిది భక్తియే. అట్టిభక్తి నవలంబించి, అంతరింద్రియ బహిరింద్రియముల నిగ్రహించి సమర్పించి యీశ్వరారాధనమందు గానముచేసినచో గానమునకు ముఖ్యోద్దేశమగు జీవేశ్వరైక్యకారణమును సచ్చిదానందసంధాయకము

నగుచున్నది. యిట్టిది భక్తియుత గానము. దీనిని శ్రీ త్యాగరాజస్వామివా రిట్లుపాడిరి.

నవరస కన్నడ - రూపకము

ప. నినువినా నామ దెందు-నిల్వదే శ్రీ హరి! హరి!-నిను.

అ. కనులకు నీ సొగసెంతో - కమ్మియున్నది గనుక-నిను.

చ. నీదుకథలు వీనులందు - నిండియున్నది-రామ, శ్రీద! నీనామము నోట - వెలిగి యున్నది గనుక రామ-నిను.
నేను ఎచట జూచినను నీవై యున్నది-రామ,భానువంశతిలక! నీదు-భక్తు డనుచు పేరుగనుక-నిను.
కపటమా మాటలెల్ల కమ్మనై నది-నాదు, తపముకొరకు ఫలము నీవే, త్యాగరాజ సన్నుత-నిను.

కం. ఇందు గలఁడందు లేఁడని
సందేహము వలదు చక్రి సర్వోపగతుం
డెందెందు వెదకి చూచిన
నందందే కలఁడు దానవాగ్రణి! వింటే.
(భాగవతము)

అనునట్లు త్యాగరాజస్వామి తనమనసు నర్పించుటచే నీశ్వరుని స్థావరజంగమములం దంతటను జూచుచు నానందవారాంనిధియం దునిమగ్నుడౌట గమనింప నగును. ఇట్టిభక్తి యను సామ్రాజ్య మబ్బినవారిసందర్శనమాత్రమే పరమానందదమని నుడివియున్నారు.

శుద్ధబంగాళ - ఆది

ప. రామభక్తి సామ్రాజ్య మేమానవులకబ్బెనో మనస!

అ. ఆమానవుల సందర్శన మత్యంత బ్రహ్మానంద మే మనస! రామ.

చ. ఈలాగని వివరింపలేను చాలా స్వానుభవ వేద్య మే, లీలాసృష్టజగత్త్రయమున కోలాహల త్యాగరాజనుతుడౌ - రామ.

అని పాడియుండుటయేకాక అటువంటి మహనీయ మూర్తుల వివరించి వర్ణింపుచు వందనము లర్పించియున్నారు.

శ్రీరాగము - ఆది

ప. ఎందరో మహానుభావు లందరికి వందనము-లెంద.

అ. చందురువర్ణునిఁ యంద- చందమును హృదయార - విందమున జూచి బ్రహ్మా-నంద మనుభవించువా-రెంద.

చ. సామగానమన వజలావణ్యధన్యమూర్ధన్యు-లెందరో.
మానసవనచరవరసంచారము నిలిపి
మూర్తి బాగుగ బొడగనెడువా-రెంద.
సరగున పాదములకు స్వాంత మను
సరోజమును సమర్పణము సేయువా-రెంద.
పతితపావనుడగు పరాత్పరుని గురించి, పర
మార్థమగు నిజమా - ర్గముతోను బాడు
చును సల్లాపముతో స్వరలయాదిరాగ
ముల దెలియువా-రెంద.
హరిగుణమణిమయ - సరములు గళమున,
శోభిల్లు భక్తకోటు లిలలో, తెలివితో
చెలిమితో కరుణ గల్గి, జగమెల్లను
సుధాదృష్టిచే బ్రోచువా-రెంద.
హొయలుమీర నడలు గల్గు సరసుని
సదా కనుల జూచుచును పులకశ-

రీడులై యానందపయోధినిమగ్నులై
ముదమ్మునను యశముగలవా- రెంద.

పరమభాగవతమౌనివర శశి-విభాకర సన
కసనందన-దిగీశ సుర కింపురుషకనకకశిపు
సుత నారద తుంబురు- పవనసూను బాల
చంద్రధర శుక సరోజభవభూసురవరులు,
పరమపావనులు ఘనులు శాశ్వతులు, కమ
లభవసుఖము సదానుభవులు గాక-ఎంద.

నీమేను నామవైభవంబులను, నీపరాక్రమ
ధైర్యముల శాంతమానసము నీవను వ
చనసత్యమున రఘువర! నీయెడ, సద్భక్తి
యు జనించకను దుర్మతములను, కల్ల
జేసినట్టి నీమది, నెఱింగి సంతతంబునను గుణ
భజనానందకీర్తనము జేయువా - రెంద.

భాగవత రామాయణగీతాది శ్రుతిశాస్త్ర
పురాణపు, మర్మములౕ శివాదిషణ్మత
ముల - గూఢములౕ ముప్పదిము-క్కోటి
సురాంతరంగముల భావంబుల, నెఱిగి భావ
రాగలయాదిసౌఖ్య,ముచే చిరాయువు గ
లిగి నిరవధిసుఖాత్ములై, త్యాగ-రాజాప్తు
లైన వా- రెంద.

ప్రేమ ముప్పిరిగొనువేళ నామము దలచువారు
రామభక్తుడైన త్యాగరాజనుతుని నిజ
దాసులైనవా- రెంద.

ఇట్టి మహనీయులకు వందనమర్పించుచు శ్రీ త్యాగరాజస్వామి భక్తియుతగానోపాసకుల వివరము నిచ్చియున్నారు. దీని ననుసరించి గానము నుపాసించియుసేవకులు తరించినట్లు గమనింపనగును. భక్తియుతగానము ; ఇట్టిది పరమోత్కృష్టదశయం దుండవలసినదిగా ముఖ్యోద్దేశము. ఇయ్యది వైష్ణవస్థితినంది హీనజాతి వారైనను భక్తిసహితముగునేని యనుష్ఠించువారిని సన్మార్గావలంబకులుగనే చేయుననుట సర్వవాదాంశము. కాని నానాటికి గానమునకును భక్తికిని విరోధము ఘటించి యనేక శృంగారరసప్రధానములగు జావళీలు మొదలగువాటిని కల్పించి శృంగారరసప్రవాహోద్వేగ జనితాగాధావర్తముల ముగ్గి, వెలువడ మార్గము గనుటకేని యిచ్చ జనింపకయు, జనించియు గానకయు, నధఃపతనమొనరించుటచే, నీగానముయొక్క మొదటి యుద్దేశ మడుగంటిన దనవచ్చును. ఇట్టిహీనదశ అధునికగాయకోత్తమోపాసితగానమునకే యనదగును. హీనజాతులందును గొంతయైనను గానము భక్తియుతముగ గననగును. ప్రతిగ్రామమునందును "రామయ్య నీనామమెంతరుచిరా" అనుచు బాడుచు నాడుచు తన్మయత్వము బొందువారిని గననగును. గాని గాయకులన్ననో పిడేలువాద్యకుడు మార్దంగికునితో, మార్దంగికుడు గాయకునితో, గాయకుడు తాళము వేయువానితో, పరస్పరము కరాకరి, బాహాబాహి, కేశపాశము లూడిపోయి అవస్థపడి పోరాడుచున్నట్లు గాననగునేకాని, పాడుచున్న పాటయొక్క-భావము నెరుగుటకాని, దాని ననుభవించుట గాని తనచిత్తమున నాభావమును గల్పించి యారాధించుటగాని యేదియును గానరాదు. హాయి హాయియని శ్రోతలు తలలూచుటయు గనుచున్నాము. ఇదియు గొంతమేలే. గాయకుడు "జారచోరశిఖామణి" యను బిరుదము

నకు గురియగు కొంతయు శోచనీయము. దీనికి ముఖ్యకారణము, యీగానవిద్య నిపు డుపాసించువారు విశేషముగ వేశ్యాంగనలగుటయు నగును. ఏలనన వారికి తగిన ప్రోత్సాహ మున్నదిగనుక. శృంగారరసభూయిష్ఠమగు గానమునే వా రుపయోగించుట, వినువారి నాకర్షింపుటచే, వృత్తియగుడు వారి ముఖ్యోద్దేశము. ఇదిమిగులననర్థక మగుచున్నది. ఇదిగాక వివాహాదిసందర్భములందును, దేవతాద్యుత్సవాదులందును, దేవతాదర్శనమునకన్నను, దేవునివిగ్రహ ముండు తావునకన్న, ఆవిగ్రహముతో నూరేగు వేశ్యాంగనాసమీపమున నెక్కుడు జనసమూహము గానవగును. భక్తికై దేవతాదర్శనమునకు బోయి, బహువిధాలంకృతులై, శృంగారరసప్రధానులై, దేవతయందు చిత్తైకాగ్రతానిమగ్నులగుటకుమారుగ, నచట నటించు వేశ్యాద్యంగనాదర్శన, స్పర్శన, భాషణ, శ్రవణ, మననములం దదేకధ్యానపరాయణులై, దేవతారాధనమునకు దూరులై, కామాదిదేవతాలోలత్వమున చిత్తైకాగ్రతను సాధించుచున్నారనుట మిగుల శోచనీయము,నింద్యము. మఱియు గానము సర్వజనాకర్షణము. అందు శృంగారమిశ్రమయిన మఱియు పామరులకేగాక పండితులనుగూడ సమ్మోహనము. (అనగ క్షేత్రయ్యగారి పదములు మొదలగునవి ఇందు చేరవు.వివరము ముందు వ్రాయబడును). దీనికి తార్కాణముగ భక్తి వినా సంగీతఫలమునకు శ్రీత్యాగరాజస్వామివా రిట్లు చెప్పియున్నారు.

ఉదయరవి చంద్రిక - ఆది.

ప. ఎంత నేర్చిన, ఎంతజూచిన
ఎంతవారలైన, కాంతదాసులే.
అ. సంతతంబు శ్రీకాంత స్వాంత సి
ద్ధాంతమైన మార్గ-చింతలేనివా-రెంత.
చ. పరహింస పరభామా న్యధన పరమానవా
పవాదపరజీవనాదుల కనృతమే-భాషించెద
రయ్య! త్యాగరాజనుత-ఎంత

దీనినిబట్టి ఎట్టివారైనను కామాదిలోభులగుటచే శృంగారరసయుతమై మఱియు నంగనానుణిసాభినయముగ నాట్యమాడుచు గాన మొనరించిన జనుడు పడిపోవుచున్నాడు. ఇట్టిది హీరికి బోధించుగురువులగు నాధునిక గాయకులకు పై బిరుదము నారోపింపబడినదనిన నాక్షేపణ ముండదు. కాని దీనికి బాసి తప్పించుకొనినవారుమహనీయులుబహుకొలదిమంది నూటికొక్కరు వేయికొక్కరు మాత్రము లేకపోలేదు. వారికి వందనశతములు. "బ్రహ్మకైన బుట్టు రిమ్మతెగులు" అనినట్లు సామాన్యగాయకుడు నిప్పు డిట్టిదురవస్థకు లోలుడు గావలసివచ్చుచున్నాడు. ఇయ్యది గానము భక్తివిరహితమగుచో మాత్రమే గాయకుల కిట్టి దుస్థితి చేకూర్చునది. కాని భక్తియుతగానము మాత్రమట్లుగాక యుపాసకుని పరిశుద్ధునిగ నొనర్చుననియు నందు గల్గు నానందము వర్ణనాతీత మనియు శ్రీత్యాగరాజస్వామివారిట్లనిరి.

కాపి - ఆది

ప. ఇంతసౌఖ్యమని నేజెప్పజాల
ఎంతో ఏమో ఎవరికి దెలుసునో?

అ. దాంత! సీతాకాంత! కరుణా
స్వాంత! ప్రేమాదులకే తెలుసునుగాని-ఇం
చ. స్వరరాగలయసుధారసమందు
వరరామనామమనేడు కండ చ
క్కెర మిశ్రము జేసి భుజించు శం
కరునికి తెలుసును త్యాగరాజవినుత-ఇంత
"స ఏవ శంకరో వేత్తి సమగ్రం వేత్తి నాపరః"

ప్రస్తుతమున వ్యవహరింపబడుచున్న మనగానము దాని ముఖ్యసార్థక్యసాధనమును గోల్పోవుటయే కాక తద్వ్యతిరిక్తమగు దీనదశ నందియున్నది. ఇట్టితరుణముననే "సంభవామి యుగేయుగే" యనునట్లు శ్రీత్యాగరాయలు మొదలగు వాగ్గేయకారకభక్తాగ్రేసరు లుద్భవిల్లి భక్తిరసప్రధానములగు గేయముల రచించి తమ రుత్తీర్ణులగుటయే కాక, పండితపామరజనులందరి నుత్తరింప జేయుటకై పాడియుండిరి. వీరి యుద్దేశము ననుసరించి గానమును భక్తిరసముతో జేర్చి పాడుభక్తజనులకు నైహికాముష్మికములు కరతలామలకములై యొప్పారుననుట నిర్వివాదాంశము. ప్రతిమనుజుడును దనయంతరాత్మ సరియని బోధించిన రీతి సాధించి మెలగింపబూనుట ముఖ్యకర్తవ్యము. ఈతీరున ఆత్మ బోధించినరీతిని తనమనసు ఆచరించునట్లొనర్చ సాధించుటకు ముఖ్యసాధనము భక్తియుతగానమే.

శంకరాభరణము - ఆది.

ప. స్వరరాగసుధారసయుతభక్తి
స్వర్గాపవర్గమురా - ఓమనస.
అ. పరమానందమను కమలముపై
బకభేకము గలిగియేమి- స్వర!
చ. మూలాధారజనాద మెరుగుటే
ముదమగు మోక్షమురా
కోలాహలసప్తస్వరగృహముల
గురుతే మోక్షమురా ఓమనస. -స్వర.
బహుజన్మములకు పైని జ్ఞానియై
బరగుట మోక్షమురా
సహజభక్తితో రాగజ్ఞానసహితుడు
ముక్తుడురా ఓమనసా! -స్వర.
మద్దళతాళగతులు తెలియక నే
మర్దించుట సుఖమా?
శుద్ధమనసు లేక పూజచేయుట
సూకరవృత్తిరా ఓమనసా! -స్వర.
రజతగిరీశుడు నగజకు దెల్పువ్వ
రార్ణవమర్మములు
విజయముగల త్యాగరాజు కెఱుకే
విశ్వసించి తెలుసుకో ఓమనసా! -స్వర.

దీనిని గమనించి గానముచేయుటచే గాయకు లుపాసించవలసినవిధు లుద్బోధితములగుచున్నవి. అట్లు గానము భక్తియుతము గావలెనని పెద్దలయుద్దేశము గావున నిట్లారాధించి గాయకులు తమచెడుబిరుదమును మాపుచేసికొనుటయు నైహికాముష్మికముల నందుటయు సుకరము.

ఇందు హిందోళ యనురాగమునకును దత్ పంచరాగిణులకును ధ్యాన శ్లోక రూపపటములు ముద్రితములు. వాటి వివరము:—

హిందోళ రాగము.

శ్లో. హిందోళికా(=హిందోళము)రిథత్యక్తా
సత్రయఃకథితో బుధైః, మూర్ఛానాం శుద్ధ
మధ్యాస్యా దౌఢవః కాకలీయుతః.

శ్లో. నితంబినీ మందతరంగితాసు డోలాసుఖేలా సుఖ మాదధానః, సర్వః కపోతద్యుతికా మయుక్తో హిందోళరాగః కథితో మునీంద్రైః. దీనికిస్వరము 'సగమపనిస'

రాగరూపము:— పీతాంబరములను రత్నయుష్ణీషమును ధరించి, కాంచనదేహకాంతి గల్గి మన్మథుడను నాహ్వాయమంది, హేమడోలికయందు మిగుల శ్రావ్యమగు కంఠస్వరమున బాడుచున్నట్లు గలదు. భార్యలు మహోత్సాహులై యాతని యందే మోహపరవశలై ఎల్లప్పుడు సేవరకై యాతని జుట్టి యుందురు. ప్రాతస్సాయంకాలములందు గేయము.

వేళావళీ = బిలావల్ = బిలహరి

శ్లో. ధైవతాంశ గ్రహన్యాసః పూర్ణా వేళావళీ తథా; భైరవీ మూర్ఛనా జ్ఞేయా రసే వీరే ప్రయుజ్యతే.

శ్లో. సంకేతదీక్షాం దయితేచ దత్వా వితన్వతీ భూషణ మంగకేషు; ముహు స్స్మరంతీ స్మర మిష్టదేవం వేళావలీ నీల సరోజ కాంతిః. పాఠాంతరము (శివతత్వరత్నాకరం) 'వితన్వతీ' యనుటకు "నితంబినీ", యనియు "స్మరం" అనుటకు "స్మృపం" అనియు గలదు. దీనికి స్వరము:—'ధని సరిగమపధనిస, ధనిసరిగమపధ.'

రాగరూపము:—

విద్యుల్లతా భాతిదేహకాంతిగల్గి, రక్తాంబరములను నల్లని మేలిముసుగును ధరించి ద్వాదశవిధము లగు భూషణముల నలంకరించి కొని సాంకేతికస్థలమునందు, సర్వమునుమరచి, తనవిభునిరాకకై ప్రతీక్షించుచున్నట్లుగాని దర్పణమందు తన ముఖమును జూచుకొనుచున్నట్లుగాని గానవగునని కలదు. ఉదయాది ద్వితీయయామమున గేయము

రామక్రియా - రామకేలి - రామకలి

శ్లో. షడ్జగ్రహాంశ కన్యాసా పూర్ణా రామక్రియా మతా, మూర్ఛనా ప్రథమా జ్ఞేయా కరుణే సా ప్రయుజ్యతే. షడ్జగ్రహాంశన్యాసఋషభధైవతవర్జమని కొందరు, పవర్జమని మరికొందరు "శ్లో. ఋషభత్యక్తస్తుకైశ్చిత్తు కైశ్చిత్పంచమవర్జితా" ఇతి

శ్లో. హేమప్రభా భాసురభూషణాచ, నీలం నిచోళం వపుషా వహంతీ, కాంతే సమీపే పదమాశ్రితేపి, మానోన్నతా రామకిరీమతేయమ్ "పదమాశ్రితేపి" యనుటకు "కమనీయకంఠా" యని పాఠాంతరము. స్వరము:—'సరిగమపధనిస-సగమపనిస- సరిగమధనిస' అనిగలదు.

రాగరూపము:—

మహాగర్వభూయిష్ఠయై ఎల్లపుడును ప్రియునితో నలిగియుండుననియు, ఆమె సంతసము దయింప కాంతుడువచ్చి సఖులెంతవేడి ప్రయత్నించి విసివినను, తనకాంతుడు వచ్చి తన పాదములను ముద్దుబెట్టుకొను వరకును తృప్తినొందజాలదనియు గలదు. ఆవిభుడువచ్చి పాదప్రణామమాచరించి తనను క్షమింపుమని మిగుల దైన్యముగ వేడికొనునట. ప్రాతఃకాల గేయము సంగవకాలగేయమనియు పాఠాంతరము.

దేశాఖ్ = దేశాఖ్య = దేశాక్షి.

శ్లో. షాడవ ఔడవః ప్రోక్తః సంపూర్ణశ్చ త్రిధా మతా; పీనే రసే వ్యంజితరోమహర్షా, నిరుధ్య యుద్ధే సవిలాసబాహుః, ప్రాంశుః ప్రచండా కిల ఇంద్రరాగా, దేశాక్షిరాగః కథితో మునీంద్రైః.

శ్లో. దేశాక్షీ షాడవా జ్ఞేయా నత్రయేణవిభూషితా, ఋషభే వారియుక్తాసా శార్ఙ్గదేవేన కీర్తితా. నిరుధ్య "సంబద్ధ" యని పాఠాన్తరము.

స్వరము - 'గమపధనిపగనిసగ, గమపధనిసరిగ.'

రాగరూపము:—

స్థూలకాయము గల్గియు సౌందర్యవతియనియు, నీలవస్త్రముల ధరించి, తనభర్త వద్దకు మరి యేస్త్రీనిగాని పోనీయక యాతని మిగుల ప్రేమించుననిగలదు. దేహపరిశ్రమ జేసిన యోధునివలె పురుషవేషధారిణియై, ఖడ్గపాణియై, యుద్ధసన్నద్ధునివలె కాన్పించునని మరికొందరు వర్ణించియున్నారు. ఉదయాది ద్వితీయయామమున గేయము. ప్రాతర్గేయమనియు గలదు.

రాగరూపము:—

పదమంజరీ - పటమంజరీ - ఫలమంజరీ.

శ్లో. పంచమాంశగ్రహన్యాసాపూర్ణాచ పదమంజరీ, ఋషభే మూర్ఛనా జ్ఞేయా రసికానాం సుఖప్రదా "ఋషభే" యనుటకు "హ్యాష్యకా" యనియు గలదు.

శ్లో. విరహోగినీ క్లాంతవిశీర్ణగాత్రా, స్రజం వహంతీ వపుషాచ శుష్కా, ఆశ్వాస్యమానా ప్రియయాచ సఖ్యా, సుధూసరాంగీ పదమంజరీయమ్.

"స్విన్నోత్కరా బద్ధవిలాసబాహు" అనియు "విధూసరాంగీ" యనియు, పాఠభేదములు. స్వరము:- పధనిసమప-సరిగమపమ-పధనిసరిగమప.

భర్తకై విరహవేదన నొందుచు శుష్కాంగియై, దేహతాపమున పుష్పమాలయు వదలియుండ, రేయుంబవళులు ప్రియునికై నిరీక్షింపుచు తదేకాయత్తచిత్తయై, మంచి యుడుపునైన, ధరింపనొల్లక యుండుననిగలదు. రాత్రి ప్రథమయామమున గేయము.

లలితా

శ్లో. రిపవర్జాచ లలితా ఔడవా సా త్రయా మతా, మూర్ఛనా శుద్ధమధ్యాస్యాత్ సంపూర్ణా కేచి దూచిరే; దేవతాత్రయ సంయుక్తా ద్వితీయా లలితా మతా.

శ్లో. ప్రఫుల్లసప్తచ్ఛదమాల్యధారీ, యువాచ గౌరోల్లసదాననశ్రీః; వనే శ్వసన్ దైవవశాత్ప్రభాతే విలాసవేషా లలితా ప్రదిష్టా.


"యువా...శ్రీః" యనుటకు "రుజాచ గౌరోత్పలలోచనశ్రీః", యనియు "వనేశ్వసన్" బదులు "విస్మరతా" "విలాసప్రదిష్టా" బదులు" యస్యాః పతి స్సాలలితా ప్రదిష్టా."

స్వరము:—'సగమపదనిస' అథవా- 'ధనిసరిగమద'

పాఠాన్తరము:—సగమపదనిస. దనిసగమద, యనియు గలదు. రాగరూపము:—

మిగుల సన్ననివస్త్రముల ధరించియుండుటవలన మిక్కిలి సౌందర్యవతియగు నామె మెరుగుతీవవంటి మైచాయగలదగు ననియు, మందహాసమున నొప్పి పూర్ణశశాంకుని గేరు వదనముగల్గి యుండుననియు గలదు. కొందరు భర్తృవిరహిణి యనియు. పుష్పమాలికాహస్తయై చేటిక యొక్కతె ప్రక్కను నిలువంబడియుండినట్లును వర్ణించిరి. ఉదయకాలగేయము. సాయంగేయమనియు పాఠాన్తరము.

ప్లే ౮౫




శ్లో. వీరే రసే వ్యంజిత రోమహర్షా, నిరుధ్య యుద్ధేసవిలాసబాహుః;
ప్రాంశుః ప్రచండా కిల ఇంద్రరాగా, దేశాక్షిరాగః కథితో మునీంద్రైః.




శ్లో. ప్రఫుల్లసత్పచ్ఛదమాల్యధారి, యువాచ గౌరోల్లసదానవశ్రీః;
వసే శ్యపక్ష దైవ్యశాత్ప్రిభాతే, విలాసవేషా లలితా ప్రదిష్టా.

హిందోళరాగము



శ్లో. నితంబినీ మందతరంగితాసు డోలాసు ఖేలాసుఖ మాదధానః,
ఖర్వః కపోతద్యుతికామయుక్తో హిందోళరాగః కథితో మునీంద్రైః.

రామకిరి రాగిణి



శ్లో. హేమప్రభా భాసురభూషణాచ, నీలం నిచోళం వపుషా వహన్తీ,
కాన్తే సమీపే పద మాశ్రితేపి, మానోన్నతా రామ కిరీ మతేయమ్.

ఆంధ్రకన్య

తురగా వేంకటరామయ్యగారు

రా రా! నందకుమారా!
  రాగలోకసంచారా!
గోపీహృదయవిహారా!
  కోమలజలదాకారా!
ఆయము నాశ్రయము లే
  యందమె? చలి యేటికి! నా
కాటుకకన్నీటియేటి
  కెరటముల జలకేళిఁ దేలఁ: రారా!
నేఁటిదె బృందావన! మే
  నాఁటిదొ! సొంపేమి మధుర
పరిమళాలఁ బొంగునాంధ్ర
  వనవీథుల విహరింపఁగ: రారా!
తుమ్మెద లానని పూవులు
  తోఁటలెల్ల వెదకి తెచ్చి
తేనెన రాల్గూర్చితి నీ
  తీయనికంఠానఁ దాల్పఁ: రారా!
కోయని తీయనిమామిడి
  గున్నల తోఁగఁబండిన
తొలిపండులవిందుకు మా
  తోఁటకు రా వేటికిరా: రారా!
ఆవులఁ బిదికినపొంగే
  యారని తీయనిపాలం
గొనుమఁ ద్రావుమఁ తాండవ
  కేళీలీలలఁ దేలఁగ: రారా!
ప్రాభాతసుమాంబువులం
  బదనగువలపుంగందము
చేతులారఁ బూసెద నా
  చెంతకు నీవింతనజల! రారా!
వేణుగానవీథుల నీ
  విశ్వము నాడింతువె! నా
వీణానాదసుధాలహ
  రీనవడోలల నూఁపెద! రారా!
ప్రేమపుఁదోఁటల బూసిన
  యామనిపూవులపానుపు
వలపుఁదరంగాల సుధా
  భరితకళలఁ దేలింపుదు! రారా!
తెల్లనిచల్లనివెన్నెల
  తెన్నులఁ బూఁదేరు నెక్కి-
మామోహానపుష్పలతా
  మందిరముల కాఁతిని: రారా!
తెల్లనివెన్నెలకాంతుల
  నల్లనయిన నీమూర్తిని
జగమెల్ల గ్రహించునసే
  నందేహము వలదువలదు: రారా!
పరునాలినిగాను రాచ
  కడఁతిని గా నసలె, నింద
పడ వోయీ! నాయంతనె
  వలచినకన్నెకు భయమే: రారా!
నినుఁ బూజింపఁగఁ బెంచిన
  నిరుపమానరాగసుమము
నంటక ముట్టక నింకే
  యంబుధిలోఁ బడవైతువు: రారా!
మాయామర్మము లేక న
  మాయికహృదయము నిచ్చిన
తెలుఁగుంగన్నియ నీలా
  వెలుఁగులఁ బెట్టుట మేలా: రారా!
అమ్మ నెఱుఁగ నయ్యనెఱుఁగ
  నసలే మెఱుఁగను లోకము
కన్నైన నీరూపమె
కన్నులఁ దాండవమాడును: రారా!

నేటి తెలుఁగు కవిత-ఒక మిత్రుని ఆందోళనము

సోమంచి సూర్యనారాయణ శర్మ గారు

కవిత్వతత్త్వము ననేకులనేకవిధములుగ నిర్వచించియున్నారు. ఎట్లైనఁ గవిత్వము భావావేశజన్యము. రసైకప్రధానము. అద్వైతి పరబ్రహ్మమగురీతిని భావనావశమునఁ గవి సర్వప్రపంచము దా నగును. చిత్రకారుఁడు ప్రకృతినిఁ జిత్రించి ముదముఁ గొల్పినట్లు కవియు స్వభావవర్ణనములఁ బాఠకులఁ దనియించును; కోకిల వసంతమును గానము చేసినట్లు పరమేశ్వరునిసృష్టివిలాసములఁ గీర్తించుచుండును; జాతుల నజ్ఞానాంధకార మలముకొని నప్పుడు తన యఖర్వప్రతిభాశక్తిచేఁ బ్రబోధించి విజ్ఞానచంద్రికలఁ బర్వఁజేసి ప్రజలనోడుడుపును. ప్రకృతిరహస్యమును వెల్లడించుటయే యాతనిపని. ఒరుల నిందాస్తుతుల నాతఁడు గణింపఁడు. మానవనిర్మితశాసనముల కాతఁడు కట్టువడఁడు. అట్టికవి మానవయత్నమువలనను, అభ్యాసబలమువలనను నగువాఁడు కాఁడనియు నాతనిశక్తి యీశ్వరాపాదితములే యనియు "కవిర్జాయతే నతు క్రియతే" యను సూక్తియే చాటుచున్నది.

తొలుతఁ దెలుఁగుకవులు అంతకుమున్నుఁ గల ప్రయోగముల నరసి సంస్కరించియు క్రొత్తవి చేర్చియు రసావేశము నీభాసలోఁ జిల్కరించవలెను. ఈ యాపద్యముల రూపముఁ గూర్పవలెను. ఈయక్షరగణబద్ధ మీ వృత్తము.' ఇట్లే యేవో భాషానిబంధనలను ఛందోలక్షణములను నేర్పరచిరి. వాని నన్నిటి నానాఁడే పాటింపక కవు లెవరియిచ్చవచ్చిన మచ్చున వారు పలుపోకలఁ బోయిరని యిప్పుడు ధీమంతులగు సోదరులు పరిశోధించి వ్యాసములమూలమునను ఉపన్యాసములమూలమును బోధించుచున్నారు. అట్టి సందర్భముల వాడుకలనేఁ గొన్నిటిని మనవారు నేఁడు మహాకవిప్రయోగములగుట సాధువులనెదరు. అట్లు కొన్నియుద్గ్రంథములు స్వతంత్రరీతుల బయలువెడలి యనేకవిషయముల విజ్ఞానవ్యాపకమునకుఁ గారణములైనవి. "నిరంకుశాః కవయః" అను లోకోక్తి పుట్టిన దట్టిహేతువులనేమో? భిన్నకాలికులగు నన్నయ శ్రీనాథాదు లితరలక్షణములవలన నుత్తమకవులేయని వారిని భాషాభిజ్ఞు లంగీకరించుచునే యున్నారు. ఆకవులనుబట్టియుఁ గొన్ని లక్షణగ్రంథము లవతరించినవి. తరువాత కొందఱుకవులు ఆయానిబంధనలను, కల్పనలను, ప్రయోగములనుగూడ నక్షరధర్మములుగా గ్రహించి యనుకరించి యంధపరంపరగాఁ గేవలశృంగారరసప్రధానములగు కావ్యములను లిఖించి యొకటిచదివిన నింకొకటి చదువ నక్కఱలే దనిపించిరి. ఆకాలముల బూతులబుంగలగు గ్రంథములును బయలుదేరకపోలేదు. అందులకును

వారిని నిందింపరాదు. అప్పటి మహీపతుల మెప్పించుటకు వా రట్లు చేసియుండవచ్చును. నాఁటివారి కవి రుచించియుండవచ్చును. అది యంతయుఁ గాలమహిమ!

ఇట్టి పరిస్థితులలో మామిత్రులు శ్రీ పొక్కులూరి లక్ష్మీనారాయణగారు 'నండూరి... మెట్టినాయెంకి' అనుశీర్షికతో నేటికావ్యరచనను నిరసించుచు గతసంచికలో వ్రాసిన లేఖను జూడ నవ్వు వచ్చినది. ఆంధ్రకవితామతల్లి స్వతంత్రవీథిని విహరించుచున్నదని వీరివిచారమైనట్లున్నది. ముందు చెప్పఁబడినట్లు కవిత యారీతినేగదా విలసిల్లవలసినది! ఆమెను బంధించుఛాందసు లెవరు? కవితకును స్వేచ్ఛ యుండఁగూడదా? కవితయన్న వీరిభావము వేఱగునెడల వీ రింత శ్రమపడవలసిన పనియే లేదు. 'మెట్టినాయెంకి' అనుపేరితో నొకరు వ్రాసినపాటను వీరు నిదర్శనముగాఁ గైకొనిరి. దానినే శీర్షికగాఁ జేసిరి. ఛందోనియమాదులు లేవని వీరి యాక్షేపణము. చాకలిపద్దును ఉత్పలమాలలో వ్రాసినయెడల వీరు సంతసింతురా? కవిత ఛందస్సు నాధారముచేసికొన్నదా? ఛందము కవితపై నాధారపడియున్నదా? కవితనుబట్టియేకదా ఛందస్సు బయలువెడలుట! అట్టిచో నొకకవి తనరచనకు ఛందమును దానే యేల నిర్ణయించుకొనఁగూడదు?

అందలిభావమును వివరింపఁ బనిలేదనిరి. భావమే లేదనియో అయ్యది యసభ్యమనియో వీరియభిప్రాయమైయుండును. కొందఱవిషయములలో నయ్యది కవిత్వ మనిపించుకొనఁజాలదఁట. లక్షణవిషయము ముందే చర్చింపఁబడినది. వీరిని రేచినది భావమా? కాదు. ఆ సంగతి వీరు చెప్పలేదు. రసమును గురించియేమైనా వీరి కసహ్యము?

వీరివాదమును ఖండించుట కాదిచట కావలసినది. వాదమే లేనిది ఖండించుటెట్లు? ఖండించువా రెవరు? సమరసభావ ముండవలెనుగాని యట్లుచేసి యంతము చేయఁగలరా? తుదకు వ్యక్తిదూషణలలోనికిఁ దిగుటా? ముఖ్యముగా నాకుఁ బ్రసక్తి కల్గించినది వీరి విమర్శనస్వభావము; తన్నిరంకుశత్వము. ఆ ఖండకావ్యకర్తగారే భారతి నదికు రెండుమారు లలంకరించిరఁట. రెండుమారులే కాదు. అనేకసారు లలంకరించిరి. భారతిపత్రికలో వారు వ్రాయఁగూడదనియా వీరియభిప్రాయము? కానిచో భాషాయోష నలంకరించుట కవిబాధ్యత కాదా? ఒక్కవారే కాదు. పలువు రలంకరించిరి. పలువెలుఁగుల భూషణములచే నలంకరించిరి. ఇప్పుడే కాదు. శతాబ్దుల క్రిందటనే బయలువెడలినపాటలను, పదములను, దరువులను, కృతులను వినరో వీరు? అట్టి రచనలను కవిత్వమనరో పెద్దవారు?

రసలోలుఁ డగు కవి యొక్కొక్కయెడ నొక్కొక్కరసమునుఁ బ్రదర్శించుచుండును. దుర్నీతిబోధకము సంఘబాధకము కానంత వఱకు నట్టి రచనలను గర్హింపవలసిన పని యేమి? దాన వాఙ్మయమునకు గల్గునష్టమేమి? బంకబూతులను బంధపద్యముల నల్లిన నుపయోగమేమి?

'ఇట్టి వెఱ్ఱిశృంగార రసప్రధానఖండ కావ్యములం దలంపకేలొకో' అని వీరు, ఆంధ్ర శృంగార ప్రబంధముల మచ్చునకేని లేకుండ మంటఁబెట్టవలె ననిరట యెవరో, ఆ విమర్శకులను హెచ్చరించుచున్నారు. ఇందలిరసము వీరేవగించుచున్న బ్లిండుమూలమునఁ దేటపడినది. శుద్ధప్రణయరసమును గవియైనవాఁడు చిత్రింపకుండెనా? దీనిని చిత్రపటములు ప్రదర్శింపఁగూడదఁట. వీరు గొప్పసంస్కారమును గోరుచున్నారు. విపరీతమైనసంస్కారమనుట నిజమునకు దూరమా? వీరికోరిక ప్రకారము చాలదూరము పోవలసివచ్చును. అజంతో చిత్రరుచులవంటి యనేకప్రాచ్యకళలను నాశము చేయవలసివచ్చును. వాఙ్మయమునుండి చాల గ్రంథములఁ దొలగింపవలసివచ్చును.

ఇంతటితో వీరు తృప్తినొందక కవిగారు వెంకిని, వెంకి భారతిని విడువఁజాలకున్నారు కాఁబోలునని యెకసక్కెము ప్రయోగించిరి. అది కవిగారిమాట యటుండఁ బాఠకులకే కటువుగాఁ దోఁచుచున్నదని నా యభిప్రాయము. నామట్టునకు నాకవి యసభ్యముగఁ దట్టుచున్నది. వెంకిపేరును విడిచినమాత్రమున వీరికి శాంతిజనించునా? వీరిహితోపదేశము విని విడువఁదలఁచు కొనిరేమో కవిగారు! వీరెంత యాగ్రహపడినను కృపావల్లి భారతిమతల్లి నెట్లు తిరస్కరింపఁగలదు?

"కాటుకకంటి నీరు చనుకట్టుపయింబడ నేలయేడ్చెదో
కైటభదైత్యమర్దనుని గాదిలి కోడల! యోమదంబ! యో
హాటకగర్భురాణి! నిను నాకటికిం గొనిపోయి యల్ల
కర్ణాటకిరాటకీచకుల కమ్మఁ ద్రిశుద్ధిగ నమ్ము భారతీ!"

అని పరమభాగవతోత్తముఁడు పోతన యుభయవాక్యము పల్కినటు లట్టి యకృత్య సమయములఁగాని యేపల్కులతోఁ గీర్తించిన నామె యలరదు? తనయునుఁగు బిడ్డల మృదువాక్యములను దల్లి రోసిపుచ్చునా?

క్రమము దప్పి యట్టిరచన లొనర్చువారు ముందువెనుకల నతిరసంకేతములుగల విద్వాంసులు సాహితీవిశారదులు నట! వారు చేయురచనలను—భారతి విడువక చేపట్టుచున్నరచనలను—నక్రమమార్గమునకుఁ దెచ్చుటకు వీ రెట్లు విమర్శించుచున్నారా? వారేదో వహించిరన్న స్వేచ్ఛను వీరు సహింపలేక భంగము చేసెదరా?

ఇంక నొక వాక్యముతో శ్రీలక్ష్మీనారాయణగారి విమర్శనము పూర్తియైనది. "అబ్బబ్బా! కొన్ని కవనంబులు వమనంబులు దెచ్చుచున్నవి". అట్టికవనమున ముఖ్యమైనదానిని గదా విమర్శకులు ముందుంచిరి. అంతకన్న వీరికి వమనంబులు దెచ్చునదియుండదు. పాపము! దానిపై వీరికున్నయసహ్యాభావము నంతయు నిందులో వెడలఁగ్రక్కిరి. ఇంకనైన శాంతింతురా వీరు? అనఁగా వీరివ్యాసమున నుదహరింపఁబడిన పాట మీ కంత మోటుగాఁ దోఁచుచున్నదా?— కాదు— వమనములఁ దెచ్చుచున్నదా?

శ్రీవారు లోకానుభవము భాషానుభవము గలవారని వారివ్యాసమే చాటుచుండుటలేదా? పెద్దలగువారికి వేఱ విన్నవింపవలసినది లేదు. అభిప్రాయము భిన్నముగ నున్నప్పుడు నెల్లగింపవచ్చును. దోసములని తోఁచి

నవానిని విమర్శింపవచ్చును. తమకు నచ్చినయెడల నభిప్రాయము మార్చుకొనవచ్చును. కాని యేమిది? విమర్శనవికారమా? సంస్కారమా? సంస్కారతిరస్కారణమా? నిష్కారణనిగర్హణమా? మొదలు విద్వాంసుల కవనమును గూర్చి వీరికి యేవగలుగుచుండఁ దమలేఖ కట్టి ప్రత్యేకవ్యక్తినిందార్థసూచకమగు నామమిడుటా? భారతిని బెదరించుటా? ఇది యరసికజనసహజధోరణియో? ఎల్లలు నెట్లు విమర్శింపవలసినదో మాబోంట్లందఱకు మార్గదర్శకమా యిది? అని నాయట్టివాఁ డనవలసినదా? నారాయణా! నీకోడలు వాగ్దేవియెడఁ బ్రసన్నుఁడవు కమ్ము!

ఇంతదనుక నంటరానివాఁడు ననరానివాఁడు ననఁబడినవాఁడు నేఁడు సంఘమునందు సమాన ప్రతిపత్తిగౌరవములఁ బడయుచున్నాఁడు. దానికేమి? చుట్టలఁ గాల్చువారు వాతావరణమంతయు పొగధూమముతో నింపుచుండ సహించుట లేదా? మోటరుబండ్లవలనఁ జెలరేగు పెంధూళిని భరించుచు పాదచారులు ముక్కుమూసికొని పోవుట లేదా? ఇట్టిహింసయైనను ఆరచనలలో విమర్శకునిదృష్టికి దగిలెనా? లోకము స్వాతంత్ర్యవాయుపూరితమైయున్నదని వారే సెలవిచ్చిరే? ఎందుకీగందరగోళము? వృథాయాసము? భిన్నభిన్నరుచుల కన్నియు నవశ్యములే యగుచున్నవే? సమరసభావమును నవయుగనీతిని బ్రాజ్ఞులవలంబింపఁజనదా? ఎవరికిఁ బనికిరాని దేదైన దానియంతట నదియే నశింపదా? బుద్ధిమంతులు నసంబద్ధవివాదములతో గాలము గడుపుచున్నందులకు సిగ్గుపడుచు మిత్రులగు లక్ష్మీనారాయణగారియెడఁ గలచనవుపెంపున నిట్టియనర్థకలేఖనముల విరమించి సావధానమగు భాషాసేవఁ జేయఁబూనుఁడని వేడుకొనుచున్నాఁడ.

పూర్వానుసారిపండితకవిశిరోమణులయందలి సంపూర్ణగౌరవముతోనే యియ్యది వ్రాయఁబడినది. ప్రాచీనుల ప్రయోగములను వ్యాకరణాదినియమములను పాటించుచుఁ బద్యములు చెప్ప నేఁటిసమర్థుల నిందింపలేదు. ఛందోబద్ధముగఁ గూర్చినదే కవిత్వమని నూతనపథగాముల నిరసించి దూషణలలోనికి దిగువారి దురభిమాన దురహంకారములు పరిత్యాజ్యములని వెల్లడించుటే నాయుద్దేశము. నామిత్రులయాగ్రహమునకుఁ బాత్రమయిన యీఖండకావ్యమునందలి యుత్కృష్టభావముల నించుకేనియుఁ గాంచునటులఁ జేయగల్గనేమో యనునాసతో 'మెంకి' అనుపేరును గూడ మాని యీపద్యమును వ్రాయ సాహసించితిని. కవిగారును, పాఠకులును దోసఁగులను మన్నింపఁ బ్రార్థన.

చ. వెనుకటి జన్మమందునను ప్రేయసి! యెవ్వరవౌచునుంటిమో
యనఁగను వ్రీడచే నగుచు నద్భుతమందె; నిఁకెట్టి భావమునం
గనెదమొ ముందు చెల్వ! యనఁ గ్రక్కునఁదాఁ దెలఁబోయె; నింతిరో!
మన కిటు లెంతకాలమొ యమందసుఖంబుల నందుటన్నఁ గ
న్గొనలను బాష్పతోయమును గొబ్బున రాల్చె నదెట్టి ప్రేమయో. *

నేను

[ఒకరు]

జిలుఁగు వసనాల మణిమయోజ్జ్వలమనోజ్ఞ
కాంచనాంచితభూషణగణముఁ బూని
రాజవీథుల రతనాలరథము నెక్కి—
వెడలు నిర్జీవపాషాణవిగ్రహంబ
చిమ్మచీఁకటి పొగల నిశీథమందు
క్షుద్రమందిరాంతరజీర్ణకుడ్యతలము
లందుఁ గన్నులు మూసి, యానందశీత
యోగవిజ్ఞాన మబ్బిన యోజ, నెడలు
మఱచి కులుకు దివాంధమా! మెఱుఁగులో
చలువరాతి మేడల చెఱసాలలందుఁ [లుకు
దళుకు బంగారు నంకెళ్ళఁ దాల్చి, లోక
పాలకుని వోలె మురియు నో బానిసీఁడ!
ఓకుటిల పన్నగమ! చెవి యొగ్గి వినుఁడు!
ఏను స్వేచ్ఛాకుమారుఁడ నేను, గగన
పథవిహారవిహంగమపతిని నేను,
మోహనవినీలజలధిమూర్తి నేను,
ప్రళయఝంఝూప్రభంజనస్వామి నేను!

---

*[శ్రీనండూరి వేంకటసుబ్బారావుగారిచే రచింపబడిన "ఎంకినాయెంకి" పై అనుకూలముగను ప్రతికూలముగనుకూడ వ్రాయబడిన విమర్శనములను ప్రకటించితిమి. వారిపాటలలో భావసంపదయుండుట వలననే భారతిలో వానిని ప్రకటించితిమి. విమర్శకులును ప్రతివిమర్శకులునుగూడ పాటయందలి భావమును వివరింపఁబూనుకొనక అనవసరవిషయములలో తమ వాదకౌశల్యమును ప్రదర్శించిరి. ప్రాకృతజనుల జీవితమును రసవంతముగ వారికి సహజమగు భాషలో గేయరూపమున బ్రదర్శించి వారి కుత్తేజమును పాఠకులకు వినోదమును మానసికానందమును గూడ గూర్పనెంచు శ్రీసుబ్బారావుగారి ప్రయత్నము శ్లాఘ్యము. విమర్శనపాత్రమైనపాటలో నసభ్యతగాని యనౌచిత్యముగాని లేదని మావిశ్వాసము. ప్రాకృతజనులు ముందువెనుకల జీవితమును పారఁజూచికొని సంతోషవిచారాదిభావానుభవముల నొందు రసావస్థయే ఇందు యథోచితరీతిని బ్రదర్శింపబడినది. కాని పాఠకులయొక్క రుచిభేదములను ప్రదర్శించునను నూహతో మాత్రమే అనుకూలప్రతికూలవిమర్శనముల రెండిటిని బ్రకటించితిమి. ఈపాటను గూర్చిన చర్చను ఈపత్రికయందింతటితో విరమించుచున్నాము.]

సంపాదకుఁడు.

హిందూదేశమునందలి గోదుపరిశ్రమ

గోదును తయారుచేయువిధము దాని కగువ్యయము

వి. ఎస్. చిన్నస్వామిగారు, బి.ఏ., సూపరింటెండెంటు, గవర్నమెంటు గ్లూఫ్యాక్టొరి, మదరాసు.



గోదు పరిశ్రమాలయము

వస్తుసామగ్రిని తయారు చేయునపుడు మిగులు వ్యర్థపదార్థములను మరియొకదానికి ఉపయోగించుటకంటె పారిశ్రామిక ప్రపంచములో అభ్యున్నతి సూచకమగునది మఱియొకటి గానరాదు. అందు ఒకపరిశ్రమ దానికి గావలసిన ముడివస్తువులకు చర్మపరిశ్రమలోనివ్యర్థపదార్థములపై నాధారపడియున్నపుడు అది చాల నభివృద్ధి నొందినదనుట స్పష్టము. సంశ్లేషణద్రవ్య (గోదు) నిర్మాణమునకై చర్మములను చివ్వగా వచ్చు నిరుపయోగకరమైన పొలుసుపదార్థము జర్మనీ దేశమునకు విశేషముగా ఎగుమతి చేయబడుచుండెడిది. యుద్ధకాలమున వెల్లడియైన అనేక వాణిజ్యరహస్యములలో నిది యొకటి. ఒక్క చెన్నపురినుండియే యిపుడు లక్షరూపాయలకు మించియున్న కిమ్మతుగల యీపొలుసు పదార్థ మెగుమతి చేయబడుచున్నది.


దిగుమతి చేయబడుచున్న తక్కిన అన్ని రకములగోదులకంటె చర్మమునుండి చేయబడు గోదు గుణమునందు శ్రేష్ఠతరముగా నుండుటచే, పారిశ్రామిక శాఖవారు 1916 సంవత్సరమునందే, చర్మశాలలయందు ద్వితీయపరిశ్రమగా దీనిని తయారుచేయుటకు యత్నములు సల్పిరి.

తయారుచేయు పద్ధతి

చర్మశాలలలో దొరకు సీపాలను పదార్థము మొదట యంత్రసహాయమునను, తదుపరి రసాయనములవల్లను నీటిలో పరిశుభ్రము చేయబడును. నీటియందు కడుగబడిన యీపాలను గట్టిగా పదుమబడిన తరువాత యంత్రములలో (డ్రై డెస్సర్లలో) వేయబడును. అచ్చట నది ద్రవమై పరిశుభ్రముగా చేయబడి అవసరమున్నచో తెలుపుగా కూడ చేయబడును. క్రమక్రమముగా కాచుటవలన యీగోదు ద్రవము మార్పు చెందును గాన, నష్టమును బొంపొందించు పలుయంత్రముల (ప్రీహీటర్సు, ఫిల్మ్ ఎవాపరేటర్లు, వ్యాక్యూమ్ ప్యాన్సు) సహాయమున కాయబడును. ఆపిమ్మట ద్రవరూపమునను న్న యీ పదార్థము లోతులేని పళ్లెరములలో పోయబడి ముక్కలుగా కోసి యెండబెట్టబడును. ముడిపదార్థమును దాని ద్రవమును కాచునపుడెంత స్వల్పకాలము వినియోగించిన నంత మంచిది.

ఉపయోగములు

గోదు నిత్యనైమిత్తికములలోనిది కాకపోయినను, దానియొక్క యుపయోగము లనేకములై దినదినాభివృద్ధి నొందుచున్నవి. వడ్రంగికిని పుస్తకముల బైండుచేయువానికిని నిది అత్యంతావశ్యకము. నిప్పుపుల్లలకును, రత్నములకు మెరుగుబెట్టు కాగితములకును, మెరుగుకాగితములకును, అచ్చుకాగితముల పరిశ్రమలకును నిది ఉపయోగింపబడుచున్నది. దీని తెల్లసీసము సీమసున్నము రంపపొట్టులతో కలుపగా చిత్రపుపనులలో కొన్నిటికి పనికివచ్చు నొకపదార్థముగా తయారగును. గ్లిసరీనుతోచేరి అచ్చుయంత్రముల రోలర్లు చేయుటకు పనికివచ్చుచున్నది.



పరీక్షాయంత్రము


గోదుపరిశ్రమప్రాముఖ్యము

హిందూదేశములోని కీపదార్థ మెంత దిగుమతి చేయబడుచున్నదో తెలుసుకొనినట్లయిన నీపదార్థమునకు భరతఖండమున ప్రస్తుత మెంత గిరాకీయున్నదో తెలియును. కడచిన కొన్ని సంవత్సరములలో 4 లక్షల రూపాయలవిలువగల దాదాపు 600 టన్నుల గోదు హిందూదేశములోనికి దిగుమతి కాబడినది. సంవత్సరము పొడుగునను

విరివిగా దీనిని తయారుచేయుటకు గల అనుకూలములు చెన్నపురిలో చూపబడినవి. చెన్నపురిలో పరిశోధనదశలోనున్న కర్మాగారము 1922 సంవత్సరమునుండియు పారిశ్రామికశాఖవారి యధ్యక్షత క్రింద నున్నది. అచ్చట తయారు చేయబడిన గోదు మిక్కిలి శ్రేష్ఠముగా నున్నది. గుణమున దీనితో సమానమై ధరలో దీనికంటె చవుకయగుగోదు హిందూదేశములో మరియొకటి తయారుచేయబడగలదనుట నమ్మశక్యముగాదు. చర్మముల నుండి తయారుచేయబడు ఇటాలియా, ఇంగ్లీషు గోదులు మిక్కిలి ప్రియమగుటచే పోటీకి నిలువజాలవు. పైనజెప్పిన విషయములవలన యీపరిశ్రమయొక్క ప్రాముఖ్యము విశదమగుచున్నది. ఈపరిశ్రమను చేయదగిన చోటును అందుకు కావలసిన పెట్టుబడియు, గోదు మొదలయినపదార్థములు అమ్ముడు పోవు చోట్లును పరీక్షించిచిమేని ఉపయోగకరమైన యీపరిశ్రమయొక్క అభివృద్ధి స్పష్టమగును. ఈ పరిశ్రమాలయమును స్థాపించుటకు తగినప్రదేశమును నిర్ణయించుటయే స్థాపకునకు మిక్కిలి కష్టసాధ్యము. ఈపరిశ్రమకు చర్మశాలలును, ఆస్థానములు మధ్యస్థముగా గలిగిన మార్కెటులును, చవుకయగుకూలి పీనిని స్థాపకులు శ్రద్ధగా గమనింపవలెను. ఈపైన జెప్పబడిన విషయములకు తోడుగా ఆప్రదేశము సమశీతోష్ణమైనదైన యెడల వేసిగాని తడిగాని ఎక్కువగాగల ప్రదేశములయందు కంటె గోదు మరింత చౌకగా తయారగును. కాబట్టి గోదు పరిశ్రమాలయములు చౌకగా ముడివస్తువులను సంపాదించుకొనుటకై (సాధ్యమైనంతవరకు) చర్మశాలలకు చేరువలో నుండవలెను. ఈకారణములవలనను మరి యితర కారణముల వలనను ఈపరిశ్రమకు చెన్నపురియు కాన్పూరును మిక్కిలి తగియున్నవి. ఈగోదు తయారుచేయుటకు మరియొకమార్గము కలదు. ప్రస్తుతపు పరిస్థితులతో నున్న చర్మశాలలలో నొకయంగముగా గాని లేక యెముకలు తయారుచేయు పరిశ్రమాలయములలో నొకయంగముగా గాని యుండవచ్చును. మొదటిరీతి నైనచో చర్మశాలచేయవలసినవిధులు రెండుగలవు. గోదు అమ్మకము, గోదులో మిగిలిన అనవసర పదార్థముయొక్క అమ్మకము, రెండవరీతి నైనచో గోదుఅమ్మకము తక్క అనవసరపదార్థము నమ్ముటలో కష్టముండదు. ఏలయన: ఎరువులు తయారుచేయువారు వ్యర్థపదార్థమును త్వరగా అమ్మ గలరు. అదియునుగాక చర్మపుగోదును ఎముకగోదును కలిపి చక్కనిమిశ్రమమును తయారు చేయుదురు.

ప్రస్తుతపుపరిస్థితులతోనున్న చర్మశాలలో నొకభాగముగా గాని, లేక యెరువులు తయారుచేయుస్థానములలో నొకయుపాంగముగా గాని యీపరిశ్రమను సాగించినయెడల కలుగులాభముల నించుమించుగా నీక్రింది వివరములు చూపింపగలవు. ఈ పరిశ్రమకు కావలసినఆవిరి, నీరు, శక్తి చర్మశాలలలోని యంత్రములుగాని, ఎరువులు తయారు చేయుయంత్రములుగాని సప్లయి చేయునను నమ్మకము గలదు. అందుచే వానికి గావలసిన

పెట్టుబడివిషయము యీ క్రింది లెక్కలలో చేర్ప బడ లేదు.



పవరుహౌసు

I యంత్రస్థాపనకు వలసిన మూలధనము

6 డైజెస్టర్లు	రు 1500
2 రియాక్షన్ వాట్లు	రు 500
2 ఫిలిప్ ఎవాపరేటర్లు	రు 12000
2 ఫినీషర్లు	రు 10000
స్టీమ్ కనెక్షనుకు	రు 1500
డ్రైయింగు ర్యాకులు, మోల్డుప్లేట్లు	రు 5000
శుభ్రముచేయుట మొదలయిన వాని కగు వ్యయము	7800
మొత్తము	రు 38,000

II ఒక సంవత్సరము పరిశ్రమను సాగించుట కావలసిన సొమ్ము.

400 టన్నుల పాలను టన్ను 1-కి రు 60 చొప్పున	రు 21,000
ఆవిరి మొదలగు వానికి నెలకు చొప్పున రు 500	రు 6,000
కూలీలకు నె 1-కి రు 500 చొప్పున	రు 6,000
రసాయనశాస్త్రవేత్తకు నెలకు రు500-చొప్పున	రు6,000
ఆఫీసు ఖర్చులు, ప్రకటనలు	రు 3,000
పెట్టుబడిమీద వడ్డీ	రు 3,000
మొత్తము	రు 48,000


III సంవత్సరమునకు ఆదాయము

100 టన్నులగోదు, టన్ను 1 కి రు 600 చొప్పున	రు 60,000
100 టన్నులగోదులో మిగిలిన వ్యర్థపదార్థము టన్ను రు 20 చొప్పున	రు 2000
మొత్తము	రు 62,000

ఈవిధముగా యంత్రములపై వెచ్చించిన ధనము 3 సంవత్సరములలో తీరిపోవును.

పైనచెప్పబడిన విషయములుగాక యీ కర్మాగారము ననుసరించి రోలరు కాంపోజిషను రత్నముల మెరుగుపెట్టు కాగితములు మెరుగు కాగితములు మొదలగు చిన్నపరిశ్రమలుచేయవచ్చును. రోలర్ కాంపోజిషను పరిశ్ర

కూడ నొకవాణిజ్యరహస్యము. ఇపుడు హిందూ దేశశీతోష్ణస్థితికి తగినరోలరు కాంపొజిషను తయారుచేయుటకై పలుపు పరిశోధన లభివృద్ధి చెందుచున్నవి. ఈపదార్థమును సరిగా జేసి అమ్మగలిగిన యెడల కర్మాగారము స్వతంత్రముగా నడుచుననుట కెట్టిసంశయమును ఉండదు.



ఎవాపరేటరులు

గోదుపరిశ్రమ రాసాయనికవాణిజ్యము. పైన చెప్పినదానింబట్టి వాణిజ్యసంపద యీ పరిశ్రమాభివృద్ధికి సాయపడగలదు. ముడి వస్తువులపై విధింపబడు కేవు, యీపదార్థము విరివిగా తయారుచేయబడిన యెడల తగ్గును. మరియు తయారుచేయుటకగువ్యయముకూడ తగ్గును. హిందూదేశములో గోదుపరిశ్రమ ముఖ్యమైనది. మంచిగోదును బాగుగా తయారుచేయుట కగుకష్ట మిదివరకే నివారింపబడినది. కాని వీని నమ్ముటలోను, విదేశపు పోటీల నెదుర్కొనుటలోను గల కష్టమింకను తీరలేదు. చిరకాలముగా స్థాపింపబడియున్న విదేశకర్మాగారములు పోటీకష్టములను బాగుగ నెదుర్కొనగలవు.

హిందూదేశములోని వర్తకులలోను పారిశ్రామికులలోను గల పలువురు ప్రముఖులు యీకర్మాగార స్థాపనముల విషయమున భిన్నాభిప్రాయములు గలవారైయుండిరనుసంగతి యెల్లరెరింగినవిషయము. ఏలయన: ఇది "బలవంతపు బ్రాహ్మణార్థ'మనియు 'అలవాటులేని ఔపాసన' యనియు వీరియభిప్రాయము. కాని వీ రొకముఖ్యవిషయమును మరచిపోవుచున్నారు. అదేదన: హిందూదేశమును కేవలము పరిపాలించుటయే కాక రక్షణను కూడ చేయుచుంటిననిచెప్పు ప్రభుత్వమునకు, ప్రజలయొక్క ముఖ్యాశయములను రక్షించుటయే కాక వృద్ధినొందించుటకు తగిన సదుపాయములు కల్పించుట కూడ విధియైయున్నది. మరియొక విషయము; హిందూదేశమున విద్యయు వ్యాపారసాహసమును చాలతక్కువగా నున్నవి. అందుచేత పరిశ్రమల స్థాపించుబాధ్యత ప్రజానాయకులపై నాధారపడి యున్నది. అంతయేల?

ఇట్టికర్మాగారములను స్థాపించుట ప్రజలకు వర్తమానమహోన్నతపారిశ్రామికపద్ధతుల యందు విద్యగరపుట కాని అన్యముకాదు. కావున నిట్టివంటి ముఖ్యమైన పరిశ్రమను స్థాపించుటకు ప్రభుత్వపుసాయము అత్యావశ్యకముగా కన్పట్టుచున్నది. ఇంతేకంటె కొంత కాలమువరకు దిగుమతి సరకులపై పన్నును విధింపుమని క్రొత్తగానేర్పడిన టారిఫుబోర్డువారుశిఫారసు చేసినప్రకారము శాసనము లేర్పరచినట్లయిన హిందూదేశములోని ప్రయివేటు పెట్టుబడిదారులు తమపరిశ్రమలను సాగించుకొనుటకును గట్టిపరచుకొనుటకును సాధ్యపడగలదు; కాని ప్రభుత్వమువారుదానిని నిర్వహించుచున్నంతకాలము తక్కువఖర్చులతో దానిని నడుపుచు అభివృద్ధిగాబోవు పరిశ్రమను స్థాపించుటలో తమ విధిని తాము నిర్వహించితిమని ప్రజలకు తెలుపుట ప్రభుత్వమునకు విధియైయున్నట్లు కన్పట్టుచున్నది. చెన్నపురిలోనున్న కర్మాగారము 60-80టన్నులగోడవరకు తయారుచేయుశక్తిగలది. మూడుసంవత్సరముల నుండి పనిచేయుచున్నది. కాన పెట్టుబడిదారులు ముందంజవేసి యీపరిశ్రమ నభివృద్ధిచేయుటకు అనుకూలములు నరయవలసియున్నది. ఇది కావలసినవారలు అనుకూల విమర్శనచేసి దీనిగుణమును పెంపొందించుటకు మార్గములను చూపవలసియున్నారు. పారిశ్రామికభాగ్యమునకు దీని స్థాపన మరియొక లాభముగా ప్రజలు తృప్తిపొందుదురు.


ఒకనాఁడు

సందాప్యరం వెంకటసుబ్బయ్య శర్మగారు

వేఁడిసందునోలె మిసమిసలాడక,
వేశ్యవోలె వెఱ్ఱి వేషములు
కానుపింపబోక, చాన యించుకనవ్వి
సౌకుమార్యమెల్ల నాకుఁ దెలిపె.
అరయరాని తావులందుఁ బుట్టువుగాంచి
ప్రణయరసము నేత్రపల్లవముల
నినిచెఁగెలఁకులందుఁ దోనికె నానందము
ప్రకృతి యెల్లఁగనులపండువయ్యె.


మఱొకనాఁడు

చెలికుదంటు తీపిదోఁగిన విధమునఁ
గలికి కనులు ముదము చిలుకరింప
పకట, పెదవులందు నణఁగిన యెలనవ్వ
వెలయుదిపుడు, సిగ్గువిడువదపుడు.
విన్నమాణికంబు విఱియింపలేదటె
తమ్మిపూవ్వులవు దప్పిచనెనొ?
కన్నుదోయి జగముగాంచగా లేదటె
వెల్లివిరిసి వలపు గొల్లగొనెనొ?



చిత్తూరు – ఫట్టసింహునిసౌధము

16-వ శతాబ్దము - మొగలాయిసామ్రాజ్యము



చిత్తోడు ముట్టడి

పుట్టసింహుఁడు

(చిత్తూరు ముట్టడి)

గలాయి చక్రవర్తులలో నాక్బరు
చండశాసనుఁడు. అతని తీవ్రప్ర
...వెలిచి రాజస్థానమునందలి రాజ
...ములన్నియు నతని యధీనము
...రు రాజ్యముమాత్రము కాద
...రు రాజపుత్రవీరులు ధైర్య
...ప్రియుండువారలు కావున
...గొనుచుండిరి. అయ్యది
...యశల్యమువలె సహింప
...న్నిసారులో యతఁడు
...గు చిత్తూరుపై దండ
...ని ఫలితము లేకపోయెను.

...రమునఁ జిత్తూరు రాజ
...లహములు పుట్టెను.
...గి యాక్బరు వెంటనే
...రును ముట్టడించెను.

...రుల ధైర్యసాహ
...యాక్బరునకు సువి
...లెక్కకు మిగిలి
...ట [illegible] బాతె
... కాని యతఁ
...సాగించెను.
...పులఁ బడి
...ముంచివె

ఆసమయమునఁ జిత్తూరు నుదయసింహుఁడు పాలించుచుండెను. అతఁడు మిక్కిలి పిఱికివాఁడు. యుద్ధముమాట చెవినిబడినమాత్రమున నాతనికి దిగులు పుట్టెను. వీరాగ్రణులచే నొప్పుచుండినమేవారు రాజవంశమున కతఁడు కళంకమును గూర్చెను. మొగలాయి సేనలను గాంచి యతఁడు భయమునుజెంది ధైర్యముతోపాటు పురమునుగూడ విడిచిపాఱిపోయెను. పాలకుఁడు లేకున్నను జిత్తూరు ప్రజలు పరాక్రమమునెఱపి తమ దేశమును రక్షించుకొనఁ దలఁచిరి. వారు తమలోఁ గొందఱు పరాక్రమశాలురను దమకు నాయకులుగా నేర్పరుచుకొనిరి. వారల ముందుంచుకొని దేహములఁ బ్రాణములుండువఱకు మాతృదేశరక్షణార్థ మనల్పప్రయత్నములు గావింప నిశ్చయించుకొనిరి. రాజపుత్రవీరులు దమ ప్రక్కను గాలసర్పములవలె వ్రేలుచున్న ఖడ్గములు కేవల మలంకారములు గాక శత్రుకంఠరక్తమును గ్రోలఁజాలినవని మెఱుఁగుదురు. కావుననే వారు యుద్ధమునకు వెనుదీయరైరి.

ఆయుద్ధమున రాజపుత్రవీరులు చూపిన పరాక్రమము వర్ణనాతీతము.
నసామాన్యధైర్య...
నట...

ర్గము నలంకరించిన వారు పదునార్గురు. వారి కీర్తి నీనాఁడును రాజస్థానమునందలి కవీశ్వరులు గౌరవముతో గానముచేయుచున్నారు. ఆపదునార్గురిలోఁ బేరెన్నికగన్నవారలిరువురు. వారు బెడ్నూరు జయమల్లుఁడు, కెల్వ పుట్టసింహుఁడు ననువారలు. వీరినామముల నాక్బరుచక్రవర్తి స్వర్ణాక్షరములతో మేవారు చరిత్రమునఁ జేర్చెను. మేవారు రాజపుత్రులలో వన్నెగాంచిన యీ వీరాగ్రణుల నామములాచంద్రతారకము రసపుత్రుల స్మృతిపథమును వీడవనుట యతిశయోక్తి కానేరదు.

మొగలులు పట్టణమును ముట్టడించి సూర్యద్వారమువలనఁ గోటలోనికిఁ బ్రవేశింపఁజూచిరి. వారినాఁగి యనేకులు రాజపుత్రవీరులచ్చట హతులైరి. తరువాత ద్వారసంరక్షణము పుట్టసింహుని పాలఁబడినది. ఆతఁడపుడు పదునాఱు సంవత్సరముల ప్రాయము వాఁడై యుండెను. అంతదనుక నాతఁడాటలయందే కాలముగడపుచుండెను కాని యుద్ధములయందుఁ దన పరాక్రమమును జూపించు నావశ్యకత లేకపోయెను. ఐన నాతని బాహుబలము, శౌర్యము, యుద్ధముల నాఱితేఱిన పోటుమానిసులకైనను దలవంపులు గల్గించుచుండెను.

పుట్టసింహుఁడు జన్మించిన వంశ ముత్త
...మైనది. పుట్టసింహునితండ్రి యతిపరాక్రమ
...తము న్నచట జరిగిన యొక
...డె తనజీవ

గావించుటకై తల్లి భర్త...
గావింపక జీవించియుండెను. ...
తో నామె పుత్రునిబెంచి గురు...
లను నేర్పించెను. పట్టణమునం...
దఱిలో నాతఁడు మేటియగ...
నట్టిపుత్త్రుని గాంచుటచేఁ దన...
మయ్యెనని యానందించుచు...

పుట్టసింహుని తల్లి చిత్తు...
వసకుదుఃఖితయై ప్రియపుత్రుఁడ...
జేరి చెక్కిలి నొక్కి ముద్దాడి ...
రా! ఇంతకాలము శత్రుహస్త...
డిన యీచిత్తూరు రాజ్యశ్రీ...
లచేఁ జిక్కనున్నది. ...
సోదరులు దేశాభిమానమ...
ముపేక్షి యీయిక్కట్టు...
లతోఁబోరి తమ ప్రాణ...
చున్నారు. నీవును దేశా...
పరాక్రమమును శత్రు...
గ్రణియని పేరుగాం...
వెట్టుము. వెంటనే ...
విజయలక్ష్మిని వ...
పుము. ఒకవేళ ర...
దు వేని వీరస్వర్గ...
షులకు రణరంగ...
రకు వచ్చి...
దేశరక్షణార్థ...
వీనుల మే...
గునట్లు జే...

కుత్సాహమును గలిగించెను. అతని శరీరము పులకరించెను. రోషమునఁగన్నులెఱ్ఱనయ్యెను. చేతులజోడించి యతఁ డనుజ్ఞ వేఁడెను. రౌద్ర రస మాకారమును దాల్చెనో యున్నట్లున్న కుమారుని బలుమాఱు తల్లి ముద్దాడి యానందాశ్రువుల నభిషిక్తుని గావించి సమరమునకుఁ బోవ ననుజ్ఞ యిచ్చెను.

అక్కడనుండి పుష్టసింహుఁడు ప్రేయసి గృహమునకుఁ బోయెను. అతనికి వివాహమై యిప్పటికి కల్పకాలమే యయ్యెను. అతఁడు భార్యను మిగులఁ బ్రేమించుచుండెడివాఁడు. నిర్మల హృదయముతోఁ దూఁగుటుయ్యెలపైఁ గూర్చుండి సవిలాసముగ నూఁగుచున్న సౌందర్యరాశియగు భార్యనుగాంచెను. అ కాలమున వచ్చిన భర్తనుగాంచి సంభ్రమమును సిగ్గును బెనఁగొన నుయ్యెలనుండి డిగి వినయముతో నామె నిలువఁబడెను. పుష్టసింహుఁడు ప్రేమార్ద్ర హృదయముతోఁ బ్రియురాలిని గౌఁగిలించుకొనియెను. యుక్తోచితాలంకారములఁ గని యతని రాకకుఁగారణము నడుగకయే తెలిసికొనియెను. కన్నుల నానంద బాష్పములచే నించెను. వలసినచోఁదామే యుద్ధమునకు సిద్ధమగు రాజపుత్ర యువతులు మగఁడు యుద్ధమునకుఁబోవునను దిగులొందుదురే? ఆసుదరీమణి విజయసూచకముగ భర్తకంఠసీమను బుష్పదామముతో నలంకరించి సంతోషముతో ననుమతిని దెలిపెను. పుష్టసింహుఁడు ప్రేమబంధముతోఁ బ్రేయసిమైదీగను జుట్టియున్న హస్తబంధమును వీడి వెలుపలికి వచ్చెను. ఆయత్తముగనున్న యుత్తమాశ్వము నెక్కి యుద్ధభూమి వంకకు మరలెను.

రణరంగమునుండి వినవచ్చుచున్న భయంకరధ్వను లాతని శౌర్యమును స్వదేశాభిమాన మును నినుమడింపఁ జేసెను. అతఁడొక చేత దళతళ మెఱయుచున్న నిశితఖడ్గమును వేఱొక చేతఁ గళ్లెమునుబట్టి గుఱ్ఱమును వడివడిగనడప చుండెను. గుఱ్ఱము మెఱుపు మెఱసినట్లు లోక మొగిని జనశూన్యములైన చిత్తూరుపట్టణపు వీథులఁ దీవ్ర వేగమునఁ బోవుచుండెను. అచట సౌధములనుండి యంగనామణులు తమ తమ భర్తలు, పుత్రులు, సోదరులు మొదలగు వారు యుద్ధమున నెఱపుచున్న పరాక్రమము ననన్యమానసలై చూచుచుండిరి.

కుసుమసుకుమారములగు నాపొలఁతు కలహృదయరంగములు రోషకలుషిత ములై యాసమయమున రణరంగముకంటె భయంకరములై యుండెను. పుష్టసింహుని తల్లియు రాణియు నట్టియువతీబృందములో వారుగనుండిరి. పుష్టసింహుఁడతి జవముతో బోవుచు నొక్కపరి తన దృష్టిని వెనుకకు మర ల్చెను. అతని దృష్టి సౌధముపై నిలువఁబడి తన్నుగాంచుచున్న రాణిపై వ్రాలెను. ఒక్క మాఱుగఁ బ్రేమవాహినిపొంగి పొరలి యాతని మనస్సును గలఁచి వైచెను. ఇంచుకసే పాత డుతన్ను దామఱచియుండెను. ఆహా! ఎట్టి దు ఖసమయము? నూనూఁగు మీసాల ప్రాయము భార్యాసూపనవతి; సుందరాంగి. యుద్ధమున జయముగాంచి వచ్చుట సందియము. ఇట్టిసమ యమున నెట్టివాఁడైనఁ జింతానిమగ్నుఁడు కాకుండునా? దైవము చేఁతలను దప్పింప నెవ రితరము?

పుష్టసింహుని విచార మొక్కనిమిసము ననే దూరమయ్యెను. పరాక్రమశాలురు క్షుచ్ఛ మగు మోహపాశములచే గట్టువడుదురే ఆ త్తరుణమున నాతఁడు సూర్యద్వారమున జేరెను. నాయకవిహీనులై నిరుత్సాహులై

యున్న రాజపుత్ర సేనలు పుట్టసింహునిఁగాంచి జయవాదములు సలిపిరి. పూర్వనాయకుల మరణమున వారిహృదయముల నణఁగియుండిన ప్రతాపాగ్ని యపుడు దేదీప్యమానమై ప్రజ్వరిల్లసాగెను. పుట్టసింహుఁడట్టి సేనలను బురికొల్పుచు నెక్కడను దానయై శత్రువులకు భీతిని గలిగించుచుండెను. ఉంభయసేనలకును ఘోరముగఁ బోరాటమయ్యెను. రాజపుత్రసైన్యమును నడపుచు యుద్ధమును జేయుచుండిన పుట్టసింహుని చాతుర్యము వర్ణనాతీతముగ నుండెను.

పుట్టసింహుని భార్యయుఁ దల్లియు నంతఃపురసౌధమున నుండి యతని రణపాండిత్యమును గాంచుచుండిరి. మొగలు సేనలు పెచ్చుపెరిఁగి రాజపుత్రవీరులపైఁ బడుచుండుటయుఁ గ్రమముగ రాజపుత్రవీరులబలము తగ్గుచుండుటయు నెఱిఁగి పుట్టసింహునకు జయముకల్గుట సందియమని యాయువతులు తలఁచిరి. వారి చిత్తములంత రోషపూరితములయ్యెను పుట్టసింహుని మరణానంతరము తాము బదికియుండుట భావ్యముకాదనియు, స్వదేశసంరక్షణము కొఱకయి పోరాడి తాముసు ప్రాణములఁ గోలుపోవుట లెస్సయనియు వారునిశ్చయించిరి. వెంటనే కవచములఁదొడిగి కత్తులను గైకొని గుఱ్ఱముల నెక్కి యుద్ధరంగమునకుఁ దరలిరి.

అపుడు పుట్టసింహుఁడపారపరాక్రమమును నెఱపుచు శత్రువుల నుక్కుమాఁపుచుండెను. అతని సమరకౌశలమారితేలిన యోటరుల కైన నాశ్చర్యము గలిగించుచుండెను. తండోపతండములుగఁ దన్ను మూఁగుచున్న మొగలులను వీరావేశముతోఁ దన నిశితఖడ్గమున కెఱ సేయుచుండెను. ఇట్టు లెంత సేపాతఁ డొక్కఁడు పై పయినసముద్రతరంగములవలెఁ బొంగివచ్చు శత్రుసేనల తాఁకున కోర్చి నిలువఁగలఁడు? అతని శక్తిసాహసములు క్రమముగ క్షీణించుచుండెను. అతనికన్నులు చీకట్లు గ్రమ్ముచుండెను. గెలుపాస యాతనిని ధైర్యముతోడ వీడిపోయెను. మరణము సమీపించుచుండెనని యతఁడించుక విచారమును జెందెను. కన్నుల నీరు గ్రమ్ముచుండ రాజధాని వంకకు మరలి చూచెను. గుఱ్ఱముల నెక్కి వచ్చుచున్న యిరువురు చక్కని యువతుల నాతఁడుగాంచెను. వారి నతఁడు గుర్తించెను. వారినిజూచినమాత్రమున డస్సియున్న యతఁ డుత్సాహపూరితుఁడై పూర్వముకన్న నినుమడియగు బలపరాక్రమములతో నెప్పారి ప్రళయకాలునివలెఁ జూచువారలకు గుండెదిగులై యుండెను. అతనిని గాంచి తల్లి "ఈదినము సుదినము. నేను ధన్యురాలను. నిక్కముగ నిపుడు వీరమాతనయితి" నని తలఁచెను భార్య "నేసీనాఁడు వీరపత్నినయితి"నని యానందించెను.

ఆ ముగ్గురు నుత్సాహభరితులై పగతురను మూర్కొని భయంకరముగఁ బోరిరి. హతశేషులగు రాజపుత్రసేనలును వారి వెంబడి ద్విగుణీకృతోత్సాహమున శత్రువులనుదాఁకిరి. వేలకొలఁది మొగలుల నాముగ్గురు చంపిరి. స్త్రీరువురు పురుషులు సైతము మెచ్చుకొను నట్లు యుద్ధముచేసి తుదకుఁ జిత్తూరు సూర్యద్వారముకడఁ బుట్టసింహునితోఁ దమప్రాణముల నర్పించి వీరస్వర్గమును జూఱకొనిరి. ఇట్టి వారిదేకదా జన్మము!

ఈ దండయాత్ర సమయమున నాక్బరు చక్రవర్తి స్వవిజయచిహ్నముఁగ దానుపిడిసి నచోటఁ గట్టించిన ముప్పదియడుగులయెత్తుగల గోపుర మీనాఁడును గలదు. దానిని "అక్బరు కాఁదివా" అందురు. గ. సు.

గ్రంథపరిచయము

కన్నీరు:— ఈపాటలపొత్తము రచించినకవి శ్రీ దేవులపల్లి వేంకటకృష్ణశాస్త్రి గారు, బి. యే. కాని సహజముగ్ధులగుటచేతను పేరుతో గ్రంథమును ప్రకటింపలేదు. ఈకవిగారు పీఠికాపురమునందు పూర్వ మాస్థాన కవీశ్వరులుగనుండిన శ్రీ దేవులపల్లి వేంకటకృష్ణ శాస్త్రిగారి కుమారులై పైతృకధనముగ కవితాశక్తిని బడసి, "కవిర్జాయతే" అనుసూక్తికి లక్ష్యభూతులై ఎనిమిదేండ్ల ప్రాయమునుండి గూడ సరసకవిత్వము చెప్పుచుండినను నేటివరకును నజ్ఞాతముగనే యుండునటుల నిశ్చయించిరి. కాని పుష్పమాకులసందున దాగియుండునని యెంచి యత్నించినను దానిపరిమళమే దానిని బయలుపెట్టక మానదు కదా? పుస్తకమునకు పీఠికను వ్రాసిన శ్రీ పెద్దాడ రామస్వామి యం.యే. గారుకూడ కవిహృదయమును బయలుపరచిరే కాని కవినామమును మాత్రము బయలు [illegible]పరైరి. తెరచాటుననున్న కవిగారిని కొంచెము పది [illegible] కవులయెడల నిలిపినందుకు వారు మమ్ము మన్నిం[illegible]యుని కోరెదము.

[illegible]స్తకమునందు కవి తన విచారమును జీవిత[illegible]రమేశ్వరునకు నివేదించి యూరటని ప్రణ[illegible]ను చేసుకొనుచున్నాడు. "కన్నీరు" అను [illegible] ఇంతలి కరుణరసమును సూచించుచున్నది. లోలోపలపొంగి ఘూర్ణిల్లెడు దుఃఖసముద్ర[illegible] పైకుబికిన ప్రళయోపద్రవజనకములగునేమోయను [illegible]చే కాబోలు కవిదుఃఖమంతయు నొక్కకన్నీటి [illegible]ందుపురూపమున వెలిబుచ్చెను. ప్రియునికిని ప్రియురా[illegible]కిని మధ్య గోప్యమును వెంగమోటమియు నెట్లుండెనో [illegible] భక్తుడును భగవంతునకును మధ్య నేస్యమును [illegible]ము నుండవలెనను వైష్ణవభక్తసంప్రదాయము నవలంబించి కవి తన కష్టనిష్ఠురములను పరమేశ్వరునకు నివేదించుచున్నాడు. కవిత్వమనగా మదోన్మత్తులై తామరాకుపాన్పులపైనను హంసతూలికాతల్పములపైనను తూగుటుయ్యెలలపైనను పొరలాడుచు ప్రేలుచుండెడి యేప్రాచీనకాలపు రాజకన్యలయొక్కయు రాజులయొక్కయు చరిత్రములనో వర్ణించు ప్రబంధములుమాత్రమే యనియు, కవియొక్క స్వంతకష్టనిష్ఠురములను ఆశయములను భావములను నివేదించు గీతములును ఖండకావ్యములును కావనియు వాదించువారికి నచ్చచెప్పుట లాభము లేనిపని. సహృదయులగువారుమాత్రము ఇట్టిభావనివేదనము పరమకవిత్వమని యంగీకరించి తీరెదరు. ప్రబలవ్యాధి పీడితులై నిరంతరమృత్యుసాన్నిధ్యమున దిగులుపడి క్రుంగుచు పరమేశ్వరుడే తనదిక్కనినమ్మి జీవితము నెట్లో భరించుచుండిన కవికి భగవంతుని ప్రసాదానుగ్రహము లభించినప్పుడు కన్నీరుగాక ఇంక నేబాహ్య భక్తిచిహ్నము ప్రకటితమగును? భక్తియొక్క పరిణామములగు స్నేహము, చనవు, అనురాగము మొదలగు భావములన్నియు నీంచలి గీతములలో ప్రదర్శితములైనవి. పీఠిక వ్రాసినవారు కవిగారి పాటలలోకన్న పద్యములలో నెక్కువ స్వారస్యమున్నదని యభిప్రాయమిచ్చిరి. రసవంతమగు ఫణితిని జదువగలవారు చదివినచో నీపాటలు కూడ పద్యములకన్న నెక్కువమధురములుగను భావోద్బోధకములుగను నుండగలవని మావిశ్వాసము. గీతములయందేమి పద్యములయందేమి మృదుమధురమై సలక్షణమైన శైలి యుపయోగింపబడియున్నది. ఈమధురశైలి వీరికి జన్మతః లభించియుండవలెనని మాయూహ. గ్రంథము వలయువారు పిఠాపురము హైస్కూలునం దుపాధ్యాయులుగనున్న గ్రంథకర్తగారికి వ్రాయవలెను.

పత్రికావిమర్శనము

శారద:— సంపాదకులు కా. శా. శ్రీరామశాస్త్రి గారు, మచిలీపట్టణము. ఈపత్రికయొక్క వైశాఖమాస సంచిక మాకార్యస్థానము చేరినది. ఇందు సామాన్యపాఠకులకు వినోదమును విజ్ఞానమునుగూర్చు "ఆస్ట్రియా దేశము" "పింగళ్ళారు" "యూదులు" "ఆఫ్ఘనిస్థానము" "భారతీయులరాజనీతి" "సంఘము-వ్యక్తి", "ప్రస్తుత పరాసు రాజ్యాంగపద్ధతి" అను వ్యాసములును, శ్రీబలిజేపల్లి లక్ష్మీకాంతముగారిచే రచింపబడిన ఉత్తరరామనాటకవిమర్శనమును "హిమబిందు", "శౌర్యము", "అంధునికథ" "విఫలమనోరథవిలపనము-రవీంద్రుని కథకనువాదము" మొదలగుకథలును కలవు. అధికార్ల సూర్యనారాయణరావుగారిచే రచింపబడిన "విధుడేలరాడే" యను ద్విపదఖండకావ్యమునందు శృంగారహాస్యరసములుచక్కగా పోషింపబడి నేటివాడుక భాషకు దరిదాపుగావచ్చు సులభశైలిని ప్రదర్శింపబడినవి. అనంతపంతుల రామలింగస్వామిగారు నటులకు తాము చెప్పదలచుకొన్న నీతులన్నియు వచనములో చెప్పక శ్రమపడి పద్యములతో నేలచెప్పవలెనో మాకాశ్చర్యము కాకున్నది. పద్యముయొక్క రసప్రయోజనమును గుర్తించి రసవత్తరవిషయములందుమాత్రమే దాని నుపయోగించుటయే రసికధర్మమగును. కోటగిరి వేంకటకృష్ణారావు బహద్దరుగారిచే "మాతృదేశము"నగూర్చి రచింపబడిన పద్యము లుద్రేకపూరితములై ధారాశుద్ధములై యున్నను విషయము కేవలము రాజకీయమగుటచే రసభావప్రకటనమునకును భావనాశక్తి ప్రదర్శనమునకును తగినంత యవకాశము లభించియుండలేదని యూహ పొడముచున్నది. లోహములను శుద్ధిచేసి పోతపోయుటకు అగ్నిసంస్కారమెట్లవసరమో, కావ్యవస్తువును రసవంతముగ ప్రదర్శించుటకు భావనాశక్తియంతయవసరము. (Imaginative Idealism) చాలినంతలేనిది ప్రస్తుతరాజకీయసమస్యలనుగూర్చి రచింపబడిన పద్యములు రస... జాలమున చేరజాలవు. "భిక్షుకుడు" అను ము...

...మందుటచే సమరసదృష్టి కవి కలవడకపోవుటయును శైలినిర్మాణమున్నతములు కలిగియుండుటయును సహజములేయగునని తోచుచున్నది. అడివిబాపిరాజుగారి "...త్రపూవు"అను పాట తమాషాగానే యున్నది. ... చరణమున కన్వయము కుదరకున్నది. దువ్వూరిరామిరెడ్డిగారిచే రచింపబడిన "అవర్కాళి" యను ఖండకావ్యమునందు కరుణరసము వాచ్యముగ ప్రదర్శింపబడినది. ... ఉప్పక్ ఈమెనుగూర్చిరయేరచించిన గీతమునందు ... రసము వ్యంగ్యప్రధానముగవర్ణించెను. రామిరెడ్డిగారీ గీ...మును తిలకించియేయుందురని మా తలంపు. చిలుకూరి వీరభద్రరావుగారు "ఇదికలియుగమా? కాదు"అను విపరీతవిషయమునుగూర్చి యపూర్వమైనవ్యాసమును రచించిరి. ఇప్పటివరకు కలియుగకర్తగా ప్రసిద్ధుడయిన ... భారతేతిహాసకర్తయును పరాశరకుమారుడును ... కృష్ణద్వైపాయనుడు క్రీస్తుకు 165 సంవత్సరముల ... పూర్వులు కారని తేల్చిరి. ముందేమి తేలనున్నదో ... లు త్రవ్వగా భూతములు బైటపడినట్లు ... భావరాజు వేంకటకృష్ణరావుగారు ప్రస్తుత... ననుగూర్చి కావించిన యాక్షేపణములు ని... యంగీకరింపక తప్పదు. వివిధభావము... ఒక్కొక్కప్పుడు విరుద్ధభావములయొక్క... నమువలనను మనసువలనను నాటకమున ... వలెను అట్టిసందర్భములలో కావ్యప్రాణమనదగు ... మునకుగల ప్రాధాన్యమునుగ్రహించి కేవలము ప్రేక్ష...రంజనమే యాదర్శముగాగ్రహించి నాటకములను తెప్పలుగా రచించు ప్రస్తుతాంధ్రనాటకరచయితల పూర్వోత్సాహమును ... దింపుట రసికులకు కర్తవ్యమేయగునని ... నటుల అనుకరణము పొందలేక ... నన్వేషింపవలెనని కృష్ణారావుగారు రాసిన వి...లు నిక్కముగ పాటింపదగినవై యున్నది. రసవ...లగుపద్యములను సంగీతముతో మేళవించి ...

యంగీకరించిన కృష్ణరావుగారు రసవత్తరమైన పాటలను త త్తిరుచిత గానఫణుతులలో పాడుటకేల యభ్యంతరము చెప్పవలెనో యూహింప శక్యముగాకున్నది. షేక్స్పియర్, మిల్టన్, ఈస్కిలస్, సాఫక్లీస్, గేటే, టాగూరు మొదలగు కవిశేఖరు లందరును తమ నాటకములందు పాటల జొప్పించియేయున్నారు. కాళిదాసాది సంస్కృతకవులుకూడ తమ నాటకములందు ద్విపదీ ఖండము లాదిగాగల గేయఘణుతుల జొప్పించియున్నారు. ప్రజారంజకరూపకము లను యక్షగానాదులయందును పాటలే యెక్కువగా వాడబడుచువచ్చినవి. ఔచిత్యమును, ప్రత్యేకరసప్రయోజనమును గుర్తించి పాడబడినచో పాటలుకూడ నాటకమున నుపయోగాస్పదములగునని మా మతము. వచనముకన్న పద్యమును, పద్యముకన్న పాటయు శ్రోతల కెక్కువ రసావేశము జనింపజేయుననుట నిశ్చయము.

సాహిత్యయాత్రికునిగూర్చి వేలూరి సత్యనారాయణగారు వ్రాసినవ్యాసము చదువుట కింపుగ నున్న[...]మృతాన్వేషణ" మనువ్యాసమునందు సూరి [...]సింహశాస్త్రిగారు అమృతమును గూర్చి శ్రుతి స్మృతి [...]ములయందును మహమ్మదీయసారస్వతమందునుగల [...] వివరించియున్నారు. నిజము చెప్పవలసివచ్చిన [...]ని వ్యాసములలో నెల్ల "కరుణరసము—[...]ను శీర్షికతో ప్రో. రామమూర్తిగారు [...] వ్యాసము రసికహృదయంగమమై యొప్పు[...]. [...]శ్చాత్యకవులు ద్వంద్వముచే కవిత్వమున [...] దుఃఖాంతరూపకములను రచించిరనుట [...]త్యమేయైనను, వ్యాసరచయితలును వారూహించి [...]ప్రేక్షకులను నడుగవగిన "తతః కిం" అను ప్రశ్న[...]కు సమాధానము ధ్వన్యా తప్పక స్ఫురింపగలదను [...]యమునకే పాశ్చాత్యకవులు చెప్పక విడిచిరనుట [...]ము. సాధకునియొక్క జీవితమంతయును నీ "తతః [...] ప్రశ్నను గూర్చిన మీమాంసలోనే గడుపదగిన[...]. ఈమీమాంసయొక్క భిన్నపరిణామములే [...]ద్భూతులు. సాధకుడు కాంక్షించెడు సిద్ధి[...]న కేవల లక్ష్యప్రాయమును సాధ్యమును [...]నమున కాశ్రయమాత్రము కావలెను. [...] కొందరు సంస్కృతలాక్షణికులు నవరసము లనుమాట నంగీకరింపక రసము లెనిమిదియే యనియు, ద్వంద్వాతీతావస్థను వర్ణించుశాంతి తొమ్మిదవరసముగ నంగీకరింపదగినది కాదనియు వాదించిరి. కావున ప్రాచ్యపాశ్చాత్య సారస్వతములందలి రసపరమార్థముల గ్రహింపనెంచు విమర్శకులు విశాలదృష్టితో సంప్రదాయ భేదముల మాటునడగియున్న లక్ష్యైక్యము నుపలక్షింపవలెనని మావిజ్ఞప్తి.

వ్యాసములు కాక సంచికయందు "బుద్ధదర్శనార్థము వచ్చిన మహారాజులు, రాజులు, భిక్షుకులు-తీర్థప్రజ" అను నజంతాచిత్రమును, కే. ఆనందమోహనశాస్త్రిగారిచే రచింపబడిన 'ఉయ్యాల' యను రంగుల పటమును, సందర్భోచితములగు నితరపటములును కలవు.

సాహితి:—బెజవాడయందలి శారదాభాండాగముద్రాశాలాధికారులచే ప్రకటితము. సాహితి పత్రిక ఈమధ్య చేతులు మారినను దాని ఆదర్శములు మాత్రము ఏమియు మారనందుకు సంతోషమగుచున్నది. నవీనాంధ్ర హృదయముల మొలకలెత్తుచున్న కావ్యబీజముల నీసాహితిపత్రిక చక్కగ, నీర్వోసి పెంచినదిన్నాళ్లును. దేశకాలపాత్రముల ననుసరించి సారస్వతస్వరూపస్వభావములు మారుచుండుననుసత్యము నాశ్రయించి ఈపత్రికానిర్వాహకులు నవీనఫణుతులతో రచింపబడు పాటలను పద్యములను హాస్యరసప్రపూర్ణములగు కథలను ప్రచురించి పాఠకుల నుల్లాసము కలిగించుచున్నారు. మొత్తమువీరు ప్రచురించెడి కథలన్నియు వాడుకభాషలోనుండినవి. పద్యము లెక్కడనో రెండుమూడు తప్ప సామాన్యముగ గ్రాంథిక భాషలోనే యున్నవి. వాడుకభాషను సరసకావ్యరచనయం దుపయోగింపగల సమర్థులింకను చాలతక్కువమందిగనే యున్నారు. సామాన్యజీవితవిషయములందలి సారస్యమును గ్రహించి దానిని రసవంతముగ కావ్యములయందు చిత్రించు నేర్పు సాహితిపత్రికయొక్క విలేఖరులలో చాలమందికి కలదు. కాని ఇంతవరకు ఈనేర్పు జీవితమందలి లోతుపాతుల తెలుపు గభీరవిషయావగాహమున కుపయోగింపబడుటలేదు. పత్రికానిర్వాహకు లీహితమునుయథాసంకల్పితముగ గ్రహించెదరుగాక యని కోరుచున్నాము. మాఘఫాల్గుణమాసముల సంచికయందలి పద్యావళులలో, పాపినేని వేంకటేశ్వరరావుగారి "ముద్దు", శ్రీ త్రిపల్లి సుబ్బ

శాస్త్రాచార్యులుగారి "ఆంధ్రకన్య", శ్రీ నరసింహశాస్త్రి
గారి "అర్ధోదయ స్నానము", "తల్లి", "జీవితాంచలము", "అనా
గతము", కొడాలి ఆంజనేయశర్మగారి "కవితాగానము",
"పెండ్లికూతురు", శివశంకరశాస్త్రిగారి "పున్నపూర్ణిమ
ము", మునిమాణిక్యం నరసింహారావుగారి "వేణుగీతి" అను
నవి ప్రశంసాపాత్రములుగ నున్నవి. "ఇల్లాలు మాటచెప్పు
తుందా" అనుకథలో శేషాద్రిరమణకవులు ప్రాకృత
జనుల యమాయికభక్తియొక్క ప్రభావమునుచూపింపు
టకు యత్నించిరికాని కొంచెము హాస్యరసము వచ్చు
టచ్చట కథలో కానవచ్చుట విచారము. మునిమాణిక్యము
నరసింహారావుగారిచే రచింపబడిన "పదోయేట" అనే
వ్యాసము తమాషాగానున్నది. "తుపాను" అను కథలో
కొప్పర్తి నారాయణమూర్తిగారు చిన్నిపిల్లల మనఃప్రవృ
త్తి, ఊహాపోహలు మొదలైనవానిని సరసముగ వర్ణిం
చిరి. "పరీక్షపంతులు" అనుకథలో (Orginality) విశే
షముగ లేకపోయినను కథారచనావిధానముమాత్ర మిం
పుగనున్నది. "శారదా"పత్రికలో ప్రకటింపబడిన క్రా
పింగ్ కల్పద్రుమమునకు సంబంధించిన తమాషాకథ కొక

దానిని కొప్పర్తి నారాయణగారు సరసముగ రచించిరి
తమ క్రాపింగులు కల్పద్రుమములోని కెక్కలేదని విచా
రించెడి లాకాలేజీ విద్యార్థి, ముత్తయ్యశెట్టి, తురకల
దొరగిగార్ల సంభాషణమును, గడ్డీ దుబ్బాజట్టు అయ్యరి
ప్రలాపములు, పర్యవేక్షకనిపుణులకృష్ణ నాయకదుగా
ఉపన్యాసధోరణి, శారద స్త్రీయగుటచే ఆమెవల్ల క్రా
పింగులను ముందుగా కల్పద్రుమములో వేయనందు
తత్పత్రికాధిపతి వెంటనే పత్రికాముఖమున క్షమాప
వేడుకొనవలెనని గద్దించిన స్త్రీయొక్క చాతుర్యము
హాస్యజనకములుగనున్నవి. "మార్జహోన" అను నాట
కముయొక్క ద్వితీయాంకములో మార్జహోగట్లు ధార్త్రృ
త్రాదుల యొత్తిడివలన ధర్మహాత్యప్రతీకారదీక్ష
సడలించి తుదకు తనభర్తయొక్క హత్యకు గారణభూ
డైన జహాంగీరుపాదుషాకు రాణియగుట కంగీకరించెనో
ఎంతేమనోవేదన ననుభవించి యుండునో కియ్యకొ
అతిరసవంతముగ వర్ణింపబడినది. "కైలాసశిఖరము"
జేకాంక రూపకము ద్విష్టరసభావవ్యంజకమై యొప్పుచున్న
ది. పత్రికయొక్క ముద్రణము రమణీయ మున్న

ప్రళయభీతి

దాసురాజు పుండరీకాక్షుడుగారు

సాంధ్యరాగంబు రక్త వస్త్రంబుదాల్చి
ప్రళయలీలల నాట్యంబు సలుపుచుండె
భూనభోంతరాళంబు బంభో యటంచు
చీకటి మరుంగుఁజొచ్చి వాల్చినవి తలలు;
నాయకుడు లేని వెక్త్రి సైన్యంబురీతి
నంధకార పరంపరలందు దగిలి
మినుకు మినుకన చుక్కలు మిడుకుచుండె,
ప్రళయ కాలాహి తన నిండుపడగవిచ్చి
వేడినుడిగాడ్పు పీడ్పుల విసరుచుండె;
కాలయము డంతమే ఘోరాస్త్రజాల మూని
ఉరుము లురుముచు రుద్రమహోగ్రలీల
భీకరాకృతి సంగ్రామ వీధి వడలె,
కాలమున కెందుకొనలేక కాంక్షమయు
దూరమునఁ జిక్కగాఢాంధకార ప
బ్రద్దలుగఁ జీల్చు ఢళఢళల్ ప్రస
మెఱుపుతీగెల బాణముల్ బఱపుచు
ఆశలున్నవో లేవో! జయాపజయము
లడుగఁబోకుము ధైర్యంబు విడువఁబో
నమ్మువారికె విజయమే నమ్ముమనస
నమ్మకుండిన చింతయే నాస్తిమనస
భక్తి విశ్వాసములె మోక్షపథము

సాభిప్రాయ విశేషములు

క. మనమున ధర్మము నర్థం,బును గామముఁ గీలుకొలుపక పొరపొచ్చెములై
చన సుఖదుఃఖంబుల మున్నును దైన్యముఁ బొందకునికి మోక్షకరముగన్. — భార. శాం.

మహాభారతమున పురుషార్థములందు ధర్మార్థకామమోక్షములతారతమ్యంబును దెలుపుట కొకయితిహాసంబు గలదు. ఈ యితిహాసరహస్యము సకలార్థములందును ధర్మారాధనావసరమును బోధించుచున్నది. ధర్మరాజు విదురుని పాండవులను చతుర్విధపురుషార్థములందును అవశ్యానుష్ఠేయధర్మమును దెలుపుమని కోరెను. ధర్మజుని ప్రశ్నకు విదురుడు ధర్మంబుత్తమానుష్ఠేయధర్మమని తెలిపెను. పార్థుడు ధర్మకామములకు మూలంబైన యర్థముత్తమంబని తెలియబలికెను. నకులసహదేవులు ధర్మార్థంబులుత్తమములని తెలిపిరి. భీముడు చతుర్విధపురుషార్థములును ననుష్ఠేయములని తెలిపెను. ధర్మజుడు సుఖదుఃఖములను మదదైన్యములను గమనింపకను ధర్మార్థకామముల నారాధించుట యుత్తమమార్గమని తెలిపెను. వర్తమానకాలమునందు గాంధిమహాత్మునకును దేశబంధుదాసునకును శాసనసభాబహిష్కారసందర్భమునను జరుగుచున్న ధర్మసందేహనిరూపణమున కీయితిహాసము ప్రమాణముగ నున్నది. అసహాయోద్యమసిద్ధాంతము ననుష్ఠించుటకు పంచవిధబహిష్కారము మూలమని గాంధిమహాత్ముడు నిర్వచించుచున్నాడు.

అనిర్వచనమును కాంగ్రెసు ఆమోదించినది. స్వరాజ్యసంపాదనమునకు దౌర్జన్యరహితమైన యసహాయోద్యోగము సాధనమని కాంగ్రెసు నిర్ణయించినది. ఈ సిద్ధాంతము నంగీకరించెడి వారందఱును కాంగ్రెసునందు సభ్యులుగ నుండగలరు. కాంగ్రెసు విధానము నామోదించుచు పంచవిధబహిష్కారము నామోదింపకపోయినను కాంగ్రెసునందు సభ్యుడుగ నుండవచ్చును. ఈ సిద్ధాంతము ననుసరించి కాంగ్రెసుసభ్యులు శాసనసభలయందును శాసనసభాసభ్యులు కాంగ్రెసుసంఘములందును జేరవచ్చును. ఇది సంభవమైనను కాంగ్రెసుమూలసిద్ధాంత వియర్థమునకు వ్యతిరేకముగ నున్నది. కాంగ్రెసుసిద్ధాంత విహితధర్మమును సామాన్యధర్మముగను సంగీకరించిన శాసనసభాబహిష్కారము నిరర్థకమగును. ఢిల్లీ కాకినాడ కాంగ్రెసులు స్వరాజ్యపక్షము వారికి శాసనసభాప్రవేశమునకు సమ్మతించినను అసహాయోద్యమమునకు మూలమైన బహిష్కారసిద్ధాంతమును సయితము పునఃప్రతిపాదనమును జేసినది. ఆ తీర్మానములు కాంగ్రెసుధర్మమును సంరక్షించుచు స్వరాజ్యపక్షమువారికి శాసనసభాప్రవేశమును కోరెడి వారికి సమ్మతి నొసంగినవి. ఢిల్లీ కాకినాడ

కాంగ్రెసు తీర్మానములు మూలసిద్ధాంతములను మార్పలేదు. మూలసిద్ధాంతములకు విరుద్ధముగను ప్రవర్తించెడివారు కాంగ్రెసు ధర్మమును సంరక్షించుటకు దగియుండరు. మానవుడు రెండు దైవముల నేకసమయముననే కొలువజాలడు. శాసనసభలను గొలిచెడివారు కాంగ్రెసును గొలువజాలరు. శాసనసభలయందసహాయోద్యోగాభ్యాసము సాధ్యము గాదని అయిదారుమాసములయనుభవము విశదము చేసినది. రాగలయనుభవ మీవిషయమునందలి యసంబద్ధతను విశదము చేయగలదు. మఱియును గాంధిమహాత్ముడు దెలిపినట్లులు కేవలము ప్రతిష్టంభనము నాదర్శరహితమైన అసహాయోద్యమధర్మమునకు ప్రతికూలముగ నున్నది. శాసనసభలను దేశప్రయోజనములకుపయోగింపదలచినవారు లోకమాన్యతిలకు నిర్ణయించినట్లులు ప్రయోజనమున కనుకూలముగను సహాయోద్యోగము నవలంబించుట దేశాభ్యుదయమునకు ప్రయోజనకరము. కాంగ్రెసుధర్మమసహాయోద్యోగమైనను సహాయవాదులు సయితము కాంగ్రెసునందు జేరి వారిశక్తికొలది దేశాభ్యుదయమునకు పాటుపడవచ్చును. అట్టివారు కాంగ్రెసు నీతిని అసహాయవాదులకు వదలుటయె ధర్మానుకూలమును శ్రేయస్కరమును అని గాంధిమహాత్ముడు దెలిపిన భావములు యథార్థములుగ నున్నవి. గాంధిమహాత్ముని నిర్భయత్వమునకును సత్యప్రియత్వమునకును వారిభావములు నిదర్శనములుగ నున్నవి. కాంగ్రెసుపక్షములందు మహాత్ముని భావములు సంక్షోభమును గలుగజేయకను స్వధర్మారాధనమునకు వినియోగపడు నని నమ్ముచున్నాము. రాగల భారతజాతీయమహాసభోపసంఘసమావేశమునం దీవిషయము యథోచితముగను రాగద్వేషావేశములులేకను నిర్ణయింపబడు నని నమ్ముచున్నాము.

* * *

ప్రస్తావములు.

పూర్వకాలమునందు మహాత్ములు ధర్మోపదేశములను జేయుటకు దీర్ఘమైన సత్రయాగములను జేసినవిధమును పురాణములు దెలుపుచున్నవి. సత్రయాగములందు మహాత్ములు చేసిన ధర్మేతిహాసబోధలను సూతాదికథకులు పురాణరూపమునను లోకమునకు శ్రుతపఱచినవిధమును పురాణప్రస్తావనలు విశదము చేయుచున్నవి. ఆ యాచారపారంపర్యము నేటిసప్తాహములందు గోచరమగుచున్నది. ఇటీవల ఆంధ్రగీర్వాణవిద్యాపీఠస్థానమైన కొవ్వూరునందు జరిగిన సప్తాహములు సత్రయాగవిషయములను సంస్మరింపజేయుచున్నవి. నలువదియెమ్మిదిదినము లంతరాయములేక ననుక్షణమును శ్రీరామనామస్మరణముతో ప్రతిధ్వనిల్లిన యాంధ్రగీర్వాణవిద్యాపీఠస్థలము పుణ్యాశ్రమమైనది. వే వేలు జనులుగూడి రామనామమును తాళగానములతో నేకగ్రీవముగను మనోహరముగ నుత్సాహముతో సంకీర్తనము చేయుచు ప్రశమునంతను రామనామయజ్ఞము చేయుచుండిరి. హరిదాసు నండూరి రామమూర్తిగారు రామభక్తిపరవశులై నర్తించియు


సన్నాహము
(రవీంద్రుని గీతాంజలి
౯౦ వ పద్దెమున కనువాదము)
నిడుమోలు కనకసుందరముగారు,
బి. ఏ. (ఆనర్సు)
మృత్యుదేవత నీయింటియెదుట నిలచి
తలుపుఁ దట్టిన నేమియీయఁ దలఁచినావొ?—
అహహ! నాజీవభాండంబు నతిథిమ్రోల
నిడుదు, రిక్తహస్తంబుల నేగనీయ
వేసవినిశీథముల సంబరాసు లోడ్పు
దివసముల, స్వీకరించిన తీపిసిరులు,
తడయక కైకొని నాజీవితంబునందు
వలపుమైఁ గూడఁబెట్టిన సార్థకములు,
మృత్యుదేవత నాయింటి యెదుట నిలచి
పిలుచునాఁడు సమర్పింపఁ దలఁచినాఁడ.
Aryadas